# ఆముక్తమాల్యద

## (విష్ణుచిత్తీయము)

శ్రీకృష్ణదేవరాయ ప్రణీతము


సంపాదయిత

శ్రీమాన్ నేలటూరు రామదాసయ్యం గారు

ఎమ్.ఏ.(డబుల్) ఎల్.టి.



తెలుగు విశ్వవిద్యాలయం

నాంపల్లి, పబ్లిక్‌గార్డెన్స్

హైదరాబాద్

ఉపోద్ఘాతమునకు

# విషయసూచిక


| విషయము | పుట |
| --- | --- |
| ఉపోద్ఘాతావతరణిక | |
| ఉపోద్ఘాతము | |
| కృతి - కృతికర్త - దేశకాలములు | 1 |
| కృష్ణరాయఁడు రాజగుట | ,, |
| రాయల దిగ్విజయము | ,, |
| రాయల యభ్యుదయము | ,, |
| ఆది యొక నూతన మతావేశకాలము | 2 |
| దాని మహిమ | ,, |
| రాయఁడు దిగ్విజయ ప్రయాణమున కలఁగని ఆముక్తమాల్యద చెప్పు మన్న దేవుని యాదేశముఁ గొని చెప్పఁ గడంగుట | 3 |
| ఆముక్తమాల్యద - కథాసంగ్రహము | |
| విల్లిబుత్తూరు | 4 |
| విష్ణుచిత్తుఁడు | ,, |
| మధుర పాండ్యరాజధాని | ,, |
| పాండ్యరాజునకు వైరాగ్యము పుట్టుట | 5 |
| అతనికి విష్ణుచిత్తుఁడు తత్త్వనిర్ణయము చేసి బోధించుట | 6 |
| విష్ణుచిత్తుని జయము, ఊరేఁగింపు; తన యూరు చేరుట | ,, |
| ఉదఙ్మాలయ ప్రభువు యామున చరితము చెప్పుట | 7 |
| యామునుని జయము, రాజ్యప్రాప్తి, పరిపాలన | 8 |
| యామునునికి రామమిశ్రుఁడు ఉపదేశించి సన్న్యాసిం జేయుట | ,, |
| విష్ణుచిత్తునికి తోఁటలో శిశువు దొరకి ఎదిగి ఆముక్తమాల్యద యగుట | 9 |

| విషయము | పుట |
|---|---|
| విష్ణుచిత్తుఁడు దేవునివలన ఆమె భూదేవియవతార మని యెఱుంగుట | 10 |
| ఆమెం గొని యాయన శ్రీరంగయాత్ర | 11 |
| రంగనాథుఁడు ఆమెను అంగీకరించుట | ,, |
| గోదా రంగేశుల పెండ్లి | 12 |
| కృష్ణరాయని కవితా సామగ్రి | ,, |
| కృష్ణరాయని క్రొత్త యిష్టదేవతాభజన ఫక్కి | 13 |
| కృష్ణరాయని కావ్యపుఁ బిదకము | 15 |
| అందు అప్రస్తుత ప్రవేశము – రసదోషము | ,, |
| అందుల సమాధానము | ,, |
| హేమచంద్రుడు | ,, |
| మల్లినాథుఁడు | 16 |
| మాఘ భారవులు | ,, |
| దానిపై శ్రీ వేదము వేంకటరాయశాస్త్రిల సంజీవని | ,, |
| మఱియు కొన్ని కథావయవముల ప్రసక్తను అనురూపతకు ఎచ్చరికలు | 18 |
| కృష్ణరాయఁడు వీరవైష్ణవుఁడు, గోదాకల్యాణ కావ్య రచనావకాశమున వైష్ణవమత సాంప్రదాయిక రహస్యముల జెప్పుట | ,, |
| వాద వర్ణనము, నారాయణుఁడ పరతత్త్వ మను నిశ్చయము | 18 |
| ఆ నారాయణ సాక్షాత్కారోపాయముగా అష్టాంగయోగ వివరణమునకై విష్ణుపురాణాధ్యాయ ద్వయాంధ్రానువాదము | |
| అందు ఖాండిక్య కేశిధ్వజోపాఖ్యానము | 19 |
| రాయని యనువాద కవన ప్రశంస, దాని యుదాహరణము | ,, |
| రాయఁడు విష్ణుచిత్తు కథ నేల విస్తరించెను? | 22 |
| రాయఁడు గోదకథ నేల విస్తరించెను? (ఆమె విలక్షణ శృంగారము) | 11 |
| రాయఁడు యామునకథ నేల విస్తరించెను? | 26 |
| గోదకథలో మాలదాసరి కథకు అవకాశము | 28 |

| విషయము | పుట |
|---|---|
| ఋతువులను రాజనీతిని ఏల విస్తరించెను ? | 28 |
| 'దేశభాషలందుఁ దెలుఁగు లెస్స.' | 29 |
| లెస్సందనము–శ్లేష–అనఁగా ప్రౌఢి–దానికి ఆముక్తమాల్యదయే ఉదాహరణము | ,, |
| ఆంధ్రలి కావ్య గుణములు | 30 |
| కవి గుణములు | 31 |
| 'ఇది అది.' – (ప్రకీర్ణకము.) | 33 |
| (ఆముక్తమాల్యదయందలి లోకమును కాలమును) | ,, |
| ఆముక్తమాల్యద రచయిత ఎవరు ? కృష్ణదేవరాయఁడే (పెద్దనయ్యంగారి సహకారముతో). | 43 |


—:0:—

# విషయసూచిక


| విషయము | పుట |
|---|---|
| **ప్రథమాశ్వాసము** | |
| ఇష్టదేవతా స్తుత్యాదికము | 1 |
| కృతిపతిప్రశంస | 4 |
| కృతికర్త వంశ వర్ణన | 5 |
| షష్ఠ్యంతములు | 11 |
| కథాప్రారంభము | 12 |
| విల్లిబుత్తూరు | ,, |
| విల్లిబుత్తూరి వర్ణన | ,, |
| భాగవతులు | 17 |
| విష్ణుచిత్తుఁడు | ,, |
| ఆశ్వాసాంతము | 19 |
| **ద్వితీయాశ్వాసము** | |
| దక్షిణమధుర | |
| మధురాపురవర్ణనము | 21 |
| పాండ్యరాజు మత్స్యధ్వజుఁడు | 28 |
| గ్రీష్మము | 30 |
| పాండ్యరాజు వైరాగ్యము | |
| పరదేశివిప్రుఁడు | ,, |
| రాజు భోగినికడకుం బోవుట | 36 |
| పాండ్యరాజునకు తటాలున వైరాగ్యము | 37 |
| శాస్త్రప్రశంస | 38 |
| విష్ణుపారమ్యస్థాపనకు మన్ననారు విష్ణుచిత్తు నియమించుట. | |
| విష్ణుచిత్తుఁడు | 38 |

| విషయము | పుట |
|---|---|
| మన్ననారు విష్ణుచిత్తు ననుగ్రహించుట | 39 |
| విష్ణుచిత్తుఁడు మధుర కేఁగుట | 39 |
| ద్వితీయాశ్వాసాంతము | 40 |
| **తృతీయాశ్వాసము** | |
| విష్ణుచిత్తుఁడు రాజసభ కేఁగుట | 42 |
| విశిష్టాద్వైత ప్రతిష్ఠాపనము | |
| విష్ణుచిత్తుని వాదము | 43 |
| అన్యమత ఖండనము | ,, |
| స్వమతస్థాపనము | 44 |
| ఖాండిక్య కేశిధ్వజ సంవాదము | 45 |
| పాండ్యుని వైష్ణవుంగా సంస్కరించుట | 61 |
| తృతీయాశ్వాసాంతము | ,, |
| **చతుర్థాశ్వాసము** | |
| విష్ణుచిత్తుని విజయము | |
| వరాలజాలె తెగి క్రిందఁబడుట | 63 |
| విష్ణుచిత్తు నూరేగింపు | 64 |
| విష్ణుచిత్తునికి గరుడవాహనుఁడు ప్రత్యక్షమగుట | ,, |
| విష్ణుచిత్తుఁడు స్వామిని స్తుతించుట | 66 |
| దశావతారస్తోత్రము | ,, |
| విష్ణుచిత్తుల స్వపుర ప్రవేశోత్సవము | 69 |
| యామునాచార్య చరిత్రము | 73 |
| యామునాచార్యుఁడు పాండ్యసభం జేరుట | 77 |
| అన్యమత ఖండనము | 79 |
| యామునాచార్యుని విజయము | 80 |
| వర్షాకాల వర్ణనము | ,, |
| శరదృతువు | 90 |

| విషయము | పుట |
|---|---|
| యామునప్రభుని దిగ్విజయము | 98 |
| ఆలర్క శోకము | 100 |
| యామునప్రభుని జ్ఞానోదయము | 101 |
| యామునప్రభు రాజనీతి | 102 |
| యామునప్రభువు తపస్సున కేగుట | 115 |
| చతుర్థాశ్వాసాంతము | ,, |
| **పంచమాశ్వాసము** | |
| గోదాదేవి | 116 |
| జననము | 118 |
| వయఃసంధి | ,, |
| గోదాదేవి యాశిరఃపాదవర్ణన | 119 |
| గోదాదేవి హరితోడి యయోగపు వేదన | 122 |
| హరి యుపాలంభము | 124 |
| మదనదశలు | 126 |
| స్వగతములు | 127 |
| ఉదజ్మనోలయనాథుని కొలుచుచుండుట | 131 |
| వసంతము | 133 |
| గోద మదనతాపభరము | 141 |
| విష్ణుచిత్తుడు కూతుం గూర్చి స్వామితో మొఱయిడుట | 143 |
| పంచమాశ్వాసాంతము | 144 |
| **షష్ఠాశ్వాసము** | |
| మాలదాసరి కథ | 145 |
| మాలదాసరి | 145 |
| దారితప్పి మఱ్ఱిమీఁది బ్రహ్మరక్షస్సుకుపట్టువడుట | 147 |
| వారి పెనగులాట | 148 |
| దాసరి గోలగగ్గర త్రోయఁబడుట | 150 |

## విషయసూచిక


| విషయము | పుట |
|---|---|
| దాసరి యొట్టు పెట్టి తప్పించుకొని కైశిక సేవకు పోవుట | 152 |
| దాసరి మరలుట | 154 |
| దాసరి బ్రహ్మరక్షస్సు ననుగ్రహించుట | ,, |
| షష్ఠాశ్వాసాంతము | 159 |
| **సప్తమాశ్వాసము** | |
| బ్రహ్మరాక్షసుని పూర్వజన్మ వృత్తాంతము | 161 |
| శ్రీరంగయాత్ర | |
| గోదాదేవి శ్రీరంగమున రంగనాథుని సేవించుట | 167 |
| గోదాదేవి శ్రీరంగనాథుల వివాహము | 174 |
| సప్తమాశ్వాసాంతము | 168 |


గ్రంథసమాప్తి

—:o:—

# శ్రీ ఆముక్త మాల్యద

## (విష్ణుచిత్తీయము)

### ఉపోద్ఘాతము

### కృతి : కృతికర్త

కృతి గుణవిశేషములకు కృతికర్త ప్రతిభా పాండిత్యాదులవలెనే తజ్జీవితవిధానమును అప్పటి దేశకాలపరిస్థితులును కొంత కారణ మని విమర్శకనిపుణులు చెప్పుదురు. 'Periclean age' 'Augustan age' 'Elizabethian age' 'Victorian age' 'Gupta golden age' అని యిట్టి పేరులు వినఁబడుచుండును. అవి దేశకాలపరిస్థితి జ్ఞాపకములె. అట్లే అష్టదిగ్గజములం ప్రఖ్యాతము అని కృష్ణదేవరాయల కాలమునకును గొప్ప పేరు ప్రసిద్ధులు గలవు. మఱియు దైవికముగను ఒక్కొక్కప్పుడు గొప్ప కవులు పుట్టుదురు. నాఁటి చరిత్రచర్చ నేఁడు వలదు కాని, తేలిన విషయమును ఇట్లు ఉదాహరింపఁదగును.

వంశపరంపరగా విజయనగరమునకు నరసింహప్రభుని యనంతరము అతని పెద్ద కొమారుఁడు వీరనరసింహుఁడు కొంతకాల మేలి చనిపోఁగా తదనంతరము చిన్నకొమారుఁడు కృష్ణదేవరాయఁడు ముప్పయిదేండ్లవాఁడు మంచి యనుభవశాలి క్రీ. శ. 1509 లో రాజ్యపట్టాభిషిక్తుఁడాయెను. పెంకణాదిత్యుఁడు నన్నెచోడుఁడును నెల్లూరి దొర మనుమసిద్ధియు తాము సూర్యవంశమువారు అను నభిమానము వహించినట్లు 'కలశపాథోరాశి గర్భవీచిమతల్లి కడుపార నెవ్వాని గన్నతల్లి' అని యాచంద్రుని వంశమువాఁడు తాను అని కృష్ణదేవరాయఁడును అభిమానము వహించినవాఁడు. పట్టాభిషేకము కాఁగానే అతఁడు తొడంగి కడంగి దిగ్విజయము చేసి దక్షిణభారతమందు క్రీ. శ. 1520 నాఁటికి తన ప్రభావమును సుప్రతిష్ఠితము గావించి, ఉత్తరభారతమున సైతము తోడి సుల్తానులను తనకు అరిగాపులు గావించుకొని అభ్యుదయ పరమోచ్ఛ్రితిం బొందెను. అట్టి యభ్యుదయకాలము దేశమున నిజముగా గొప్ప కవులయు కావ్యములయు కాలముగా నుండును. కళలును శిల్పములును విశేష వికాసము పొందును. అన్నింటికిని విజయోత్సాహి యగు రాజు నాదరము పోషణ

యుండును. అట్టే గదా, వీరుఁడును జేతయు నగు కృష్ణదేవరాయఁడు తాను గొప్ప పండితుఁడును మహాప్రతిభాశాలియు మహాకవియు, వీణావాదనాది కళలందును ఆరితేఱిన వాఁడు కవిపోషకుఁడు కాకుండునా ? అన్నిభాషల కవుల కళాభిజ్ఞులను పోషించుటయు కాక, అష్టదిగ్గజములు అను ఎనమండుగురు ఆంధ్రమహాకవులను, వారికి తన యాస్థానమున పేర్వేఱ స్థానాసనములు ఏర్పఱిచి నిత్యకవితాగోష్ఠులు నమకూర్చుచు ఆనందించుచుండెను. వీనిచేత రాయల లోకానుభవము లోకవిశాలమును సాగరగంభీర మును అగుననుటకు సందియ మేమి ? ఎటు గన్నను ఆరాజ్యమున ఒక తృప్తి ఒక యుత్సాహము ఒక పొంగు మిన్నంది వెలుంగుచుండెను.

మఱియొక విషయము. కృష్ణదేవరాయఁడు మతమున శ్రీవైష్ణవుఁ డాయెను. ఆయన ప్రియమిత్రులు ఆస్థానకవిచక్రవర్తియు నగు పెద్దనయు శ్రీవైష్ణవుఁ డాయెను. ఆమతావేశమును ఒక యసాధారణ మహోత్సాహమును పెంపొందించుచు. అది యట్టి మతావేశకాల మని కృష్ణదేవరాయఁడు తన గ్రంథాంతమున ప్రస్తావము తెచ్చి ఒక శఠకోపయతిని వర్ణించుచు సూటిగాను విలక్షణముగాను సూచించినాఁడు (చూ VI-౬౬), "అతం డయిటమీఁద యాదవగిరి వెంకటంబు పాషండసంకులంబు గావచ్చినఁ, దచ్ఛ్యుతికి శఠకోపసమాఖ్య సంభవించి సీరంధ్ర వాదంబున నంధ్రాదివిషయ విద్వజ్జనంబుల నధోక్షజవిషయవాద భిక్ష వేఁడి దిగ్విజయంబు సేసి గరుడకుధర సహాకుంత నృకంఠీ రవంబు కుహనాత్రిదండియై బ్రుసీకుసుంభాంబరాంభఃకుండిక లొసంగ నంగీకృతాంతిమా శ్రముండై, ఫణిప కణభుగక్షపాద బాదరాయణ కపిల జైమిని శాసనంబులు మతమహా సన మహీసురులు మున్నుగా నెంతే వాని నంతేవాసులకుఁ దెలివిపఱుపం బరమహంసాను ష్ఠాన పరకాష్ఠయై, పదయుగప్రసన్న భువనప్రపంచ పంచజన హృదయభవనంబులం బద్మాపద్మాక్షులు వర్ణిల్లు దుడిచి పాడెక్క భక్తి బోధించి భూతలంబుఁ బావనంబు సేయగలవాఁడు" అని. క్రీస్తు శకము 1200 నాటికే శ్రీరామానుజాచార్యుల మత దిగ్విజయము ముగిసి, వైష్ణవమతమునకు సకలాభ్యుదయములు గూడి దక్షిణభారత క్షేత్రములకు దేవళములకు జనులకు వ్యాపించి బలము గొనుచుండెను. తరువాతను అప్పుడప్పుడు గొప్పగొప్ప యాచార్యులు ప్రభవించుచు దాని బలమును వ్యాప్తిని పెంపొందించుచుండిరి. అమ్మార్గమున రాయలకాలమున ఒక క్రొత్త యతీశ్వరుఁడు శఠకోపముని అహోబలమున మతముస్థాపించి విశేషముగా 'సీరంధ్రవాదమున ఆంధ్రాది విషయ విద్వజ్జనములను' తన మతమున కలుపుకొని రాజుల నందఱిని

సామంతులను సార్వభౌముని తత్ప్రియులం జేసెను. మఱియు శిలాశాసనాద్యాకరముల వలన తెలియవచ్చునట్లు అది మహామాధ్వమతాచార్య సార్వభౌమ వ్యాసరాయల విభవకాలమును. మాధ్వమతము జనాకర్షకమగు ఒక గొప్ప వైష్ణవమతము. వ్యాసరాయ మహిమము 'వాచామగోచరము.' కావున ఆకాలము, యూరపులో 'రినేసన్స్' 'రిఫర్మేషన్' అను మహాసంస్కృతులు వ్యాపించిన కాలమును ఒకింత పోలినది క్రొత్త మతాల ఘర్షణవలన పూర్వపు శైవమునకును తన్ను చక్కఁబెట్టుకొను పోటి యుత్సాహమును కొంత వర్ధిల్లును. ఇందును అందునుం గూడ కవివీరుల రచనలు పుట్టకుండునా?

శ్రీకృష్ణదేవరాయఁడు మనసు కరఁగిన మహాభక్తుఁడు. తీర్థయాత్రలు గావించినవాఁడు. దక్షిణభారతమున పెక్కు దేవాలయములలో గోపురమండప ప్రాకారాదికములు కట్టించినవాఁడు. ఆభరణములు సమర్పించినవాఁడు. నిత్యోత్సవ విశేషోత్సవములకు ఏర్పాటులు గావించినవాఁడు. అన్నింటికిని చాలునట్లు, ఎప్పటికిని నిలువక అన్నియు జరుగఁగలయట్లు భూదానాదికము లొసంగినవాఁడు. నిష్ఠతో ఆహ్నికానుష్ఠానములం బాటించు సనాతన ధర్మశీలుఁడు. క్రొత్తవైష్ణవపుఁ గలకు గలవాఁడు. మహాకవి. కావున ఆయనకు "మున్నేఁ గళింగదేశ విజిగీషామనీషం దండెత్తిపోయి, విజయవాటిం గొన్ని వాసరంబు లుండి శ్రీకాకుళ నికేతనుండగు నాంధ్రమధుమథను సేవింపం బోయి హరివాసరోపవాసం బచ్చటఁ గావింపఁ దత్పుణ్యరాత్రి చతుర్థయామంబునఁ" గలలో ఆదేవుఁడు పళపళన ప్రత్యక్షమై తనకు—అనఁగా తానే యైన నిజేష్టదేవత యగు వేంకటేశునికి – అంకితముగా దేశభాష లందు లెస్సయైన తెనుంగున ఆముక్తమాల్యద పెండ్లికథం జెప్పి తనకు మాలాకార సుదాన దత్త మాలాధారణ జుగుప్సం బాపు మన్న స్వప్నవృత్తాంతము విశ్వసనీయము కాని వట్టికల్పనగాదని తలంపఁదగును.

కావున కడు భక్తిపురస్సరముగాను దేవుని చెప్పఁగోరు వినూతనోత్సాహముతోను అష్టదిగ్గజముల మించు పూనికతోను, వస్తువు క్రొత్తమార్గమున క్రొత్త మెఱుంగుతో నుండవలయు నను తత్పరతతోను రాయఁడు ఇందులకు కడంగినాఁ డనుటకు సందియము లేదు. అట్లే క్రొత్తమార్గమున ప్రకాశించునదిగానే తనకు మఱి సాటియే లేనిదిగానే తోడైయున్న భగవదనుగ్రహమున అది కుదిరినది.

## ఇదె ఆ కథ – సంగ్రహము

పాండ్యదేశమున శ్రీవిలుబుత్తూరను నగరంబు సెలంగు. అందలి మేడలు ఆకసమంటును, వీథులు మగరానెలకట్టులై పార్శ్వముల కొబ్బరిచెట్లతో సూత్ర

పట్టినట్లు వంపులు లేక అందముగా నుండును. అందు ద్రవిడాంగనలు డిగ్గియల స్నానము చేసి దివ్యప్రబంధ మనుసంధించుచు గృహదేవత పూజకు అంబుజములు కోసి చేతఁగొని మంచినీటి బిందెలతో ఇల్లు చేరుచుందురు. ఆ వీథి యరంగులమీఁద ఆటవెలఁదులు పాచికలతో జూద మాడుచుందురు. వారు ఎంతో నాగరకులు, విలాసవతులు. అచటి పూఁదోఁటలలో అన్ని పూవులు పూచుచుండును. చేలలో అన్ని వరులును పండుచుండును. అందు సుగంధి యరఁటి తోఁటలలో పెద్దగెలలు నేల దాఁక వ్రేలుచుండును. చెఱకుతోఁటలును, పైకి తములపుఁదీగెలు ప్రాకిన పోకమ్రాకులును ఎంతో అందముగా నుండును. మామిడితోఁపులుం గలవు. ఆ యూరిలో మన్నారు కృష్ణుని దేవళము గలదు. దాని చెంత లక్ష్మికి ఒక రథమును మన్నారు స్వామికి ఒక రథమును, మేరుమందరములంటోనివి కలవు. అచట భాగవతులు ఆతిథ్యాగంతుక భాగవతులకు మిక్కిలి భక్తితో భోజనాది సత్కారముల గావింతురు. అందు ఉత్తమోత్తముఁడుగా విష్ణుచిత్తుఁడు ఎచదువు లేకయే పూర్వజన్మ కృత పుణ్యఫలముగా ఆచార్యకృపచే తన శేషత్వము నెఱింగి మిక్కిలి కుతూహలముతో అచటి దేవునికి తులసీ పూలమాలలు కట్టి సమర్పించు కైంకర్యము సేయుచు నిరంతరము భాగవత సపర్యతో కాలక్షేపము సేయుచుండెను.

ఆసమయంబున పాండ్యదేశమునకు రాజధాని మధురాపురి. దాని కోట ఆకాశ మంటును, అగడ్త పాతాళము దాఁకును. మేడలు నక్షత్రమండల మతిక్రమించును. అందలి కాంతల పొలయలుకను మేడలందు సవర్షులు తీర్చి కాంతులం గూర్తురు. పుష్పలావికలు విటులతో మిక్కిలి సరసోక్తులాడుచు పూవు లమ్ముదురు. సాయంకాలము నగరవీథుల తిన్నెలపై గట్టివాల్సతులు పరిమళ ద్రవ్యములను కప్పురము జవ్వాద లోనగువానిని అమ్ముచుందురు. ఏనుఁగులు మదించి మాటవిననివై మావటీలచే వెలఁకువతో వీథులం ద్రిప్పఁబడుచుండును. ఆజానేయములును అతి వేగవంతములు ఎంతో సుందరములై ఒప్పారుచుండును. ఆయూరి వెలయాండ్రు మిక్కిలి యందగత్తెలై సురతవైయాత్యనిధులై చెలువొందుదురు. అంగళ్ళు నవరత్నరాసులతో మెఱయుచుండును. బ్రాహ్మణులు జపయజ్ఞశీలురు. క్షత్త్రియులు 'వజ్రదోఃపరిఘులు'. వైశ్యులు కోట్లకు పడగ లెత్తినవారు. శూద్రులు కొండలుగ ధాన్యరాసులను పండింతురు. తోఁటలలో అన్ని జాతుల పూలు పూఁచును, అన్నివిధాల పండ్లు పండును.

అందు చంద్రవంశమువాఁడు మత్స్యధ్వజుఁడను రాజు పాలించుచుండెను. అతఁడు ధనురుపాధ్యాయభేది, షాడ్గుణ్యచక్రవర్తి, ఇంద్రు సైనను ఓడింపఁగల విలు

కాఁడు. గొప్ప దాత. తన రాజ్యమును ఈతిబాధ లేక రక్షించువాఁడు. ఆతని విభవకాలమున ఎప్పటివలెనే యొక గ్రీష్మర్తువు వచ్చినది. అంతట నెలయేళ్లలో నీళ్లు ఇగిరినవి. దున్నలు పందులు తాపమునకు బురదలో పొరలఁజొచ్చినవి. వేఁడి సుడిగాడ్పులు! దావానలు! సూర్యుఁడు ఎంతసేపటికిని గ్రుంకఁడు. చెరువులో నీరు మోకాలిబంటి యయ్యెను. తోఁటలలో ఏతాలతో నీరు పోఱించుచుండిరి. మల్లెలు పూచినవి. చలిపందిళ్లలో బాటసారులు ఎండవడకు అమ్మ అక్క అని చేతులొగ్గియు. మరనేటును తినుచు అచటి తరుణులు పోయు నీరు త్రాఁగుచుండిరి. శ్రీమంతులగు ధన్యులు పగలు డగ్గియలో ఈఁదులాడి రాత్రి దఱపివెన్నెలబయళ్ల ప్రియల గూడి రతులఁ దేలుచుండిరి.

ఆవేసవిలో రాజు ఒక రాత్రి యిల్లు వెడలి మఱియొక వీథిలోని తన భోగిని యింటికి సవిలాసముగఁ బోవుచుండి దారి యరఁగుపై వెన్నెలలో పరుండి ఊబుసుపుచ్చుచున్న బ్రాహ్మణులలో నొకఁడు చెప్పు సుభాషితమును—

"వినియె నెల ల్చతుర్థ్వయిని వృష్టిదినాళికి, రాత్రికై దిపం
బున, జరకై వయస్సునన, బూని పరంబున కిప్పు, దుద్యమిం
బనుపుగఁ జేయఁగా వలయు నంచుఁ బురోహితధర్మ మాత్మ గి
ల్కొన నల విప్రుఁ డాద్విజులలోన సుభాషితము న్పఠింపఁగన్.
విని, తద్గ్రంథార్థము నె
మ్మనమున నూహించి, తెలిసి, మ్రాన్పడి, కతకుం
దన మోసమునకు భయపడి,
జనపతి యటు చనక నిలిచి, సంతాపమునన్.
ఎక్కడి రాజ్యవైభవము? లెక్కడి భోగము? లేటి సంభ్రమం?
బక్కట! బుద్బుదప్రతిమమైన శరీరము నమ్మి, మోక్షమం
బక్కఁ గణింపకుంటి; యుగసంధుల నిల్చియుఁ గాలుచేతి బల్
ద్రొక్కుల నమ్మనుప్రభృతులుః దుది రూపఱ కుండనేర్చిరే!
ఉన్నట్ల యుండ నద్దరి
కి న్నరులను నావ చేర్చు క్రియ వెనఁ దాఁ బో
కున్నట్ల యుండి కాలం
బు న్నరులకు వయసుఁ బుచ్చి మోసముఁ దెచ్చున్.
కానఁ దటిచ్చలమగు రా
జ్యానందము మఱఁగి యింద్రియారాముఁడనై

పో : నింతనుండి పరలో

కానందంబునకై యత్న మాపాదింతుఁ,"

అని నిజపూర్వపుణ్యపాకమున తటాలున మంచి తలంపు కలిగి అట్లు నిశ్చయము చేసికొని, ఓలగమున నానామతసిద్ధాంతముల పండితులం గూర్చి, వాదించి తత్త్వము దెలుపుఁడని కోరెను. అంతట వాదము ప్రవర్తిల్లుచుండఁగా, నాఁడు విల్లిపుత్తూరిలో మన్నారుస్వామి ఆవిష్ణుచిత్తుఁడు తన్ను సేవింప వచ్చినప్పుడు ఆయనతో నీవు మధురకు త్వరగా పోయి రాజసభలో జరుగుచున్న పరతత్త్వ వాదములోచేరి, అందు నా మహిమను ప్రకటించి స్థాపించి ఆరాజును వైష్ణవుంగావింపుము, వాదమున నీకు జయము నేను నేకూర్చెదను అని చెప్పి భయముతీర్చి ఒప్పించి పంపెను. విష్ణుచిత్తుఁడును అట్లు మధురకుం బోయి రాజసభ చొచ్చి, అన్నిమతాలవారిని ధీరముగా నెదిరించి, 'గురుముఖ మనధీత్య ప్రాహ వేదా నశేషాన్' అన్నట్లు నేరుపుతో వాదించి గెలిచి, రాజు ఏర్పాటుచేసిన శుల్కమును ఒడిచికొనెను. అంతట ఆయన ఆమత్స్యధ్వజునితో 'తెలిసినది గదా, ముముక్షువునకు ఉపాశ్రయణీయుఁడు శ్రీమన్నారాయణుండు. నీవు ఈ భక్తియోగము సాధింపుము' అనియు, మరల 'నంతకన్న సులువగు నుపాయము భగవద్గీతలో అర్జునునకు భగవంతుఁడుపదేశించిన

సర్వధర్మాన్ పరిత్యజ్య, మా మేకం శరణం వ్రజ
అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి, మా శుచః.

అను శరణాగత ధర్మము కలదు.' అనియుం బలికి అతని చిత్తపరిపాకము గ్రహించి' అతనికి మూలమంత్రమును ద్వయమును ఉపదేశించి అతనిని భాగవత ప్రధానుం గావించెను.

అంతట అట్లు తనకు గురువైన ఆవాదజేతను విష్ణుచిత్తుని ఆరాజు మిక్కిలి సత్కరించి ఏనుఁగుమీఁద మహావిభవముతో ఊరేఁగించెను. అప్పుడు ఆయనకు గరుడవాహనుఁడు ప్రత్యక్షమై ఆయన 'జయజయ' యని పాడిన తిరుపల్లాండును దశాకార స్తోత్రమును చిత్తగించి అనుగ్రహించి, విశ్వకర్మతో విల్లిబుత్తూరులో ఆయన యింటిని మణిమయమును సర్వవస్తుసమృద్ధమును గావింపుమని ఆనతిచ్చి అంతర్హితుఁడయ్యెను.

విష్ణుచిత్తుఁడును విల్లిపుత్తూరికి మరలి అచటి దేవాలయ ధర్మాధికారులు ఎదుర్కొని తన్ను బ్రహ్మరథమున అతి పరిభవముతో నూరేగింప దేవళము చేర్ప, ఆయన

స్వామిని సేవించి, సెలవుగొని, తన యిల్లు సేరవచ్చి, రత్నకాంచనమయమయి యున్న దానిని, ఆశ్చర్యముతో దేవుని మహిమను తలపోసికొని ప్రవేశించి, 'తొంటికంటె' శత గుణంబుగా భాగవతపూజాప్రవణుండై మాలాసమర్పణ కైంకర్యరతుండై కాలము పుచ్చుచుండెను.

అంతట నొక్కనాఁడు మధ్యాహ్నసమయ మాలికాసమారోపణానంతరమున మందిరంబునకుఁ బోవు నాతనిం జూచి మన్నారుస్వామి తన ప్రేయసితోననెను. 'మునుపు యామునార్యునివలె నేఁడు ఈమహాత్ముఁడు మన దర్శనం బుద్ధరించినాఁడు గదా.' అని. అంత అమె తా నెఱుంగని యామున చరిత్రముం జెప్పుమనెను. అంతట స్వామి చెప్పం దొడంగెను.

పరమభక్తుఁడైన నాథముని మనుమఁడు ఆ యామునాచార్యుఁడు బాల్యమందె గురుకులమున వేదశాస్త్రముఖ్యవిద్య లభ్యసించుచుండ, మధురలో ఈ మత్స్యధ్వజుని పూర్వుఁడే ఒకఁడు రాజ్య మేలుచుండి, వెఱ్ఱిశైవము ముదిరి విష్ణుస్తోత్రము చెవిం బెట్టక తద్విగ్రహమునకు మ్రొక్కక, హరుఁడె పరతత్త్వము అని, వైదిక బ్రాహ్మణులఁ బూజింపక, జంగముదేవరలను పూజించుచు, విష్ణ్వాలయములను పాడుపెట్టి జంగాల మఠములు కట్టించెను. రాజ్యమున దండన సత్కారములందును వైష్ణవద్వేషమున శైవ పక్షపాతమును బాహాటముగా అవలంబించెను. మఱి ఆతని భార్య రాణి తాను మిక్కిలి విష్ణుభక్తురాలై, తన విభుఁడు ఇట్లాయెనే యని అపారమనోవ్యథకుఁ పాలాయెను. ఆమె హరివాసర ద్వాదశీ వ్రతములను కడునిష్ఠతో జరిపియు పాతివ్రత్యమును వీడక పతి చిత్తమును చూఱకొనుచుండును. ఆమె రహస్యముగా అంతఃపుర పశ్చిమ ద్వారమున యాచకులకు తన నౌకరులచే దానము లిప్పించి కోరికలు తీర్చుచుండును. శ్రియఃపతి ఆభక్తను అనుగ్రహింపఁగోరి, యామునపండితునికి ఆరాజునాస్థానమునకుం బోయి రాజు నెదుట వాదముచేసి శైవమును ఖండించి విష్ణుపరత్వమును స్థాపింపవలయునను తలంపు పుట్టించెను. ఆయనయు ఆ పశ్చిమద్వారము సొచ్చి, రాణిం గాన్పించుకొని అమెతో విష్ణు తత్త్వంబె పరతత్త్వమని వాదించి గెలిచెద, నీవిభుండు నీయం దనురక్తుండు, నీకు వధేయుండు, విన్నవించి నన్ను రప్పించి వాదము సేయింప నోపుదేని వాదించి గెలిచి నీభర్తకు భగవద్భక్తిఁబుట్టించి కృతార్థుం గావించెదనని విన్నవించెను. ఆమెయు భర్తకుం జెప్పి అట్లె యేర్పాటు గావించెను. భర్త భార్యతో వాదమునకు ఇట్లు పందెము నిబంధించెను,

తనిని తీసి మరల ఆ బుట్టలోనే పెట్టుచుండినది. దానిచే ఆమె క్రమముగా ఆ ప్రియుని వియోగపు బాధను ఓర్వలేనిదై చెలులతో ఆయన పూర్వావతారములలో తన్ను వలచిన ముగుదలను వలవంతపాలు సేయుటను స్మరించి చెప్పి ఆయనను దెప్పం జొచ్చినది. "వామనుఁడై లక్ష్మీదేవిని, పరశురాముఁడై భూదేవిని, శ్రీరాముఁడై రాజ్యలక్ష్మిని శూర్పణఖను అయోముఖిని, తన్ను వలచి స్త్రీత్వముగోరి మునిబృందము తరువాతి జన్మమున వల్లవలు కాఁగా, తాఁగృష్ణుఁడై వారిం గూడియు అంతలో పాసి మధురకుఁ బోయి అట్లు విరహిణులం జేసి వారిని, అలయింపలేదా? గోపికలు అందఱును తనకుఁ గూర్చినవారైనను తాను రాధ నొక్కతెం గూడి, తక్కినవారిని ఉడికింపలేదా." అని ఇట్లు వియోగ వేదనాభరమున ఆమె నానాఁటికి కృశించుచున్నది. రాత్రులు నిదుర లేక చింతలం బొగులుచున్నది. అప్పుడు ఉన్మత్తయై తనలో "ముకుంద, నాఁడు వేణువు ఊది ఆ మందసతులనట్లు మరుగాలిపి ఇంటినుండి లేచి వచ్చునట్లు చేసితివి గదా! రాధా, నీకుఁ దగవా గోపికావళిని పొక్కించి అట్లు నందనందన భోగము గుత్తగ నీవ కైకొనుట? అమ్మా, యమునా, నీవు నిజముగా యమునవే నే. నీ యిసుకదిన్నెలపై విరహాగ్నిలో గోపికలను అట్లు పొరలించి ప్రేల్చితివి?" అని పలికిన ప్రలాపములు విని, చెలులు 'నీవు పోయినజన్మాన సత్యభామవే!' అనఁగా, అంతట ఆ పూర్వానుభవంబెల్ల, ఒక్కుమ్మడి స్మృతికి రాఁగా, తాళలేక సోలినది. తెలిసి కనుదెఱచి, తన్ను నాయన మఱెవ్వరికేని ఇచ్చునో యని తలరి, తత్క్షణంబ తాను యోగంబున ప్రాణత్యాగము సేయఁబూనినది. చెలులు వలదని వారించి, 'ఎందుల కంత? ఆ కృష్ణుఁడు ఇపుడు శ్రీరంగము దుండలేదా? ఆయనకోసము ఇక్కడి దేవుని భజింపుము; నీకోరిక తీఱును.' అని వారు ఉపాయము సెప్పఁగా అట్ల సేయ నారంభించెను. మఱియు విరహవినోదమునకై విరుల పాన్పున పరుండియు, ప్రియు చిత్తరువు వ్రాసియు, సఖుల పన్నీటి చిలుకరింపులఁ దడిసియు, మృణాలవలయంబులు దాల్చియు, ఆయనమీఁద వీణెపాట వాయించియు, తంబుర మీటుచు నోటఁ బాడియు, ఎట్లును ఊఱటఁ గనదాయెను.

నాయన విష్ణుచిత్తుఁడు కూఁతునవస్థలను, ఆమె మిక్కిలి కృశించుటను చూచి అది మదనవికార మని ఊహింపలేక, ఏదియో తపోవిశేషం బని యనుకొనుచు ఆమెను తేర్పలేక ఒకనాఁడు దేవళములో దేవునితో మొఱపెట్టుకొనెను. అప్పుడు ఆయన ఆ భక్తునికి అమ్మాయి కలరూపు ఇట్లు చెప్పెను.

మునువు వరాహావతారమున ఆ దేవుఁడు సముద్రము నుండి భూదేవిని కాపాడుటకు ఆమెను కోఱతో నెత్తి దానిపై నిలిపినప్పటి విలాసపు ముచ్చటలలో ఆమె

యడుగఁగా ప్రాణులకు మోక్షమునకైన లఘూపాయములు చెప్పుచు, అన్నింటికన్నను శ్లాఘ్యమైన పని.

" నాగ రే తు విశాలాక్షి, జానతో వా వ్యజానతః
యో మే ప్రగాయతే గీతం మమ భక్త్యా వ్యవస్థితః
...............................................
ప్రయుక్తః సర్వసంసారాత్ మమ లోకం చ గచ్ఛతి."

అని చెప్పెను. దానికి ఉదాహరణముగా ఈ మాలదాసరి బ్రహ్మరాక్షసుల కథసుం గూడ చెప్పెను. ఆ యుపాయమును తాను అనుష్ఠించి లోకమునకు ఉపదేశించు కుతూహలమున లీలల గోరియే, ఆ భూదేవి ఇట్లు కూఁతురై అయోగమిషచేత గంభీరార్థంపుఁ బాటలను పాడుచు ఇట్లు వియోగతవస్సు నటించుచున్నది. అంతకన్న వేఱుగాదు. ఆమెను శ్రీరంగమునకు రంగేశు సేవింపం దోడుకొనిపోయిరమ్మా అని అనతిచ్చెను. అట్లే విష్ణుచిత్తుఁడు తగిన సన్నాహముతో వరిభవముతో కుమారీరత్నమును పసిండి పల్లకిలో ఉంచుకొని పోయి శ్రీరంగముం జేరి తాను మాధ్యాహ్నికాదిని తీర్చుకొని గోదాదేవికిని స్నానాలంకారములు చేయించి అనుచర భాగవతాళితో పోయి శ్రీరంగనాథుని సేవించి స్తోత్రముచేసెను. అప్పుడు రంగనాథుఁడు భూదేవి యవతారమగు ఆ కల్యాణిని, తాను చిరము బాసిన తన ప్రేయసినే, ఆ క్రొత్తవేసాన అతిమనోహారిణిగా నున్నదానిం గాంచి ఆ యందమునకు కై పెక్కినట్లు మరులు అఁపుకొన లేక ఆమెను తన శుద్ధాంతమునకు తార్చుకొని, ఆమెరూపాన ఒక మాయపిల్లను ఆ చోట నుంచెను. అక్కడ తీర్థ ప్రసాదవినియోగమై స్వామిని వీడ్కొని అందఱును విడిదికి రాగా పల్లకిలో ఆశుభాంగి అగపడక పోయెను. అంతట విష్ణుచిత్తుఁడు దుఃఖసముద్రమున మునింగి. చేతులెత్తి అయ్యో! మా పిల్లను ఇట్లు హరించినాఁడే అని మొఱబెట్టఁగా శ్రీరంగనాథుఁడు ఆయనకుం దోఁచి యెలనవ్వి నీకూఁతును ఇంటఁ బెట్టుకొనియే నామీఁద వట్టి నింద పలుకుచున్నావు అనెను. అంతట ఆయన పరువున ఇల్లు సేరఁగా కూఁతురు త న్నెదు ర్కొని మ్రొక్కినది. ఆయనకు ఎంత యూఱట! ఆ దెంత సంతోషము!

తరువాత రంగపతి బ్రహ్మరుద్రులను సరస్వతీ పార్వతులను పంపి విల్లిబుత్తూరున విష్ణుచిత్తుని పిల్ల నిమ్మని అడిగించెను. వారును అట్లె పోయి యడుగ, విష్ణుచిత్తుఁడు భక్తివినయములతో అంగీకరించి, తన పరువు నిల్పుటకు పెండ్లికొడుకు తన యింటికి వచ్చి పెండ్లిచేసికొని కూఁతును స్వీకరింపవలయును అనెను.

శ్రీరంగనాథుఁడును గరుడు నెక్కి, బ్రహ్మాదిసురలును తమ తమ తత్తడుల నెక్కి బలసి కొలిచి రాఁగ, తన సకలపరివారముతో విల్లుబుత్తూరు చేరి, విశ్వకర్మ కట్టిన మణిమయపు విడిదిపట్టున విడిసెను. అక్కడ ఆయన యథావిధిగా మంగళ స్నానము గావించుకొని సర్వాభరణముల నలంకృతుఁడై సిద్ధపడెను. విష్ణుచిత్తునింట అమ్మాయికిని మంగళాభ్యంగాలంకరణములు ఐనవి. అంతట పన్నిద్దరు సూర్యులును దివటీలుగా నక్షత్రాలజాలరుతో చంద్రుఁడు గొడుగుగా అగ్నిదేవుఁడు పెట్టు ధూపముతో మేఘాల మేలుకట్టుక్రింద ఏనుఁగైన గరుడుని ఎక్కి, వేదములు వేదములు పఠించుచుండఁగా, నారదాదులు సంగీతము పాడుచుండఁగా, ఆర్భాటములతో పెండ్లికొడుకు విష్ణుచిత్తు నింటికి వేంచేసెను.

విష్ణుచిత్తుండును తగిన విధమున నెదుర్కొని ఆయనకు పాదప్రక్షాళనంబు చేసి లోపలికి గొనిపోయి బంగారుపీటపై కూర్చుండఁబెట్టి షోడశోపచారంబులం బూజించి మధుపర్కంబు సమర్పించి, తాను, భార్య ధారవోయఁగా, కన్యకారత్నమును దానము చేసెను. రంగనాథుఁడును పరిగ్రహించెను. తరువాత యథావిధిగా ఒండొరులు ముత్తెఁపుఁబ్రాలు పోసికొనుటయు కంకణములు కట్టుటయునై మంగళసూత్రధారణమును నెఱవేఱినది. అనంతరము లాజహోమమును, అంతట సర్వమంగళాశాసనముతో పెండిలి పూర్తియాయెను.

ఇట్లు తెలుఁగురాయని యానతిని కన్నడరాయఁడు కృష్ణదేవుఁడు 'ఏమునుఁ దాల్చిన మాల్యమిచ్చు నచ్చిన్నది రంగమందయిన పెండిలి సెప్పుము' అన్న తెలుఁగు రాయని స్వప్నాదేశమును జరిపి 'మున్నుఁ గొంటి నేవ* న్గానదంతయొక్క మగవాఁడిడ' అన్న ఏవను ఆయనకు తుడిచి ప్రియాపరిభుక్తభాక్కథ ఆ కొదువ గప్పినాఁడు.

## కృష్ణరాయని కవిత

కవిగా రాయఁడు భగవంతునిచేత ఎట్టి ప్రశంస గన్నాఁడు, 'పలికి తుత్సే ప్లోవములు జాతి పెంపెక్క, రసికు లౌనన' (1-13) ఇత్యాది సత్యావధువు నుండియు రసమంజరినుండియు ఉద్ధారములుగ ప్రపంచదర్పణమను నొక గ్రంథమున దొరికినవఁట. ఆ గ్రంథములును తక్కినవియు ఎట్లు మాయమైనవో అపరిణత

---

* ఆ మాలాకార సుదాసప్రస్తావమున విష్ణుపురాణమునఁ గాని శ్రీ భాగవతమునఁ గాని హరివంశమునఁ గాని ఈ 'ఏవ' ప్రస్తావము గానరాదు. "మాలాకారాయకృష్ణోఽపి ప్రసన్నః ప్రదదౌ వరాన్." విష్ణుపు. మఱి దానిని కృష్ణుఁడు మనసులోనే దాఁచుకొన్నాఁడు గావలయు, సమయాన ఆప్తునితో ఈ భక్తునితోఁ జెప్పుటకు.

దశలో రాయఁడు ఈయాంధ్రకావ్యమును అసదృశముగా చెప్పినాఁడు వ్యుత్పత్త్యభ్యాస సంస్కృత యగు ప్రతిభ కావ్యమునకు కారణ మని ఆచార్యులు చెప్పినారు. నవనవోల్లేఖ (స్మేష) శాలిని యగు ప్రజ్ఞ ఆ ప్రతిభ అన్నారు. లోకవృత్త జ్ఞానము, శాస్త్రపాండితి, శబ్దశాస్త్రము, ఛందస్సు, నిఘంటు, స్మృతి పురాణేతిహాసాగమ తర్కనాట్యార్థ కామ యోగాది గ్రంథములయు కాళిదాసాది మహాకవుల కావ్యములయు తత్త్వమున ఎత్తును అడుగును తాఁకిన పరిచయము వ్యుత్పత్తి అభ్యాసముచేతను వ్యుత్పత్తిచేతను నిండు సంస్కారము పొందినట్టిది రాయని ప్రతిభ. ఇందులకు ఆముక్తలో ప్రతి వాక్యమును ప్రతిపదమును తార్కాణయే.

ఇందు గ్రంథారంభమున వాడుకగా ఏర్పడియున్న ఇష్ట దేవతాభజన స్థానమున వాడుకగా చెప్పు దేవతలం దలంపక, కృష్ణదేవరాయఁడు తన క్రొత్త వీర వైష్ణవమునకుం దగిన యొక్క క్రొత్త మార్గమును త్రొక్కెను. ఆస్థానాగ్రకవి, పెద్దన మనుచరిత్ర వ్రాయునప్పటికి వైష్ణవుఁ డయ్యెను; కాని అది క్రొత్త. అకృత్యాది నానాదేవతాభజనకత పూర్వసంప్రదాయమును మానఁజాలక, నారాయణునితోఁ గూడ శివుని పార్వతిని వినాయకుని సరస్వతిని బ్రహ్మను స్తోత్ర పాత్రము చేసెను. మఱియు తన యాచార్యుని శఠకోపయతిం గూడ కొలిచెను. అటం గొలుచుట మాత్రముగాక ఆశ్వాసముల యంతమున అన్ని గద్యలయందును 'శఠకోపతాపస ప్రసాదాసాదిత చతుర్విధ కవితామతల్లిక' అని తన్ను నిర్దేశించుకొనెను. అట్లు నిర్దేశించుకొనుచును 'పంకజాక్ష పాదాంబుజాధీన మానసేందిందిర' అనియుం జెప్పుకొనెను. కృష్ణరాయఁడును ఆ శఠకోపతాపసునికే శిష్యుఁడని ఊహింపఁదగును. అయినను పూర్వోక్తక్రమమున గ్రంథాంతమున ప్రస్తావవశమున అంత గొప్ప గురువుగా ఆంధ్రమునను తక్కిన దేశమునను అతి ప్రసిద్ధుఁడుగా దర్శన ప్రవర్తక లక్ష్మణయోగికిం దీటుగా, ఆయనయొక్కయే అవతారాంతరమో యన స్తోత్రమును వ్యాజమునం బలికినాఁడు. మఱి ఆముక్తమాల్యదలో అట్టి నానా దేవతా భజన స్థానమున ఆ దేవతలను మాని సర్వ విలక్షణముగా శుద్ధ వైష్ణవ దేవతలకు మళ్ళి శ్రీ వేంకటపతిని అనంత గరుడ విష్వక్సేనాది నిత్యసూరులను పాంచజన్య నందక కౌమోదకీ శార్ఙ్గ సుదర్శనములను పంచాయుధములను ఇల పన్నిద్దరు సూరులను పన్నిద్దఱాళ్వారులను స్తోత్రము చేసి కావ్యావతారమును చెప్పందొడంగెను. ఆశ్వాసాంత గద్యస్థానమున వటుపగు నొక పద్యమును ప్రత్యాశ్వాస భిన్నముగా నిజపరాక్రమ విజయవర్ణనతో చెప్పెను. పెద్దన యైనను వైష్ణవము ముదిరి పెద్దన్నయ్యంగారు అను అతిగౌరవముతోడి శ్రీ వైష్ణవనామ వ్యవహారముం గాంచిన

దినాలలో కావ్యము మతాచార్య ప్రస్తావమునకు తావుగాదు, ఆయాచార్య స్మరణకు తావు సమయము వేఱు అని తలంచి యుండునేమో. పఱీ ఆముక్తమాల్యదకు సంజీవని యను వ్యాఖ్య వ్రాసిన శ్రీ వేదము వేంకటరాయ శాస్త్రులవారు కవి యీ గ్రంథమున నెచ్చటను తన గురువు పేరు చెప్పలేదు, అని వాస్తవము నైనను సొడ్డుంబోలె తోఁచునట్లు పలికినారు. రాయఁడు ఆముక్తమాల్యద వ్రాయునప్పటికి తన వైష్ణవము ముదిరి పండినందుననే గణపతి శివాదులను చెప్పఁ గూడదని మాని ఆ సంప్రదాయమునఁ గల అల నిత్యసూరులను ఇల నిత్య సూరులను పంచాయుధములను స్తుతించుట. మఱి వైష్ణవము ముదిరియే వ్రాసిన వివేకశాలి పాండురంగ విజయకవి కృష్ణుని ఆదిలక్ష్మిని బ్రహ్మను శారదను శివుని పార్వతిని సేన మొదలియారిని గరుడుని శేషుని పూర్వ కవులను స్తోత్రము చేయుచునే అట్లు గ్రంథారంభమున సకల దేవతల భజించు సంప్రదాయమును పాటించుచునే, వైష్ణవమునకు వెలితి రానీక, ఆనిత్యసూరులతోడ కీరమునకు విష్ణు సహస్రనామము నేర్పు పార్వతి యను మొదలగు విధంబుల తక్కిన యందఱిని వైష్ణవులం గావించెను. మఱి తన గురువునుం గూడ –

> "వాక్కాంతాశ్రయు భట్టరు
> చిక్కాచార్యుల మహాత్మ్మ శ్రీ గురుమూర్తిన్
> నిక్కపుభక్తి భజించెద
> నిక్కావ్య కళా కలాప మీడేరుటకున్."

అని భజించెను. మఱి ఆశ్వాసాంతగద్యముల నాయనందపక 'శ్రీ మత్పంపాపద నాథ నిరవధిక కృపా పరిపాక పరిణత' అని చెప్పుకొనెను. కథికర్ణరసాయన కారుఁడును భట్టరు నాశ్రయించిన శ్రీ వైష్ణవుఁడయ్యె. ఆయనచోట ఆయనను భజించి, తన కావ్యారంభమున శ్రీరంగేశునితోడ బ్రహ్మను శివుని పార్వతిని వినాయకుని సరస్వతిని యథాకారముగా స్తోత్రముచేసి, "అభీష్ట ఫలప్రద పరమ పురుష ప్రార్థనంబును, కావ్య సాధారణ లక్షణోపస్థాప నాభిప్రాయంబున సితరోచిత దేవతా నిరూపణంబులుం గావించి." అని చెప్పి, తాను రంగేశు నొక్కనే భక్తి తాత్పర్యముతో మ్రొక్కి తక్కినవారిని ఊరక "కావ్య సాధారణ లక్షణోపస్థాప నాభిప్రాయంబున నిరూపించితి" నన్నాడు. అట్లనుట ఆ పద్యంబుల భక్తి యను రసప్రాణమును తన నోటితో కొఱికివేయుటయే కదా. 'కః పుతన్ (?)' అనియు 'నందించుతన్' అనియు, 'ఇచ్చున్' అనియు 'ఊసుగాతన్' అనియు, పలికిన ప్రయోజన మేమి ? తత్పరత లేక ఆ మాటలు పలికిన ఆ దేవతలు తన మొగముఁ

జూతురా ? దీనిం గూర్చి శ్రీ వేదము వేంకటరాయ శాస్త్రులవారు తమ కవికర్ణ రసాయన ప్రతియందు "Foot note" గా "ఇది యేమి సమాధానము, తెలివి లేదా ?" అని వ్రాసియుంచినారు. ఆశ్వాసాంత గద్యములందును "పరాశరదేశికేంద్ర చరణ సరసీరుహ సేవకోపసేవక" అని చెప్పుకొన్నాడు. శ్రీ రామాయణ మహాభారత రఘు వంశాదులందుఁ గాని, వైష్ణవాచార్యులె సంస్కృతమున రచించినవానఁ గాని ఇట్టి బహు దేవతాస్తుతి గాని గురుస్తుతిగాని నియతముగా లేదు. కావున ఆముక్తమాల్యద యందలి యీ ఫక్కిక క్రొత్తది, దానియందు మాత్రము కలది. రాయోపజ్ఞము, దాని గుట్టెఱుంగక, యితరులు సరిగా అనుకరింపనైనను చాలకి పోయినది. గురువుం బేర్కొనలే దని తప్పు చెప్పఁదగినది కాదు. అది వట్టి వస్తుకథనమైన, సరే. ఇది దాని తత్త్వము. ఈ క్రొత్త వైష్ణవ దైవతంబులం గూర్చుటయు ఆ మహాకవి కావించిన ఒక నూతన కల్పనయే యగును.

## కృష్ణరాయని కావ్యపు బదకము

దేవుని యానతిని గోదాదేవి రంగమన్నారును పెండ్లియైన కథం జెప్పవలసెను. అందులకు విల్లుబుత్తూరిలో విష్ణుచిత్తుఁడు ఆమెకు నాయన కాఁదగిన యసాధారణ భక్తుడుగా నన్న తెలుంగును ఆయనయొక్క ఘనతనుం జెప్పుట ప్రాప్తించినది. కావున గ్రంథమునకు ఆతేడాశ్వాసములదానికి విష్ణుచిత్తీయమనియు పేరు రాఁదగినట్లు మూఁడునుంబరక యాశ్వాసములు — 270 పద్యములు — గ్రంథమున మూఁడవ భాగము ఆ కథ యైనది. గోద జనన వర్ధన పరిణయములకు ఆముక్తమాల్యద యను పేరునకు తగినట్లు 200 పద్యములు — గ్రంథమున మఱి యొక మూఁడవభాగము నకు చెందినది. ఆనుషంగికములకు యామునకథా వర్షా శరద్రాజనీతులకు 280 పద్యములు, గ్రంథమున మఱియొక మూఁడవభాగము ఐనది. తక్కిన లేశము ప్రకీర్ణకముగా కవి కావ్య ప్రస్తావనాదికమునకు ఐనది.

కావున ఇందు కొంత కావ్యరసదోషములలో చెప్పిన

"అఙ్గినోఽననుసన్ధాన మనఙ్గస్య చ కీర్తనమ్
అతివిస్తృతి రఙ్గస్య............" సా. ద.

"అఙ్గాతివిస్త రాఙ్గ్యననుసన్ధా నానఙ్గాభిధాన."

హైమ కావ్యానుశాసన.

అనునవి కలిగినవి. అందు "అఙ్గస్యాప్రధానస్య అతివిస్తరేణ వర్ణనమ్ –" యథా – అని హేముఁడు వృత్తి వ్రాయుచు హయగ్రీవవధ హరవిజయ కాదంబరీ హర్ష చరితాదులనుండి ఉదాహరణములం జెప్పి, శిశుపాలవధను కైకొని "................శిశుపాలవధాదౌ చాదితః ప్రకృత ప్రతిజ్ఞాన్ని విజయ బీజోపక్షే పావగాధ వ్యాప్తిమ ద్వీర రసానుబన్ధేఽపి, త దనఙ్గత శృఙ్గారాఙ్గీభూత తత్తదృతూపవనవిహార పుష్పావచాయ మజ్జనాది వర్ణనాసు అత్యాసక్తిః త దిత్థమ్ అప్రస్తుత వస్తు విస్తృతిః ప్రస్తుత రసప్రతీతి వ్యవధానకారి ణ్యపి మహాకవిల క్ష్యేషు భూయసా దృశ్యతే ఇతి తత్త్వం త ఏవ విదన్తి." అని ఆ విషయమును తప్పనఁబోయి మాఘభారవ్యాదులకు జగన్నిరూఢమైన మహాకవికీర్తిం దలఁచి అనఁజాలక విడిచిపెట్టినాడు. "వీర రస ప్రధానమైన శిశుపాలవధ కావ్యమున వీరరసానుబంధమున్నను, దానితో అసంగతమై అటప్రధాన మగు శృంగారమునకు అంగమగు ఋతువులయు ఉపవన విహారము యొక్కయు పుష్పావచాయము యొక్కయు జలక్రీడ మొదలగు వానియు వర్ణన మెండుకొన్నది. ఇట్లు అప్రస్తుతవస్తువిస్తరము ప్రస్తుత రసప్రతీతికి అడ్డము కలిగించునదైనను అది మహాకవుల లక్ష్యములందు మెండుగా నగపడుచున్నది. మఱి యందుల తత్త్వ మేమో, అది వారికే ఎఱుక", అని ఆ తప్పు తేలిపోవునట్లు పలికినాఁడు. అప్రస్తుతముల పెక్కువ గల మాఘభారవులం గూర్చి వ్యాఖ్యాతృ చక్రవర్తి యనియే కాక ఆలంకారిక చక్రవర్తియు ననఁదగిన మల్లినాథసూరి సర్వ ప్రశంసగా ఇట్లు చెప్పినాఁడు. 'పూర్ణావర్ణనా' అనియు 'శైలాద్యాని బహుశో వర్ణితాని' అనియు ఉత్కర్ష చెప్పినాఁడు —— మాఘమున

> "నే తాస్మిన్ యదునన్దనః స భగవాన్ వీరః ప్రధానో రసః
> శృఙ్గారాదిభి రఙ్గవా న్విజయతే పూర్ణా పున ర్వర్ణనా
> ఇన్ద్రప్రస్థగమా ద్యుపాయవిషయ శ్చైద్యావసాదః ఫలం
> ధన్యో మాఘకవి ర్వయం తు కృతిన స్తత్సూక్తిసంసేవనాత్"

మఱియు ..............

> "క్షుభ్యద్భావతరఙ్గితే రససుధాపూరే మిమఙ్క్షన్తి యే
> తేషా మేవ కృతే కరోమి వివృతిం మాఘస్య సర్వఙ్కషామ్."

భారవి యందును ——

> "నారికేళఫల సమ్మితం వచో భారవేః సపది త ద్విభజ్యతే
> స్వాదయన్తు రసగర్భనిర్భరం సార మస్య రసికా యథేప్సితమ్.

నేతా మధ్యమపాణవో భగవతో నారాయణ స్యాంశజ-
స్త స్యోత్కర్షకృతే త్వవర్ణ్యతతరాం దివ్యః కిరాతః పునః
శృఙ్గారాదిర సోఽఙ్గ మత్ర విజయీ వీరః ప్రధానో రసః
శైలాద్యాని చ వర్ణితాని బహుశో దివ్యాస్త్రలాభః ఫలమ్."

కావునసె ఈ విషయములం గూర్చిన సమాధానప్రయత్నముగా ఆముక్తమాల్యద వ్యాఖ్యయగు సంజీవనియందు తత్కర్త రసికహృదయ చక్రవర్తి శ్రీ వేదము వేంకటరాయశాస్త్రిలవారు తదుపోద్ఘాతమున అనలిచ్చినారు- "ఇందు ప్రసక్తము డింద్రై అప్రసక్తము మెండై నదన్నమాట ఒప్పుకొనవలసినదే. ఈతీరు మనువు నందునుంగలదు. సంస్కృతములో కావ్యతల్లజమైన శిశుపాలవధ మందును మిక్కుటము. అయినను 'నానృషిః కురుతే కావ్యమ్.' అని యున్నది. మఱి ఋషులు ఉపదేశహీనముగా కావ్యము చేయరు.

కావ్యం యశసేఽర్థకృతే
వ్యవహారవిదే శివేతరక్షతయే
సద్యః పరనిర్వృతయే
కాన్తాసమ్మితత యోపదేశయుజే.

అని ఆలంకారిక సమయమందును ఉపదేశమె అంతమున సర్వోత్కృష్టముగాఁ జెప్పఁబడినది. కావున కవి ఉపదేష్టవ్యతమంబులగు కతంబున భక్తిపారవశ్యమున విష్ణుచిత్త యామున కైశికగానలంపటుల కతలం గూర్చినాఁడు. వ్యవహారబోధకై రాజనీతిని సద్యఃపరనిర్వృతికై ఋతువులను, అశివక్షతికై అమ్మవారి చరితమును, ఉపదేశమున కై అపూర్వోక్తములతోడి హరిస్వరూపమును వర్ణించినాఁడు, మఱియు నిటంప్రతిపాద్యమానమైన విశిష్టాద్వైతము ఉక్తావసరంబున విష్ణుచిత్తులవారు మాత్రమే కల్పించుకొన్నట్టిదిగాదు. ఇది అనాదిసూరిపరంపరా సంప్రదాయాగతము అని హెచ్చరిక సేఁతచేత దాని పరమసిద్ధాంతమును నిరూఢిగావించునాఁడై మహాకవి పృక్ప్రసుతులైన విష్ణుచిత్తులవారి పావన చరిత్రమే గాక, శ్రీ కైశికగాత్రు యామునమునుల తాదృశచరిత్రమునుగూడ విస్తరించినాఁడు. సంప్రదాయమునకు క్రమము కుదురుటకై విష్ణుచిత్తయోగికన్న ఇవలివారైన యామునాచార్యులను ఈ యర్థకంటెం బూర్వులఁగా ప్రతిపాదించుట. మఱి దాసరి ఎవరికి ఉపదేశించినాఁడుఅని యాక్షేపమేని, బ్రహ్మరాక్షసునకుఅని ఉత్తరము, భూత

పూర్వునిగా లక్ష్మణాఖ్యయోగీంద్రుని అతనికన్న చిరకాలపూర్వుఁడైన బ్రహ్మరాక్షసుఁడు ప్రస్తావించుచు అట్టి యేష్యంబులు తన దివ్యజ్ఞానంబుచే నెఱింగినవని చెప్పినాఁడు. యామునాచార్య కాలవ్యత్యాసమునకును ఈ దివ్యజ్ఞాన సమాధానమునే చెప్పఁదగును.

ఋతురాజనీతివిస్తరము లప్రసక్తంబు లన్నందులకు సమాధానము-అతఁడు వైరాగ్యోత్పత్తికై విప్రపఠిత శ్లోకమును వినవలయును; అందులకై ఆవిప్రుఁడు దానిని వీథితిన్నెపై గోష్ఠిలోఁ బాడవలయును; వీథితిన్నెగోష్ఠికి వేసవి యనుకూలతరము; అట్లు వేసవివర్ణన ప్రసక్తమైనది. విద్వాంసుఁడును ధార్మికుఁడును అగు (క్రొత్త) దొర యేలుబడిలో సుభిక్షముతప్పదు. అందులకు సువృష్టి వలయును. అట్లు వర్షాశరత్తులు ప్రసక్తించినవి. శరత్తులో జైత్రయాత్ర సార్వభౌమ ధర్మము. అందుకై రాజనీతి ప్రసక్తము. కథ వివాహాంతరము. వివాహమునకై అయోగవిప్రలంభము వలయును. అందుకై వసంతమును మించిన ఋతువు లేదు. ఇవి యెల్ల నిట్లు ప్రసక్తములైనవి." అని (ఈ ప్రసక్తతా నిర్ణయము వ్యాఖ్యాత కవిహృదయములో దూఱి కనుగొన్నట్లు ఉన్నవి!)

క్రొత్త మతాభినివేశాతిశయముతో నున్న తన్ను రసజ్ఞుని గోదాకల్యాణమ్ముఁ జెప్పుమని దేవుఁడు ప్రత్యక్షముగా ఆనతిచ్చినందున, రాయఁడు ఆయవకాశమున ఆంధ్రమున కావ్యమార్గముననే తన్మతవిధానరహస్యములం బ్రకటించు తలంపుఁగొనుటయు న్యాయ్యము. దానిని అత్యద్భుతముగా నెఱవేర్చినాఁడు. గొప్ప విద్వాంసుఁడు సభలో చేయు వాదక్రమమున, తన సభలో అట్టి యెన్ని వాదములో ప్రవర్తిల్లఁగాఁ జూచి యెఱిఁగిన ప్రగల్భుఁడు 'అందులో నొక మేటి కభిముఖుండై ....III-6, 'నీ వేమంటివి' రిమ్మంచు....' III. 7. అని జయశాలి ధర్షించు ధీరతను, ఓడినవారు 'సెలవులు నాకుచు' IV-17 అని నిర్గమించి ఇండ్లకు చేరిన దేబెతనమును నిపుణముగా వర్ణించి కన్నులకుఁ బ్రత్యక్షమగునట్లు నిరూపించినాఁడు. వాదపు వివరమును జయమును చెప్పి నారాయణుండ పరతత్త్వమని మఱి చెనకరాకుండ నిర్ణయించి ఆ పరమేశ్వరుం గనుటకుఁ దగిన యోగంబుఁ జెప్పెదనని—

> "తత్త్వేన యశ్చిదచిదీశ్వర తత్స్వభావ-
> భో గాపవర్గ తదుపాయ గతీ రుదారః
> సన్దర్శయ న్నిరమిమీత పురాణరత్నం
> తస్మై నమో మునివరాయ పరాశరాయ."

అని యామునాచార్యుల మెప్పుగన్న పురాణరత్నమునుండి ఖాండిక్యకేశిధ్వజ సంవాదమును విపులముగా నుదాహరించుట తన్మర్మజ్ఞత యగును.

ఆ సంవాదము III-'4 మొదలు 39 వఱకును 75 పద్యములు విష్ణుపురాణ షష్ఠాంశ షష్ఠసప్తమాధ్యాయములకు నూఱయేఁబది శ్లోకములకు అనువాదము. వస్తువునకుం దగిన యుదాత్తశైలిలో నున్న యా యార్షవాక్కును తెనుఁగున నెంత ప్రౌఢము గాను సుబోధముగాను అనువాదమని తోఁపక తన సొంత యుపన్యాసమని తోఁచునట్లును రచించినాఁడు! ఇది అనువాదకవనమునకు, శృంగారనైషధానుకారి మర్గదర్శకము. నాలుగుశ్లోకాల యుదాహరణము—

(11) అనాత్మ న్యాత్మబుద్ధి ర్యా
చాస్వే స్వ మితి యా మతిః
అవిద్యా తరు సంభూతి-
బీజ మేత ద్ద్విధా స్థితమ్.

(66) ఆత్మకాని మేన నాత్మబుద్ధియును, న-
న్వంబునందు మిగుల స్వత్వమతియు,
నవనివర, యవిద్య యను మహాతరుపు ను-
త్పత్తి కీద్వయంబు విత్తుమొదలు.

(19,20) అనేక జన్మ సాహస్రీం సంసారపదవీం వ్రజన్
మోహశ్రమం ప్రయా తోఽసౌ వాసనా రేణు కుణ్ఠితః
ప్రక్షాళ్యతే యదా సోఽస్య రేణు ర్జ్ఞానోష్ణవారిణా
తదా సంసారపాన్థస్య యాతి మోహశ్రమః శమమ్.

(70) జని సాహస్ర బహు ప్రయాణ మగు సంసారంపుఁ ద్రోవన్ సదా
చనుచుండు న్ఘనమోహఖేద మలమన్ సంసారిపాంథుండు, వా-
సన లన్ ధూళి ముసుంగు గాఁగ, నెవ్వడేన్ జ్ఞానంపు టుష్ణోదకం-
బునఁ దత్క్షాళన సేయు, వాని కపు డమ్మోహశ్రమంబున్ జనున్.

(23) మన ఏవ మనుష్యాణాం కారణం బన్ధమోక్షయోః
బన్ధాయ విషయాసఙ్గీ, ముక్త్యై నిర్విషయం మనః

(78) ప్రాణికోటి కెల్ల బంధంబు మోక్షంబు
చేరుటకును మనమ కారణంబు;
విషయసంగి యైన, విను, బంధకారి;
నిర్విషయ మైన, ముక్తివిభవకారి.

(79) యచ్చ మూర్తం హరే రూపం, యాదృ క్చింత్యం నరాధిప,
త చ్ఛ్రూయతా, మనాధారా ధారణా నోపపద్యతే.

(80) ప్రసన్నవదనం చారు, పద్మపత్రోపమేక్షణం
సుకపోలం సువిస్తీర్ణ లలాటఫల కోజ్జ్వలమ్.

(81) సమకర్ణాంత విన్యస్త చారు కుణ్డల భూషణమ్
కమ్బుగ్రీవం సువిస్తీర్ణం శ్రీవత్సాఙ్కిత వక్షసమ్.

(82) వళిత్రిభఙ్గినా మగ్న నాభినా హ్యుదరేణ చ
ప్రలమ్బాష్టభుజం విష్ణు మథ వాపి చతుర్భుజమ్.

(83) సమస్థి తోరు జఙ్ఘం చ సుస్థితాఙ్ఘ్రివ రామ్బుజమ్
చిన్తయే ద్బ్రహ్మభూతం తం పీతనిర్మలవాససమ్.

(84) కిరీట హార కేయూర కటకాది విభూషితమ్.

(85) శాఙ్గ శఙ్ఖ గదా ఖడ్గ చ క్రాక్షవల యాన్వితమ్.
వరదాభయహస్తం చ ముద్రికా రత్నభూషితమ్.

(86) చిన్తయే త్తన్మయో యోగీ సమాధా యాత్మమానసమ్.
తావ ద్యావ ద్దృఢీభూతా త త్రైవ నృప, ధారణా.

(87) వ్రజత స్తిష్ఠతోఽన్యద్వా స్వేచ్ఛయా కర్మ కుర్వతః
నాపయాతి యదా చిత్తాత్ సిద్ధాం మన్యేత తాం తదా.

(84) మఱి నిరవలంబ ధ్యానంబు పొందువడదు గావున, ధారణా
ధ్యాన విషయంబై శుద్ధంబగు స్థూలరూపాంతరం బయ్యదియంతు
వకుఁ గలదు, దాని నవిస్తరంబుగాఁ జెప్పెద, నాకర్ణింపుము —

(౮౫) శరదిందు చకచక స్మయవ త్ర్పసన్నాస్య,
దొడ్డ కెన్దమ్మి కన్దోయివాని,
సతికత్ర్మ గల్లభా గాభోగ ఫాలాఢ్య,
మకరాంక రత్న కర్ణికలవానిఁ
గాంబ వోద్య త్ర్చీపిడంబి వృత్త శిరోధి,
సిరి పొల్చు మచ్చ పేరురమువానిఁ
నతనాభి యుత వళిత్రితయ శాతోదరు,
జానులంబి చతుర్భుజములవానిఁ

గరివరకరోరు, రుచిరజంఘామనోజ్ఞు.
సమత బొందిన పదపల్లవములవాని,
హైమవసను, గిరీటహారాంగదాది
కలితు, శంఖరథాంగాదు లలరువాని,

(౮౬) శ్రీవిష్ణు నీగతి చింతింపవలయుఁ ద-
న్మయుఁడయి యోగి క్రమంబుతోడ;
నొక్క యుంగము మున్ను చిక్క లో భావించి,
యది దృఢం బగుటయు, నవలి యంగ-
కము మఱి చింతింపగాఁ దగు, నట్టి య-
భ్యాసంబువలన నయ్యవయవి మఱి
నడచిన నున్న మానక యెద్దియేనియుఁ
జేయుచున్నను మదిఁ బాయఁ డేని
యతని సామ్యంబు గని ముక్తుఁ డగు; సురాది
భేద సంజన కాజ్ఞాన మేదఁ బిదప
వలము కల్యాణగుణముల హరికిఁ దనకు
లేని భేద మెవ్వాఁడు కల్పింపఁగలఁడు?

ఇంత వివరముగా భక్తియోగముఁ జెప్పి, అట్లు తటాలున ఒక్క రాత్రిలో ముముక్షువైన ఆ పాండ్యరాజునకు "మఱి దీనియం దొక్క కొఱత గలదు. అంత

రాయంబు నొందినఁ బునర్భవంబుఁ బొందించి మఱి ముక్తిఁ జేర్చు. అట్లగుట నింత కంటె సులభోపాయం బాయోధనంబున సవ్యసాచి యగు నర్జునుండు గాండీవి కుపదేశించిన శరణాగత ధర్మంబు నిరపాయ ధర్మంబ"ని వైష్ణవమత రహస్యోపదేశమును సమగ్రము చేసి విరమించెను.

విష్ణుచిత్తయోగి "ఇతపు రాపఠిత శాస్త్రగ్రంథ జాత్యంధుఁ" డైనను పురాకృత పుణ్యవశమున పుట్టు ప్రపన్నుండై భగవద్భాగవత కైంకర్యైకపరుఁడుగా నున్నవాఁడు అట్లు ఆకస్మాజ్ఞానియై దివ్యసూరులలో మఱెవ్వరికి లేని 'పెరియాళ్వార్' అని 'పెద్ద' అను నుపపదమును పొందెనాయన. తనకు సాక్షాత్కరించిన దేవుని ప్రేమమీఱ, నాయన కొమారునిం బోలె, దృష్టిదోషపరిహారముగా ఆశీర్వదింపవలయు నను తలంపు తనంతట చిత్తమున మొలకెత్తెనాయన. ఆదేవుఁడు పెండ్లికాఁగోరిన 'ఆపిన్నదానికి' నాయన. తనకు మామగారును కాఁబోవువాఁడు, తాను పాడిన 'పల్లాండు' – జయజయ – వేదమునకు ఓంకారమువలె ద్రావిడవేదమునకు ప్రథమమంగళగీతము కాఁగన్నవాఁడు. అట్టి ఆయన చరితముం జెప్పుటకు రాయఁ డిట్టి నవకాశము సంపాదించుకొని ఆదెంత చక్కఁగా చెప్పినాఁడు!

అట్లే గోదాదేవి భక్తిపూరిత శృంగారమును మఱెందును కావ్యములఁ గన్నది విన్నది కాదు. కాళిదాసు కుమారసంభవములోని పార్వతి పెండ్లికథ తనకు సాటిరానిదే ఐనను వేఱు తెలుంగుది,

"క్లిష్టచన్ద్రి మదయోః కచగ్రహై రుత్పభార్పితనఖం సమత్సరమ్
తస్య తచ్ఛిదుర మేఖలాగుణం పార్వతీరత మభూ దతృప్తయే."

అని ముగిసినట్టిది, ఈ మడి రచనకుం బ్రక్కనఁ బేర్కొనఁదగినది కాదు.

"............ ఎమక్కాగ
వన్దో వి జ్ఞాఙ్గా శవదరిత్తాళ్; కున్దాద
వాళ్వాన వైగున్దవాఞ పోగ న్దన్నై యిగళ్న్దు.
ఆళ్వార్ తిరుమగళారాయ్."

"మనకోసము గదా ఇక్కడ ఆండాళమ్మ అవతరించినది, ఇంచుకయు కొదువలేక (పరిపూర్ణ మగు) సుఖము గలిగియుండు శ్రీవైకుంఠమందలి నాథుని తోడియట్టి భోగములను విడిచి విష్ణుచిత్తుని కూఁతురై!"–అని తనయవతారమునకు ప్రశంసగన్నట్లై పుట్టి, "విణ్ణాయ్ పఱ్ఱుత్తాళ్," "పిందెనానే (జ్ఞానభక్త్యాదుల) పండైనట్టిది ఆమె. మఱియు ఆమెంగూర్చిన

వానిని ఆచార్యులు ఆనతిత్తురు– "వట్టి దేహాత్మాభిమానులకును, ఆత్మస్వరూపజ్ఞానము గల ఋషులకును వరమాణు పర్వతముల వాసి. ఋషులకును ఆళ్వారులకునుం గూడ వరమాణు పర్వతముల వాసియే. ఆళ్వారులకును పెరియాళ్వారులకును అంతయే. ఆ పెరియాళ్వారునకును ఆయనకూతురు గోద–ఆముక్తమాల్యద–కునుం గూడ ఆ వరమాణు పర్వతముల వాసియే కలదు" అని. ఈ వింటె వండైన మాట మనస్సున నాటినందునం గాఁబోలు–ఆ శిశువు దొరకినది, అమ్మ గో మెప్ప పెంచినది యని యాదరాబాదర చెప్పి రాయఁడు తద్వయఃసంధిని వర్ణింప బోవంగట. 'పతి సంయోగసులభ' మగు నా వయః సంధి అంకురించినది మొదలు ఆమె నిరంతరమును ఉన్మాద పర్యంతమైన ఉత్కంటాయోగ విప్రలంభమును అనుభవించుచుండినట్లే యున్నది ఆమె చరితము. భక్తి ప్రపత్తులు దేవుని శేషముసు దేవుని సొత్తును ఐన జీవుని ప్రేమచే తత్కైంకర్యమునకు వంచును. ఆప్రేమ వలు తెఱంగులది, స్వామినౌకరులని, మిత్రులది, పితపిత్రులది ఇత్యాది. అందు కాంతకు కాంతుని యందుగలది, ఈ యన్నివిధములయు మొత్త మనందగినది మాధుర్యరూప పరిణతింజెందినది శ్లాఘ్యతమ మగును. మగవారి చిత్తమున ఆ భావము కలుగుటకన్నను స్త్రీ చిత్తమునం గలుగుట స్వాభావికతరమును రమణీయతరమును అగును.

"Women are more fortunate than men having quicker hearts than they. Psychic science puts them as more mediumistic and quicker vehicles of spiritual influence than men. Psychology discovers greater sympathetic and responsive character in them than in men. Biology recognises more impulsive sacrifice and anabolic tendencies in them than in men, thus explaining to us why Nature wisely ordained them rather than men to the office of child-bearing by long long selection and evolution...............World - forgetting and world-forgot, self forgetting and self forgot, the Gopis moved irresistably where the Music of Krishna's flute drew them."

కావున గోపచిత్తమందలి ప్రగాఢతమమైనట్టి యది ప్రకృష్టతమమైనది. ఆమె ప్రేమ పరవశయై, తా బ్రాహ్మణియే సిందు గొల్లతయైపోయెను. ఎప్పుడును ఆమె ఆ పాటలలోనే మునిఁగి ఒళ్ళు తెలియక యుండెను. అట్టి యామె పెండ్లిం జెప్పుమని దేవుఁ డనుట రాయని భాగ్యము. రాయఁడు సంప్రదాయముగా నెఱింగినదానికి భంగ్యంతరము గల్పించి ఆమెచే ఆ హరి యెప్పుడును తన్నుఁ గామించినవారిని అసడ్డచేసి వేధించుటేకాని వేఁడుకుఁగఁ దన్ను మార్గమున భగవద్విష యోద్ధృత

రహస్యమును ఇరువది పద్యముల తదుపాలంభమును రసము చిప్పిలఁ జెప్పించి, రాధపై ఈసుఁ జెంది "గోపికాళికిఁ బొక్కఁగఁ జేసి తద్రుచిరభోగము గుత్తగ నీవ కైకొనవె." అని చెప్పించి, గోపికల విరహబాధలకు చోటును సాక్షియునైన యమునను 'వేడి వెలుగు కూఁతురవు నీవు యమున చెల్లెలవేనే' అని తిట్టించి, ఆమెతీఱు నెల్లచూచుచును పలుకు లెల్ల వినుచును ఉన్న చెలులు నీవు పోయిన జన్మాన సత్యభామవు గావా యన్న జ్ఞాపికకు తజ్జన్మాంతరపుఁ గ్రీడా ప్రపంచము చిత్తమునఁ దోఁపఁగా తాను ఏడిచి ప్రాణత్యాగము సేయ సంకల్పించి చెలుల మాటలకు ఊఱడి ఆయూరి దేవునిఁ గొలిచి తత్ఫలముగా ఆయనచే ప్రతి బోధితుఁడై యిచ్చకు తగినట్లు నాయన సమకూర్పఁగా పెండ్లియైనది. దీనిని రాయఁడు మిక్కిలి భక్తి తాత్పర్యముతోనే చెప్పినాఁడు.

'రంగమందు పెండిలియైన యప్పిన్నది' ద్రావిడి. ఆమెకు 'కోద' యని పెట్టిన పేరైనను తచ్చరితముంబట్టి 'చూడి కొడుత్త దెవి' యను ద్రావిడనామము కలిగినది. దానికి సంస్కృతపర్యాయము ఆముక్త (= 'చూడిన' = తాల్చిన) మాల్యద (మాల్యమును [కొడుత్త =] ఒసంగినట్టినది–దేవి). నాయన యాయూరి యుదజ్మహాలయ నాథునికోసము కట్టి బుట్టలో నుంచిన మాలను, ఆయనను కనుమొఱంగి, తాను ధరించి ఆ తనయందమును బావినీటి నీడలో చూచుకొని తాను తన మనసులోని నాథునికి తగుదునని తనిసి తివిచి మరల బుట్టలో యథాపూర్వముగా పెట్టుచుండినది. అది యెఱుఁగక ఆళువారునాయన ఆ మాలను అట్లే కొనిపోయి స్వామికి సమర్పించుచుండెను. అట్లు నిజకాంతాముక్త పూర్వము ప్రవృద్ధ పరిమళాది గుణము అసి పెరిగెన యాసతో ఆ దేవుఁడు దానిం దాల్చి వేడుకఁగులుగా సంతసించుచుండెను. ఆమె తాను మాలను మును దాల్చుట అట్లు చేయగూడదను అజ్ఞానము చేతనా! చేసిన నేమి యను అవినయము చేతనా? విష్ణుచిత్త స్వామియింట పెరుఁగుచున్న యామెకు ఆపాటి యుక్తాయుక్తవివేక వినీతులు లేకయుండునా? తాను భూదేవి యవతారమగుటచే ఆ వాసనాబలమున తనకు దానిని ఎత్తి తాల్చు ధీరత తనంతట కలిగినది. కూడదను నిషేధము తోఁపలేదు. నాయనను కనుమొఱఁగుట సద్యస్తత్ప్రీతి వారణ మాత్రమునకు. తాఁ దాల్చుటయు నీడలో తన సొబగుం జూచుకొని తనియుటయు బాలికాసులభ సౌభాగ్యాభినివేశ మత్సరమున. ఆమాలను సమర్పింపఁగా, స్వామికి సంతోష మతిశయించుట ఆయనకును

"తదఙ్గ స్పృష్టానా ముపనతవతాం స్పర్శన మపి
ప్రతీకా రోఽనఙ్గవ్యథిత మనసాం కోఽపి గదితః"

"ఆలిఙ్గ్యన్తే గుణవతి మయా తే తుషారాద్రివాతాః
పూర్వం స్పృష్టం యది కిల భవే దఙ్గ మేభి స్తవేతి"

"దయితయా గ్రథితా స్రగియం మయా
హృదయధామని నిత్యనియోజితా
గలతి శుష్కతయాపి సుధారసం
విరహదాహరుజాం పరిహారకమ్."

ఇత్యాదిన్యాయమున దానివలన తద్విహారవినోదము కలుగుటచేత. 'ఒక్కొక సంకేతము గా కతఁడ రస న్నేఁ గానే' అని తెలుఁగువల్లభదేవుఁ డన్నాఁడు గదా.

ఆ దినమువఱకు ఆమె 'ఆముక్తమాల్యద' కాదు. ఏలన దానిని స్వామికి తాసీయ లేదు. తాను ముందు తాల్చి మరల బుట్టలోపెట్టుట ఎఱుంగక దానిని నాయన స్వామికి సమర్పించుచుండెను. ఒకనాఁడు ఆమె మాటను తలఁదాల్చుట తటాలున వచ్చిన నాయన చూచి అపచార శంకఁ జెంది, నాఁడు దానిని స్వామికి కొని పోకపోఁగా, స్వామి ఖేదపడి ఆయనను స్వప్న మనుగ్రహించి, తనకు నిత్యము అట్లు అమ్మాయి తాల్చి తీసిన మాలనే, తచ్ఛిరః స్పర్శచే పరిమళాద్యతిశయము గల దానిని సమర్పించి తన్ను సంతోషపెట్టు మని ఆనతీయఁగా ఆ మఱునటిదినము నుండి ఆయన నట్లు చేయఁజొచ్చె. "అమ్మ, దీనిని నీతలలో ఉంచుకొని ఈవే, స్వామికి అది భోగ్యతరమగునట" అని చెప్పి, స్వామికి అట్లును సేవచేయుటచే తనకు ప్రియము అని ఆవినయశాలిని గోపికా న్యాయమున కా దనక అట్లే తలనుంచుకొని తీసి యీఁజొచ్చె, దాన తాను స్వామికి 'ఆముక్త మాల్యద' అయినది. ఆళువారు నాయనయు నాఁటినుండి ఆమెయందు తన్ను కాపాత తనకు కూఁతురై వచ్చిన లోకజనని తన దొరసాని (= ఆండాళ్) యను భావముతోనే ఆమెకు తాను నాయన యైతివిగదా అని భక్తిప్రపత్తుల నమ్మకము దృఢతరమాయెను. అనుంగుకూఁతురు పామరత్వమును 'ఈబుడు లెంత!' 'ఈ నెట్టికశీల' అని వాగారంభము పొందుచు యశోద జనకులకుంబోలె పీడక యుండెను.

ఈ యాముక్తమాల్యద శృంగారచరితము సాహిత్యప్రపంచమున అనన్యా దృశము, తనకు తాన సాటియైనది. ఆమె అయోగతరమున సంయోగసాధనకై ప్రత్యాగదశలో 'మడల్ ఏరాద' ('= తాటిమట్ట యెక్కుట') దానికి పైపైన యున్మాద

దశలో జాతిలో తా బ్రాహ్మణియగుట మఱచి, భావమున గొల్లతయై ఆపూర్ణాభినివేశమున గోపాలకృష్ణ సంశ్లేషముం జెందుటకు వారినోము నోచినదని దివ్యప్రబంధమునం జెప్పఁబడినది. మఱి యిందన్ననో 'సత్య నీ వహహ, కావా భామినీ!' యని యన్నట్లు సత్యభామయను పూర్ణాభినివేశమున పూర్వావతారములయు కృష్ణునియు రాధాయమునాదులయు ఉపాలంభము మొదలైనవి చెప్పఁబడినవి. ఇవియు దివ్యప్రబంధ సంప్రదాయమునకు ఎడయనివే. 'తాటిమట్ట యేక్కుట' యనఁగా లజ్జపోనాఁడి తల విరబోసికొని తాటిమట్టపై కూరుచుండి వీథుల లాగించుకొనుచు 'చూడరమ్మా. నాకాంతుఁడ. నన్ను ఏదశకు తెచ్చినాఁడో! మీరైన తగఁజెప్పి కూర్పరమ్మా' అని ఆగాత్యముచేయుట. అట్టిది యఱవసాహిత్యమున తఱచును ప్రసిద్ధమును. మఱి యీ యున్మాదమును ఇట్టి యుపాలంభమును రసవత్తరములని గ్రహింపఁబడినవి.

అట్లే యామునచరితమందును, పంద్రెండేండ్ల బాలుఁడు ఆయామునుఁడు.

"న వయం కవయ స్తు కేవలమ్
న వయం కేవల తంత్ర పారగాః
అపి తు ప్రతిపాది వారణ
ప్రకటాటోప విపాటన క్షమాః"

అనియు,

"ఆశైలా దద్రికన్యా చరణకిసలయ న్యాస ధన్యోపకణ్ఠా
దారక్షో నీత సీతా ముఖకమల సముచ్ఛ్వాసహేతోశ్చ సేతోః
ఆ చ ప్రాచ్య ప్రతీచ్య క్షితిధరయుగళాదర్క సోమావతంసాత్
మీమాంసా శాస్త్రయుగ్మ శ్రమ మృదితమనా మృగ్యతాం మాదృశోఽన్యః"

అనియు ఆత్మోద్ధత్యముతో ఆతఁడు రాజసభకు పోయి వాదించి గెలిచి తన మతమును స్థాపించినవాఁడు. విశిష్టాద్వైతమును శ్రీభాష్యముచేఁ ఆచంద్ర నిశ్చలముగా స్థాపించిన రామానుజాచార్యుల ప్రాచార్యుఁడు తత్ప్రేరకుఁడు మహాస్థానాగ్రాసనాధిపతి యగు రాయని చిత్తమును చూఱకొని యుండెను.

"సంగతియె యోయి, యిసుమంత రింగణావు,
తత్త్వ నిర్ణయ వాదంబు దరమె నీకు ?"

అని చమత్కారముగా లాఘవము తోఁపఁ ఆ రాజుచే పలికించి, ఆ కథకు రసము మీఱ నావృత్తిచేయు కుతూహలమును అఁపుకొనలేక పోయెను. కావున దానిని అతిచమత్కారముగా రచించి తీర్చుకొనెను.

మఱి గోదయవతారమునకు కారణము దేవుని యారాధనకు తత్కథల గానము అత్యంతసులభోపాయ మని ఆయన సొంతముగా తన వరాహదంష్ట్రమీఁద నవిలాసముగ నిలపిన భూదేవికిం జెప్పటయు, ఆమె "అట్లుగా !" అని ఆశ్చర్యపడి లోకోపదేశమునక కాక, తాను సొంతముగా అది చేసి చూతమను కుతూహలముం గొనుటయు ప్రకరణవశమున ఆయుః జ్మ హాలయ ప్రభువును ఆళువారుతో 'అహరహంబును విప్రలంభదం భేరి తాగాధ గాథార్థ సమేత గీత రనంబునం ప్రొద్దుపుచ్చుటకంటెను పరమ తపం బున్నదే.' అని అట్టి పాఎ క్షప్రఫలదమగు గొప్ప తపస్సు అని రాయఁడు దానిని గ్రహించి తాను చిత్తమున నాటుకొను నవకాశముగొనుటకు కైశికపురాణమును ఏటేట కార్తికశుక్లద్వాదశియందు వినుచుండువాఁడు ఏకాదశీవ్రతనిష్ఠుఁడు తాను దేవుఁడు ఆపెండిలిం జెప్పుమన్నందున ఇట్లు గ్రంథమున విస్తరింప దమకవడినాఁడు.

కుందరదాగ్ర నెన్నొసల గుమ్మడిగింజ తెలుంగు పొందు మృ
ద్బిందువుఁ దీర్చి, చెందిరము పేచకశీర్షముపైబలె న్గటిం
జందుర కావిజీ బమరఁ జల్లని రేయిటి తట్టు పు న్గళి
న్విందులఁ దేల్చ. నూనెముడి వెంట్రుకలుణ తడి తావు లీనఁగణ

బోటి గట్టిన చెంగల్వపూవు బెత్తుఁ
దరు వరిణ తోరు కదళమంజరియు గొనుచుఁ
బోయి గుడినంబి విజనంబుఁ జేయఁ జొచ్చి
మ్రొక్కి వేదికఁ బలువన్నె మ్రుగ్గు వెట్టు."

చున్నదేవిని చిత్తమున భావింప రాయఁడు నిజముగా మ్రొక్కలిడినాఁడని తోఁచుచున్నది.

ఋతువర్ణనము, మనోహర ప్రకృతి వర్ణనము సద్యః పరనిర్వృతి పదము, మహాకవులకు అత్యంత ప్రియము. వాల్మీకిరామాయణమునందలి ఆ ఋతురసవర్ణనలకు మైమఱచి కాళిదాసు తన తొలి ప్రయత్నముగా ఋతుసంహారమునే తన వైదర్భ విపంచిలో పాడినాఁడుగదా. రఘువంశ కుమారసంభవములందును కథాధోరణిని మాని అంతగా ఇటు నటు పోవనివాఁడు వసంతగ్రీష్మాదుల కడ నాఁగు విలంబమును మానఁజాలఁడాయెను. మాళవికాగ్నిమిత్ర విక్రమోర్వశీయములలో అదుకు తెలియనీక ఆతఁడదికిన వసంత వర్షలు రామణీయకమున మఱి యిలలో సాటిలేనివి. కేవల మాఋతు ప్రకృతి ప్రీతికే మేఘదూతమును రచించెను. మహాకవుల కది మానరాని చాపలము. కృష్ణదేవరాయఁడును అందులకై గొప్ప యవకాశములం గల్పించుకొనక ఉండఁజాలఁడాయెను. మఱియు అవి తన లోకానుభవమును ఆయా సాకులచే రాశిగా పోసి నిర్మించుకొన్న కొటారులు.

కృష్ణరాయఁడు యామునాచార్యులచే తత్పుత్త్రిని కుపదేశింపించిన రాజనీతి ఇట్టి పుస్తకపాఠము గాదు. తాను అనుభవమున ఎఱింగిన రహస్యములు గలది. అం దనేకములు నీతిశాస్త్ర భారతశాంత్యనుశాసన పర్వాదులయం దున్నవైనను వానిం జెప్పిన తెఱంగు అని వట్టి యనువాదములుగా తోఁపక స్వానుభవమును మనకు వట్టియిచ్చునట్లే ఉన్నవి.

మఱియు వరాహమూర్తి సొంతముగా చెప్పిన దృష్టాంతమును ఆచండాల బ్రహ్మరక్షః కథను విస్తరించు చాపలమును మానఁజాలఁడాయెను.

కన్నడరాయఁ డగు కృష్ణరాయనిఁ దెలుఁగు వల్లభుఁడు తెలుఁగున తనకుఁ గృతి సెప్పుమన్నాఁడు. తాను తెలుఁగు వల్లభుఁడ నని తాన చెప్పుచున్నాఁడు. "తెలుఁగదేలయన్న దేశంబు తెలుఁగేను తెలుఁగు వల్లభుండఁ దెలుఁగొకండ, ఎల్లనృపులు గొలువ నెఱుఁగవే బాసాడి, దేశభాషలందు తెలుఁగు లెస్స." అని. రాయనికిని తక్కిన యన్నింటి మీఁదికన్నను తెనుఁగుపై పక్షపాతము. దాని చవి యెఱుంగును, 'కండ' - పులకండము - మాధుర్యభరితము అని. 'దేశభాషలందుఁ దెలుఁగు లెస్స' యను సూక్తి రాయం కల్పితము గాదు. అంతకు చాలఁ బూర్వమే వల్లభరాయఁడు తన క్రీడాభిరామవీథియందు,

జనని సంస్కృతంబు సకలభాషలకును
దేశభాషలందుఁ దెలుఁగు లెస్స
జగతిఁ దల్లికంటె సౌభాగ్యసంపద
మెచ్చు టాడుబిడ్డ మేలు గాదె.

అని చెప్పియుండెను. అతనికిని అది సొంతము గాక పూర్వమునుండియే కలిగిన సూక్తిగాఁ దోఁచును. కన్నడ యకట్టు ఉభయాంధ్రకవి సకల భాషావాగనుశాసనుఁడు

స్వస్థాన వేష భాషాభిమతాః
   సన్తో రసప్రలుబ్ధ ధియః
లోకే బహుమన్యన్తే వైకృత
   కావ్యాని చాన్య దపహాయ.

అని రసప్రలుబ్ధ ధీశాలులు అన్యమును (= సంస్కృతమును) మాని వైకృత (= తెలుఁగు) కావ్యముల బహుమానింతు రనెను, ఉభయకవి మిత్రుఁడు తిక్కన ఆంధ్రమున భారతము రచించుచుండి కాక, ఉత్తర రామాయణమున "ఒప్పైనను జాత్యము గామిచే వెయ్యేసను సంస్కృతమున మిన్న" నపుడయ్యుం ఇత్యాదింబట్టి చూడ 'దేశభాషలందుఁ దెలుఁగు లెస్స' యనునది సంప్రదాయముగా 'నానుడి'వలె దేశమున నెంతయు నానినఁ నుడిగాఁ జూపట్టుచున్నది. కన్నడరాయఁడు తెలుఁగుపై మమత గొనుట క్రీ. శే. వేదము వేంకటరాయ శాస్త్రులవారు తాము పుదూరి ద్రావిడులు అఱవలు—అయ్యు తెలుఁగుపై పుట్టుతెలుఁగులకన్నను వేయింతల పక్షపాతము గొని తమ యెల్ల సరస్వతీసేవయు తెలుఁగునకె కావించుటను జ్ఞప్తిసేయును. 'అమిఅం పాఉఅ కబ్బం పడిఉం సోఉం అ' అనియు, 'పరుసా సక్కిఅ బన్ధా పాఉఅ బన్ధో వి హోఇ సుఉమారో పురుస మహిళాణం జేత్తి అభిహన్తరం తేత్తిఅమిమాణం.' అను ప్రాకృత ప్రశంసయు దీనికి దిక్కుచూపునదే అగును. ఆ 'లెస్స' యగు 'కంత' కు ఉదాహరణముగాను సమర్థనముగాను రచింపఁబడినది, ఆముక్తమాల్యద. ఆంధ్రమున ఇంత కంటెను ప్రౌఢమగు కావ్యము లేదు. సంస్కృతమున మురారి యనర్ఘరాఘవమ్మున ఎట్టి ప్రౌఢిని సాధింపఁగోరెనో తెలుఁగున అట్టి ప్రౌఢి సాధింపఁబడినది. ఆ ప్రయత్నమున సంస్కృతమురారికంటెను తెలుఁగుకృష్ణరాయఁడు శ్లాఘ్యతరవిజయమును సంపాదించినాఁడని కవి సహృదయ చక్రవర్తి శ్రీ వేదము వేంకటరాయశాస్త్రుల యభిప్రాయము. వాక్ప్రౌఢియ కాక కల్పనప్రౌఢియు అసదృశము. ఇది షష్ఠ్యంతాశ్వాసాంత వర్ణనల యందు నిరూపమై యున్నది. పాండిత్య వైదగ్ధ్య సంస్కృత ప్రతిభా సముత్పన్న వాక్ప్రౌఢోదార మగు నవి భవభూతి భట్టహర్ష మురారులు వారిచ్చి చెప్పినారు. మాఘే గతం వయః' అనియు 'నారికేళ ఫల సమ్మితం వచో భారవేః సపది తద్విభ

జ్యతే' అనియు మాఘు భారవుల నిర్దేశించి మల్లినాథుఁడు వాని ప్రౌఢినే సూచించి ఉరి వాక్కు రస నిర్భరము రసికాస్వాద్యము అన్నాఁడు. తన యాశ్వాసాంతపద్యముల కనుకృతుఁ డగు సర్గాంతశ్లోకాల 'విద్వదౌషధ' మగు నైషధము చెప్పిన కవి శ్రీహర్షుఁడు తన కబ్బము 'మధువర్షి' యనియు 'సుధ' యనియుం జెప్పినాఁడు.

ఇట్టి మెప్పుతోడనే రాయని పూర్వగీర్వాణరచనలంగూర్చిన షగపద్యావాక్యమున ఆయాకావ్యమును విశేషించిన తెలుంగువలన రాయనికి కవనమున ఏ గుణములు ఇష్టములో తెలియును.

పలికి తు త్ప్రేక్షోపమలు జాతి పెంపెక్క
　　రసికు లౌనన మదాలస చరిత్ర,
భావ ధ్వని వ్యంగ్య సేవధి గాఁగ జె
　　ప్పితిని సత్యావధూ ప్రీణనంబు,
శ్రుతిపురాణోపసంహిత లేర్చి కూర్చితి
　　సకలకథాసారసంగ్రహంబు,
శ్రోత్రఘచ్ఛటలు పిచ్చుగ రచించితి సూక్తి,
　　నైపుణీ జ్ఞానచింతామణికృతి

నాటియు రసమంజరీముఖ్య మధురకావ్య
రచన మెప్పించుకొంటి గీర్వాణభాష
నంధ్రభాష యసాధ్యంబె ? యందు నొక్క
కృతి వినిర్మింపు మిఁక మాకుఁ బ్రియముగాఁగ.

ఉత్ప్రేక్షలు ఉపమలు జాతి భావధ్వనివ్యంగ్యసేవధిత కథాకథన నైపుణియు అని. దశావతారస్తోత్రము, అంగాష్టకయోగము, యామునశ్రీరంగము, గోదావిష్ణుచిత్తుల శ్రీరంగము, అమ్మవారి పెండ్లి సదస్సు-ఇవన్నియు, విన్నమాత్రన, అఘచ్ఛటల విప్పునవే. అమ్మవారి వయఃసంధి, రూపసౌభాగ్యము, అయోగవేదన, ప్రియో పాలంభము, అనంగదశలు, కృష్ణగోపికల స్మరణ, గుడికి పోయిముచ్చటలు – ఇవన్నియు ఎంతయు మాధుర్యమునకు నెలవులు. శ్లేష అత్యంతవిరళము. అది ఆజోలియే పెట్టుకొనని కాళిదాసునందు నయితము నూటి కొకటి కోటి కొకటిగా నుండును. ఉన్నంతమాత్రన అతిసరసముగను అత్యంతహృదయంగమముగను ఉండును.

ఇందును అట్టివి పుష్పలావికా విట ష్ఠిథః సరసపరిహాసోక్తులంటోని యెడల రసవంత కలదు. అది అత్యంతలలితము. భవభూతి మాలతీమాధవ శృంగారమున కథావస్తు వశముననే శ్మశానబీభత్సమును చెప్పి అంశములకు ఎంతయో పేరుగన్నాఁడు. అలంకారికాచార్యులందఱు బీభత్సోదాహరణములకును అదే 'ఆస్తి.' రాయఁడు బొమ్మరాకాసి మఱ్ఱిచెట్టుల బీభత్సమున అతనితో నవలేశమైనను న్యూనత లేక తులతూఁగినాఁడు. ఇందలి నగరవర్ణనలలోను ఋతువర్ణనలలోను సిద్ధేశించిన ఉత్తమాచారములును అభ్యాసములును తా నెఱింగిన వగుటయె కాక తన యనుష్ఠానమున కలిగినవియు కాఁదగును. రెండు నగరములు విల్లిబుత్తూరును మధురయు వర్ణించిన, ఒక్కదాని పుణ్యక్షేత్రసదృశతను ఒక్కదాని రాజధాని సదృశతను నిరూపించినాఁడు. విష్ణుచిత్తీయ యామునీయ చరితములను కైశిక ద్వాదశీవ్రతానుష్ఠాన మహిమను గోదను ఆకల్యాణమును తాను చెప్పఁ గడఁగి అట్టి తాత్పర్యముతో నిర్వహించుటచేత రాయని వైష్ణవంపు నైశిత్యము శీలసంపత్తి భక్తి ప్రపత్తులును ఊహింపఁదగును. అట్లే ఇందలి రాజనీతి యుపన్యాసము నుండి రాయని గుణాతిశయములు కొన్ని ఊహింపఁదగును. తాను రాత్రి అనుష్ఠింపకుండునా ?

అట్లేగదా :—

కృష్ణరాయఁడు మిక్కిలి నాగరకుఁడు. విల్లిపుత్తూరి వేశ్యల నాగరకతను ఎంతయో సుకుమారముగా చెప్పినాఁడు. రాయఁడు మహాదాత.

"పాత్రతఁజూచు లెస్స బతికించి, యతఁడడు
గకయు నొకఁడు సెప్పకయు....................
ఒసఁగి వెలుఁగుపఱుచు టొప్పు."

అని దానవైఖరిం జెప్పినాఁడు. దీనిని వ్యాఖ్యానించుచు నంజీవనియందు 'ఈ యుపదేశము కృతయుగధర్మాతీతముగా నున్నది 'అభిగమ్య కృతే దానం' 'కృతే ప్రదీయతే గత్వా' అని ప్రతిగ్రహీతను దాత తాఁ జేరఁబోయి యిచ్చుట అని మాత్రము చెప్పఁబడినది. ఆ యభిగమనమున దాఁగిన రహస్యమును గాక 'అతఁ డడుగకయు ఒకరు సెప్పకయు' అనియు అకస్మికముగాను అతిపుష్కలముగాను అనియు రాయఁడు నిజౌదార్యముతో నిట్టు వ్యాఖ్యానించినాఁడు. మఱి కలియుగాన 'సేవయా దీయతే కలౌ' అని యేదేని పని చేయించుకొని దానికి ప్రతిఫలముగా—కూలిగా—ఇచ్చుట దాన క్రమము

అని స్మరించినాఁడు. ఈ పాత్రభూతాండలో చెప్పిన ప్రకారము ఎంత ఉత్కృష్టముగా హృదయంగమముగా నున్నది! రాయఁడు అట్టి ఆశ్చర్యము గొల్పునట్టి దానములు చేసిన వాఁడుగా నున్నాఁడు. తాను మెచ్చినదానినే కాదా గ్రంథస్థము చేయును. రాయఁడు మహావీరుఁడు, జేత. విజయనగరరాజ్యము ఏ యుద్దేశముతో నెలకొల్పఁబడినదో, తురకల ప్రాభవమును అడంచి హిందువులకు ఆపదలేని యోగక్షేమ ప్రతిష్ఠ గూర్చుట యను నాయుద్దేశమును కృష్ణరాయలవలె సాధించినవారు మఱిలేరు. అష్టాంగయోగమును జనకుఁడు ఉపదేశించినదానిని గ్రంథమునకు తాను జొనుపుట ఆ సాక్షాత్కారానందమును తా ననుభవించినవాఁ డగుటచేతనే అని భావింపఁదగును. ఒక్క యర్థాంతివాక్యమున “ఇంతకంటె సులభోపాయం బాయోధనమున నయ్యధోక్షజుఁడు గాండీవి కుపదేశించిన శరణాగత ధర్మంబ సిరపాయ ధర్మంబు’ అని చెప్పినను, ఆయోగోపదేశంపు విరివిచే తనకు అంద తాత్పర్యమని సూచించి తన యనుష్ఠానమును ఊహింపఁజేసినాఁ డని తలంపఁదగును. ఆయాశ్వాసము ముగియఁగానే ఆశ్వాసాంతపద్యమున వేంకటేశునికి తొలి విశేషణంబుగా ‘వకుళాలంకృత యోగిహృన్నిలయు’ డన్నాఁడు.—ఆయోగి జన్మాది ప్రయాణపర్యంతము ఒక దీర్ఘయోగముననే ఉన్నవాఁడు, తా నున్నచోటినుండి కదలకయే ఆవేంకటేశుని యోగముననే సేవించినవాఁడు, తపస్సు చేసి సాక్షాత్కరించుకొన్న మహా[illegible]కి [illegible]వశయందే [illegible] ద్రావిడ వేదమును ఉపదేశించినవాఁడు. ఇట్లు ఆయోగాభ్యాస ఉపాయములను ఉపపత్తియు. రాయఁడు పరమ భాగవతుఁడును శిష్టుఁడును ఏకాదశీవ్రతానుష్ఠాతయు, అతిథము అమందికం గన్నవాఁడు, తన యనుష్ఠానమునే పాండ్యమహిషియందు

“దశమినాఁ డేకభుక్తము సేసి, యవలినాఁ
డోర్చి జాగరముతో నుపదు నిల్చి,
పారణ పోసీదు, పైనిద్రఁ బాయుట
క్కలు పొదు మత్పుణ్యకథల నింద్రోయు.”

అని అంత వివరముగఁ జెప్పినాఁడు. సత్యావధూప్రీణనము రసమంజరిని తన రచనలుగా పేర్కొన్నవాఁడు తా నెంత రసికుఁడో! ‘అంతఃపురవ్యవహారమున తాను ఎద్దిరో విశృతిగని, పారిజాతాపహరణమున “వామపాదంబున దొలఁగఁద్రోచె నతాంగి” యని విని ప్రస్తుతిం గన్నాఁ డని తమ్ముఁగూర్చిన యొక్క ‘ప్రక్కడి ప్రాణ’ వ్యాప్తి

గలవాఁడు ఆ సత్యావధూప్రీణనమును ఎఱింగి వ్రాసెనో! వికృతిమాట మృష కాఁబోలు.

"పవలెల్ల దీర్ఘికాంబువు చల్లు పోరాట
నలసి, మృణాళికా జడములైన
బాహువులు....ఇత్యాది...
ప్రియల వేఁకువఁ జౌద నెవ్వరించి కలసి
రెలమి ధమ్మిలు దఱవివెన్నెల బయళ్ళ - (II-61)

అనుటయందును హృదయములు తాఁకని వెతకౌఁగిలింతలతోఁడియు మేలుకార్యములకు చౌఱని సల్లాప చమత్కారములతోఁడియు దంపతుల పొందు (III-62) అనుటయందును రాయఁడు తన సొంత వృత్తమునే తెలిపినాఁడా అని సంజీవనిలో సందేహము సూచితము. విల్లిపుత్తూరిలో విష్ణుచిత్తుని భాగవత సేవను అతిథిసపర్యను. 'తదీయారాధనను'.

"ఆనిష్ఠానిధిగేహసీమ నడురే యాలించిన న్మ్రోయు నెం
తే నాగేంద్రశయాను పుణ్యకథలుం దివ్యప్రబంధాను సం
ధానధ్వానము 'నాస్తిశాకబహుతా, నాస్త్యుష్ణతా, నాస్త్యపూ
పో, నాస్త్యోదనసౌష్ఠవం చ, కృపయాభోక్తవ్య' మన్మాటలున్."

అని యిట్టివి భావించినవాఁడు, అట్టి భాగవతగృహాలు సొంతాన కలిగియు, చూచియు, తాను ఇట్టి జరుగుపాట్లు కలుగునట్లు పుణ్యక్షేత్రముల నందందు తగిన యపేక్షతోడి సత్రములు ఏర్పాటుచేయుచుండునా?

## ఇది అది

కవికి ఎంత భావనాబలము గలవాఁడైనను, ఎంత ప్రతిభాశాలికైనను. తన పైని తన దేశకాలముల మహిమను అతిక్రమింప వలవిగాదు. కృష్ణదేవరాయఁడు ఆముక్తమాల్యదను చెప్పుచున్నాఁడు. ఆమెకాలపు దేశకాల స్థితులను ఆ కథలో ప్రదర్శింప వలయును కాని తన కాలమువానిం జెప్పంగూడదు. వాల్మీకి వ్యాస కాళిదాసాదులు యుగాంతర పురుషుల కథలం జెప్పినారు. వారికి భావనావ్యాపారము ఎక్కువవలయును. రాయఁడు చెప్పిన కథ ఎంత ప్రాఁతదైనను ఈ యుగముదే; కాఁగా వారికన్నను అందులకై తనకు పనియు భావనపని తక్కువయే. అంతియ కాక, వసంతగ్రీష్మాదుల

వర్ణనమున ప్రకృతి నాఁడును నేఁడును, ఎన్నఁడును ఒక్కటె తెఱంగే యగును, పరదేశమును, మెడిటరేనియన్ పట్టు, కాంగో మిసిసిపి అమేజాన్ తీరదేశములు-అను నటువంటిదానిని తన కావ్యమున వస్తువశమున ఆకర్షించు నక్కఱ లేకయున్న, మఱియు మనదేశమున జనులకు ఎంతలైన బాహ్యపు బెను సంస్కృతి కరడములు తగిలినను, అవి ఎంత మార్పు జాలినను, జనసంస్కృతి "నివేశః శైలానాం త దిద మితి బుద్ధిం ప్రదయతి" అను న్యాయమున హిందూసనాతన ధర్మప్రభావమున, రామాయణ మహాభారతములం దోఁచునదే, వైహారలలో ఎట్లైనను, కంఠలోను మూలకందానను మార్పు లేనిదే అని తలంపఁదగును. కావున ఆముక్తమాల్యద దేశ కాలములను గూర్చి ఇంచుక-

ఈ కథ పాండ్యమండలమునకు, విశేషముగా విల్లిపుత్తూరు, మధుర, శ్రీరంగము, కురుంగుడి మొదలగు శ్రీవైష్ణవ దివ్యక్షేత్రములకును, విష్ణుచిత్త యామున చండాలగాత్ర ప్రభృతి దాక్షిణాత్యులకును చెందినది గావున ఇందు ప్రాయికముగా అందలి క్షేత్రారామాదులును ఆ దేశముల జనులును తత్సంస్కృతి ధర్మము ఆచారములును పరామృష్టము లగుచుండును.

ఇండ్లవాకిళ్ళ ద్వారబంధముల మీద, గృహలక్ష్మిని సింగారించు భావనతో, గజలక్ష్మియు ఆమెకు ఇటు నటు శంఖచక్రములును వ్రాయించి యలంకరించు వైష్ణవ గృహాలంకరణప్రక్రియ రాయని మెప్పువడసినదే. నగరవీథులు వట్టి మట్టి డొంకలుఁ గాక తెల్ల రాతి కంకరతో మట్టితములు అగుట కలిగినదే. వానికి ప్రక్కల అలంకరణార్థమును నీడకోసమును చెట్లు నాటుటయు, అందు పథికులు దప్పి తీర్చుకొనుటకును, గృహోపయోగమునకును కావలసినవారు చేదుకొనుటకును, వీథులలో కావలసినప్పుడు నీరు చల్లుటకును ఉపయోగపడుటకును అటనట బావులుండుటయు పౌరుల యారోగ్యాదిరక్షణ (Sanitation)కు సౌకర్యమునకును, సంబంధించిన ఏర్పాటు. దేవళములలో ఆట పాటలునేర్చిన దేవదాసీజనము ఉండెననుట అబ్బురముగాదు, అది యిటీవలి వఱకునున్న దేవళముల యాచారమెగదా. బ్రాహ్మణులు శ్రీవైష్ణవులు అరుణోదయముననే నదులున్న నదులలో, చెఱువులున్న వానియందు, జలసమృద్ధిగల వంటకాలువలయందు నయితమును స్నానముచేసి తమదోవతి యంగవస్త్రములను తాము ఉదికికొని అందముగా పిండి పిడుచల జేసికొని కొంపోవుదురు. అటనట పోలీసులు - ఆరెకులా - విశేషముగా రాత్రుల, పురరక్షణకై కావలి 'beat'- తిరుగుచుందురు. పట్టణపరిసరములందును వనిచే లుండును. పండ్లయు పూవులయు తమలపాకులయు తోఁట లుండును. శ్రీ వైష్ణ

వులు భాగవతులు ఎక్కువ చదువులు చదువుకొననివారును తమ యింటను బయటను నిజమత సంప్రదాయమున ప్రబలి నాటుకొన్న భగవచ్ఛేషతయు భాగవత శేషతయు, అన్యోన్య నైచ్యానుసంధానమును స్ఫురించు పరిభాషను, సంస్కృతమునకును ద్రావిడమునకును చెందినదానిని అప్రయత్నసులభముగా వాడుచుందురు. దాననే విష్ణుచిత్తుంవారి యింట నిశీథమందును జరుగు తదీయారాధనలందు "నాస్తి శాక బహుతా, నాస్త్యుష్ణతా, నాస్త్యపూపో, నాస్త్యోదన సౌష్ఠవంచ, కృపయా భోక్తవ్యమ్." అన్మాటలు వినబడుట. [ఇది 'అతిథి దేవోభవ' అను వేదానుశాసన నిర్వాహము, 'పండ నలయదు వేపురువచ్చిరేని నన్నపూర్ణకు నుద్దియౌ నతని గృహిణి, నతిథు లే తేర నడికిరేయైన( బెట్టు వలయు భోజ్యంబు లింట నవ్వారిగాగ—అనుదానికి భంగ్యంతర శ్రీ వైష్ణవ సంస్కారము.] దాననే ఆ విష్ణుచిత్తు గెల్పుటుత్సవమునను 'అద్ధా' 'అహో' 'అహః' 'అఃకృతతాం గతః కలిః' 'శ్రీ సూక్తి' 'ఇద్దొద్దత్యమగా ల్లయం హి కుధియాం' అను కేకలు వినంబడుటయు. మాలదాసరియు - 'ఏను ఫలంబెఱుంగ. ఫలంబు వరమేశ ముఖోల్లాసంబు. ఆజ్ఞా కైంకర్యంబులకు ననుమతి కైంకర్యంబులకు ఫలపరిమాణగణన ప్రపన్నుల కేక్కడి యది ? (ఆ. 9-22) ఇత్యాది పలుకుటయు. భాగవతాతిథ్యమునకు మంచి సత్రము లేర్పఱుపఁబడి యుండునా ? రాజధానులకు అరుల కభేద్యములగు మిన్నంటు కోటలు పాతాళము దాఁకు అగడ్తలు ఉండెను. వ్యాపారమునకు సముద్రయానమును పరిచితము. అందు సముద్రమధ్యమునకు, నేలం దాఁకకియే ఒక దీవి యోడవారు వెఱదీవి యోడవారి సరకులను కల్లల కొనలకు మూటలుగాఁ గట్టి అందిచ్చి మార్చుకొందురు. ఇది రూకలు ఎంచకే వస్తువినిమయరూపవ్యాపారము (barter). పాటమాధురికి మ్రోడుల జిగురింపను ఱాలఁ గరఁగింపను శక్తి కలదు. ఇది వట్టి అతిశయోక్తియైన దానికి ప్రచారమేల ? దోహదములు చెట్ల నకాలపుష్పములు పూయించునట్లు, అందు కొన్ని రాగములు అకాలవర్షములు కురియించుట మొదలగు అకాలకార్యములు సాధించును; ఆమార్గాన మేఘరంజిరాగమునకు వాన కురియును. ఇది దబ్బరయేని దీనికి ప్రతీతి ఎట్లు కలుగును. పొగతో కాటుక చేసికొనుట, పునుఁగును పూసికొననపుడు దానిని రవంత కాచి కరఁగించుకొనుట. సతి పసిదియు పతిపాదము లొత్తును. [మతియేతద్విపర్యయము కదా శృంగారమునఁ బ్రశస్తము.] విటులు విలాసినులతో తద్దర్శనమున రేఁగిన పచ్చి సరసోక్తు లాడుచుందురు. మాదిగవాడలో కాపురము చేయరాదు. భటుఁడు మఱువు దాల్పకయే యుద్ధజయము గొనుట ప్రౌఢ్యతిశయము. ధనికులు సంచములలో కోట్లకు పడగ లెత్తుదురు.

ఫిలో పాటలులు పూచును. శాల్మలులు పండి పగలును. బొమ్మలు సేయుటకు బంగరు వెండి రాగి మొదలగునవి కరఁగించి అచ్చులఁ బోయుదురు. వేసవిలో ఏళ్లు ఎండఁగా చెలమలు త్రవ్వికొని ఆ చల్లని నీటిం గొందురు. మొసళ్లు గల యేటిరేవుల చెంత నీళ్ళు ఇంకఁగా, ఆ మొసళ్ళు రాత్రులు ఊరిలో తిరుగును, కుక్కలు తఱుమగా బావులలో పడును. పూఁదోటలకు నీరు ఏతములం బాతించురు. వానిం ద్రొక్కువారు శ్రమవినోదముగా బిగ్గ పాటలు పాడుచుందురు. చలివందిరులలో వెలఁదులు నరసాలాడుచు బాటసారులకు దాహము తీర్తురు. ఎండకు కాఁగిన వీథుల మావటును ఆవిరులు ఎగయుచుండును. వెన్నెలయు వానిని తగ్గింపలేకుండను, పగళ్ల వడకు ఎప్పుడును డిగ్గియలలో ఈదులాడుచునే యుందురు. 'సదావగాహ క్షత వారిసఞ్చయః', రాత్రుల వెన్నెల బయళ్ళ నిద్రింతురు. వట్టివేళ్ల విసనల వీచుకొందురు. మఱి వేఱు చల్లగాలి యుండదు. చెఱకు తోఁటల కది నఱుకుడు కాలము. బావుల నీరు లోఁతునకు క్రుంగిపోయె. పగళ్ళు మిక్కిలి చల్లగా నుండును. పొడుగు త్రాళ్లతో చేదుకొనవలయును. వాననకైన కొప్పులోని మల్లెలు వెంట్రుకల కొనల చిట్లించును; అప్పుడు పాటలములు దానిని మాన్పి వెంట్రుకలఁ బోషించును. దోర మామిడిముక్కలతోడి చేపవేపుడు చాల రుచిగా నుండును, కాని తరువాత కనరు త్రేన్పులు వచ్చును. దానిని చల్లని యిసుకలో నుంచిన యెలనీటికాయల నీటితో తీర్చుకొందురు. వేసవిలో తెప్ప తిరునాళ్ళ చేయుదురు. అందు చందనము తాపహర ఫలాదులు పడపప్పు పానకములు వినియోగము చేయుదురు. యాత్రికులు వీథి యరంగుల పరుండుదురు. చాలసేపు ఉబుసుపుచ్చి నిద్రింతురు.

కేవలము లౌకికసుఖచింతాపరుఁడుగా నున్నవారికి తటాలున దైవికముగా మనస్సు మాఱి మోక్షపరత కలుగుట మానసికశాస్త్ర సమ్మతమే అగును. దానిని 'Conversion' (మార్పు) అందురు. వానిని 'Convert' అందురు. నాఁటి పాండ్యరాజులు అట్టి 'Convert' లు, రాజు ఆస్థానమున సభ గూర్చి వాదములు చేయించి తత్త్వనిర్ణయము చేసి తాను దానిని అవలంబించుట లోకాన అమతపు బలమునకు వ్యాప్తికి గొప్ప చేయూఁత 'యథా రాజా తథా ప్రజా'. అట్లే ఒకఁడు చదువులే ఎఱుఁగనివాఁడు దేవుని యనుగ్రహమున అకస్మికముగా తటాలున గొప్ప పండితుఁ డగుటయు, చిన్నప్పుడు మొద్దులని పేర్గన్న యొండతో పిదప అసాధారణ పండితులైన కథలు మన యనుభవంపు నిజములు ఎన్నియో. కృష్ణరాయఁడు వైష్ణవమతమునకు 'Convert', క్రొత్తగా ప్రవిష్టుఁడు. అట్టివారికి నద ఘంటాపు

వైష్ణమునకు నామాలు రెండు అన్న సామెతగా మతాభినివేశ మెక్కువ. దేవళములకు దేవళ్ళకు ఆచార్యులకు విరివిగా ఇచ్చి పోషించినవాఁడు. ఇదెల్ల అతని పాండ్యరాజ కథాభిరుచిచేతను యామునుఁడు రాజై పాలించిన కథచేతనుం గూడ ఊహింపఁదగును. చారిత్రకముగాను అది సత్యమే.

పరాజితరాజు అడవికి వలసపోయి తన హితులం గూర్చుకొని యందుండి మరల తన స్థానిని జయించుకొనుటకు సన్నాహము చేయుచుండెను. కేశిధ్వజుఁడు ప్రాయశ్చిత్తము ఉపదేశించినందులకు ఖాండిక్యునకు గురుదక్షిణ యీఁగోరి వచ్చెను. ఖాండిక్యుఁడును కేశిధ్వజునకు తనకు పరతత్త్వమును దానిం జేరు యోగమును చెప్పినందులకు అర్చన గావించెను. సౌజన్య మన నిట్టిది! గొప్ప పండితులు అందలంబుల రాకపోకలు గావింతురు. కూడ పరిజనము పాదూవాహంబోసిదియు నుండును. అది ఆచారము. వాద జయ రూఢికి జేతను ఊరేగించుటయు. వాహన ఖగరాజు రెక్కల ప్రోఁత నేఁటి వాయువిమానముల ప్రోఁతకు జ్ఞప్తి సేయును. మాననీయులకు మ్రొక్కునప్పుడు గొడుగు విప్పుకొని యుండఁగూడదు. అది యపచారము. మూయుట మర్యాద. వరికళ్ళాన తరకలు పోవుటకు చేటలతో తూర్పాఱఁ బట్టుదురు. సాధ్వి సావిత్రికథలో యమవరమున పునర్జాతుఁడైన సత్యవంతునిం గూడి తన మహారాజ సౌధమును జొచ్చెను, 'కుచేలుఁడు కృష్ణుం జూడవచ్చిన వాఁడు 'అచట నాతిథ్యము గొని యింటికి మరలఁగా అటనంతయు తనకుఁ గాఁ ఉతు తెలియనట్లుగా తన యిల్లు ఇంటిస్థితి కోటీశ్వరునిది అనునట్లు మాఱియుండెను. ఇవి యుగాంతర పురాణ ప్రస్తావములు. మఱి విష్ణుచిత్తుఁడు వాదము గెలిచి తన యింటికి మరలినప్పుడు "నానాలంకారసహితంబును రత్నకాంచనమయంబును అగు నాత్మీయభవనంబుం గాంచి విస్మితుఁడై పుండరీకాక్ష మహిమాభిలబ్ధ వైభవంబుగాఁ దెలిసి ప్రవేశించి, తొంటికంటె శతగుణంబుగా భాగవతపూజా ప్రవణుండై యుండెను." ఇది ఈ యుగాన జరిగిన కథయే, అవిశ్వసనీయమగునా? ఐనను ఇది ఔచితిఁబట్టి రాయకల్పితంబుగా కన్పట్టును. ఆకరములయందు మృగ్యము.

ఊరేగింపునకు చెవులు గింగురుమనునట్లుగా నానావిధవాద్యములు ఒక్కుమ్మడి ప్రయోగింపఁబడును. దేనిమట్టుకు అది నిపుణముగానే వాయింపఁబడుచున్నను అన్నియుం గలసి పెద్ద ఘోషగా నుండును. ఏది యిష్టమైనవారు దానిచుట్టును మూఁగి వినుచు సాఁగుచుందురు. అందు ఆటపట ఊరేగింపు కొంత కొంత సేపు నిలిచి, నట్టు

వచెలువలు ఎదు రెదురుగా తిరిగి లాస్యమాడుచును మరల ఊరేగింపు సాగుచుండును. వీథి నిండిన జనము. పొడుగున్నను ఇటునటు సామంతులు రాజకుమారులు అధికారులు ఏనుఁగులమీఁదను గుఱ్ఱాలమీఁదను బలసి నడుచుచుందురు. ఇతర పట్టణాలయు పల్లెలయు జనము కుతూహలముతో అందు కలసికొని నడుచుచుందురు. వేశ్యా మేళములు అనేకములు వచ్చియుండును. నటవిట గాయకు లందఱు సమాగతులై యుందురు. అందఱు పూర్వ పరిచితులు మిత్రులు ఒండొరులఁ గాంచి ఎచ్చరికలు చేసికొనుచు ఎగతాళు లాడుచు ఇట్లు అతి కోలాహలముగా నందురు. ఇట్లు దక్షిణ దేశమున గొప్ప తిరునాళ్ళ యుత్సవములు ఊరేగింపులు ఇప్పటికిని ఇంచుమించుగా ఈ విధముగానే జరుగుచుండును. బయటి యూళ్ళనుండి వచ్చినవారు ఆ వూరి బంధులయు మిత్రులయు నిండ్ల గొప్ప యాతిథ్యమును అంగీకరించి తమ యూళ్ళకు తరలుదురు.

'యథా రాజా తథా ప్రజా' అనునది మత విషయమున చాల పాటింపు గలది. రాజవలంబించిన మతమువారికి ఆస్థానమున ఆదరగౌరవములు. రాజువలన ఆర్థిక కోరి దాంభికులును ఇచ్చకులును అందు చొచ్చుటయు కలదు. ఇతర మతముల వారికి రాజ చేతో వైశాల్య సంకోచములం బట్టి ఆదరానాదరములు.

జనులకు జ్యోతిషమందు విశ్వాసము గలదు. 'జన్మరాశికి మూఁడవరాశియందుండు సూర్యుఁడు శ్రేయఃప్రదుఁడు. కూఁతులు అత్తగారింటనే కాపురము చేయుచుండి గర్భిణులైనపుడు కాన్పునకు పుట్టింటికి వచ్చు నాచారము గలదు [మఱి శాకుంతలమున కణ్వముని గర్భిణిని లేతచూలు దానిని శకుంతలను మగనింటికి పంపివేసెను. 'మరల నేనెపుడు ఇక్కడికి వచ్చుట' యని యడుగఁగా, 'మునలితనాన వానప్రస్థాశ్రమమున చొచ్చు భర్త్రం గూడి' అని తాను బదులు చెప్పెను కాని, కాన్పునకు పిలిపింతునులే అని యనలేదు. మఱి వాల్మీకి వివాసిత సీతను కఠోర గర్భను రక్షించినపుడు, 'జనకుఁడు నాకు పరమమిత్రము, నాయాశ్రమమును నీ పుట్టినిల్లుగానే భావింపుము' అన్నాడు. 'తస్మాత్ వ్యథిష్ఠా విషయాన్తరస్థం ప్రాప్తాసి వైదేహి పితుర్నికేతమ్.' ఇది భర్తవలని దెప్పరమున రక్షణకు పుట్టినిల్లు ఆశ్రయించుటయు కానోపును.] దొంగతనముం గూర్చి రాజుతో ఫిర్యాదుచేసిన, రాజు దొంగను వెదకించి పట్టింప జతనపడఁగా, దొంగ దండనాదికము తప్పించుకొనుటకై సొత్తుగలవారింటికి అట్టిట్టు తానగపడకుండ చోరితమును సేర్చుటయు గలదు. పూర్వము మంచి రాజ్యమున పోలీసులు ధార్మికులై యున్నంతవఱకు దొంగతనము పట్టువడుచును, చోరితము పునర్లభ్యమగుచునుండెను గాని నేఁడు వారు

దొంగలకు షరీకును వారితో రహస్య భాగస్థులును ప్రేరకులుం గూడను ఐపోయిన తరువాత ఇఁక చోరితపునర్లబ్ధి యుండునా ? మార్దంగికులు తమ వాద్యమునకు అక్కఁటతో ఎట్లకుచ్చులు వేలాడు తెల్లజాలరులతోడి బురఖాలు తొడుగుదురు. తిరుణాళ్లం జూడ వచ్చినవారు ధ్వజారోహణసమయమున ఆయూరిలోనున్న అవరోహణమునకు ముందు ఆ యూరిని వదలి పోఁగూడదు. అక్షేమకరము – అని జనులకు నమ్మక ముండెను. ఆనమ్మకము ఇప్పుడను కలదు. ప్రాయికముగా తోఁటకంచెలలో గేదంగులను నాటుదురు. అవి ముండ్లుకలవగుట తోఁటకు మంచి రక్షకము. అవి వానాకాలమున పూచును. ఆ పొదలలో నాగలు పరిమళలుబ్ధులు కాపురముండు ననుటయు ప్రసిద్ధము. ఇప్పుడును అట్లే. చెఱకును వేసవిలో నాఁటుదురు. అది వర్షర్తువునకు నిడుపుగడగా ఎదిగి అన్ని రంగల నిండుకొనును. శరత్తులో పండిప్రాలును. వర్షలో సూర్యుని చుట్టును గాలి గుడికట్టుట ప్రకృతిలో కలిగినదే కదా. తొలివానలలో వడగండ్లు రాలుట కలదే ఐనను, ఇపు డది విరళముగానే యన్నది మఱి రాయఁడు వర్షలో వానిని మాటిమాటికిం బ్రస్తావించుట ఆకాలమున ఆయనరాజ్యాన ప్రాయికముగుటను సూచించును కాఁబోలు, వానకు నేలలో–బీళ్ళలో–వచ్చిక దట్టముగా మొలచును. పాయలు ఎండిన నదులలో వెల్లువలు లేచి వడివడిగా, భయంకరము లగుచునే, రమణీయములునై సముద్రముం జేరును. అడవులలో నెమళ్ళు కూయును. ఇండ్లలో పెంపుడువియు కూసి ఆడుచుండును. పాముల సంచారము ఉండును. ఐంద్రజాలికులు బనుమము గరిక నెమలికుంచె అనువానిని తమ యాట బరికరముగా వాడుచుందురు. దక్షిణాపథమున ఇప్పటికిని అడవులు, దండకమిగుళ్లు, గలవు. కృష్ణరాయని కాలమున అవి ఇంకను విస్తారముగనే యుండును. రాయఁడు తన పయనములలో వర్షలో అక్కడి ప్రకృతిని చెట్లపూలను కాయలను నెమళ్ళను చూచియే, కేవలము గ్రంథపఠనమునుబట్టి కాక, ఈ వర్షవర్ణన చేసియుండును. ఆటల ప్రేక్షాగృహంబులును అందు వరదాలును పాత్రలాడునపుడు వానిని పట్టుటయు తొలగించుటయు మద్దెల మ్రోగించుటయు పరిచితములే. వడగండ్లు రాలిన వానిని నోట వేసికొను చాపలమును ఆపుకొనలేరు. మఱి దాన చలివండ్లు వడును. దారుల బురదకు వెఱచి మృగములు కొండలమీఁదనే గుంపులుగా నుండును. పక్షులు గూళ్ళలో మిక్కిలి ముడుచుకొని వడఁకుచు కదలక మెదలక ఉండును. బెగ్గురు లన్ననో మేఘముల దాపున ఆడుచుండును. చాల సంతోషకారణము కలిగినపుడు ఆకలిదప్పులు తెలియవు. సంతోషకార్యమే సాఁగును. దుర్దినములు ఘటిల్లఁగా సూర్యుం జూడక దినని వ్రతముగలవారికి అతనిం గనిపెట్టుటే పని.

సంధ్యావేళ యెప్పుడో ద్విజులకు తెలియరాదు. సేద్యగాండ్రు అనుకూలించిన యాకాలమున చల్లకము చేయుదురు. అడవిమల్లెలు పూచును, సంతలు చెదరిపోవును. అతిథులు ఎక్కడికిని పోలేక వస్తుండవలయును. ఆకాలమున ఇంకను దేశాన మట్టిమిద్దెలు మెండుగా నుండెడివి. అవి వానలలో, ఉరియును. ఇఁక పాంథులబాధ చెప్పవలయునా? సేద్యమునకు దున్నలను ఎడ్లను సమానముగానే పూన్చుచుండిరి. ప్రజలకు కట్టెలు నాని మండనందున వంటపని చాల క్లేశకారి యయెను. కిరోసీను నూనెయు అగ్గిపుల్లలు లేని ఆకాలమున వానముసురుల నిప్పు చేసికొనుట విసివించు పని. అందును విశేషముగా అనాఢ్యులకు. ఇల్లిల్లు తిరిగి ఒక నిప్పుకణిక సంపాదించుకొని దానిని ఉపాయముల నూది మండించి ఎట్లో వంటచేసిన, ఆవండిన యన్నము ముందు తినువారికే ఐపోవును స్త్రీలు మరల ప్రయత్నము చేసి అది యెంత సేపటికి ముగియక పడుకటిల్లు చేరఁబోరు అక్కడ వీరికై కాంతులు కొంగ్రొళ్ళుగ్గై కనుపెట్టుకొని వేగించుచు విసుకకొనుచు ఉందురు పూరిండ్లవారు గడపకడనే కంచాలు కడిగికొందురు. పెద్ద జల్లులో గాలి గొడుగును పడఁగొట్టును. బాటసారులు తడియుచునే నడువవలయును. అట్లు వారు వియోగబాధను కొంత తీర్చుకొందురు. రచ్చలు దొరకిన అందు చేరుదురు. అంతలోనే లేనిపోని వాదములు తీవ్రముగానే చేయుదురు. ఇంతలో జల్లు తగ్గిన, ఎక్కడివా రక్కడికి చెదరి పోవుదురు. కాకులు వీథిచెట్లపై గూళ్ళుకట్టుకొనును. వానయైనందున కాఁపులు సేద్యపుఁబనులకై పంట చేనియందే గుడిసెలో కాపురముందురు. వారికి ఇండ్ల నుండి భార్యలు గూఁడలు దాల్చి అంబళ్ళు మోసికొనిపోవుదురు. చుట్టును వాన, వాకిలికి గూడ మూఁత. గుడిసెలో ఆ దంపతులకు చలికి వెచ్చని యొంటిపాటు: వారు ఆ పనులనడుమనే కాముని యాటలను కొంత యాడుదురు. ఆ వానకారులో సంపన్నులగు రెడ్లు అప్పుడు సులభములగు పలు ఆకుల మిశ్రమ్ము గూరను చింతచిగురుతో చేర్చి పొరంటి ఆసాధకముతోనే వేడివేడి చిన్నారుగబియ్యపన్నమును కలుపుకొని దండిగా నూనె పోసికొని గొంతుదాఁక తిందురు. చలివినోదముగా మంచముక్రింద మేకెరువు కుంపటి అంటించి పెట్టుకొందురు. ప్రక్కనే కట్టివేసియున్న దూడలచే హితవుగా దేహమును నాకించుకొందురు. అనఁగా సంపన్నులయ్యు, అనాగరపు భోజనమును/పడుకయు ఉబుసును కలిగియుందురు. సంపన్నులయ్యు వినీతతనమును పాఁతవాడుకలను మానరు. మఱి రాజులన్ననో భోగులు, ప్రొద్దెక్కి మేలుకొందురు. వారు నెమళ్లను పెంచుదురు. ఆనెమళ్లకు బంగారు రతనాలవన యష్టులు. వానిపైన ఉండి అవి కూయుట వారికి మేలుకొలుపు. అంతట మంచిసువాసనలతో

నలుగు పెట్టించుకొని చాలసేపు వేన్నీళ్లతో స్నానము సేయుదురు. తళతళని సన్నని దోవతి కట్టుకొని మణిహారము వేసికొని వాసనగల మొగలిరేకును తుఱుముకొని జామైన తరువాత కొలువొసంగుదురు. తరువాత అడవి జంతువుల శ్లాఘ్యంపు మాంసముతో రాజనాల యన్నమును దండిగా నేయి పోసికొని ఆరగింతురు. కస్తురి యెక్కువగా వేసి గమాయించు తమ్ములము సేసి ఆఁరు చెక్కలు రాజు ఇనువ బండికుంపటి పెట్టుకొని మేడకిటికీలవద్దఁ బ్రియలంకూడి ఉఱుముల వాన చూచుచు హాయిగ కాలము గడుపుదురు. ఒక్కొక్క విషయమునను రెడ్లకన్నను రాజుల నాగరకత రసికత ఎక్కువగా చెప్పఁబడినది. రెడ్లు అట్లుండకన్న రాయఁడు అట్లేల కల్పించును? హేళన చేయనేల? అది నాఁటి వస్తుస్థితియే యన తలంపఁదగును. ఇటీవలం గూడ రెడ్లు వట్టి యొడలును తలకుఁ పలుబారల వెనుమోపు తలగుడ్డయు తమకు ఏక లక్షణముగా చుట్టుకొని యుండిరి కదా.

శరత్తున తామరలును కలువలును పూచి సరస్సులు కనువిందు లగును. ఆకసము నలుపెక్కును. సూర్యచంద్రనక్షత్రములు కాంతియెక్కును. వెన్నెల అతిరమణీయము. వరులు పండును. దోనలును. చెఱకు పండి బ్రాలును. నల్లని మింట తెల్లని మేఘ ఖండములు. ఏడాకులయరఁటులు పూచును ఇందుపుగింజగందము వండునీటిని తేర్చు నపుట ఎఱిఁగినవిషయమే. మబ్బువిడిచిన యెండల వేఁడి!

నీచకులజులు గాక ఉత్తమకులజులగు బ్రాహ్మణోత్తములను దుర్గాధిపతులు చేయుట రాజ్యమునకు క్షేమకరము. వారు విశ్వసనీయులు, ఎప్పుడును రాజునకు తిరుగఁబడరు, నీతిశాస్త్ర మెఱిఁగి అధర్మము చేయ వెఱచు నయనుమల్లిన బ్రాహ్మణులను ఏఁబదిఏండ్లు దాఁటి డెబ్బదికి లోనగువారిని మంత్రులుగా నుంచుకొనుట శ్రేయము. అట్టి యుత్తములు దొరకకున్న, గుణహీనులు అపకారు లగుదురు గాన వారిని మాని, సొంతముగానే తోఁచినట్లును చేత వచ్చినట్లును పనులు చేసికొనుట శ్రేయము. గొప్ప కార్యములకు ఒక్కనినే అధికారిగా పెట్టక పలువురిని నియమించుట శ్రేయము. బ్రాహ్మణునే గొప్ప యధికారమున నియమించుట శ్రేయము. అతఁడు క్షత్రియ, శూద్రుల పరిహాసమునకు వెఱచి కార్యసాధకుఁడగును. మఱియు అతఁడు రాజును చక్కఁగాఁ గొలిచి బ్రదుకుట తన ధర్మమని యెఱుఁగును. దేవాలయముల ధనమును పొరపాటుననైనను బొక్కసమునకు రానీకూడదు. ఏలన అది రాజుం జెఱుచును. రాజు రాజ్యమునకు తొలుత బయటి శత్రువుల తొలఁగించుకొని తరువాత

లోపలి క్షుద్రుల నడంపవలయును. కొండెగానిని తటాలున తఱిమివేయఁగూడదు. ఒక పాటిగా ఉంచుకొనియే యుండవలయును. కొండల నడవులనుండు ఎఱుకుల బోయగూళ్లను కుదురుగా నొక చోటనుండి సేవచేయని శూరుల కిచ్చిన వారొండొరులపై వ్యావృతులగుట తక్కిన రాజ్యమునకు క్షేమము. పార్వతీయులు స్వల్పమునకే అతిమిత్రు లగుదురు. అది తెలిసి మెలఁగవలయును. [ఇట్లు రాయఁడు యామునాచార్యులచే ఉపదేశింపఁబడిన రాజ నీతియెల్ల ఆ రాజ్యాన అనుష్ఠానరూఢ మని ఎన్నఁదగును.]

గొ్రడాలికి అనుంగు బిడ్డ అదృష్టవశమున దొరకి చిత్తమున వాత్సల్య మేపారిన స్తన్యంబు తానై పుట్టుటయుఁ గలదు. యంత్రకారుఁడు లోహనాళమున అశ్మముల నేయుట అనఁగా ఫిరంగివాఁడు కోటంగూల్పఁ గుండ్లను పఱపుటం జెప్పుటచే, రాయని కాలమున ఫిరంగులు యుద్ధాయుధములలో నుండెననియు వానిని కోటం గూల్ప నుపయో గింతురనియు తెలియుచున్నది. లోకాన తల్లిపోలిక కూఁతునకు చెట్ట, కొడుకునకు గుణము అనియు, తండ్రిపోలిక కూఁతునకు గుణము, కొడుకునకు చెట్ట యనియు సాముద్రికమునంబోని విశ్వాసము అప్పుడును కలిగి యుండినది. దోహదములు గ్రంథ ప్రసిద్ధములే కాని అనుభవప్రసిద్ధములు కానట్లుతోఁచును. దోహదములు యథావిధిగా అనుష్ఠించి చూచినం గదా? రాయఁడైనను చూచియుండునా? మాళవికలో కాలాన పూవక వెనుకఁబడ్డ యశోకము మాళవిక తన్నుటతో నిండార పుష్పించిన దని కాళిదాసు చెప్పినాఁడు. మఱి యవి గ్రంథముల కెక్కెనో!

ఆ కాలమున దేవళములందలి యర్చలు తాము నోరు విప్పి భక్తులతో మాట లాడుట విశ్వసనీయముగానే యుండెను. స్వప్నమున తెలుఁగు వల్లభుఁడు కృష్ణదేవ రాయనితో ఆముక్తమాల్యదం జెప్పు మని నోరువిప్పి ఆదేశించెను. విష్ణుచిత్తునితో వడపెరుంగోయిలొడయఁడు మధురరాజు నాస్థానికిం బోయి వాదించి గెలువుమని ఆన తిచ్చెను. మఱియు తన కూఁతు వ్యాధింగూర్చి ఆయనతో మొఱయిడ, దాని కలరూపును తద్వారణోపాయమును తాను నోరు విప్పి–అర్చకముఖముఁగాఁ గాదు–ఆనతిచ్చెను. శ్రీరంగమున రంగనాథుఁడును విష్ణుచిత్తుఁడు తన కూఁతు రగపడమికి దుఃఖించి తన యెదుర నాగాత్యము చేయఁగా ఆయనతో ఎలనవ్వుచు వావిచ్చి నీయింటం జూచుకొమ్ము, నీకూఁతు రందే ఉన్నది యని పలికెను. ఆమె అట్లే అందు అగపడినది.

ఆ కల్యాణ విభవమంతయు రాయఁడు పూర్ణవిశ్వాసముతోను భక్తిపరాకాష్ఠతోను చెప్పినదే.

భక్తిప్రపత్తులకును దేవుని యనుగ్రహమునకును చదువుతో పనిలేదు. జాతితోను పనిలేదు. విష్ణుచిత్తుఁడు చదువు పుట్టుఁగడ్డియైన బ్రాహ్మణ వైష్ణవ భక్తి ప్రపన్నుఁడు. దాసరి మాల, భక్తితత్పరుఁడు పాటతో చెక్కుల నానందాశ్రులు ప్రవాహముగా పాఱువాఁడు. పుట్టుప్రపన్నుఁడు. వినుకలిసాంగత్యాదులచేత జ్ఞాని, బ్రహ్మరాక్షస్సుకు ఎంతయో ఉపన్యసించి 'చంపకు చదువుల' నని యనిపించుకొన్నవాఁడు. "విష్ణుతో నివ్వల నొక్కవేల్పు గణియించిన పాతకినౌదు" ననుటచేతను "ఏనుఫలం బెఱుంగ ; ఫలంబు వరమేళ ముఖోల్లాసంబు; యాజ్ఞాకైంకర్యంబులకును అనుమతి కైంకర్యంబులకు ఫలపరిమాణగణన ప్రపన్నుల కెక్కడియది ? కాన బంధకం బగుట ఫలం బింతంత, యందుఁగొంతఁ గొ మ్మన వెఱతు. భగవంతుండ రక్షించు" ననుటచేతను భాగవతప్రపన్నానుష్ఠాన పరమ రహస్యమును అనుష్ఠానపర్యంత మెఱిఁగినవాఁడు. (దీన రాయఁడును ఈ పరమ రహస్యములను తానును నిజానుష్ఠానపర్యంత మెఱుంగు ననుట సిద్ధము.) బ్రహ్మరాక్షసుని పూర్వజన్మవృత్తాంత వివరణమున లెస్సగా చదివిన బ్రాహ్మణులు, పౌరోహిత్యవృత్తులు, అందందు వైదికవేషంబుననే ఎంత నీచవు బ్రతుకును, అతిభయంక రానంతర జన్మముం దెచ్చుదానిని, బ్రదుకుచుండిరో ఉదాహరింపఁబడినది. అతఁడు అధీతిబోధంబులు ప్రపన్నరహస్యపర్యంతము ఎఱింగి, "విష్ణువుతో నివ్వల నొక్క వేల్పు" ఇత్యాది యొట్టు ప్రపన్నుని నోట ఎంతటిదో ఎఱింగి దాని గణనచేసి వానిని విడిపించినవాఁడు. అతఁడు మరల రాఁగానే అతని ప్రపన్నత నిజమని చిత్తమున కెక్కి అతని పాట చరణ మైనను తన్నుం గావగల మహిమశాలి యని యెఱింగి, ఇవుడు నమ్మకము పొడమి, వాని పాదములం బట్టుకొన్నవాఁడు.

ఆ కాలవు దారి దోపిళ్ళ విధమును ఆ దొంగల వన్నుగడలను పాంథులు వారికి బలియగు విధమును వారిని తప్పించుకొను విధములును ఆకాలమున అందందు జరుగునవి రాజై తాను ఎఱుంగఁగలిగినవి, రాయఁడు దీన నుదాహరించెఁగావలయు.

## ఆముక్తమాల్యద రచయిత ?

ఆముక్తమాల్యదను కృష్ణదేవరాయఁడు కలలోని దేవుని యాదేశముబడి తా రచించితి నని అందు తన స్వప్నవృత్తాంతమును దాని తన యనుష్ఠానమును చెప్పి

యున్నాఁడు. ప్రతి ఆశ్వాసాంతమును 'కృష్ణరాయవసుధాధ్యక్షోదిత...... ఆశ్వాస మాద్యంబు' 'కృష్ణరాయ మహీభృన్నా మాస్మత్... ఆశ్వాసము ద్వితీయంబు...' 'కృష్ణరాయమహిజా న్యుత్పాదిత.... ఆశ్వాసము సప్తమంబు....' అని విస్పష్టముగా ఏడింటి యవసానమునను చెప్పుకొనియున్నాఁడు. శ్రీహర్షుఁడు తన నైషధమున విలక్షణముగా ప్రతి సర్గకును కడపట ఇన్నవ సర్గ ముగిసినది అని "....దశమ స్తస్య వ్యరంసీ న్మహా కావ్యే చారుణి నైషధీయచరితే సర్గో నిసర్గోజ్వలః" అనియు, "....మహా| కావ్యే తద్భువి నైషధీయచరితే సర్గోఽగమత్ షోడశః" అనియు, "ద్వావింశో నవసాహసాఙ్కచరితే చమ్పూకృతోఽయం మహా| కావ్యే తస్య కృతౌ నలీయ చరితే సర్గో నిసర్గోజ్వలః" అనియు అందలి యరువదిరెండు సర్గలయు కడపట అద్భుత ప్రౌఢప్రసర్గరలు చెప్పినాఁడు. శ్రీ రాయఁడును ఇందు అట్లే అతులితమత్తేభములం జెప్పి ఆ మహాకవిని అనుకరించినాఁడు. ఇట్లు మఱి యెందుండనో, ఇఁకను "రచయిత ఎవరు" అను విప్రతిపత్తికి ఎడము ఎక్కడున్నది? కవి తన పేరును ఇంత సుఘటితము చేసియుండఁగ ఇఁక నేమి?

ఐనను రాయనికాలమువాఁడైన తెనాలి రామకృష్ణకవి ఒక చాటువున "అల్లసాని పెద్దన తెల్పె ముది మది దప్పి యాముక్తమాల్యద" అని చెప్పినట్లు కొంత జన విశ్వాస ముండుటచేతను, అప్పకవియు "ఆంధ్రకవితాపితామహుఁడు 'కొనియె' ననుటకు 'కొనె' నని చెప్పె.... విష్ణుచిత్తీయమునందు" అని చెప్పి యుండుటచేతను, అట్లే పూర్వ వ్యాఖ్యాతలు దీనిని పెద్దనకృతం బనుటచేతను, నిజముగా ఆముక్తమాల్యద రచయిత యెవరు అని విప్రతిపత్తి పొడమి దానిని నిర్ణయింపవలసి ఏర్పడినది. "కావ్యం యశసేఽర్థకృతే వ్యవహారవిదే" అని యిత్యాదిగా కావ్యప్రయోజనములం జెప్పుచు కావ్యప్రకాశమున మమ్మటాచార్యుఁడు 'అర్థకృతే-' అన్నందులకు "శ్రీహర్షాదేః ధావకాదీనా మివ ధనమ్." అని వివరించినాఁడు. దీనింబట్టి కొందఱు ధావకుఁడనువాఁడు శ్రీహర్షునివలన ధనముగొని, తన పేరుం జెప్పక, హర్షుని పేరనే ప్రియదర్శికారత్నా వళ్యాది నాటకాదులను రచించినాఁడు, "శ్రీహర్షో నిపుణః కవిః" అనుట ఉత్తమాట యనిరి. అదియైనను ఎంత సత్యమో ఎవ రెఱుంగుదురు? ఋజువు ఏది? అట్లే రాయఁడు పెద్దనకు ధన మొసంగి, మడిమాన్యము లిచ్చి, తన పేర ఆముక్తమాల్యదను వ్రాయించు కొనెను—అని. "అర్థకృతే" అను శాస్త్రమునకు దీని నొక యుదాహరణముగా

కొందఱు గ్రహించునట్లున్నవి. అంతట రచయిత రాయఁడా? నా పెద్దన యగునా. అని ఇపుడు వాదములు సేయఁబడుచున్నవి,

రాయఁడేమో పుట్టాంధ్రుఁడు కాఁడు తెనుఁగు అతని తల్లిభాష గాదు. అతఁడు కర్ణాటుఁడై నృపులతో 'బాసాడి', ఆంధ్ర మెఱింగినవాఁడు. అట్టివాఁడు ఇంత ప్రౌఢ కావ్యము వ్రాయఁగలఁడా ? — అని ఒకటి. మఱి బృహదాంధ్ర నిఘంటు నిర్మాత, సకలాంధ్ర కావ్యములను వ్యాఖ్యానింపించి అచ్చు వేయించినవాఁడు, ఆంధ్రతత్త్వ వేది, ఆంగ్లుఁడు బ్రౌణ్‌దొర ఎట్టి యాంధ్రమును వ్రాసియుండునో, మాటాడియుండునో. ఉదాహరణము మృగ్యము గాని, అతఁడు ఆ భాషనిగూఢ రహస్యములతో ఈ యాముక్త పర్యంతము తా నెఱింగినవాఁడు. పుదూరు ద్రావిడులు, ఆఱువలు శ్రీ వేదము వేంకటరాయశాస్త్రిలవారు. మఱి వారికన్నను ఆంధ్ర కవియు పండితుఁడును ఉండునా? వారివి ఎన్ని పద్యములో అచ్చము కృష్ణరాయనివే పెద్దనవే అను భ్రమగొల్పునవి తన్నాటకములం గలవు. కావున ఇది నిలుచు వాదము గాదు. రాయఁడు తన గీర్వాణ కృతులుగా ప్రస్తావించిన మదాలసచరిత్రాదులలో కొన్నింటినుండి ప్రపంచదర్పణ మను నొక యప్రకాశిత లిఖిత పుస్తకమునుండి రసమంజరి సత్యావధువులవి అని శ్లోకములు ఒక్కెడ ఉదాహరింపఁబడినవి. మఱి ఇవియు అల్లసాని పెద్దన పేరనే ఉన్నవి. దానిం బట్టి రాయఁడు చెప్పిన సంస్కృత గ్రంథము లన్నియు ఉత్తవి కావు నిజములే అనియు, లోకాన ఏకారణముచేతనో అవియు నిశ్శ్రీకుఁడగు పెద్దన మహాకవి పేరనే వ్యవహృతము లనియు ఎట్లో క్షీణమైపోయె ననియు ఊహింపఁదగును. సకల భాషావాగనుశాసన నన్నయయు, ఉభయ కవిమిత్ర తిక్కనయు డిండిమజేత శ్రీనాథుఁడును పెద్దనయు సంస్కృత రచనలును ఏవేని చేసియుండరా? అవి ఉత్త బిరుదులా ? మఱి తెలుఁగునాఁ సంస్కృతయుగము దాఁటిపోయినది. కావున వానికి ప్రచారము సంపాదించుట సులువుకాక పోయినది. ఆ రచనయున్నచో రచయితృ ప్రీతికిని తాత్కాలిక పండితగోష్ఠి మెప్పునకును కొంత రాజసమ్మానమునకును పర్యాప్తమై మఱి క్రిందికి ఇవలికి దిగదాయెను. అది యుండనీ. రాయవాచకము లందు రాయని యందలి తాత్పర్యముతోనే వ్రాయఁబడినవానియందు, ఈ కృతిం గూర్చిన ప్రస్తావము లేదే అని యనుచున్నారు. మఱి స్వప్న వృత్తాంత కావ్యరచనా ప్రతిజ్ఞతోను ఆశ్వాసాంత పద్యములతోను ఇట్టివి యొకటి దీపించుచుండఁగా, ఇవి యుండుట మన కన్నను ఎంతో సన్నిహితులుగా వారెఱుంగరా ? వారు ఎఱ్ఱంగినైన, ఇటో అటో, దానిని సూచింప

కయే ఏల విడుతురు ? తెనాలిరామకృష్ణుఁడు ఒక తట్టునకు మ్రొగ్గియు నుండెను. కావున అందు లేకపోవుట ఏ కోటికిని బలము గూర్పదు. ఇఁక చిరకాలమునకు తరువాత వ్రాయఁబడిన వ్యాఖ్యాతలమాట ఇట్లు నూటిగా లేపఁబడిన విప్రపత్తి కలిగినపుడు నిర్ణయమునకు సాయపడదు. వ్యాకరణ దోషాదుల కలిమిలేములును ఏకాంతమగు నిర్ణయమునకు ఒదవవు. దోషమా అను నిశ్చయమే తొలుత తేలదు. కృష్ణరాయని యాస్థానిని శ్రీనాథుఁడు విరాజిల్లిన యాస్థానమునను, వాని యనుషంగమున వేదాద్రిమంత్రి యాస్థానిని, తలఁచుకొని సౌరిడి నన్నింటిందలపోసికొన్న "ఇట్టి కవులకు నేను వాకట్టుకొలుపఁ జెప్పినాఁడ..............పాండురంగ విజయ"మను రామకృష్ణునియా 'వాకట్టు', ధీరత అదెట్టిదో అబ్బ ! మఱియు 'కృష్ణరాయఁడే యైన ఉపనిషదాదులను ఎఱిఁగి చెప్పునా, పెద్దనయే యైన చేవ వేపుడు మొదలైనవి ఎఱింగి చెప్పునా, అను విచారము మందము. ప్రతిభకు అన్నింటి యెఱుకకు దారులుండును. నామిత్ర మొకఁడు నాతో జోడుపీడక తిరుగుచుండువాఁడు ఎన్నఁడును అంతగా వ్రాయనివాఁడు ఒకప్పుడు నాకన్నను మేలనఁదగిన వ్రాఁతలను సొంతముగా, నా కెఱుక లేకయే ప్రకటింపఁగా అస్మదుభయపరిచితులెంతఱో అవి యాతని పేరి నావ్రాఁతలే యగును అతనివిం గావన్న యవిశ్వాసమును ఎంతయో పలుకుచుండి రనుట నిజానుభవవిదితము. మఱియు రాయని నాటి చారిత్రక విషయములందు, సందేహముల యెడ, ఇట్లే అట్లు గాదను నిర్ణయమును రూఢిసేయుటకు ఇంకను ఎంత సామగ్రి వలయునో ఎంత విచారము వలయునో. మన దిపు డొక పామరన్యాయుగము, అన్ని మతములకు చోటుగలది, సమాధానములు సులువయినది. కావున ఈ విప్రతిపత్తియందు గ్రంథములో పొందినదానిని అటులే అంగీకరించుట శ్రేయము. అదియు శ్రీ వేదము వేంకటరాయ శాస్త్రులవారి సంజీవనియందు అంగీకృతము, డాక్టర్ సి. ఆర్. రెడ్డి ప్రభృతులచే అనుగృహీతము.

మనుచరిత్రయందలి రాయలవంశావళి అట్లే తుచ తప్పక ఆముక్తలోను ఉండుట మాత్రమే కాదు, అది కారణములచే మర్షణీయ మగును, అంతియ కాక మనువునందలి దశావతారాది యితరపద్యములును అట్లే పదపాదాంశ భేదములతో ఆముక్తలో నున్నవి. మఱియు మనువునందలి పెక్కు పద్యముల ప్రౌఢ మనోహరాసాధారణవు పెత్తుగతలును పోకడలును, అతిశ్లాఘ్యములు. మాలతీమాధవములోనివి ఉత్తర చరితలోను,

ఉత్తరచరితవి మహావీర చరితమునన్ను ఉన్నయట్లు అముక్తమున నున్నవి. అక్కడనో భవభూతి యొక్కఁడే, ఇక్కడనో ఇరువురు పెద్దనయు రాయఁడును కలసికొని కూర్చినారు మార్చినారు పేర్చినారు, ఏకవక్కిక అని యనిపించినారు–అని యెన్నందగును.–ఒక యుదాహరణము—ఇది మనువులో సాయంకాలపుఁ జక్రవాకి—

"క్రుంకె పంకజబంధుఁడు, ఆ సమయంబున–

ఏవిహంగముఁ గన్న నెలుఁగించుచును సారె–
కును సైకతంబులఁ గూడఁ దారుఁ :
దారి కన్గొని యది తన జోడు గాకున్న
మెడ యెత్తి కలయంగ మింట నరయు ;
నరసి కన్నీటితో మరలి తామర యెక్కి
వదన మెండఁగ సరోవారి నద్దు ;
నద్ది త్రావఁగ నైప కట్టిట్టు గన్గొని
ప్రతిబింబ మీక్షించి భ్రమసి యుఱుకు ;
నుఱికి యెఱకలు దడియ, వేరొక్క తమ్మి
కరుగు, నరిగి రవంబుతోఁ దిరుగు తేంట్లఁ
బొడుచు ముక్కున మఱియును బోవు వెదక
సంజ ప్రియుఁ బాసి వగ నొక్క చక్రవాకి."

ఇది యాముక్తమున శరత్ కేకి—

అర్కమండలి కత్రి మద్దమైనంతనె,
యెఱ మాని మోము బిట్టెత్తి చూచి ;
ఘుమఘుమధ్వని గాలి గుహ ఘోరఁ, బురి యొకిం
చుక యెత్తి కని తలంచుకొని వంచి ;

నిష్పృష్ఠ కేతకీ నేత్రాంబు వార్తి, భే
కస్ఫూఁ దెంకి పడియచోఁ గణఁగ మొగ్గి,
కేకలుఁ ధ్వజ్రివనగ్రీవమై లాక యొ
క్కొం టార్చి, వాత నేమేమొ కమిచి ;
వెడలు బీటెండకును శరద్వ్యాప్తి పిఁగి
వార్షికమె యెక్క, క్రోటి నిర్వంకఁ బక్ష
తులను నివురుచు, వెట్టిచూపుల నూరంబు
కెలఁకులఁ గనుంగొనుచుఁ గానఁ గేకులుండె.

రంగనాయకుల పేట
నెల్లూరు
1-12-1966

భాగవత శ్రీపాదరేణువు
నే. రామదాసు

శ్రీరస్తు

# ఆ ము క్త మా ల్య ద

## ప్ర థ మా శ్వా స ము

### ఇష్టదేవతా స్తుత్యాదికము

శ్రీకమనీయ హార మణిఁ
జెన్నుగఁ దానును, గౌస్తుభంబునం
దా కమలా వధూటియు ను
దారతఁ దోఁపఁ, బరస్పరాత్మలం
దాకలితంబు లైన తమ
యాకృతు లచ్చుతఁ బైకిఁ దోఁచి. య
స్తోకత నందుఁ దోఁచె ననఁ.
శోభిలు వేంకటభర్తఁ గొల్చెదన్.

మ. సిరి నొక్కప్పుడు కన్నొఁగంగి. హరి ద స్వైర ప్రహర్షించు ను
ర్వరకు న్వంచనఁ గూడఁగాఁ గలుగు భాస్వచ్చంద్రశాలా పరం
పర లయ్యె న్మణి పైన యెవ్వని ఫణా పంక్తు ల్భజింతు న్నిరం
తరముం దాంతుని నవ్యనంతుని నతీతబ్రహ్మకల్పాంతునిన్.

సీ. ఖ నట త్పయోబ్ధి వీక్ష్య రసాతలానోర్వ్య
పిండీకృ తాంగ భీ తాండజములు,
ధృత కులాయార్థ ఖండిత సమి ల్లవరూప
చరణాంతికభ్రమ త్తరువరములు,
ఘన గుహా ఘటిత ఝాంకరణ లోకైక ద్వి
దుంమఖీకృత మేరు మందరములు,
చటుల ఝంపా తర స్స్వ నగరీ విపరీత
పాతితాశాక్రోణ పరిబ్బధములు.

తే. ప్రబలతర బాడబీకృతేరమ్మదములు,
భాస్వరేరమ్మదీకృత బాడబములు
పతగ సమ్రాట్పతత్ర ప్రభంజనములు,
వృజినతూలౌఘములఁ దూల విసరుఁగాత. ౩

## విష్వక్సేనుని బెత్తమునకు వందనము నల్పుట

ఉ. పూని ముకుందు నాజ్ఞఁ గనుబొమ్మనె కాంచి యజాండభాండము
ల్వానను మీఁదఁ బోవ నడువ న్గొనెఁ దన్నన నగ్రనిశ్చల
త్వానచలత్వనిష్ఠలె సమస్త జగంబుల జాడ్యచేతన
ల్గానుతికెక్కు సైన్యపతి కాంచనవేత్రము నాశ్రయించెదన్. ౪

## పాంచజన్య వర్ణనము

మ. హరి పూరింపఁ దదాస్య మారుత సుగంధాకృష్టమై నాభిపం
కరుహక్రోడమిళిందబృంద మెదు రెక్కం దుష్క్రియాపంక సం
కర దైత్యాను పరంపరం గముచు రేఖం బొల్చు రాకా నిశా
కరగౌరద్యుతి పాంచజన్య మొసఁగుం గళ్యాణ సాకల్యమున్. ౫

## నందక వర్ణనము

మ. ప్రతతోర్ధ్వాధరభాగ పీఠ యుగళీ భాస్వత్త్సరు స్తంభ సం
స్థితిఁ దీండ్రించెడు జాళువా మొనలివా దీప్తార్చిగాఁ గజ్జలా
న్వితధూమాసిత రేఖ పై యలుఁగుగా విజ్ఞాన దీపాంకురా
కృతి నందం బగు నందకం బఘలతాశ్రేణి చ్ఛిదం జేయుతన్. ౬

## కౌమోదకీ వర్ణనము

ఉ. యాదవసార్వభౌము భయదాయత బాహునియుక్తిఁ జేసి యొం
దే దనుజేంద్ర సాళ్వపుర హేమమణీవరణంబు సంగతం
బై దివి నాత్మకంకణము లం దొరకె కంకణ మయ్యె నట్టి కౌ
మోదకి మోదకీలిత సముజ్జ్వల కల్పకమాల్యఁ గొల్చెదన్. ౭

## శా ర్ఙ్గ వ ర్ణ న ము

చ. పిడికెఁడు కౌనుఁ గొప్పుఁ గని ప్రేమఁ ద్రివక్ర సమాంగిఁ జేసి, తేఁ
బిడికెఁడు కౌనుఁ గొప్పుఁ బయిఁ బెచ్చు గుణంబును గంటి నంచు, నే
ర్పడఁగ నిజత్రివక్రతయుఁ బాపఁగ మ్రొక్కెడు నా, సుమాలిపైఁ
బడిగొన నమ్మ్రలీను హరి శార్ఙ్గధనుర్లత గాచుఁ గావుతన్. ౮

## సుదర్శన వర్ణన

చ. ఆదరు గళాస్రధారలు మహాముఖ వాంత సుధాంబు ధారలు
న్నొదవగ వహ్నికీలములఁ బొంగును గాఁ, బెఱదైత్యకోటికి
న్నెడిదపుఁ గిన్కతో నెసరు వెట్టిన పెద్దపనంటిఁబోలె, నె
క్కుడు వెన రాహు మస్తకముఁ గొన్న సుదర్శన దేవుఁ గొల్చెదన్. ౯

## పన్నిద్దఱు సూరులం దలంచుట

మ. అల పన్నిద్దఱు సూరులందును సముద్యల్లీలఁ గా వున్న వె
గ్గలపుం దాపముఁ బాప నా, నిజమనః కంజాత సంజాత పు
ష్కలమాధ్వీకఝరి న్మురారి సొగియంగాఁ జొక్కి ధన్యాత్ము లౌ
నిల పన్నిద్దఱుసూరులం దలఁతు మోక్షేచ్ఛామతిం దివ్యులన్. ౧౦

వ. అని యిష్టదేవతావందనంబుఁ జేసి మున్నేఁ గళింగదేశ విజిగీషా మనీషం దండెత్తిపోయి విజయవాటిం గొన్నివాసరంబు లుండి శ్రీకాకుళ నికేతనుం డగు నాంధ్రమధుమథను సేవింపం బోయి హరివాసరోపవాసం బచ్చటఁ గావింప నప్పుణ్యరాత్ర చతుర్థయామంబున. ౧౧

## కలలో ప్రత్యక్షమైన తెనుఁగు వల్లభరాయని వర్ణన

సీ. నీలమేఘముడాలు డీలు సేయఁగఁ జాలు
మెఱుఁగుఁ జామనచాయ మేనితోడ,
నరవిందములకచ్చు లడఁగించుజిగి హెచ్చు
నాయతం బగు కన్నుదోయి తోడఁ,
బులుఁగుఱాయనిచట్టువలవన్నె నొరవెట్టు
హొంబట్టుజిలుఁగు రెంటెంబుతోడ,

నుదయార్కబింబంబు నొఱపు విడంబింబు
దొరలంగనాడు కౌస్తుభముతోడ,
తే. దమ్మికే లుండ బెఱకేల దండ యిచ్చు
లేము లుడిపెడు లేఁజూపులేమతోడఁ
దొలఁకుదయఁ దెల్పు చిఱునవ్వుతోడఁ గలఁ ద
దంధ్ర జలజాక్షుఁ డిట్లని యాన తిచ్చె. ౧౨

భ గ వ ద్వా క్య ము

సీ. పలికి తుత్ప్రేక్షోపమలు జాతి పెం పెక్క
రసికు లౌ నన మదాలసచరిత్ర,
భావ ధ్వని వ్యంగ్య సేవధి గాఁగఁ జె
ప్పితివి సత్యావధూ ప్రీణనంబు.
శ్రుతి పురాణోపసంహిత లేర్చి కూర్చితి
సకలకథాసారసంగ్రహంబు,
శ్రోత్రఘచ్ఛటలు విచ్చఁగ రచించితి సూక్తి
నైపుణి జ్ఞానచింతామణికృతి,
తే. మఱియు రసమంజరీ ముఖ్య మధురకావ్య
రచన మెప్పించికొంటి గీర్వాణభాష,
నంధ్రభాష యసాధ్యంబె యందు నొక్క
కృతి విరచింపు మిఁక మాకుఁ బ్రియము గాఁగ. ౧౩

ఉ. ఎన్నిఁడఁ గూర్తునన్న, విను, మే మును దాల్చినమాల్య మిచ్చు న
ప్పిన్నది రంగమం దయిన పెండిలి సెప్పుము; మున్ను గొంటి నే
వ న్ననదంత యొక్క మగవాఁ డిడ, నేను దెలుంగురాయఁడ,
న్గన్నడరాయ, యక్కొదువఁ గప్పు ప్రియాపరిభుక్తభాక్కథన్. ౧౪

ఆ. తెలుఁ గ దేల యన్న, దేశంబు దెలుఁ, గేను
దెలుఁగు వల్లభుండఁ, దెలుఁగొ కండ,
యెల్లనృపులు గొలువ నెఱుఁగవే బాసాడి,
దేశభాషలందుఁ దెలుఁగు లెస్స. ౧౫

క. అంకితమో యన,: నీ కల
వేంకటపతి యిష్టమైన వేల్పగుటఁ దదీ
యాంకితము సేయు; మొక్కొక
సంకేతముగా కతఁడ రసన్నేఁ గానే. ౧౬

తే. పౌత్త్ర మిటు సేయ నీ కుత్తరోత్తరాభి
వృద్ధి, యని పోవ, మేల్కొని, వెఱఁగుతోడి
భక్తిఁ దద్గృహగోపుర ప్రణతిఁ జేసి
వేగుటయుఁ గల్యకరణీయ విధులు దీర్చి. ౧౭

వ. సీఁ డోలగం బుండి దండనాథ సామంత సందోహంబులం బిలిపించి బెందలకడన మందిరంబుల కనిపి వివిధ వేదాగమ విదులగు విద్వజ్జనంబులఁ గానిపించికొని నమస్కరించి యాశుభస్వప్నంబు వినిపించిన హర్షించి వారును సవిస్మయస్వాంతులై 'దేవా, దేవదేవుండు విజయంబు చేసిన యాస్వప్నం బనేక శోభనపరంపరలం దెలుపుచున్న యది. ఎట్లనిన, ప్రథమ మ ప్పద్మేక్షణు స్వప్నసాక్షాత్కారం బితోధికభక్తియు, నతండు ప్రబంధనిబంధనంబుఁ గావింపు మనుట యితోధికాగాధసారస్వతోద్బోధంబును, నతని దేవీసమాగమం బితోధికాఖండభాండాగారసమృద్ధియు, నతని యాసతిచేతి విశదశతచ్ఛదం బితోధికాద్వితీయసితచ్ఛత్త్రితయు, నతం డశేషనృపసేవం దత్తద్భూష లెఱుంగవె యనుట యితోధిక సమస్త సామంత సమాజ సమాకర్షణంబును ప్రియోపభోగ పరిశిష్టభోగం బింపనుట యితోధిక బహుప్రేయసీప్రాప్తియు కృతిచెప్పు నుత్తరోత్తరాభివృద్ధియగు ననుట యితోధికావత్య పరమాయురవాప్తియు, నగు. నఖర్వమహిమాతిధూర్వహుఁడగు తుర్వసువంశంబునం బుట్టినట్టి నీకిట్టి శోభనపరంపర లేమద్భుతంబు, లవధరింపుము. ౧౮

సీ. కలశపాథోరాశిగర్భ వీచిమతల్లి
గడుపార నెవ్వానిఁ గన్నతల్లి,
యనలాక్షు ఘనజటా వనవాటి కెవ్వాఁడు
వన్నెవెట్టు ననార్తవంపుఁ బువ్వు,
సకలదైవత బుభుక్షాపూర్తి కెవ్వాఁడు
పుట్టు కామని లేని మెట్టపంట,

కటికి చీకటితిండి కరముల గిలిగింత
నెవ్వాఁడు తొగకన్నె నవ్వఁజేయు,
తే. నలఁడు వొగడొందు మధుకైటభారిమఱఁది,
కళల నెలవగువాఁడు చుక్కలకు ఱేఁడు,
మిసిమిపరసీమ వలరాజు మేనమామ,
వేవెలుంగులదొరతోడు రేవెలుంగు. ౧౯

తే. ఆసుధాధాము విభవ మహాంబురాశి
కుబ్బు మీఱంగ నందనుఁ డుదయ మయ్యె
వేదవేదాంగశాస్త్రార్థ విశదవాస
నాత్తధిషణాధురంధరుం డైన బుధుఁడు. ౨౦

క. వానికిఁ బురూరవుఁడు ప్ర
జ్ఞానిధి జనియించె సింహసదృశుఁడు తద్భూ
జానికి నాయువు తనయుం
డానృపతికి తనయుఁడై యయాతి జనించెన్. ౨౧

క. అతనికి యదు తుర్వసులను
సుతు లుద్భవమంది రహితసూదనులు కళా
న్వితమతులు వారిలో వి
శ్రుత కీర్తి వహించెఁ దుర్వసుఁడు గుణనిధియై. ౨౨

తే. వానివంశంబు తుళువాన్వవాయ మయ్యె,
నందుఁ బెక్కండ్రు నృపు లుదయంబు నొంది
నిఖిల భువన ప్రపూర్ణ నిర్నిద్రకీర్తి
నధికు లైరి. తదీయాన్వయమునఁ బుట్టి. ౨౩

మ హా స్ర గ్ధ ర

ఘనుఁడై తిమ్మక్షితీశాగ్రణి శతకమఠగ్రావ సంఘాతవాతా
శనరాడాశాంతదంతి స్థవిరకిరుల జంజాటపు ల్మాన్చి యిమ్మే
దిని దోర్దండైకపీఠిన్ దిరముపఱిచి కీర్తిద్యుతుల్ రోదసిన్ బ
ర్వ నరాతుల్నమ్రులై పార్శ్వములఁ గొలువఁ దీవ్రప్రతాపంబు నూఁపెన్,

క. చితజనకుని యత్తిమ్మ
క్షితిపగ్రామణికి దేవకీదేవికి నం
చితమూర్తి యీశ్వరప్రభుఁ
డతిపుణ్యుఁడు పుట్టె సజ్జనావనపరుఁడై. ౨౫

చ. బలమదమత్తదుష్ట పురభంజనుఁడై పరిపాలితార్యుఁడై
యిలవయిఁ దొంటియీశ్వరుఁడె యీశ్వరుఁడై జనియింప రూపఱెన్
జలరుహనేత్రలన్ దొఱఁగి శైలవనంబుల భీతచిత్తులై
మెలఁగెడు శత్రుభూవరులు మేనులఁ దాల్చిన మన్మథాంకముల్. ౨౬

సీ. నిజభుజాశ్రిత ధారుణీ వజ్రకవచంబు
దుష్ట భుజంగాహితుండికుండు,
వనజేక్షణా మనోధన పశ్యతోహరుం
డరిహంససంస దభ్రాగమంబు.
మార్గణగణపిక మధుమాస దివసంబు
గుణరత్నరోహణ క్షోణిధరము,
బాంధవసందోహ పద్మవనీ హేళి
కారుణ్యరస నిమ్నగాకళత్రుఁ.

తే. తన జగంబుల మిగులఁ బ్రఖ్యాతిఁ గాంచె
ధరణిధవదత్త వివిధోపదా విధా స
మార్జిత శ్రీవినిర్జిత నిర్జరాల
యేశ్వరుఁడు తిమ్మభూపతి యీశ్వరుండు. ౨౭

క. ఆయీశ్వర నృపతికిఁ బు
ణ్యాయతమతియైన బుక్కమాంబకుఁ దేజ
స్తోయజహితు లుదయించిరి
ధీయుతు లగు నారసింహ తిమ్మనరేంద్రుల్. ౨౮

క. అందు నరసప్రభుఁడు హరి
చందన మందార కుంద చంద్రాంశు సితా
స్పంద యశస్తుందిల ది
క్కందరుఁడై ధాత్రి యేలెఁ గలుషము లడఁగన్. ౨౯

సీ. అంభోధి వసన విశ్వంభరావలయంబు
ఘనబాహుపురి మరకతముఁ జేసె;
కకుబంత నిఖిల రాణ్ణికరంబుఁ జరణ మం
జీరంపు సాలభంజికలఁ జేసెఁ
మహనీయ నిజ వినిర్మల యశస్సరసికి
గగనంబుఁ గలహంసకంబుఁ జేసె;
సత్రశాలిత విశ్రాణ నాసారలక్ష్మికిఁ
గవికదంబముఁ జాతకములఁ జేసె;

తే. నతిశిత కృపాణ కృత్త మత్తారివీర
మండలేశ నకుండల మకుటనూత్న
మస్తమాల్య వరంపరా మంటనార్చి
తేశ్వరుండగు నారసింహేశ్వరుండు. ౩౦

తే. ఆ నృసింహప్రభుండు తిప్పాంబవలన
నాగమాంబికవలన నందనులఁ గాంచె,
వీరనరసింహరాయభూవిభుని నచ్యు
తాయతాంశజు శ్రీకృష్ణరాయ నృప్పు. ౩౧

క. వీరనృసింహుఁడు నిజభుజ
దారుణ కరవాల పరుష ధారాహత వీ
రారి యగుచు నేకాతప
వారణముగ నేలె ధర నవారణమహిమన్. ౩౨

క. ఆవిభుననంతరంబ భ
రావలయముఁ బూని తివ్ర రహిమై దిరుమ
ల్దేవియును నన్నపూర్ణా
దేవియుఁ గమలాబ్జముఖియు దేవేరులుగాఁ ౩౩

సీ. తొలఁగెను ధూమకేతుక్షోభ జనులకు,
నతివృష్టి దోషభయంబు వాసెఁ,
గంటకాగమభీతి గడచె, నుద్ధత భూమి
భృత్కటకంబెల్ల నెత్తువడియె

మాసె నఘస్ఫూర్తి, మరుభూములందును
నెల మూఁడు వానలు నిండఁ గురిసె,
సాబాల గోపాల మఖిల సద్ద్విజమును
నానందముగ మన్కి నతిశయిల్లెఁ,

తే. ప్రజల కెల్లను గడు రామరాజ్యమయ్యెఁ,
జారుసత్త్వాఢ్య, యీశ్వర నారసింహ
భూవిభుని కృష్ణరాయ యభ్యుదయమొంది
పెంపుతో నీవు ధాత్రిఁ బాలింపఁగాను. ౩౪

క. తునియలు తొమ్మిది యఁట! పదు
నెనమంత్రఁట మోచువా రనేకప కిటి కూ
ర్మ నగాహు! లేటి లావరు!
లని తావకబాహు వొకటి యవని భరించెన్. ౩౫

సీ. తొలుదొల్త నుదయాద్రిశిలఁ దాఁకి కెరలు నీ
యసి లోహమున వెచ్చనై జనించె;
మఱి కొండవీ డెక్కి మార్కొని నలియైన
యల కనవాప్రాతు నంటి రాఁజె;
నట సాఁగి జమ్మిలోయఁ బడి*వేగ దహించెఁ,
గోన బిట్టేర్చెఁ; గొట్టానఁ దగిలెఁ;
కనకగిరి స్ఫూర్తిఁ గరఁచె; గౌతమి గ్రాఁచె;
నవుల నాపొట్నూర రవులుకొనియె;

తే. మాడెములు ప్రేల్చె; నొడ్డాది మసి యొనర్చెఁ;
గటకపురిఁ గాల్చె గజరాజు గలఁగి పఱవఁ
దోఁక చిచ్చన; నౌర నీ దురవగాహ
ఖేలదుగ్రప్రతాపాగ్ని కృష్ణరాయ. ౩౬

ఉ. చిత్రము, కృష్ణరాయనృపశేఖర నీదగు ధాటి కోడి న
ర్యాత్ర నిలింప కామినుల వాడకుఁ గాఁపులు వోయి, రుత్కల

---

* పా. వేఁగి.

క్షత్త్రియపాత్రతులెల్లఁ గనుగందని మేనులఁ దొంటిపెద్ద లే
సూత్రముఁ బన్నినారొ బలసూదనుపీఁటికిఁ గొండవీటికిన్! ౩౭

ఉ. కూరిమిఁ గృష్ణరాయ నృపకుంజర చేరెఁ గళింగ రాజ్యల
క్ష్మి రమణీ లలామ నిను మిన్నులు ముట్టిన మోహనాలతోఁ.
గారణ మట్ల. లక్ష్మి గనుగందని వేడుకఁ గృష్ణరాయనిం
జేరనకాక, వావి సెడఁ, జెందునె సోదరుఁడైన రుద్రునిన్? ౩౮

సీ. కచనక్త ఫణికంచుకము మౌళి పీరకే
దారంపుఁ బాగ చందంబు నొందఁ,
గలయ నంగమున మర్కటకీటకృత మైన
మగ్గంబు నేత్రసంపద వహింప,
ధ్వాంత గహ్వర శిలాతాడితాళికచిక్క
ణాత్రవపంకము చంద్రమై పొనంగఁ,
దను భృశ క్రాంతవేష్టన లగ్న బర్హిబ
ర్హంబు మువ్వన్నె చుంగై చెలంగ,

తే. నిద్ర మేల్కాంచి, సెలయేట నీరఁ గాంచి,
గోపవేషంబు సెడి, తొంటి భూపవేష
మగుట యవ్వనమహిమగా నలికి యచటు
విడుచు గజరాజు నీధాటి వింధ్యవాటి. ౩౯

చ. అభిరతిఁ గృష్ణరాయ విజయాంకము లీవు లిఖించి తాళన
న్నిభముగఁ బొట్టునూరికడ నిల్పిన కంబము సింహభూధర
ప్రభుతిరునాళ్ళకుం దిగు సురప్రకరంబు కళింగమేదినీ
విభు నపకీర్తి కజ్జలము వేమఱు పెట్టి పఠించు నిచ్చలున్. ౪౦

సీ. సనకాది దివిజ మస్కరి పాలి గోపి చం
దనపుంద్రవల్లిక ల్నాకి నాకి,
సెలవి హాహాహూహూవుల దండియల తంత్రి
ద్రెవ్వ సింగిణులుగాఁ దివిచి తివిచి,
సప్తర్షి కృతవియజ్ఝర వాలుకాలింగ
సమితి నుద్బేలతాళ్ళఁ జమరి చమరి,

రంభాప్రధానాప్సరఃపృథూరోజకుం
        భంబు లెచ్చటఁ గన్నఁ బట్టి పట్టి,

తే. తిరుగు హరిపురి సురతరు సురల మరగి
        బహుళ హళహళి భృత కలబరిగనగర
    సగర పురవర పరిబృఢ జవన యవన
        పృతన భవ దసి ననిఁ దెగి కృష్ణరాయ. ౪౦

మ. అలుక స్ఫోటక ఘట్టికా ఖురపుటీ హల్య స్థురాసాని వృ
    చ్చలు వోఁ దున్ని తలచ్చమూ గజ మదాసార ప్లుతి స్థిరి పు
    ష్కల సస్యం బిడి, యేకధాటి బళితా కట్టించి తౌ దృష్టి కే
    దులభా న్నోగ్ర కపాల మర్థప హరి ద్యూ జాంగల శ్రేణికిన్! ౪౨

చ. సుమతిఁ బునఃపునా రచిత షోడశదాన పరంపరా వనం
    తముల ననంత విత్తము ననంత ననంత మహాగ్రహార బృం
    దమును నొసంగు నిన్నొరసి తారెన రాక కదా నిలింప భూ
    జములు వహించు దుర్యశము షట్పద కోకిల కైతవంబునన్. ౪౩

తే. ప్రబల రాజాధిరాజ వీరప్రతాప
    రాజపరమేశ్వ రార్థదుర్గానదేశ
    సాహితీసమరాంగణసార్వభౌమ
    కృష్ణరాయేంద్ర కృతి వినిర్మింపు' మనిరి. ౪౪

వ. అంతఁ బ్రహృష్టాంతరంగుండ నై. ౪౫

## షష్ఠ్యంతములు

క. అంభోధి కన్యకా కుచ
    కుంభాంకిత ఘుసృణమసృణ గురువక్షునకున్
    జంభారి ముఖాధ్యక్షున
    కంభోజాక్షునకు సామి హర్యక్షునకున్. ౪౬

క. మర్దితకాళియఫణికిఁ గ
    వర్ధిష్ణు ధృతి బింబితాచ్ఛపదనఖమృణికిన్.

దోర్దండ శార్ఙ్గకింకిణి కఘు
కర్దమదినమణికి దనుజకరివరసృణికిన్. ౪౭

క. గుహపుష్కరిణీతట మహ
గహనగుహాఖేటవంచక పుళిందునకున్
ద్రుహిణాండతుందున కయో
వహదీర్ఘాపాంగదృక్ కృపాస్యందునకున్. ౪౮

క. బంధురరథాంగధారా
గంధవహోజ్జ్వలచ్ఛిఖావటలపున
స్సంధుక్షణమృతతాహుంప
లాంధోసృక్సృతికి వేంకటాచలపతికిన్. ౪౯

## కథాప్రారంభము

వ. నా విన్నవింపఁ బూను నాముక్తమాల్యదా మహాప్రబంధమునకుఁ గథాక్రమం
బెట్టి దనిన. ౫౦

## విలుబుత్తూరి వర్ణన

మ. లలితోద్యాన పరంపరా పిక శుకాలాప ప్రతిధ్వానమ
ల్వలభీ నీల హరిన్మణీ పికశుక స్వానభ్రమం బూన్ప మి
న్నులతో రాయు సువర్ణ సౌధముల నెందుం జూడఁ జెన్నొందు శ్రీ
విలుబుత్తూరు సెలంగుఁ బాండ్య నగరోర్వీ రత్నసీమంతమై. ౫౧

చ. మలిచి పయోజ కోశముల మాడ్కి నొనర్చిన పద్మరాగపుం
గలశపు బెట్టిడా ల్పొమిడికంబులతో నవరంజి యోడుబి
ల్లల నల వైజయంతముఁ జలంబున గెల్వఁగ దంశితంబు లై
విలిచిన యట్లు మాడువు లనేకము లుల్లసిలు న్పురంబునన్. ౫౨

సీ. పాథోధి జలయుక్తిఁ బ్రాఁచిపట్టిన దిశా
కరులు నాఁ దగు మరకతపుఁ గరులఁ,
గరులఁ దొండము సిక్కఁ గబళించి మ్రింగిన
హరులు నాఁ దొండ మొప్పగుఁ జదళ్ళ

హరులు, దాచిన తోప లమర నేనుఁగుదోయి
నీరాద్రు నవరంజి నీటి బ్రాఁత
శ్రీలు, దత్పార్శ్వ చిత్రిత శంఖచక్రముల్
రత్నంపు దిన్నెలఁ బ్రతిఫలింపఁ,

తే. బెఱ పురాళి గృహశ్రీలఁ బెండ్లిఁ జూడ
భవన రాజులు గట్టిన బాసిక మనఁ
దనరు మణితోరణములతో ద్వారవితతిఁ
బరఁగు వీథులు పురి సూత్ర పట్టినట్లు. ౫౩

చ. పగడపుఁ జాయ చెందిరముఁ బ్రామిన పాండ్య వధూ కుచంబులన్
నగు నరుణంపు బొండ్లముల నారికెడంబులు వజ్రకుట్టిమం
బగు పథముం జెలంగు భవనాహృత శేషిత రత్న రశ్మి క
ద్రిగతరు సంతతిం బ్రథమ భార్యఁ బుడన్ గిఱ వుంచె వార్ధి నాన్. ౫౪

క. కోరకిత నారికేళ
క్ష్మారుహములు రత్నకుట్టిమంబులఁ దోపన్
ద్వారము లయత్న కృత శృం
గారముఁగను నలికి ముగ్గు ఘటియించె ననన్. ౫౫

మ. శయ పూజాంబుజముల్ ఘటిం దడఁబడన్, జన్దోయి లేఁగొనుపై
దయఁ దప్పన్ బసుపాడి, పాగడపుఁ గెంబొప్పఁ, జెంగల్వడి
గ్గియ నీ రచ్యుత మజ్జనార్థము గటిం గీలించి, దివ్య ప్రబం
ధయుగాన్యల్ ద్రవిడాంగనల్ నడుతు వ్యానంపు లోత్రోవలన్. ౫౬

మ. కలయ న్నీలమయంపుఁ దల్లియొఱ దాఁపం దేటనీ రొప్పు ర
థ్యలకూపంబుల మీలఁ జూచి వలభివ్యాగితుంగ ద్రుశా
ఖలలోనుండి గుబాలునన్ లకుముకుల్ ఖంబై వడిన్ లేచు మ్రొ
చ్చిలి గేహేందిర ద్రావిడీ పరిణతిం జెందాడు చందంబునన్. ౫౭

## మహాస్రగ్ధర

న్వ నిలింపావాస ద త్వాశన వతల మిథ స్తారతమ్యంబు లీ రెం
డును *దీను ల్గాంచు నమ్మాడువులన యకుగం డోఁగు నుద్యద్దతోన్మే

* పా, మిన్నుల్.

శివ సిద్ధ ద్వంద్వ బృందాలయ విలతట కల్యాణమంథాద్రులో నా
వనజాక్షిస్యందనద్వంద్వము లిఖిత నరావాప్త దాంపత్య మొప్పన్. ౫౮

సీ. నవలయధ్వని గాఁగ సారె ద్రేయు నదల్చు
యతినైన గుండె జల్లనఁ గలంప,
సుడిసిన మొగమెత్తి చూడకుండు పరాకు
కుసుమబాణుని నైనఁ గువిటుఁ జేయ,
శ్రీకార్య పరులఁ గాంచిన లేచి మ్రొక్కు నం
జలికి నింద్రుండు నక్కొలువుఁ గోర,
హరిగృహావసరశంఖాకర్ణనకుఁ ద్రిప్పఁ
గడగంటి జిగి వ్రజఁ గాఁడి పాఱఁ,

తే. గవఁజ లుంకించి వ్రేయఁ గొప్పవియ నవలి
కరమున నమర్పఁ బైఁటతో మరుని బటువు
విల్లుత్రియఁ బట్టుఁగంచెలఁ బిగువుఁజన్ను
నిక్కఁ దిన్నెలఁ బాత్రాళి నెత్తమాడు ౫౯

సీ. పీడంపుఁ బలుకెంపు విరిసి వెన్నెల గాయ,
వరిగింజ నొకటఁ బల్వరుసఁ దోమ,
నారసి యెత్తిన మణుం గొందక మైనె ని
గ్గులు దేరఁ బసు పిడి జలక మాడ,
ముడుక గాకుండఁ బయ్యెదలోనె గేలార్చి,
కలయఁ జంటను నొట్టఁ గలప మలఁద,
రతిరయచ్ఛిన్న సూత్రముతఁ జిక్కక ముత్తె
ములు రాల గరగరికలు వహింపఁ,

తే. దొలసిననె యెట్టివరునైనఁ గులముఁ దెలియఁ
బ్రబుధత నెడి వల్లవుఁడు నేద పడిన నేడ,
నృపతివెలియంతిపురముగా నెన్న మెలఁగ,
బాసఁ గృతి సెప్ప వలఁతు లప్పద్మముఖులు. ౬౦

ఉ. అంచిత హారవల్లి వలయాభరణంబుల తక్కఁ ద్రోయుఁ జి
ల్కంచుఁ బసిండి, యేణమద మంగముఁ జేర్చుట తక్క రోయుఁ జి

ర్ధంచు జవాది, ధూపితమ యందుట తక్క విదుర్చుఁ బూవుఁ జె
మ్మంచు, జిలుంగెదక్క నగుయావత మొత్తు నటంచు నవ్యమున్. ౬౧

ఉ. వేవిన మేతఁబై వలభి వేణికఁ జంట వహించి విప్పఁగాఁ
బూవులు గోట మీటుతఱిఁ బోయెడు తేఁటుల మ్రోఁత కామి శం
కావహ మౌఁ గృతాభ్యసన లౌటను దంతపు మెట్ల వెంబడిం
జే వడి వీణ మీటుటయుఁ జిక్కెడలించుటయు న్స్మరింపఁగన్. ౬౨

క. ఆశివచః కార్పణ్యం
బా లేమల చెవులు సోఁక దధమాన్వయ జీ
ర్ణాలావణ్యుల వీలుపున
కై లాభముఁ దెలిపెనేని నవి శ్రీలగుటన్. ౬౩

చ. ద్రవిడ కుటుంబిను ల్పసుపు రాచిన రత్నపుఁ దావ క్రింద నం
టువు దెరవాఱఁగా నిదురవోయి గరుత్తత వచ్చబాతినన్
భవనసరోమరాళములు భర్మమయచ్ఛద గుచ్ఛవిస్ఫుర
ద్దివిజధునీ మరాళ వితతి భ్రమఁ బూన్చుఁ బురి న్పవిత్రిమించుచున్. ౬౪

మ. తలఁ బక్షచ్ఛట గ్రుచ్చి బాతువులు కేదారంపుఁ గుల్యాంతర
స్థలి నిద్రింపఁగఁ జూచి యారెకు లుషస్స్నాతప్రయాతద్విజా
వలి పిండీకృత శాటికల్పని దదావానంబుఁ జేర్పంగ రే
వుల డిగ్గ న్వెసఁ బాఱువానిఁ గని నవ్వు న్శాలిగోప్యోఘముల్. ౬౫

మ. సొరిదిం బేర్చిన తీఁగమల్లియలు ఖర్జూరంబులు న్పువ్వమం
జరులు న్మామిడిగుత్తులు న్గుసుమము ల్సంపెంగలు న్స్వచ్ఛగ
న్నెరులు న్వాళలు గల్గి రాజనపుఁ గాంతిం దారు ము ల్పూవ చే
లరు దార న్నగుఁ బూవుఁదోఁటల బలాతానీకదంభంబునన్. ౬౬

చ. బలసిన హల్లకచ్ఛటలపైఁ దమ ఝుంఝుఱుముద్దు రాయఁగాఁ,
గలమము లుండుఁ బండి యొఱగంబడి నీ రెతలింపఁ దృష్ణ లోఁ
దల కొన, వంగి మున్ జలముఁ ద్రావదు క్రిందటి వ్రేళ్ల పొదటన్
నిలిపి, మరంద మాను కరణి న్నికటోపవనానిలాహతిన్. ౬౭

చ. అడుగునఁ బండి ప్రీలి యనలై మధువుట్టఁగఁ, ద్రావఁ దేంట్లు మ
ల్లడిఁ గొని చుట్టు రాఁ, బనసల న్పొలుచు న్గలుగుండ్లతోడ నీ

ద్వేధ ఫేనముఁ బిండ్లు, భిన్నకట పాంసుర భూరి మదాంబుసేచనో
జ్జడదృఢశృంఖలాయుత వసంతనృప ద్విరదాధిపాకృతిన్. ౧౮

ఉ. చాల దళంబుగాఁ బృథుల చంపక కీలనఁ బొల్చు బొందుఁ దో
మాలె లనంగఁ బండి మహిమండలిఁ జీఱుచు వ్రాలి గంధ మూ
ర్చాలస యైన భృంగతతి నాఁ దుదక ప్పమర వ్వలావళు
ల్వ్రేలి గెల ల్సుగంధికదళీ వన పంక్తుల నొప్పు నప్పురిన్. ౧౯

చ. మన కసురక్తి హెచ్చ నిదె మం దని కంఠముఁ గౌఁగిలించి ని
క్కిన ఫణిరాజవల్లి యెఱఁగింపఁగ నో యనఁ బూగము ల్వరం
బుగఁ బడు మట్టచేఁ జెఱకు ముత్తియము ల్చిటిలించి తద్రసం
బనిశము వండు నంతిక తలాంతికఁ జూర్ణముఁ జేయు నప్పురిన్. ౨౦

చ. అలరుఁ బురంబునం దొగ్గల నంతరదామరఁ బ్రాఁచిఁ గ్రపవ్వన్
వలపులు మీఱ లో వలుద వాలుగ మొత్తము పోర, నీరుకో
ళ్ళొలికొల మంచుఁ బ్రుంకు మెఱ గుంపుల వంపులు దోఁప, మావితోఁ
పుల విరుల న్పయి న్నడువఁ బొల్చు పురాతనతీర్థకుంటముల్. ౨౧

శా. సాయంకాలములం దదీశ మురజిత్సద్మస్వనద్దుందుభి
స్ఫాయత్కాహళికాప్రతిస్వనత దోఁవ న్గుంజగర్భంబుల
న్మ్రోయుం గేళివసిం గులాయ గమన ప్రోత్తివ్వ దత్తస్వర
స్థాయి శ్వేతగరు ద్గరుత్పటపటాత్కారంబుఁ గ్రేంకారమున్. ౨౨

మ. పొలయుం గాఁ లుదజ్మహాలయవ దంభోజాక్షవక్షస్స్థల
న్యలఘుస్రగ్ఘ్వ నందశిందువులఁ బన్యారంపుఁ బున్నాగంపుఁ గం
పులఁ ద్రావత్రయి పీటి పీట నటన ప్రోద్యోగ సజ్జీభవ
ల్లలనావర్జిత కైశిక క్షరిత కష్టూరాళి నల్లార్చుచున్. ౨౩

చ. మలయపుగాలి రేలు వనమాలివిమానపతాక ఘల్లుఘం
చలియఁ, బసిండి మువ్వగమి నాకొక్కకమాటు గదల్చ, నుల్కివి
చ్చలము తదీయ హేమ వరణాంచలచంపకశాఖలందుఁ బ
క్షులు రొద సేయ, వేగె నని కూడుదు రల్కలు దీఱి దంపతుల్. ౨౪

చ. కలమపు చెంతను ల్గ్రివిధకన్యలు ముంగిటఁ గాచుచుండి, త
జ్జలరుహనాళగేహ రురుశాబము సాఁకెడు పొత్కులాడఁ, గొం

డెలవయి కమ్మ గ్రామ్యతరుణీతతి డించిన పేఁపగంపలం
దల మగుచున్న చెంగలువ దండలఁ దోలుదు రప్పురంబునన్. ౭౫

భాగవతులు

సీ. ఎదు రేఁగి సాష్టాంగ మెరఁగి పాద్యం బిచ్చి,
నారికేళకటాననముల నునిచి,
నునుఁబోఁకపొత్తిఁ గట్టిన దొప్పగమితోడ
రంభావిశాలపర్ణములు వఱిచి.
శాల్యన్న సూపాజ్యకుల్యా బహువ్యంజ
న క్షీర దధు లర్పణంబు చేసి,
వార్చినపిదప సంవాహన మంత్రముల
కొనరిచి, తాంబూల మొసఁగి, కుశల
తే. మడిగి, పోయెదమన్న ద ద్వనిచి, సిరికిఁ
దగిననత్కృతి చేసి, ఖేదమున మగిడి
యర్చ గావింతు రెపుడు ని ష్ఠతిథు లైన
భాగవతులకు నప్పురి భాగవతులు, ౭౬

విష్ణుచిత్తుఁడు

శా. అం దుండుం ద్వయసద్మపద్మవదనుం డద్వంద్వుఁ డక్రాంతయో
గాందూబద్ధ మధుద్విషద్ద్విరదుఁ డన్వర్థాభిధానుం డుతు
చ్ఛందోబృందతదంతవాగపఠనా సంజాతతజ్జన్యని
ష్పందదై వ్రతనునంవిదాలయుఁడు నిష్ఠ న్విష్ణుచిత్తుం డనన్. ౭౭

వ. ఆ మహీసురవరుండు ప్రకృతికంటెఁ బరుం డగు తన్నును, దనకంటెఁ బరుం డగు పరమేశ్వరుం, బరమేశ్వర ప్రసాద బహుజననకృత సుకృతఫల రూప యగు నాచార్యకృప గుప్తదానంబు నిధానంబుఁ దెలిపిన గతిం దెలుపఁగా, నాత్మీయ తదీయ శేష శేషిత్వ సంబంధం బనాద్యంబుగాఁ దెలిపి; “యీ తెలివి గలిగి యఖండనిర్వృతిం గాంచి సుఖించు పరమయోగికి బహుక్లేశ దంబు లగు చదువులం బనియేమి? యీ వివేకంబు లేనివాని హేతువాదంబు ధాతువాదంబు, కాణాదంబు ప్రాభాకరంబు, కాపిలంబు చాపలంబు, మీమాంస

హింస, వ్యాకరణం బపారంబు; బటు గాఁ జదువ దొరకొనిన నరునకుఁ గాలంబు నాలంబు, విఘ్నంబులు సకలశ్రేయోవిఘ్నంబులు, అందులకు సామగ్రి గిటగిటన; కొంతతెలుంగ నగు మదంబు పుట్టున; వేదముట్టం జదివెనేనియు సముత్పన్న విజ్ఞానుండై త్రైగుణ్యవిషయంబు లగువాని నానీతధాన్యంబు నిష్ఫలం బైన పలాలంబును లబ్ధమధువు సిక్థకంబును విడుచునడువున విడువవలయుఁ, గావున శాంతిదాంతిపరతంత్రత బరమైకాంతి నైన నాకు మొదల నివి యధిగమింపం దొడఁగ విసర్జింప నేమి ప్రయోజనంబు; వాదిభంజనంబు రాజరంజనంబును జేయుచుఁ బుచ్ఛసనంబులకు వినువనిజనంబులకుఁ గానిమ్ము, మాదృశులకుఁ దదీయఖ్యాతి యేటికి, లాభంబు క్షోభంబు, పూజనం బుద్వేజనం బని వితర్కించి యుర్వరఁ బూర్వంబున సౌవీరభూరమణునకు గౌరవం బంగీకరించి బోధించి ముక్తి కనిచిన భరత భూమిసురవతంసంబునుంబోలె దుర్విభావ్యబోధుండై పరమపదంబునకు భాగవతుల కప్రాకృతంబు లగు బహు భద్రమూర్తులు భరియించి భగవత్పరిచర్య సేయుటయ పరమపురుషార్థం బగుట యెఱిఁగి యచటి పథచరణపాణిమాలికాకరణ కైంకర్యంబున కంకురిత కౌతూహలుం డై చేయుచుండె. మఱియును, ౭౮

క. న్యాయార్జిత విత్తంబున
నాయోగీశ్వరుఁడు వెట్టు నన్నం బ్రాపా
లేయ పటీరాచల వ
ర్త్యాయాతాయాత వైష్ణవావలి కెల్లన్. ౭౯

చ. గగనము నీటిబుగ్గ కెనగా జడివట్టిననాఁడు భార్య క
న్నొగ సొరకుండ నారికెడపుంబొఱియ ల్దగిలించి వండ న
య్యగవల ముంచిపెట్టుఁ గలమాన్నము నొల్చినప్రప్పు నాలు గే
న్పొగవినకూరలు న్వడియము ల్వరుగు ల్పెరుఁగు న్ఘృతప్లుతిన్. ౮౦

చ. తెలికులివెచ్చ యోగిరముఁ దియ్యని చారులుఁ దిమ్మనంబులున్
బలుచనియంబలు ల్చెఱకుపా లెసనీళ్లు రసావళు ల్ఫలం
బులును సుగంధిశీతజలము ల్వడపిందెలు నీరుఁజల్లయు
న్వెలయఁగఁ బెట్టు భోజనము వేసవిఁ జందనచర్చ మున్నుగన్ ౮౧

మ. పుడమిం గొండదావి నవోపనంబు మిరియంపుం బొళ్ళతోఁ జట్టి చు
య్యను నా దాలిచికూరపంపు, ముకుమం దై యేర్చునావం జిగు
ర్కొనుపచ్చళ్లను, బాయసాన్నములు, నూరుంగాయలున్, జేసుఱు
క్కనునేయుం, జిఱుపాలు పెల్లువగ నాహారం బిడు న్నీతునన్. ౮౨

చ. కదళగభీరపుష్పపుటకాచ్ఛముఁ జేతుం జిప్పసిండి పైఁ
గుదురుగ నిల్పి, యొప్పు గతి గూనల నూనెయ నించి, త్రాటము
న్నుదికినశాటి వ్రేల నడి నొప్పగుఁ గ్రొంకెడి వత్తు రెందఱే
వదలక యాతనింట ఘనవారమున స్ఫురదేశివైష్ణవుల్. ౮౩

శా. ఆనిష్ఠానిధిగేహసీమ నడురే యాలించిన న్మోక్రియు నెం
తే నాగేంద్రశయానపుణ్యకథలుం దివ్యప్రబంధానుసం
ధానధ్వానము 'నాస్తిశాకబహుతా నాస్తి ఘృతా, నాస్త్యపూ
పో, నాస్త్యోదనసౌష్ఠవం చ. కృపయా భోక్తవ్య' మన్మాటలున్. ౮౪

తే. ఇత్తెఱంగున నవ్వైష్ణవోత్తముండు
జాగరూకతఁ బైర్థిక భాగవతుల
కితర మెఱుఁగక యెవ్వరే మేమి వేఁడి
రలయ కవి పెట్టి సంతుష్టి సలుపుచుండె. ౮౫

## ఆశ్వాసాంత పద్యములు

శా. బాలార్కాంశువిజృంభితామలశరత్పద్మాక్షి పద్మాక్షమా
నీళాజాంబవతీశ యూళ బలభి న్నీరేరుహోద్భూత ది
క్పాలామూల్యశిరోమణిద్యుతికనత్పాదాబ్జ పాదాబ్జఫా
లాలంకారకచావలీ మకరదీప్యత్కుండలాంచన్ముఖా ౮౬

క. జలచర కిటి హరి వటు భృగు
కుల రఘుకుల సీరి బుద్ధ ఘోటి ప్రముఖో
జ్జ్వల జనికృత రక్షా
యలమేల్మంగాభిధేందిరాలయవక్షా. ౮౭

భుజంగప్రయాతము.

బలద్విడ్వినిర్దిష్టపాథోధరోరూ
పలాసారధారాతపత్రీకృతాద్రీ
ఫలన్మూర్ధచాణూర భంగోగ్ర బాహా
కలా కృత్తకంసా శిఖండావతంసా. ౮౮

మ. ఇది కర్ణాటధరాధృతిస్థిరభుజాహేవాక లబ్ధేభరా
డుదయోర్వీధర తత్పితృవ్యకృత నవ్యోపాయనోష్ణీష ర
త్నదృగంచత్పద కృష్ణరాయ వసుధాధ్యక్షోదియముక్తమా
ల్యద నాశ్వాసము హృద్యపద్యముల నాద్యంబై మహింబొల్పగున్. ౮౯

ప్రథమాశ్వాసము సమాప్తము

—:o:—

శ్రీరస్తు

# ఆముక్తమాల్యద

## ద్వితీయాశ్వాసము

శ్రీనయన కువలయుగళా
నూన జ్యోత్స్నాయి తస్మితోజ్జ్వలముఖ దై
త్యానీతసురస్త్రీ పున
రానయన క్రమణ వేంకటాచలరమణా.

వ. అవధరింపు మానమయంబునఁ బాండ్యమండలంబున.

### మధురాపురవర్ణన

సీ. ఏవీట నతులపాలిండ్లపై గంబూర
నవహారములచిప్పకవుచు మాన్పు,
మలయజం బేవీటఁ దొలుఁజెక్కు డులిచి మే
తల కిడ్డమిగులు భూములకు డిగ్గుఁ,
గలఁచు నేవీటి సింహళగజంబులగాలి
చైత్రవేళ నుదగ్దిశాగజంబుఁ,
దాల్తు రేవీటి ప్రాక్తనభూపనిర్మాల్య
మరకతంబులు పెఱధరణిపతులు,

తే. కవివర నియుక్త గిరినదృగ్గహననిలయ
గాత్రగాహితకనకముక్తాకవాట
గోపురావేదితోచ్ఛ్రితాక్షోభ్యవప్ర
దనరు దక్షిణమధుర సాంద్ర ద్రుమ ధుర.

క. శమనరిపుత్రిపురభిదో
ద్యమవద్దోర్వర్జ్యవలయితస్వర్ణగిరి

భ్రమదంబై కాంచనవ
ప్రము దీప్రం బగుచు నప్పురంబున కొప్పున్. ౪

తే. సౌరిదిఁ గనుపట్టు హేమరశ్ములు సెలంగఁ
బొడవుకతమున సూక్ష్మమై పొల్చుఁ జూడఁ
బట్టణము కోటకొమ్మలపంక్తి గగన
మండలశ్రీకి నంపంగిదండవోలె. ౫

మ. పరిఖం దత్పురకామినీజనము లంభఃకేళిసల్పంగఁ ద
ద్గురువక్షోరుహ లిప్తసంకుమదకస్తూరీమిళచ్చందనా
గురుపంకంబుల సౌరభంబులఁ జుమీ కుంభీనసావాస ని
ర్జరకల్లోలిని కందు భోగవతి నాఁ జన్పొంజ్జ గగ్గె న్దగన్. ౬

తే. క్షాద్రవేయులు భూమియు గైకొనంగ
నురగలోకంబు వెడలి తత్పరిఖనీట
నెగసి తోడనె క్రుంకుదు ర్నిలువ జేక
ఫత్తటాబద్ధగారుత్మతముల కులికి. ౭

తే. తరుణశైవాల జలజపత్త్రములఁ బొదువ
మరకతచ్ఛాయఁ బొల్చుఁ దత్పరిఖజలము
కోట బంగారు సేయుటకొఱకు పుస్న
బ్రహ్మ పిడిచిన మందాకు పస రనంగ. ౮

చ. అడుగున నుండియు న్పచిలమై చదలం బెడఁగోట నొప్పు ప్రో
ల్పెడనికడంక దంచనపుఁ జేతుల గంగను గాసెఁ బూలఁగా
నడుమన యున్కిఁ జేసి యల నాకపురిన్ సరికై పెనంగి లా
వెడలఁగఁ బట్టివేయుటకు నెత్తె నన న్జను మల్లుపోడిలోన్. ౯

తే. ఉదుటుగుబ్బలు గలతల్పుటురము నూచి
గంధవట్టెలు నూచి బంగారు నూచి
పీటివాకిటిచోటనే విడువ కెపుడు
నుట్లు వెట్టుచు నుందురు సోమరవ్వలు. ౧౦

మ. స్థిరసౌధాగ్రవిహారియౌవతరతిచ్ఛిన్నాచ్ఛహారస్ఫుర
ద్గురుముక్తావళిఁ జేటికల్ విరులతోఁ గూడంగఁ ద్రోయ న్నిజో

దరలగ్నంబగుదాని, నెమ్మొగి లధస్థంబై తటిజ్జాల్ప్రాల్ప, నా
కర మభ్రంబని యంబుదుగా శుదధిం దక్కఁ గప్పట్టునే ముత్తెముల్. ౧౧

మ. ఘనసౌధాళి వియద్ధునీజలధి పీఠ న్నావలై నీడదోఁ
ప నెలంత ల్వణిగాకృతి న్నకు మాన్యగ్గోలల స్గట్టి యి
చ్చు నిజద్వీపవిచిత్రపట్టవసనస్తోమంబు నాఁ బొల్చుఁ బె
ల్లనిలాన్యోన్యవిమర్శితన్నగగనాకానేక కేతుచ్ఛటల్. ౧౨

ఉ. తోరణగండ్ల రాఁ గొదమచుక్కలు పట్ట సతు ల్కవాటము
ల్చేరుప మౌక్తికంబు లని చిల్లలు పుత్తురు ద మ్మటంమఁ బొ
ల్పారువితానహారము లయం దొగ హొంత్ర ప్రేలి ప్రొద్దు పోఁ
గా రతి దన్సి గాడ్పులకుఁగాఁ దెలవ స్జక విచ్చె మేకలన్. ౧౩

ఉ. ఆపురి సౌధవీథి నధరాధరభూముల గర్జ మున్నుగా
నావయికి స్వినంబనియట్లుగ ప్రాలుఘనాళి దాల్చి లీ
లావరతన్ ఘటింపుదురు లాస్యము సేయఁగ షేశ నా
లాపము సేసి పోషితకలాపిఁ గలాపికలాపకాంచలల్ ౧౪

చ. అనిమిషపట్టణంబు పురహర్మ్యశతాలు పన్మ్రమోఁతతోఁ
దనగృహవంక్తిపైఁ గలశతామరసంబులఁ బ్పఁ బ్రండ సం
డును నిజలక్ష్మి చేనరివఖల్ మొనయుగ దదీయలక్ష్మి శం
కను మొగ మెత్తి చూచుతటిఁ గన్నలు కేళిక మూయఁగా ఖలెన్. ౧౫

చ. ఘనగతశంపఁ గంచ మికి కాటుకఁ దీర్చి, పునుం గినోష్మ ద
ట్టినది యలంచి, కైశికము తేవఁ బ్రభాతశశాంకు మోప వి
చ్చిన నవహల్లకాళిఁ గము నేసి, నతు ల్పతితో రిమించు, ర
మ్మ నిజరవాంగన ల్కలహము ల్కల్పవ నేడ్వర్షఁ దీర్ప మేడలన్. ౧౬

చ. రవి యనదివ్వెఁ గేతువు చెరంగున ల్తూని ధుతోర్ధ్వయంత్రవా
రవిరళఘర్మ యై కలరవాస్వరవోక్తుల వాలధూపరా
జివరసిశ స్గనన్మదనచేతులఁ జాతుని నెయ్యమ్షంగరుం
జువిదలు దార్ప విష్ణుపద మెత్తుటఖరీగృహలక్ష్మి నూత్న నాన్. ౧౭

చ. గ్గిటికొనుగోపురాగ్రవరికీలితపంకజరాగరశ్మిఁగ
ట్టైట యనుచ్ఛాయ బొల్చుదివసేంద్రుఁడు సక్కనమించఁ బోవు హో

మఱచి విధాత పాటలిమ మధ్యమసంధ్యకుఁ జేయ లేని యా
కొఱఁతయుఁ దీర్చుకోఁ దొగరు కొల్పినకైవడిఁ బట్టణంబునన్. ౧౮

## పుష్పలావికలు

సీ. , యూనీదండ వెలయెంత? నాదండ
కును వెలఁ బెట్ట నెవ్వనితరంబు ?
కలువఁదావులు గాన మలికదంబక వేణి?
కలువతావులు వాడకయ కలుగునె ?
కడివోదు నాకిమ్ము పడఁతి యీగేదంగి
ననఁ, గడివోమి ముందఱికిఁ జూడు.
జాతు లే వంబుజేక్షణ ? పద్మినులు నైత
ముసు నున్నయెడ జాతు లునికి యరుదె ?

తే. యనుచుఁ దొలి నుడి నభిలాష లెనయ మూఁగి
పలుకుతోడనె నర్మగర్భంబు గాఁగ
నుత్తరము పల్లవశ్రేణి కొసఁగు చలరు
లమ్ముదురు పుష్పలావిక లప్పురమున. ౧౯

చ. సరసులనర్మ మింపుల నొసంగఁ గదంబవుదంతఁ గట్టుచోఁ
గరఁగుటఁ దెల్పు దృక్తరళకాంతులు నుత్తర మిచ్చునంతరాం
తరముల నవ్వులు న్గలువతండము మొల్లలు నంచు మిన్నుగ్రు
చ్చి రహిని రిత్తనూ లొనఁగి సిగ్గు వహింతురు పుష్పలావికల్. ౨౦

సీ. పద్మాస్య, పురి ననుభవితకు నీవ యె
త్తులు వెట్టి దనఁగ తావలసె నిటకుఁ;
దెలుపుమా, జాముండు నల రింపొ ఘటికాద్వ
యం బుండు నల రింపొ కంబుకంఠి ?
యే వేఁడుటకు నీవు బుతు వేల చెప్పెద ?
పుష్పిద, మే మంటాఁక నోర్వఁగలమె ?
చేరఁగా రాదె. బాసికము గేఁల్సోఁకిన,
యంతనే చెడునె యేణాయతాక్షి ?

తే. యనుచుఁ, బరిభాషఁ బోలెఁ ద మ్మాస బొరల
నాడ, మోవిఁ జెఱం గిడి, యాఁగు నవ్వ
కంట నిగుడ, విరు ల్గాన్కుక రణిఁ జల్లు
సరసపుజలంబె జాణల మరులు కొల్పు. ౨౧

సీ. ఇంద మ స్తతి దంతకుందాభఁ గూడి ని
చ్చలపుఁజూపులు మున్న సంభ్రమింప,
వెల యొప్ప కవలఁ తో విఱుచుమోవియుఁ గోప
మొదవెడుచూపు మోమోటఁ ద్రిప్పఁ,
దిరిగిన సస్మితో క్తియుఁ జూపుటొయ్యార
ములు నగుఁ గా దను వలుకు లుడుప,
నవి గాని కావొ నీ కను వరసాపత్న్య
సంపాదనం బుబ్బు నింపుఁ బెనుపఁ,

తే. జతురవచనవిలాసాంగసౌష్ఠవములఁ
బసిఁడిఁ దా నిచ్చినట్టి యప్పణఁతి మఱవఁ
బతికిఁ గైదువు లందిచ్చు రతివిధమున
విటుల కిత్తురు మఱి వార విటలు పురిని. ౨౨

చ. దల మగు చంద్రఖండములు దారలు, సాంకవ మొప్పపాణిపా
టల మగదంతపుంగరవటంబు శశాంకుఁడు, గుంకుమైన చీ
రలజిగి కెంపు, గా బయటి రథ్యల నొప్పదు రిందుకాంతవే
దులవయి సంధ్యయే బహుతఁ దోఁచె నన న్పురి గట్టివాల్సతుల్. ౨౩

సీ. ఉపరిస్థజనవారణో క్తికిఁ జెవి దార్చి
యమ్మోగంబై బయ ల్చిమ్మి చిమ్మి,
గవను వెన్నారయ మి న్నవియ దట్టించు తో
త్రధరు బందపుదాంట్లఁ దఱిమి తఱిమి,
చలువచే ద్వారవేదు లెఱింగి నిల్చి త
జ్జనజిమృక్షకుఁ గేలు సాఁచి సాఁచి,
డిండిమంబుల కుబ్బ గండాల్పదాన మే
ఖలుగఁ దద్వహా ఖాల బువ్వి బువ్వి,

తే. వేణుకాహతులకు పీడు వెడలి వెడలి,
పరపథగజధ్వనికిఁ బోక తిరిగి తిరిగి,
దృక్పుటలు వైరులకుఁ బంపు కృత్యలన వ
శానుగతిఁ జేరు వెలిఁ గరు లగ్గలికల. ౨౪

ఉ. పైననిశంబు సల్లుకొను పాంసువుపై ఖగతుండఖండితా
లానమహామహీరుహఫలచ్యుతబీజము లుత్థిత త్కఱాం
భోనిభిడాప్లుతి న్మొలవఁ బొల్చు నగమ్యతఁ దూలుచు న్పురో
ద్యానముల న్మదేభములు ప్రాణముతోడినగంబులో యనన్. ౨౫

శా. మౌనిక్రోధవిధూతపత్త్రిముల మా మాతో సపత్త్రిల్గదా
కానీ రం దని కేకరాక్షిరుచిమొక్కల్ప్రిక్కల న్మార్గణాతూ
ణానల్పాహిపకల్పకాంశతతులం దారం బురిం బొల్చు నా
జానేయంబులు ఫేనహాస మిడి కెజామోర లల్లార్చుచున్. ౨౬

చ. 'చలమున సింగిణీతరకసంబులఁ గట్టక మాన, రంపపె
న్నెలగతి మాఁతి న్వెనుకఁ జిక్కక మానదు, తప్పిదారి వె
న్నొలసినఁ దారు ము న్నెఱుఁగకుండుట యొచ్చెము సాదికోటి' కం
చలమినచింతఁ ద్రవ్వికొను నంఘ్రితుద న్పురిలోని వాహముల్. ౨౭

ఉ. అంజ సమానవాయుగణ మంతయు ఖంజతఁ జిక్క, నాజవో
ష్మం జని యుబ్బి చిక్కినసమానవువాయువులో నొకండు గ
ల్మం జనియించు దుర్యశము మేల్కొని లేహనవేళ వాజు లూ
ర్పం జెడుమాణిబంధముకురంబుల కాళిమ పేరఁ గార్కొనన్. ౨౮

మ. ఇలఁ బాదద్వయి రాయ నల్గొనఁగు నెంతేఁ బాఱుచో, నంతెవ
న్నెలు రెండై లఘువం దకీర్తియిడు మున్నే యెక్కుచో, నిందు నెం
దుల కే మౌదు మటంచు సాదు లలయన్, దూర్జోచ్చము ల్వాజు లం
దలరున్ బాహ్లికపారసీకశకథట్టారట్ట ఘోట్టాణముల్. ౨౯

## వణ్య యువతులు

సీ. ముడివిప్ప నడుగఁ దమ్ములనె వ్రాలుటఁ దేంట్లు
నెఱికరు లగుట నందియము గలదె ?

కన నెంతవాని లోఁగొనుట నాదర్శంబు
నెమ్మొగం బగుట నందియము గలదె?
ఇఱిగొను మింటిపై మెఱయుటఁ జక్రద్వి
తయి చన్ను లగుట నందియము గలదె?
పొలసు దార్లఁగఁ జూచు కలికిచూపులమీలు
దెలిగన్ను లగుట సందియము గలదె?

తే. పొలసిననె తావి బుగులుకో నలరుఁదీఁగ
తిన్నని శరీర మగుట నందియము గలదె?
యనఁగఁ జెలువొంది సురత వైయాత్య నిధులు
పణ్యయువతులు పొలుతు రప్పట్టణమున. ౩౦

మ. ప్రతత ప్రాంత విశంగ కుంకుమ జటాపాళీ కురంగీమదా
సిత పీఠాశికలస్వనంబు లెనఁగం జెన్నారు కర్పూరపుం
జ తతు ల్కాంటికి నారదత్వమున మించ న్గామినీ కామి నం
తతి కేళా యెడ్రతెచ్చుఁ గంతుకల హోన్మాదంబు లాప్రోలునన్. ౩౧

తే. సిం గిటు త్రిశంకుకతన మాతంగవాటి
యయ్యె నిఁక నుండఁ దగ దని యవని కరిగి
నట్టి నక్షత్రతారాగ్రహాళి యనఁగఁ
గాంత నవరత్న రాసు లంగళ్ళఁ బొలుచు. ౩౨

చ. చిరసముపార్జితాగ్ని తడిఁ జెంది నశించు నటంచునో, కృతా
ధ్వరతఁ దదగ్ని మై నసికి దాన నొకంగము తాచుచేతనో,
పురధరణీసురు ల్నిగమభూధరము ల్జపయజ్ఞ శీలు రా
హరిధనదాది కైవ వలహస్తము సాఁపరు దానధారకున్. ౩౩

చ. ఉరవడిఁ బోరికై కవచ మొల్లరు మంత్రములందుఁ దక్క, ను
స్థిరభుజశక్తికై దువది సేయరు దత్తిన తక్క, మంటికై
పొరల రధీశుఁ డీ కషలబుద్ధి ఖఱారికఁ దక్క, వజ్రదోః
పరిమపశీకృతాన్యనరపాలకు లప్పురి రాకుమారకుల్. ౩౪

శా. దంభాపేతవితర్దితోయములు రథ్యం బొట్టి హట్టస్థిత
స్తంభంబు ల్చిగిరించుచున్నవి యన స్థర్మైకనిత్యార్జనన్

సంభూతం బగు పై(డికోటి కొకలై నానా(టికిన్ హెచ్చు చ
య్యంభోదావళి గప్పు( గేతువులు పై శ్యక్రేణి పొల్చున్ బురిన్. ౨౪

తే. నృపులపదహలరేఖల కెల్ల మాఘ
జాగ్రహరేఖలే మూల మనుచు( గోటి
కొండలుగ ధాన్యరాసులు పండువీట
సుజనభజనైకవిఖ్యాతి శూద్రజాతి. ౨౫

చ. ఉమియ(గ( దన్ను నవ్వ నన నొచ్చెము గాంచిన కొన్నిమ్రా(కు లా
ప్రమదల నవ్వగింపు( దని రంజిలు నే(తలు గన్న చెట్లకున్
దమ్మకళిశృంఖలన్ బెన(చి నమ్మక ముట్టె( బురంబు( గంతునై
న్యము( గొని నా వెలిన్ శుకపికాదుల( గేళివనాళి పొల్పగున్. ౨౬

సీ. మదగంధతారతమ్యము యామ్యకరికి( ద
త్కరులకుం గనబలె( గటము లొరసి,
సురతశ్రమజ మౌట( జూపోపకయుబలె(
గామినీమృదుగండఘర్మ మడిపి,
పరిమళవాహెచ్చ( బ్రాణమీబలె( జించు
మృగనాభిచర్మభస్త్రికలు దాటి,
అహితపన్నగభేదు లనిబలె గృహవిటం
కపు(గలాపుల నొయ్య గఱులు నిమిరి,

తే. వీటిసామగ్రి( దనుగొన వేగపడక,
నడవ( దనదిక్కు పుష్పదంతద్విపంబు
నెక్కెనో యన జడగతి నెపుడు( బొలయు
నందు( జందనశిఖరిమందానిలుండు. ౨౭

## మత్స్యధ్వజు(డు

సీ. ద్వైద్వయోపాయ ధీవిద్యద్వైతనంబు,
షాడ్గుణ్యచాతురీ చక్రవర్తి,
క్రీడాచలీకృత శ్రీఖండగిరిరాజు.
కనకాద్రిముద్రణ గ్రంథకర్త,

యందూనిబద్ధాభ్రభృందభేదండాళి,
వననిధి స్తంభ నాధునికరఘువు.
తామ్రవర్ణ్యమలపాథఃకేళిహంసంబు,
లంకేశమైత్రీ ప్రియంకరుండు,
తే. స్వస్తికృద్ధాత్రి స్తవస్తుత్య గస్తి. మఘవ
మకుటమోటన శరకోటి మంత్రభృత్య
భూతభూతాత్తశాంభవ భూమికుండు
దత్పురం బేలుఁ బాండ్య మత్స్యధ్వజుండు. ౩౯

ఉ. ఇందుకులావతంస మతఁ డేతఱి నేతరిగాఁ; దరిం బ్రజ
ల్కందఁ గొనం; డొరుం డొరుతల న్వినిపించినమాట డెందముం
జెంద ముదంబు దక్కఁ ఖేదఁ జేయఁ డొరు; న్వినతాస్యుఁ డౌ నుతిం
పం దనుఁ; బందనుం గొఱఁత వల్కఁడు శూరతఁ దాను మించియున్. ౪౦

సీ. పాటీరగిరివనీ పాటిఁ గ్రిగిడించియు
నహిభయం బెఱుఁగఁ డావంతయైన;
నత్యంతమితభాష నవికత్థనుం డయ్యుఁ
బరులఁ గేరడమున భంగపఱుచుఁ;
బ్రేమఁ దాఁ దామ్రవర్ణికి నాథుఁ డయ్యును
సద్గోష్ఠి చే ననంజనత మెలఁగుఁ;
మహనీయమహిమఁ దా మధురాస్పదుం డయ్యు
లావణ్యకలన నుల్లాస మొందు;
తే. విషధిలహరిభిదోత్పతత్ప్రషతజటిల
వలదురుక్రమతిమివర వాలపతన
తులితపరబలకరిశిరస్స్థలసముత్థ
బహుళముక్తావిముక్తాసిపాతుఁ డతఁడు. ౪౧

శా. దానత్యాగపతత్త్రిమై తొలుపతత్త్రిం బంబుధారన్సదా
నానం, తత్సితకీర్తిహంసి చను మింటం: గ్రొత్త నా నేల, నా
నాసీతార్ద్రపతత్త్రి యయ్యు వడి మింటం బాటు తజ్జాతి కే
లా నిల్చు స్గతి యన్యపత్త్రిగతిఁ బత్త్రైకప్రదేశాప్లుతిన్ ? ౪౨

సీ. శుకకదంబము గొలుసులచే నిబద్ధమై
వారాంగనాగారకారఁ బడఁగ,
గిరికానికాయంబు లరిశూన్యబహుపుర
హర్మ్యవాటికలఁ జెండాడు చుండఁ,
గ్రందుగా నితరేతరంబు రాయిడి సేయు
రాజులు దననూపురమున నొదుఁగ,
నెగడు ననావృష్టి నిజబలేభస్పర్ధి
**నమ**దాన్యకరటి గండములఁ జేయ,
తే. దానవేళల నతివృష్టి తనకు హస్త
గతము గాఁగఁ, బ్రతాపాగ్నిఁ గ్రాఁగిపోవు
కంటకులయందు శలభత గలయ నడఁగ.
నేలు నాపాండ్యుఁడు మహి నిరీతి గాఁగ. ౪౩

వ. అమ్మహీవల్లభుం డివ్విధంబున సామ్రాజ్యవైభవంబు లనుభవించుచుండఁ
గొంతకాలంబున. ౪౪

## గ్రీష్మము

తే. పాటలవసుంధరారుహ భాగధేయ
మాతతమరీచికాంబువర్షాగమంబు
ధరణి బొడసూపె నంత నిదాఘసమయ
మదటుతో శాల్మలీఫల విదళనంబు. ౪౫

సీ. నిర్ఝరప్రపలవెలిక లించఁ జుట్టాలఁ
బెరయ ప్రాఁచి పెన్వేచు లెగసె;
నెఱుకులు పడయని రివుఁ గప్పులఁ బట్టఁ
బోయునీ రాడాపఁ బొలము నెఱసె;
సురగాలి దవదగ్ధ తరుపర్ణతతి రేపఁ
కాపురా యని దేగపదువు దూఱె;
నిద్రితద్రుచ్ఛాయ నిలుకత జరగ వెం
ఒడిన యధ్వగ పంక్తి పౌఁకలువెట్టె

తే. క్షేత్రహాలున కుదికినసీర లాఱు
చాకిరేవులగముఁలయ్యె సకలదిశలుఁ
దెలువులుగఁదోఁచు నెండమావుల బయళ్ళుఁ;
గందె నివి యెండ నన దిఙ్ముఖములు రాఁజె. ౪౬

చ. నరి యగు నిట్టిపట్టి నివి సర్వము నం చటమీఁదిసృష్టికై
శరధిప ది జ్మ్రరు జ్వలిత చండతరాతపవహ్నిఁ గాలఁగాఁ
గరువు లజుండు పీనివయిఁ గట్టె ననన్ గనువట్టె వెచ్చల
న్గరి కిరి కాస రాంగములఁ గప్పిన తొంపులు నంద యాఱఁగన్. ౪౭

మ. దవధూమంపుఁద సుంబులోఁ దమ రసద్రవ్యంబు బంకేజబాం
ధవుఖాన్నువ్రతతు ల్హరింపఁ గుయివెంట న్వెళ్లి ఘనోద్యద్రుకూ
పవితానం బనఁ జూడఁ జూడఁ బుడమి న్బాటిల్లి పై విప్పులై
యవనం బంచుల నాడఁగా నెగసె వాత్యాళి వ్రజశ్చక్రముల్. ౪౮

చ. పకమర వెట్టు వయ్యెడుకు ప్రాకన మొల్లక కూటిపేదలై
బతలిక నూడు నచ్చిలువ వ్రగ్గములన్ రవియాజ్ఞ మాటికిన్
ముడియిడఁ బిచ్చుగుంటు రథము న్నిలువ న్బయనంబు సాగమిన్
జతను వహించె నాఁగ దివసంబులు దీర్ఘము లయ్యె నత్తఱిన్. ౪౯

క. తరణిఖరకిరణశిఖి జగ
మెరియింపఁగఁ బొడమి గాలి నెగసిన భసితో
త్కర మనఁగ శాల్మలీతరు
పరిణతఫలతూల మర్కపథమున నెరసెన్. ౫౦

చ. భరితనిజాంబుబింబితవిభాకరబింబవిజృంభితప్రభాం
కురముల నధ్వసీనకృతకూపకపంక్తులు వొల్చె నబ్ధిరా
డ్వరహాభరంబున న్బాపముపెచ్చకు శాంతి యొనర్ప వాహినీ
తరుణులు మేన దట్టముగఁ దాల్చినము త్తెపుఁబేరులో యనన్. ౫౧

మ. అతివృష్టి న్మను వార్ధిఁ గూర్చునెడకాఁ డౌపం దమిం గూర్చున
న్మతి బంచంబుగ హేమటంకములు మింటం బొల్చుపర్జన్యదే
వత కీ నెత్తినకే లనాఁ బొలిచె నిర్వారిస్రవంతి న్బయ
శ్చ్యుతి న్నమచ్చదదృశ్యకర్ణికములై యున్నాళనాళీకముల్. ౫౨

సీ. నులివాఁడునాఁచువల్లుల గొంతొగర్చి లేఁ
బొల వల్చుగాలి వే పోక నెఱిఁగి,
కడకు వెళ్ళఁగ నొక్కకడనుండి త్రొక్కుచు
నులుచలుఁ జిఱుతగుల్లల నమలుచు,
నెండ్రి కా లిఁటికిన నెగసి యెక్కించుక
తొలఁగి శితత్రోటిఁ దూఁటి తినుచుఁ,
దడి యింకునిలఁ జేమమడివోని తమ్మిగుం
పులును జీలుగుల నెండలు గడపుచు.

తే. దనరు బకపంక్తులకు జానుదఘ్న మయ్యెఁ
జెరువుగమి; యుడుము లన రే ల్దిరిగెఁ గుక్క-
వసికి బావులఁ బడుటకు బసులయెరువు
బెఱలకు మొసళ్లు; మలుఁగుమీ న్బ్రాఁతియఁ దూఱె. ౫౩

ఉ. మీ టఁగుమీలనెల్ల మును మ్రింగి క్రమంబున నానె, నెండపె
న్నీటికవెంటఁ దోఁచుతొగవేరుబడి న్గొడుపై చెలంగఁగా
ద్రోటికఁ గర్దమద్రవముతో నెనయించిన బొమ్మకాయ దా
తూఁటకులంపులేజెన బకోటకులం బజలహ్రదంబులన్. ౫౪

శా. ప్రాతర్వేళల నట్టివెట్ట సొగసై పాటిల్లఁ గుంభోంభనో
ద్భూతాంబుధ్వని వాద్యమై మరుదిధఃపుంజీభవత్పాటల
వ్రాతామ్రేడితసిక్తభూసురబిళారామాంబుకుల్యాబహు
స్రోతస్సంధుల నంధుయంత్రనతికృత్ప్రోద్గీతగేయౌఘముల్. ౫౫

తే. మెండుమీఱిన వగటి బీఱెండ దాఁకి
యొల్లఁబోయిన లేబొండుమల్లెపొదల
తుదలఁ జప్పటలై కడుదొడ్డ లగుచుఁ
బొడమె మొగ్గలగము లగ్గిబొబ్బలట్ల. ౫౬

మ. సుడి నాభిచ్ఛలన, న్సరోజములు చక్షుఃప్రక్రియ, న్నాఁచు క్రొ
మ్ముడి దంభంబునఁ, జక్రఫేనపటలంబు ల్చన్నులు న్నవ్వుఁగా,
నదరంజేసి నిదాఘభీతి సలిలం బాగామిబీజార్థమై
కతవం బెట్టిన వారిదేవతలు నాఁ గాంతాళి యొప్పు న్ప్రపన్. ౫౭

సీ. సెగ కుల్కు మఱుఁగుఁ జొచ్చినజహ్నురవిజల
సరణి మల్లెలతోడిజడలు మెఱయు,
వలిచన్నుకొమరు ప్రముచ్చిలిన దిమ్మనుతెఱం
గున ముంచుగరిగ కాఁగుల మునుంగ,
దారలోఁ దోఁచు కన్దళకులు వానితో
త్పలపత్త్రిపతనసంభ్రాంతి నొసఁగ,
దెలిమోమువన మెచ్చి తలయూఁచు టెఱిఁగి మా
నక నవ్వునేర్పు డెందములఁ గరఁప
తే. దెలవ లిటు నీరు వోయుపందిరియ చేరి
యవలఁ గొఱగాక పిచ్చుగుంపై యునుఁగుఁ
తనువు గోనఁ జొచ్చెఁ గల్లగుట్టమర వారి
కథ్వగులు లాఁచి యిడు విడియములపేర. ౫౮

చ. తొడిఁబడ నమ్మ లక్క లని తూలుచు దీనత దోయి లొగ్గుచున్,
వడ మఱి తేరఁదేర, నలవాక్యము లెన్నక, మోము గుబ్బలున్
గడుకొనుకక్షదీప్తులు నెగాదిగఁ గన్గొనుచిట్టకంపుఁ బ్రాఁ
గుడుఁ గని సన్నల న్నగిరి క్రోల్పక పాంథుఁ బ్రపాప్రపాలికల్ ౫౯

తే. ఎసఁగు కట్టావి క్రియ నావి రెగయఁ బగటి
యెండ యుడుకాఱకుండు భూమండలమునఁ
బొలిచె మాపటఁ బండువెన్నెల చకోర
పోతవితతికిఁ జాఁపట్టు వోసినట్టు. ౬౦

సీ. పవలెల్ల దీర్ఘికాంబువుచల్లుపోరాట
నలసి, మృణాళికాజటము లైన
బాహువు లమదుకూర్పరముల కెదురుగా
మలఁచి మూఁపులఁ గరతలము లునిచి,
ప్రాల్మాలి మిగుల నార్పని కమ్మ క్రొమ్ముడిఁ
దనిమొగ్గవిరవాదిదండ విరియ,
ధౌతగంధామోదిశీతల స్తనములు
వొందఁ గాఁగిళ్ళతో బోరగిల్లి,

తే. నారికేళాసవము(దీ(పుటూరు పొలయ,
వలిపెయ్యొంటొల్లెతో నురస్థలుల( గూర్కు
ప్రియల వేకువ( దొడ నెచ్చరించి కలసి
రెలమి ధన్యులు దెలిపివెన్నెలబయళ్ళ. ౬౧

చ. హృదయము లెప్పుడు న్గదయకే తఱచౌ వెతకౌ(గిలింతలున్
గదిరెడు మేలుకార్యముల( గల్గక మాటలయందె కల్గుపె
ద్దమరులు వట్టిశైత్యముల( జాల ఘనం బయి మందు వేసవిన్
జొదల(గ నిల్పె దంపతుల పొందు లనార్యుల పొందుకైవడిన్. ౬౨

ఉ. తీఱ(గ కంతువెంబడినె తెమ్మెరలు న్రవిదీప్తి కల్గు పా
తాళము( బట్టుచుండ( దమతాపులు ముచ్చిల( బట్టి యోషధీ
పాలున కప్పగించె నన( బై సురభిశ్వసనంబు నించె( గాం
తాలసవక్త్రసీమ విటు లార్చు నుశీరపు(దాళవృంతముల్. ౬౩

చ. సమసి కథావశిష్టమగు చందనశైలసమీరణంబు( గృ
త్రిమగతి నింద్రజాలమున( దే( దొడ(గెన్ భువి( దాళవృంతజా
లము; లది మాయ యౌటకు( దలంప( దదీయమయూరపింఛికా
భ్రమణమె సాక్షిగాదె, నగరంబున నట్టికడిందివేసవిన్. ౬౪

తే. అట్టివేసవి బెడిదంపు వెట్టకతన
హస్తము సెమర్చి సారెకు లస్తకంబు
దునికిల(గ( గాదె సవరింప వసము గాక
పుష్పబాణుని చెఱకువి ల్పొడమి( బడియె ! ౬౫

మ. 'తరుణు ల్దర్పియొఱ న్గుచంబు లునుపం దచ్చైత్యము ల్దీములై
పెరరే(పం జనుదెంచె(గాక ! రవిదీప్తిం గ్రుంగి పాతాళగ
హ్వరముల్ దూఱిన వారి నీయదుకు(ద్రాక్షా తెచ్చు?' నా దీర్ఘత
చ్చిరకష్టిం గనునిట్టిశైత్య మలరించె న్నూతులం దత్తఱిన్. ౬౬

మ. స్వనిదానోగ్ర నిదాఘ వైఖరినె యూష్మ న్మల్లిక ల్కామినీ
కనదానీలకచాగ్రవంక్తి నెఱియల్గా( బావ(గా(, బాటల
ల్ఘనతం దేనియసోన( గూర్చె; నది యౌ(గా( నాభియు న్నిర్నిషం
బను బో(ట్టుట్టుపులమ్ము వేర్పడ గుణంబు ల్పాస(గా(-జూడమే ? ౬౭

శా. తారుణ్యాతిగ చూత నూత్న ఫలయుక్తైలాభిఘార స్వన
ద్ధారా ధూపిత శుష్యదంబుహృత మాత్స్య చ్ఛేద పాకోద్గతో
ద్గారంపుం గన రార్చు భోఁసలకు సంధ్యావేళలం గేళికాం
తారాభ్యంతర వాలుకా స్థిత హిమాంత ర్నారికే ళాంబువుల్ ౧౮

క. గ్రామగ్రామంబున నొక
సామంతున కిడినచలువ చప్పరములు త
న్నై మేదినిఁ గుంపటిలోఁ
దామరలుంటోలె నట్టితఱి నొప్పారెస. ౧౯

తే. తోఁటఁ బగ లుండి, మల్లెలు దుఱిమి, కావు
లమర మా పైన నిశుయంత్రముల కొయ్యఁ
జేరుప్రజ వొల్చె భావివృష్టికిని గ్రుడ్డు
తో మధురిమేచ్చ డిగునెట్టిసీమ లనఁగ. ౨౦

## పరదేశివిప్రుఁడు

క. అప్పెనువేసవి విభవము
విప్పుగఁ దన్నగరనికటవృషగిరి హరికిం
దెప్పతిరునాళ్ళ రా ముద
మొప్ప న్పరదేశివిప్రుఁ డొక్కఁడు భక్తిన్. ౨౧

క. సేవించి పోవుతఱి మధు
రావిభవముఁ జూడ వచ్చి శ్రాంతిమెయిన్ మా
పా వైషనీటఁ గృతసం
ధ్యావిధి యై నృపపురోహితావాసమునన్. ౨౨

సీ. పరిపక్వసురభిరంభాఫలంబులతోడ,
దళమెక్కు పనసపెం దొలలతోడ,
ఘృతపిండనిభ కర్కరీఖండములతోడఁ,
బలుదెఱంగుల మావిపండ్లతోడ,
గోస్తనీమృదుగుళుచ్ఛస్తోమములతోడఁ,
గప్పులేఁజిన పచ్చప్పుతోడ,

సుమధురస్థూలదాడిమబీజములతోడ,
దనుపారు రసదాడిగ నెలతోడఁ,
తే. పానకం బతిథుల కిడ్డఁ, దానుఁ గ్రోలి,
యర్చనాదత్త చందన చర్చఁ దేలి,
విరులు సిగఁ దాల్చి కర్పూరవీటిఁ జౌరు
కొట్టుచు ద్విజుఁడు వెన్నెల కొట్టుగాయ. ౨౩

తే. మాత్రసంచి తలాతగా, మార్గవేది,
నొక్కఁ దార్క్యులు, గీత లొండొకఁడు, దాసు
భాషితంబులుగాఁ, దోడి బ్రాహ్మణౌఘ
ముబుసుపోకకుఁ జదువఁ బరున్న వేళ. ౨౪

### రాజు భోగినికడకుం బోవుట

సీ. పన్నీటితోఁ గదంబము సేసి పూసిన
మృగనాభిపస రాచనగరు దెలుపఁ,
బాటలానిలము లార్పఁగఁ దపారవుఁ జుంగు
లలరుఁదావికి మూఁగు నళులఁ జోఁప,
గర్ణడోలామౌక్తికచ్ఛాయ లెగఁ బ్రాఁకు
నురుహారరుచులఁ బ్రదస్తరికిఁ దన్న,
శశికాంతి చెంగావి దళ మలంచిన కేల
స్వర్ణత్సరువు వాఁడి వాలు మెఱయ,
తే. మెలఁత యడపముఁ దేఁ, జరన్మేరు వనఁగ,
దలవరులు గొంద ఱొలసి ముంగలఁ జనంగ,
నర్థి రథ్యాంత రాంతఃపురాంతరమున
భోగినీసంగతికి రాజు వోవుచుండి, ౨౫

చ. వినియె, 'నెల ల్చతుర్ద్వయిని వృష్టిదినాళికి, రాత్రికై దివం
బున, జరకై వయస్సునను, బూని, పరంబున కిప్పు, డుద్యమం
బనువుగఁ జేయఁగా వలయు' నంచుఁ బురోహితధర్మ మాత్మ గీ
ల్కొన నలవిప్రుఁ డా ద్విజులలోన సుభాషితము స్మరింపగన్. ౨౬

క. విని, తద్గ్రంథార్థము నె
మ్మనమున నూహించి, తెలిసి, బ్రమాన్పడి, కడకుం
దన మోసమునకు భయపడి,
జనపతి యట్టు చనక నిలిచి, సంతాపమునన్. ౭౭

ఉ. 'ఎక్కడిది రాజ్యవైభవము ? లెక్కడిభోగము ? లేటినంభ్రమం ?
బక్కట !. బుద్బుదప్రతిమ మైన శరీరము నమ్మి మోక్షపుం
జక్కి గణింపకుంటి. యుగసంధుల నిల్చియుఁ గాలుచేతిబల్
త్రొక్కుల నమ్మనుప్రభృతులున్ దుద రూపఱ కుండ నేర్చిరే ? ౭౮

క. ఉన్నట్ల యుంత నద్దరి
కి న్నరులను నావ చేర్చు క్రియ వెసఁ దాఁ బో
కున్నట్ల యుండి కాలం
బు న్నరులకు వయసు బుచ్చి మోసము దెచ్చున్. ౭౯

చ. సగరు నలుం బురూరవు త్రిశంకుసుతు స్సురుకుత్సుఁ గార్త వీ
ర్యు గయుఁ బృథుం భగీరథు సుహోత్రు శిబిం భరతుం దిలీపునిన్
భృగుకులు యౌవనాశ్వ శశిబిందు ననంగుని నంబరీషుఁ బూ
రుగురుని రంతి రాఘవు మరుత్తునిఁ గాలము కోలుపుచ్చదే ? ౮౦

క. కానఁ దటిచ్చల మగు రా
జ్యానందము మఱగి యింద్రియారాముఁడ నై
పో; వింతనుండి వరలో
కానందంబునకె యత్న మాపాదింతున్. ౮౧

క. వర్గత్రయపరత మహా
స్స్వర్గ మ్మధ్యమాధ్వజ ఘ్ఘాలకతా
దుర్గతియు నొల్ల; మఱియప
వర్గదుఁ దేవే ల్పెటింగి వాని భజింతున్. ౮౨

క. అని తలఁచి మెచ్చి, యవ్వి
ప్రునకు స్ఫటికకరండమున ముద్రిత మై
యునిచిన యొక ముడు పార
ఘునిచే నిప్పించి, నగరు సొచ్చి, చనఁగా. ౮౩

క. కొలువై బహుసమయంబుల
మెలఁగెడ కోవిదులఁ గూర్చి 'మీ మీ శాస్త్రం
బులలో నెవ్వఁడు మోక్షం
బెలయించునొ చూచి నిశ్చయింపుఁ' డటంచున్. ౮౪

తే. వాద మొనరించి గెలిచి తత్త్వంబు దెలుపు
వాని కని బీరపువ్వులఁబోని టంక
సాలవాటులు నించి యాస్థానిఁ గట్టఁ
గాలసర్పముగతి వ్రేలుజాలెఁ జూచి. ౮౫

క. హరు నొకఁ డన, నుమ నొకఁ డన
హరి నొకఁ డన, శిఖి నొకఁ డన, నర్కు నొకఁ డనన్,
గరిముఖు నొకఁ డన, రజనీ
శ్వరు నొకఁ డన, నజు నొకఁ డన, వాదైనతఱిన్. ౮౬

తే. విల్లిపుత్తూరిలో నల్ల విష్ణుచిత్తుఁ
డతులతులసీసుగంధిమాల్యమును మూల
మంత్రమున నక్కఁ నేర్పఁబో మున్న నా రు
దారమధురోక్తి నవ్విధ మానతిచ్చి. ౮౭

ఉ. 'నేఁడు, మహామతీ, మధుర నీవు రయంబున జొచ్చి. యందుఁ బాం
డీఁడు దివాణము న్నెఱయ నించినఁ బ్రేలెడు దుర్మదాంధులన్
బోఁడిమి మాన్చి, మన్మహిమముం బ్రకటించి హరింపు శుల్కమున్;
వాఁడును రోసినాఁ డిహము; వైష్ణవుఁగా నొనరింపు సత్కృపన్. ౮౮

తే. అనిన వడవడ వడఁకి సాష్టాంగ మెఱఁగి.
నమ్మదాశ్రులు పులకలు ముమ్మరింప
వినయవినమితగాత్రుఁడై విప్రవరుఁడు
వెన్నునకు భక్తి నిట్లని విన్నవించె. ౮౯

శా. 'స్వామీ, నన్ను, నితఃపురాపఠితశాస్త్రగ్రంథజాత్యంధు, నా
రామక్ష్మాఖననక్రియాఖరఖనిత్రగ్రాహితోద్యత్కిణ
స్తోమాన్విద్ధకరు. నృపద్భవనదాసు, న్వాదిఁ గాఁ బంపుచో
భూమీభృత్సభ నోడమైన నయశంబు ల్లోకుఁ గాకుండునే? ౯౦

మ. గృహసమ్మార్జనమో, జలాహరణమో, శృంగారపల్యంకికా
వహనంబో, వనమాలికాకరణమో, వాల్లభ్యలభ్యధ్వజ
గ్రహణంబో, వ్యజనాతపత్రధృతియో, ద్రాగ్దీపికారోపమో,
నృహరీ వాదము నాకు ? లేరె యితరు ల్శ్రీ లీలకుం బాత్రముల్ ? ౯౧

## మన్ననారు విష్ణుచిత్తు ననుగ్రహించుట

తే. అనిన తదుక్తి కెద మెచ్చి యచ్యుతుండు
మొలకనగ నొప్ప శ్రీదేవి మోము చూచి,
'వా దితనిచేనె గెలిపింతు; నాదుమహిమ
మువిద కను' మని ప్రాభవం బొప్పఁ బలికి. ౯౨

క. 'నీయిచ్చయె ? మిన్నక పో
వోయి; మునిప్రవర, నిన్ను నొప్పింతును భూ
నాయకుసభ; నిందులకై
యేయడ్డము వలవ, దవల నే మన్నాఁడన్.' ౯౩

ఆ. అనిన, మాఱు వలుక నలికి యయ్యోళువా
రియ్యకొనియెఁ బోవ; నింతలోనఁ
బద్మనయనుఁ డతని వయనంబుఁ దూఁగింపు
మనుచు నంబితోడ నానతిచ్చె. ౯౪

## విష్ణుచిత్తుఁడు మధుర కేఁగుట

క. ఆనతిఁ బడి, శ్రీభండా
రాన న్పంబళముఁ దనదు ప్రాఁతందలమున్
స్థానికుఁ డొసంగి పనుపం
గా, నానతిబడిన నిమితకాంద్రుఁడు వహింపన్ ౯౫

క. లావు గల యద్దెగుఱ్ఱపుఁ
జావడములమీఁద మాత్రసంచులు దూలన్,
గ్రేవల నేకాంగులు రా,
వీవధముల నటిచె నవనివిభునకుఁ గొనుచున్.

సీ. భక్తిఁ ద్రోవకు సాధ్వి పరికరంబులు వెట్టి
కట్టిన పౌఁజివిశంగాయ గమియు,
నెనడిపోఁతలు గాఁగ నేర్పరించిన చిరం
తనపు శాలిక్షేమతండులపుటలు,
వడిఁబెట్టి లోఁ జెఱకడము సాఁబా లూన్పఁ
జెలఁగు సంబారంపుఁ జింతపండు,
వెల్లు లోహండికావళ్ళ కొమ్ముల వ్రేలు
గిద్దిమొత్తపు నేతిలడ్డిగలును,

తే. బెరుఁగువడియంబులును, బచ్చివరుగు, బేడ
లురుతరాచ్యుత పూజోపకరణపేటి
కలును, సాత్తిన సాత్తనికులము బలసి
విధినిషేధము లెఱిఁగి తే మధుర కరిగె. ౯౭

## ద్వితీయాశ్వాసాంతము

చ. యమనియమాదిలభ్య, ద్రుహిణాది జరన్మరుదిభ్య, సంస్మృతి
శ్రమహరనామకీర్తన, మురప్రవికర్తన, పాతకావలీ
దమన, ఖమాంగనాకమన, తామరసాయతనేత్ర, భక్తహృ
ద్భ్రమతృణదాత్ర. భూయువతి రంజన, వర్ణ జితాభ్రఖంజనా. ౯౮

క. దోర్ధూర్ధృతదుర్ధరగో
వర్ధన, రాధానురాగ వర్ధన, లీలా
వార్ధుషికా, యిషికాకృత
వార్ధ్రక్రవసైకనేత్ర వైకృతినిపుణా. ౯౯

మాలిని.

ద్రుహిణజముఖమౌనిస్తోమనిస్తంద్రభాస్వ
ద్దహరవిహరమాణాత్మపాదాంబుజాతా,
బహిరబహిరపారప్రాణికోటిప్రపూర్ణా,
మహిమవినుతివాణీమాధురీవేద్యవర్ణా.

మ. ఇది శ్రీమండనకొండవీడుధరణీభృద్దుర్గపూర్వాద్రిశిఖా
స్పదిభేశాత్మజవీరభద్రజనజీవగ్రాహరాహూయమా
నదృఢాంచద్భుజకృష్ణరాయమహిభృన్నామాస్మదాముక్తమా
ల్యద నాశ్వాసము హృద్యపద్యము ద్వితీయం బై మహిం బొల్పగున్.

ద్వితీయాశ్వాసము సమాప్తము

— : o : —

శ్రీరస్తు

# ఆముక్తమాల్యద

## తృతీయాశ్వాసము

శ్రీక్షితి నీళా వర, దను
జోక్షప్రాణహర, దంష్ట్రికోత్కృత్తహిర
ణ్యాక్షక్షపాచర, కృపా
వీక్షాదృతబాహులేయ, వేంకటరాయా. ౧

వ. అవధరింపు. మట్లరిగి విష్ణుచిత్తుండు. ౨

### విష్ణుచిత్తుఁడు రాజసభ కేఁగుట

శా. నిత్యంబు న్బ్రతిహారి వాద మగుట న్విజ్ఞప్తి లే కంపఁ, దా
నత్యూర్జస్వలుఁ డౌట భూపతియు సభ్యవ్రాతము న్శంకమైఁ
ప్రత్యుత్థానముః జేసి నిల్వఁగ, సభాభాగంబు సొత్తెంచి యా
న్నత్యప్రోజ్జ్వల రాజదత్త వరరత్న స్వర్ణపీఠస్థుఁడై. ౩

క. ఆతిథ్యము గొని, హరి తన
చేతోగతి నొలయ, రంతు సేయని విద్వ
ద్వ్రాతంబుఁ జూచి, 'లాఁతుల
మా తరవా యుడుగ ? మాట లాడుం' డనుచున్. ౪

తే. కతిపయోక్తులఁగోనె తత్ప్రతిభఁ దెలిసి
నగవు దళుకొత్త రాజు నెమ్మొగముఁ జూచి,
'యీవు మాధ్యస్థ్యమున సున్న నేము గొన్ని
నొడివెదము మాట' లని తదనుజ్ఞ వడసి. ౫

## విష్ణుచిత్తుల వాదము

సీ. అందులో నొకమేటి కభిముఖుం డై యాతఁ
డనిన వన్నియును ము న్ననువదించి;
తొడఁగి యన్నిటి కన్ని దూషణంబులు వేగ
వడక తత్సభ యొడఁబడఁగఁ బల్కి;
ప్రక్కమాటల నెన్న కొక్కొక వాటనె
నిగ్రహస్థాన మనుగ్రహించి;
క్రందుగా రేఁగినం గలఁగ కందఱఁ దీర్చి
నిలిపి; యమ్మొదలి వానికినె మగిడి;
తే. మఱి శ్రుతి స్మృతి సూత్ర సమాజమునకు
నైకకంఠ్యంబు గల్పించి, యాత్మమతము
జగ మెఱుంగఁగ రాద్ధాంతముగ నొనర్చి;
విజితుఁగావించి దయ వాని విడిచి పెట్టి. ౬

క. 'నీ వే మంటివి ర' మ్మం
చావలివానికిని మగిడి యట్లనె వానిం
గావించి; యొకఁ డొకఁడు రా
నా విప్రుఁడు వాదసరణి నందఱ గెలిచెన్. ౭

## అన్యమత ఖండన

సీ. 'జగదుద్గతికిని బీజము ప్రధాన' మను నీ
క్షత్యాది నీకు నశబ్దవాదిఁ
బోరి 'నీశుఁ డేన' నా భోగమాత్రేత్యాద్యు
దాహృతిస్ఫూర్తి మాయావివాది,
'ఫలియించుఁ గ్రియయ' నా ఫలమత యిత్యాది
సర్వేశుఁ గొనని యపూర్వవాది,
'శాస్త్రయోనిత్వా' ది సరణి 'నీశ్వరునిఁ దె
ల్పెడు ననుమాన', మన్నీలువాది,
తే. 'నిత్యులం దెల్ల నిత్యుఁ,' డన్న శ్రుత్యురూక్తి
క్షణికసర్వజ్ఞతేషి సౌగత వివాది,

'ననుపపత్తేర్న' యనుసూత్ర మాది యైన
వాణి నృపతికిఁ బ్రత్యక్ష వాది, గెలిచె. ౮

శా. విద్వద్వందితుఁ డాత డిట్లు సుఖసంవిత్తత్త్వబోధైకమం
చద్వైపాయనసూత్రసచ్ఛ్రుతుల నీశు స్మృన్నిరూపించి, వైఁ
దద్విష్ణుత్వము దాని కన్య ద్వివిషద్వ్యావర్తసంబు న్విశి
ష్టాద్వైతంబును దేటగాఁ దెలుప మాటాడె న్ప్రమాణంబులన్. ౯

సీ. ఆదినారాయణుం డాయె నొక్కఁడ బ్రహ్మ
లేఁడు, మహేశుండు లేఁడు, లేదు
రోదసి, లేఁడు సూర్యుఁడు, లేఁడు చంద్రుఁడు,
లేవు నక్షత్రము, ల్లేవు నీళ్లు,
లే దగ్ని; యట్లుండ 'లీల నేకాకిత
చనదు; పెక్కయ్యెద ననుచు నయ్యెఁ
జిదచిద్ద్వయంబు సొచ్చి' యని ఛాందోగ్యంబు
దెలిపెడు; నంతరాదిత్యవిద్య

తే. నక్కులోఁ బుండరీకాక్షుఁ డతఁడ యగుట
కక్షిణీ యని, యష్టదృక్త్ర్యక్ష దశశ
తాక్ష విధి రుద్ర శక్రాదులందు నొకఁడు
కామి కా శ్రుతియే విలక్షణతఁ దెలిపె. ౧౦

మ. తుల లేకుండు స్వరూప రూప గుణ భూతు ల్దోఁచు నేతచ్ఛ్రుతుల్;
దల మై లో వెలిఁ దానె యున్కిఁ దెలిపె న్నారాయణం; బారుణం
బుల సామాన్యవిశేషరీతి నిఖిలంబు న్బద్ధశాలంబు ని
ర్మలనారాయణశబ్దమందునె తుద న్పర్యాప్త మయ్యె న్శ్రుతుల్. ౧౧

క. వా 'దవహతపాప్మా ది
వ్యో దేవ' యనంగఁ బరఁగు సూక్తులమీఁదం
బా దగు నారాయణపద
మే దేవాంతరము లేమి కీ శ్రుతిఁ దీర్చెన్. ౧౨

వ. "తొల్లి జామదగ్న్యభయంబునం బరిత్యక్తరాజ్యుం డై వైరాగ్యంబున దివో
దాసాత్మజుం డగు ప్రతర్దనుండు జనార్దను నెఱుంగక యపవర్గకాంక్ష నింద్రు

నారాధించిన నతండు సన్నిహితుండై 'మా ము పా స్వ' యనుటయు; ముందు గర్భమునందుండియు నఖండిత తపస్స్ఫురిత వామదేవుం డగు వామదేవుండు 'సూర్యోఽహం మనురహం కక్షీవానహ'మ్మని శరీరవాచక శబ్దంబు శరీరిపర్యంతంబు వోవుటంజేసి చిదచిచ్ఛరీరకుం డగు నప్పరమాత్ముంగూర్చి యనుసంధించెననియు దెలిపి; చేతనుండైన తా జగత్కారణంబు గామి విబుధులందెల్ల విజ్ఞానవృద్ధుం డగు నా వృద్ధశ్రవుండు తదనుసంధాన న్యాయంబున నుపదేశించె నని శ్రుతిసూత్రముఖంబుల నిగమాంత శాస్త్రప్రక్రియల జాల వక్కాణింపంబడు; నాత్మయు నవనియు ననల పవన గగన కాల మృత్యు ప్రభృత్యఖిల చిదచిత్ప్రపంచంబు లతనిశరీరంబు లనియు నందె వినంబడు; నట్లగుట నశేష చిదచిచ్ఛరీరంబు లన్నారాయణ శరీరంబులే కదా, యని ముముక్షువున కన్నంతరీకాత్ముఁడే యొక్క నేవ్యక్తి నైన నుపాసింపవచ్చునే? విష్ణునకుఁ దత్తత్కాల విగ్రహంబు లగుచు బ్రహ్మ రుద్రార్జున వ్యాస రామ భార్గవాది భజనంబు త్రైవర్గికునకుం గాక యపవర్గ కాంక్షుల కయుక్తం బని స్మృతి చెప్పు; నదియునుంగాక, యీశ్వరునకుఁ జేతనునకు పితృసంబంధంబు 'మాతా పితా భ్రాతా నివాస శ్శరణం సుహృ ద్గతి ర్నారాయణ' యని సమస్తంబునకుఁ బరాయణంబుగా నతనిం బ్రతిపాదించు శ్రుత్యంతరంబు గల; దట్టి పరమేశ్వరుం గనుటకుం దగిన యోగంబుఁ జెప్పెద; ఖాండిక్య కేశిధ్వజ సంవాదంబు వినుమని యిట్లనియె. ౧౩

## ఖాండిక్య కేశిధ్వజ సంవాదము

మ. జనకాఖ్యాఖిలరాజ మొప్పు నిమివంశం; బందు ధర్మధ్వజుం
డను భూజాని మితధ్వజాఖ్య వసుధాధ్యక్షుం జగద్రక్షణా
వనజాతాక్షుఁ గృతధ్వజాఖ్యుఁ గనియెం; న్వారిద్దఱు న్గర్మఠున్
ఘనవిజ్ఞాన ప్రగమంబునం గనిరి తత్ఖాండిక్యుఁ గేశిధ్వజున్. ౧౪

మ. వారిరువురు దమలోపల
వైరము గొని, రాజ్యకాంక్ష విజిగీషువులై
హోరాహోరిగఁ బోరిరి
వారాదిదినంబు లవని ప్రజలు దలంకన్. ౧౫

త. పలపల వేగ నిచ్చలును బోఁజులు దీర్చి యతండు నాతఁడున్
వెలువడి వచ్చి, యిత్తుమతివేణిక యేపిరిగాఁగ నీఁగుచున్

దలపడుచుం బెనంగఁగఁ, గృతధ్వజనందన సైనికావళి
హాళహాళికిం జెద ర్విఱిగె నార్తి మితధ్వజనందనుం దసిన్. ౧౬

క. చెద విఱిఁగి యడవిఁ బడి, యెద
నెదఁ గట్టులతుదలఁ గోటి యిడి, లోఁగడకున్
దదుకు వొడివించి, యాకుల
గుడిసెల వసియించె మంత్రిగురుభటయుతుఁ డై. ౧౭

శా. ఆ కేశిధ్వజుఁ డంత నా నృపునిరాజ్యం బెల్లఁ జేర, నృలం
బాకాంక్షింపక 'గెల్తు మృత్యువు నవిద్యం దృష్టికుందుం, దుదన్
జా కుందు న్వడి' నంచు యోగనియతిం జ్ఞానాశ్రయుం డై మఖా
నీకంబు ల్రచియించు చం దొకటికిం దీక్షించి తా నున్న చోన్. ౧౮

చ. పులు మఖశాలికానికటభూముల మేయుచు నేటివెంటఁ బె
ల్లలమెడుపీఱముం దఱిసి యామ్యవతాకన ధర్మధేను వా
కెళవున నాకువాంభుజగిం గని గోంత్రని యంగలార్చుచున్
గళగతఘంట్రమోయ నుఱుకం బిడుగుం బలెఁదాఁకి యుద్ధతిన్. ౧౯

ఉ. గబ్బు నమక్షికం బయి మొగం బడువ, స్వరుపర్ణము ల్పడన్
ద్రొబ్బుచుఁ, గార్మొగిళ్ళరొదతోఁ జెఱలాడెడు బొబ్బరింతగా
దృబ్బి వినంజ్ఞగాఁగ, జెవు లూఁదిన, వల్లవుఁ దుర్వ్రఁ గూలఁగా,
బెబ్బులి గొంతుక్రో ల్గఱచి పెల్లున మార్మెడ ద్రెళ్ళ దాఁటుచున్. ౨౦

ఆ. తనువుఁ గొమ్ము గొరిజ గొనకుండ మలఁపుచుఁ,
జవ్వు డెనఁగఁ దోఁక నవ్వళించి,
శోణితంబు గ్రోలుచునె నేర్పుమై ధర్మ
గవిని గవికి నీడ్చు నవసరమున. ౨౧

చ. పొంమరు లంగి కూఁత లిడ. భూసుర లన్నదిలోన వార్చి, క్రమా
కుల కుద లెక్కి, చప్పటలు గొట్టి యదల్పఁగ, సాహిణీలు మా
వులఁ బఱపంగ, వైచి సెలవు ల్వెన నాపచుఁ బోయె వృక్షమం
డలికయి తేఱుచున్ గుటగుబధ్వని సాకె మలంగి చూచుచున్. ౨౨

క. ఝుఱుఝుఱుకని నెత్తురు వెలి
కుఱుకుచు రొద సేయ, నఱితి యొడపినె యూర్పుల్

పఱవ, మిడిగ్రుడ్ల వణకుచు,
గొఱప్రాణముతోడఁ దన్నుకొను నమ్మొదవుల్.

సీ. విన్నవించుటయు ఋత్విజులఁ బ్రాయశ్చిత్త
మడిగె రాః జడిగిన నడుగు మనిరి
వారు కసేరువుఁ దా రెఱుంగక పోయి;
యతఁడును శునకుని నడుగు మనియె;
నతఁడు దాను నెఱుంగ నని పల్కి, 'నృప, విను;
మా ఋత్విజులవిందు నాకసేరు
వేసు నెఱుంగ లేః మిఁక నొక్కయేమె కా,
దిల మఱి యెవ్వాఁడు నెఱుఁగఁ; డెవ్వ

తే. డేని సప్తాంగములు నీకు నిచ్చి చెట్టు
వట్టి పెన్నాలతివ్వలు వట్టి తిరుగు
నట్టిఖాండిక్యుఁ డొక్కఁడ యరయ నెఱిఁగె
నే నెఱుఁగు; వేఁడు మది కర్జమేని' యనిన. ౨౪

చ. నరపతి పల్కి, 'మౌని వర, నారివు నిష్కృతి వేఁడఁబోయిన
న్దర హతుఁ జేసెనేని నవనంపు ఫలం బొందఁగూడుఁ; గా కమ
త్సరగతిఁ జెప్పె నేని మఖతంత్ర మతంత్రము గాక పూర్ణ మౌః
నిఱుదెఱుఁగు న్మదీప్సితమె, యేఁగెద' నంచు రథాధిరూఢుఁ డై. ౨౫

క. హరిణాజినోత్తరీయుఁడు
నిత్యాయుధుఁడు నగుచు నతని నెల వగు నడవిన్
జొరఁ, గొట్టికాండ్రు డెక్కెముఁ
బరికించి, యెఱిఁగి, కలయఁబడి, కూఁత లిడన్. ౨౬

ఆ. వలస బెదర, నృపతి కలఁగక ప్రజవగ
లార్పఁ బనిచి, కనుమ లందు నిలువ
వేఱు వేఱ యేర్చి విలుమందిఁ బనిచి, తాఁ ౨౭
దడుకు పెండె మలుక వౌరమ వెడలి. ౨౮

క. వచ్చు రిపుఁ జూవులనె చుఱ
వుచ్చుచు, నిరిఁ గొసట మగశ్వ బొడముట రుషయు

చ్చిచ్చున లావెచ్చఁగ వి
ద్యుచ్చలచాపమునఁ దూపు దొడుగుచుఁ బలికెన్. ౨౮

మ. 'ధన దాన్య ద్విర దాశ్వ గోగణ సమేతం బెల్ల సామ్రాజ్యమున్
గొనియుం జాలక తాటకేయ పలభుక్కూటాకృతిం జింకతో
లున నాచ్ఛన్నుఁగనై ప్రశాంతుగతి మాలోఁ జొచ్చి ప్రాణంబులున్
గొన నేతెంచెదె? దుర్మతీ, కెడపెద న్నూర్గంపు భల్లంబునన్.'- ౨౯

మహాస్రగ్ధర.
అనినం, జేయెత్తి, "యోహో,
యలుగక విను; కా నాతతాయి: న్నృపామాదం
బున వైకల్యంబు యాగం
బునకుఁ బోదమ, నే భూసురశ్రేణి వేఁడన్,
నిను నావేదించి వంపెన్:
'నృప, యతఁ డెఱుఁగు న్నిష్కృతి; న్వేడు పోపో'
మ్మని, కోప మ్మైన రోవ
మ్మయిన విడువు; మెట్టైన మే లింక న్నన్. ౩౦

వ. అనిన, నతండు తరుషండంబు సొచ్చి, మంత్రి పురోహిత ప్రభృతి సుహృజ్జనంబులకుఁ దద్వృత్తాంతం బంతయుఁ జెప్పి, మంతనంబునకుం జొచ్చిన మంత్రు లి ట్లనిరి. ౩౧

క 'పాలు గల వాఁడు మన కొక
జాలి యిడక తానె తారసానకు వచ్చెన్;
వేళ యిదె, తెమ్ము, నృప కృప
చాలు, న్గాతాకు మేపి చంపకు ప్రజలన్. ౩౨

ఉ. అంటలు గట్టి చెక్కలకు నాంధ్రుసును బిడ్డలుఁ గూరఁగోయఁ బోఁ,
గంటకము ల్పదాబ్జములఁ గాఁడ నొదర్చిన నొప్పిఁ గూయిడన్,
గంటికినిద్ర గాన కొదుఁ గంటికి వేఁగెద మిందు; నొక్కమా
కంటయ కాదు; నీవు వడునట్టియవస్థ వచింప శక్యమే ? ౩౩

తే. స్వామ్యమాత్య సుహృత్కోశ జనపద బల
దుర్గములు స్వామి గలిగిన దొలుతఁ గలవు,

అంగి సుఖియైన సంగంబు లఁటకు మును వె
చాల సుఖ లౌట మనకు దృష్టంబు గాదె ? ౩౪

క. అటఁగినని దీర్ఘ రాజ్య
ద్వేషముచు నినుఁ జేరు; నెట్టినెరవున నైనన్
క్షితిపుల కరిజయము ధనో
న్నతియుఁ బ్రజానదయరక్షణము ధర్మంబుల్. ౩౫

క. అన్యాయంబున దున్సహ
మన్యుం డగు ప్రబలరిపుని మడియించిన ధ
ర్మన్యక్కృతి కగు నిష్కృతి
సన్యాయంబుగఁ బ్రజాళి సంరక్షింపన్. ౩౬

క. తనరాష్ట్రము చెడ వచ్చిన
ననిమిషపతి విప్రుఁ డనక యాచార్యుఁ
ద్గునిఁ దునుమఁడె ? విడువుము దయ;
నిను నమ్మిన ప్రజలు నవయ నీ దయ యేలా ? ౩౭

క. శిష్టు నిను నింతఁ జేసిన
దుష్టాత్మునిఁ బిలుకు మార్చి, దురితము పెదవఁ
నష్టంబుగ, భూవల్లభ,
యిష్టాపూర్తములు సేసి యెసఁగఁగ రాదే ! ౩౮

తే. ఇంక రెన్నాళ్ళు సూచి, నీవంకఁ దెగువ
గలుగ కుండినఁ బ్రజ లూళ్ళు దలఁచి పోవ
మౌని వగుటయె యొంచె, విహీనసంధి
సతనిఁ గను టొండె గా కొండు మతము గలదె ? ౩౯

క. జనవర, తపమునకుం జొ
చ్చినఁ గన్నులు మూసికొంటె సెల; వింతియకా
క నిదిధ్యాసకు బ్రహ్మం
బెనయునె పరిభవపుశల్య మెదలో మెఱయన్ ? ౪౦

క. అవమతిఁ బితృఘ్ను లగు భూ
ధవుల వెదకి పిల్లపిల్లతరము దునిమి భా

ర్గవృ(డః ముని యయ్యె; మఱి వై
భవము వలదు, శాంతి కైన(, బగ దెగ కగునే ? ౪౧

తే. పగయు వగయును లేక యేపాటి గన్న
నలరు సామాన్య సంసారి యగుట మేలు;
మఱి తగితెనేని శాంతిచే మఱవ( దగదు
రాజ్యభూమిక( దాల్చిన రాజునకును. ౪౨

క. పులి మల డిగి యూళ్ళకు న
ఖులరుజ రా జనము మాన్పుకో( బనిచి, గవిన్
నెలకొన సురియలు గొని చని
పొలియునొ ? యూర( గుయిరేఁగి పొడుచునొ ?-చెప్పుమా, ౪౩

క. ఈవేళ బలియు నతనిం
బో విడిచితి పొమ్మ పాడి(, బోయినరాజ్యం
బేవిధి( గ్రమ్మఱు ? నావెర
పీవెర వని వ్రేలు మడిచి యేర్పడ( జెపుమా. ౪౪

తే. అలసత( బరున్న మనుజుండు కలియుగంబు;
ద్వాపరం బెన్న( గూర్చున్న వాఁడు; త్రేత
యుత్థితుఁడు; యాయి మఱి కృతయుగ మ టన్న
నముచిదమనోక్తి బుగ్బ్రాహ్మణమున పీనమె ? ౪౫

క. ఛిద్రప్రహారి, రాష్ట్రో
పద్రవ పరిహారి, యాప్తభాషణ రుచి, వే
శోద్రిక్తుండు నవేళా
న్నిద్రితు(, డనల్పకాల ముర్వి భుజించున్. ౪౬

వ. లే లెమ్మనుటయు( బ్రధానులకు భూనాథుం డిట్లనియె. ౪౭

క. మీ నోడివినయది కార్యం
బౌ; నిప్పని సేయ రాజ్య మంతయు మనకున్.
వానికి( బరలోకము జిత
మౌ నొక్కట; నిందు వాను లరయ(గ వలయున్. ౪౮

క. పరలోక సుఖము శాశ్వత
మరయ; మహీరాజ్యసౌఖ్య మల్పానేహః
పరిభోగ్యం; బిందులకై
దురితము కావించి తొలఁగుదునె పరమునకున్? ౪౯

క. 'బద్ధాంజలిపుటు దీనుఁ
గ్రుద్ధుండై శరణు చొరఁగఁ గూల్చుట కడుఁ గీ;
డుద్ధతి పరలోకార్జన
బుద్ధికి' నను కణ్వవాక్యములు దలఁప రొకో?' ౫౦

ఆ. అనుచు వెడలి వచ్చి, యారాజు నడిగి, త
ద్ధర్మ నైచికీ వధ క్రమంబు
దెలిసి, తగిన విష్కృతి వచింప నాతండు
మగుడఁ గ్రతువు సాంగముగ నొనర్చె. ౫౧

ఆ. అవభృథాప్లుతోత్తమాంగుఁడై : ఋత్విక్స
దస్యగణముఁ బూజఁ దనిపి, పిదప
సూత మగధ వంది వైతాళిక ప్రభృ
త్యర్థికోటి కభిమతార్థ మొసఁగి. ౫౨

తే. మఱియుఁ గోరినవారి యక్కఱలు తీర్చి
యును మనఃపూర్తి చాల కొయ్యనఁ దలంచి,
'యకట గురుదక్షిణ యొసంగ నయితి' నంచు
మగుడఁ జని, శంక నతఁడు సంభ్రమపడంగ. ౫౩

క. వారించి, 'నీకు నెయ్యది
కోరిక? యేతెంచినాఁడ గురుదక్షిణ యీ,
భూరమణ, వేఁడు' మనుటయు,
నారాజన్యుండు మఱియు నాప్తులతోడఁ. ౫౪

క. 'గురుదక్షిణ యిచ్చుట కీ
నరవరుఁ డేతెంచె; మీరు నా కనురక్తుల్;
పరికించి పదింబదిగా
నరయుఁడు మది నెద్ది మేలు ప్రార్థించుటకుఁ.' ౫౫

ఉ. నావుడు, వార లమ్మనుజనాథున కిట్లని రబ్బి; "నేఁడుగా
దైవము గల్గె; వేగ గురుదక్షిణగాఁ జతురర్ణవీవృతో
ర్వీవలయం బశేషమును వేఁడుము, భూవర ; మమ్ము నందఱన్
బ్రోవుము ; బాంధవాప్తజనపోషణకన్నను బుణ్య మున్నదే ! ౫౬

ఉ. ఎన్నఁడు లావు గూడు మన ? కెన్నఁ డగు న్దఱి ? యయ్యె నేని పో
రెన్నిక యౌనె ? పోరన జయింపనె చెప్పిరె ? నీదుభాగ్యసం
పన్నతఁ జేరెఁ గార్య మిటు : బంధు సుహృత్తతి కొక్కకీడు రా
కున్నటు లుంతఁగానె, సిరు లూరక చావక నోవ కబ్బునే ?' ౫౭

చ. అనవుఁడు నల్ల నవ్వి మనుజాధిపుఁ డిట్లను:— "మీర లర్థసా
ధనపరతంత్రకోవిదులు దక్క, మహాసుఖదాయి మోక్షమా
ర్గ నయ విచారకోవిదులు గా, రతిచంచల రాజ్యలక్ష్మి నే
మని చని వేఁడు వాఁడఁ, బరమార్థము వేఁడక యమ్మహామతిన్ ? ౫౮

క. నిమివంశోత్పన్నుల మఁట,
మముబోఁటుల కకట రాజ్యమా లక్ష్యముఁ ? వాఁ
డమలిన యోగాశ్రయుఁ ; డు
త్తమయోగము గొనుట యురవొ, ధరఁ గొను టురవో ? ౫౯

సీ. విడుఁ." డని వీడు వెల్వడి వచ్చి ఖాండిక్యుఁ,
డారాజుఁ గనుఁగొని గారవమున,
'గురునిష్క్రియంబు నిక్కువముగా నొసఁగెదే ?'
యని పల్కి, 'యిత్తుఁ దథ్యముగ' నన్న;
'నవనీతలేంద్ర, నీ వధ్యాత్మరతుఁడవు ;
దక్షిణ గురున కీఁ దలఁచితేని,
సకలభవక్లేశ సంక్షయం బెయ్యది
యవ్విద్య బోధింపు' మనిన నవ్వి,

తే. 'యహహ ! నిష్కంటకాస్మదీయాధిరాజ్య
మడుగ నొల్లక యిది యేటి కడిగి తివుడు ?
క్షత్రియుల కెల్ల రాజ్యంబు కంటె మఱి ప్రి
యంబు గలదె ?' యటన్న ని ట్లనియె నతఁడు. ౬౦

మ. 'విను, కేశిధ్వజ, ధాత్రి వేఁడమికి నావేదించెద న్హేతు : వ
జ్ఞునకుం గాక వివేకి కేల జనియించుం లౌల్య మెందుఁ ? రణం
బునఁ బాడిన్ రిపు గూల్చువాఁడియుఁ బ్రజాపోషఁబు ధర్మంబు రా
జున కౌ; నైన నశక్తుఁ ద్వద్విజితరాజ్యా న్నన్నఘంబంటునే ? ౬౧

సీ. నరనాథ, యీ రాజ్యపరిపాలనారాతి
హననాదికృతరూప యగునవిద్య
యనధికారికి విసర్జనముఁ గావింపంగఁ
గలుషంబు రా; దధికారి యైన
వాఁడు విసర్జింప వచ్చు వర్ణాచార
లోపంబుచే నగు పాపలేప;
మైన నేనిత్తుఁ గొమ్మన గొనుధరణి భో
గమునకుఁ గాక ధర్మమున కగునె ?

తే. కాన సత్క్షత్రియులకు భైక్షంబు కీడు;
మత్ప్రధానులు వేఁడు సామ్రాజ్య మనెడు
పలుకు ధర్మచ్ఛలంపులోభం, బయుక్త;
మిది యెఱింగి రాజ్య మడుగ నే నిచ్చగింప. ౬౨

తే. అనవదుదురె బుధులు, రాజ్యంబు, మమత
మానని జడాత్ముల ? ట్లహంమాన పాన
మత్తులకుఁ గాక యది యేల మాదృశులకు ?"
ననిన హర్షించి మెచ్చి యజ్జనకుఁ డనియె. ౬౩

ఆ. "ఏ నవిద్యవలన మృత్యువుఁ దరియింప,
ననఘ, రాజ్యములు మఖాదికములుఁ
జేయుచున్నవాఁడ, క్షీణింపఁ జేయుదుఁ
బుణ్యఫలము భోగ భుక్తిచేత. ౬౪

క. మన యీ నిమివంశము పా
వన మగుభాగ్యమున, మనుజవర, తత్త్వవివే
చనచింత నీకుఁ బొడమెను ;
విను మిఁక వినిపింతు నే నవిద్యావిధమున్. ౬౫

ఆ. ఆత్మ కాని మేన నాత్మబుద్ధియును న
స్వంబునందు మిగుల స్వత్వమతియు,
నవనివర, యవిద్య యను మహాతరువు ను
త్పత్తి కీద్వయంబు విత్తు మొదలు. ౬౬

క. నరనాథ. పాంచభౌతిక
శరీరమున దేహి మోహ సాంద్రతమత్తమః
పరివృతుఁ డై, 'యే. నిది నా
పరికర' మని యవధి లేనిభ్రమఁ బడి తిరుగున్. ౬౭

క. జల వసు ధాంబర పవన
జ్వలనంబులకంటెఁ దా నజస్రంబు వెలిన్
వెలుఁగొందు నాత్మ యుండఁగఁ
గళేబరము నెవ్వఁ డాత్మగాఁ దలపోయున్ ? ౬౮

సీ. వపు రుపభోగ్యముల్ నృప గృహక్షేత్రాదు;
లవి బొంది పోఁగాక, యాత్మ వగునె;
య ట్లన పుత్త్రపౌత్త్రాదికములు నాత్మ
కాని మైఁ బుట్టుటఁ, గావు తనవి;
గాన మృత్యువుఁ గను కాయంబున జనించు
పుత్త్రాదులెడ స్వత్వబుద్ధి దగదు;
ఎవుడేని యాత్మ వేఱే యనునప్పుడె
యెడరు భోగంబు లీయాత్మకంట;
తే. వట్లుగా కీయొడలె యాత్మ యన్న నంటు;
మద్గృహము నిల్చు నెట్లల్కు మృజ్జలాది
నట్లు భౌతికభోగాశనాది భౌతి
కాంగములు నిల్చు; భోగ మిం దాత్మ కెద్ది? ౬౯

మ. జనిసాహస్రబహుప్రయాణ మగు సంసారంపుఁ ద్రోవ న్సదా
చనుఘుండు న్మన మోహఖేద మలమ స్సంసారిపాంథుండు, వా
నన లన్ ధూళి ముసుంగు గాఁగ; నెవుడేన్ జ్ఞానంపు టుష్ణోదకం
బునఁ దత్క్షాళన సేయు, వాని కవు డమ్మోహశ్రమంబున్నను, ౭౦

తే. అట్టి మోహాశ్రమం బాఱ నాశరీరి
స్వస్థుఁ డై తా ననన్యాతిశయ మబాధ
మసఁగ విలసిల్లు నిర్వాణమును భజించు
ననఘ తొల్లియు నిర్వాణ ఖనియ కాన. ౨౧

వ. విను జనేశ్వర! జలం బస్పృష్టదహనం బయ్యుఁ దదీయ యోగంబునఁ గల శోదరంబున నునికిం దా నతిశీతలం బయ్యె నుడికి; శబ్దోద్రేకాది ధర్మంబులం బొందున, ట్లాత్మయుం బ్రకృతి సంబంధంబున నహమ్మానాది దూషితుండై. ప్రాకృతంబు లగు ధర్మంబులం బొందు; వీని కత్యంత విలక్షణుండు నక్షయుండు నాత్మ; య ట్లగుట నింత యనర్థమూలం బగు నీ యవిద్యాబీజంబు నీ కెఱింగించితి. నేవం విధంబు లగు సకల క్లేశంబులకును నంక్షయకరంబు యోగంబుదక్క మఱియొం డుపాయము లే." దనుటయుఁ బ్రీతుండై ఖాండిక్యుండును "మహాత్మా, యిన్నిమివంశంబున విజ్ఞాత యోగశాస్త్రార్థుండ వీవు; నాకు నయ్యోగంబు సమస్తంబు విస్తరింప వలయు." ననినఁ గేశిధ్వజుండు కృపాళుండై, "మహీపాలా, విను మెందేని సంస్థితుండై ముని మఱి పునర్భవంబునకు రాక బ్రహ్మసాధర్మ్యంబుఁ బొందు నట్టి యోగంబుఁ జెప్పెద, సావధానుండవై విను." మని యిట్లనియె. ౨౨

ఆ. "ప్రాణికోటి కెల్ల బంధంబు మోక్షంబు
చేరుటకును మనసు కారణంబు;
విషయసంగి యైన, విను బంధకారి; ని
ర్విషయ మైన, ముక్తివిభవకారి. ౨౩

సీ. విజ్ఞానమునఁ జేసి విషయాదివలన నె
మ్మన మాహరించి బ్రహ్మముఁ బరేశుఁ
జింతింపవలయు నిశ్శ్రేయసంబున; కట్లు
చింతింప నతఁడు తచ్చింతకునకు
నాత్మభావం బిచ్చు, నాకర్షకము వికా
ర్యశ్మసారముఁ దార్చునట్లు; యోగ
మన, యమాదివిషయమైనది యాత్మ ప్రవ
యత్నంబున కధీన యైన సాత్త్వి

తే. కపుమనోగతి యెయ్యది గలదు దాని
బ్రహ్మసంబంధిఁగఁ జేయు ప్రౌఢి సూవె;
యిట్టి వైశిష్ట్యధర్మ మెందేని గలుగ,
నట్టి యోగంబు గలిగిన యతఁడె యోగి. ౨౪

వ. మఱియు, బ్రహ్మచర్యాదులగు యమంబు లేనును, స్వాధ్యాయాదులగు నియమంబు లేనును, నిష్కాముండై యోగి యగు వాఁడు మనోనైర్మల్యసంపాదనకు నాచరింపవలయు; నివి కామ్యంబు లైన, విశిష్టఫలదంబులు; నిష్కాములకు ముక్తిదంబు లగు, నట్టి యమ నియమంబులు వదలక భద్రాసనాదులందు నొకటి నవలంబించి ప్రాణాభిధానం బగు పవనంబు నభ్యాసవశంబున వశ్యంబు సేయవలయు; నదియె ప్రాణాయామ మనంబడు; నట్టి ప్రాణాయామంబు సబీజ నిర్బీజ సంజ్ఞలం బరఁగు; నదియె ప్రాణాపానంబుల మిథోనురోధంబుల నుభయ నిరోధనంబున రేచకాది త్రైవిధ్యంబునుం బొందు: మొదల నా చెప్పిన సబీజనిర్బీజ సంజ్ఞలందు నంతస్స్థూల రూపావలంబి యగునదియ సబీజం, బితరం బబీజంబు; మఱి శబ్దాదివిషయంబులం బ్రవణంబులగు నింద్రియంబులం ద్రిప్పి మానసంబున కధీనంబులు సేయుట ప్రత్యాహారం; బిట్టి ప్రత్యాహారంబు ముముక్షున కవశ్య కర్తవ్యంబు; దీనివలన నతిచంచలంబు లగు నింద్రియంబులకు నాత్మవశ్యత గలుగు; నివి గన వశ్యంబులు గాకుండిన నాయోగి యోగసాధకుండు గానేరండు; ప్రాణాయామంబునఁ బవనంబులు, ప్రత్యాహారంబున నింద్రియంబులు, వశంబులైన పిమ్మటఁ జిత్తంబు శుభాశ్రయంబునం దిడునది." యనుటయు ఖాండిక్యుఁ డిట్లనియె. ౨౫

క. 'మనమున కెద్ది శుభాశ్రయ
మనఘ, యెఱింగింపు, మఱి సమస్తాధారం
బనఁ జను యద్వస్తువు ? య
న్మనన మశేషోరుదుఃఖ మంతలిఁ జెఱుచున్ ?' ౨౬

తే. అనినఁ, గేశిధ్వజుఁడు వాని కనియె ;' బ్రహ్మ
మాశ్రయంబు మనంబున ; కిదియ పరము
నపరము ననంగఁ బొలుచు; నం దపర మనఁగ
మూర్తము, పరం బనంగ నమూర్త మనఘ. ౨౭

మ. మును నాచెప్పిన రెంటిలోఁ బర మనఁగ ముక్తాత్మ: దూరం బుపా
సనఁ గావింప సమూర్త; మింక పరసంజ్ఞం బబ్జరాగ్ఘ్రది బ
ద్ధవికాయం బది మూర్త మైనను బరిత్యాజ్యంబు శశ్వత్త్రిభా
వనలం గూడుట నారురుక్షున కసేవ్యం బీద్వయంబు న్నుదఁగ.

వ. ఆభావనాత్రయం బెద్ది యనినఁ జెప్పెద:— బ్రహ్మ భావనయుఁ గర్మ భావనయు బ్రహ్మకర్మోభయభావనయు; నందు బ్రహ్మ భావనాయుతులు సనందనాదులు· దేవాది స్థావరాంతరులగు ప్రాణు లందఱు కర్మ భావనాభావకులు, హిరణ్యగర్భాదు లుభయ భావనాపరు ; లీమూఁడు తెఱఁగులవారు భావనాత్రయాన్వితులు గావున నీత్రివిధాత్మక రూపంబ సేవ్యంబు; సనందనాదులునుం బ్రాగ్బ్రహ్మకల్పంబుల నంసరించుట భావనాబద్ధులె; యిబ్భావనాత్మకంబగు విశ్వంబు సంస్థితికి నవధి దేవమనుష్యాది విశేషజ్ఞాన కర్మంబులు క్షీణించుటయ; యట్టి విశ్వంబై తోఁచు హిరణ్యగర్భాదులకలటె నన్యంబు వరాఖ్యం; బిది ముక్తరూపం బమూర్తంబై యుంకునని మొదల సూచించితిం గదా; తదాకారంబుఁ దేట పఱిచెద; పూర్వోక్త దేవాది భేదరహితంబై తద్భేదరాహిత్యంబున నిట్టి దట్టి దని వచించుటకు గోచరంబుగాక యపక్షయాది రహితంబును సచ్ఛబ్దవాచ్యం బును నాత్మసంవేద్యంబునునై, జ్ఞానైకనిరూపణీయం బగుచు జ్ఞానశబ్ద వాచ్యంబునుం దానయై, బ్రహ్మాత్మకం బగుట బ్రహ్మసంజ్ఞయుం గాంచి యొప్పుః మఱి భావనాత్రయాత్మక విశ్వ వైలక్షణ్యంబె లక్షణంబుగాఁగల యీ రూపం బభ్యస్యమాన యోగుండగు యోగికిం జింతింప నశక్యంబు; మఱి యపరంబని చెప్పంబడిన హిరణ్యగర్భుండు వాసవుండు ప్రజాపతులు మరు త్తులు వసువులు రుద్రులు ఆదిత్యులు తారకంబులు గ్రహంబులు గంధర్వ యక్షరక్షో దైత్యాది సమస్త దేవయోనులు మనుష్యులు పశువులు అద్రులు సముద్రంబులు ద్రుమంబులు వెండియు నేకపాద ద్విపాద బహుపా దాపాదంబు లగు నితర భూతంబులుం దదుత్పత్తి హేతువులుగా వినసిల్లునట్టి ప్రధానాది విశేషాంత చేతనా చేతనాత్మక ప్రపంచభావం బగు స్థూలరూపం బుపక్రాంత యోగునకుఁ జింతింప శక్యంబు. శక్యమేనియుఁ దద్భావనాత్రయాత్మకం బగుట నశుభాశ్రయంబుగావున ముక్తిసాధనంబు గా; దీ చెప్పఁబడిన సకల

ప్రపంచంబును విష్ణుశక్తి సమన్వితంబై యతనికి శరీరంబునునై యుండు; నట్టి విష్ణుశక్తులు మొదల నేఁ జెప్పిన పరాపరాఖ్యలను దదతిరిక్తయగు కర్మాఖ్యయనుం ద్రివిధములై యుండు; నందుఁ గర్మాఖ్య శక్తిచేత వేష్టితయై యపరాఖ్య యగు క్షేత్రజ్ఞశక్తి జన్మజరామరణాద్యనేక సంసారతాపంబు లనుభవించుచుఁ దత్తత్కర్మానుగుణ శరీరంబు లెత్తి విజ్ఞాన తారతమ్యంబుల నొందుఁ; దత్ప్రకారం బాకర్ణింపుము.

సీ. ఉండు నప్రాణులం దొక్కించుక శక్తి;
స్థావరశ్రేణిఁ దజ్జాతికంటె;
నెక్కు రోఁకటిబండ జెట్టె మస్టింపె ము
న్నగు సరీసృపములం దంతకంటె;
ఖగములయం దంతకంటె మృగావలి
యందు నూహింపంగ నంతకంటె;
దంతి గోముఖ పశుతతి నంతకంటె, మ
ర్త్యపంచకములయం దంతకంటె,

తే. యక్ష గంధర్వ నాగాళి నంతకంటె,
నంతకంటె నిలింపులం, దంతకంటె
హరిహయునియందు, దక్షునం దంతకంటె,
నాద్యుఁడౌ హిరణ్యగర్భునం దంతకంటె. ౮౦

ఆ. ఇట్టిరూపకోటు లెల్ల నవ్విష్ణుని
తనుచయంబు సుమ్ము ధరణినాథ,
యతఁ డచింత్యశక్తి నఖిలభూతముల నా
కసమువోలె నిండి యొసఁగుఁ గాన. ౮౧

సీ. ము న్నెన్నిన పరాఖ్యశక్తి ద్వితీయమై
విష్ణుసంజ్ఞునకు సర్క్షితలేశ
యోగిహృద్ధ్యేయమై యొప్పు నమూర్త రూ
పం బొందు; నత్సంజ్ఞఁ బ్రాజ్ఞకోటి

దాని వచించు; నేత్రద్రూపమె సమస్త
శక్తుల కెల్ల నాశ్రయతఁ బొంది,
ప్రాగుక్త విశ్వరూపవిలక్షణతఁ గాంచి;
కల్యాణగుణ భూతి గరిమఁ దనరి,

తే. యతిమహత్త్వంబుచే వెల్గు; నద్ధిశక్తి
నలరు బ్రహ్మంబు దేవతిర్యఙ్మనుష్య
నామచేష్టావ దవతరణముల నాత్మ
లీల జగదుపకృతికిఁ గల్పించుచుండు. ౮౨

ఆ. కర్మభుక్తికొఱకుఁ గా దిట్టి తల్లీల;
యతఁడు సకలజాతులందుఁ బుట్టుఁ;
బుట్టినట్టి యతని భూరిచేష్టితము ల
వ్యాహతములు రావణాదివలన. ౮౩

వ. అట్టి పరమేశ్వరునకు బద్ధముక్తాది రూపంబు లనేకంబులు గలిగిన ముముక్షునకు జ్ఞానసిద్ధికిఁ బరమవ్యూహ విభవాది రూపంబులే చింతనీయంబులు; ప్రజ్వలిత శిఖుండగు పవనసఖుండు నీరస నికుంజంబు నెట్లు దహించు నట్లు చిత్తస్థుం డగు నవ్విష్ణుండు యోగిజనంబుల సకల కిల్బిషంబులు నిర్దహించుఁ గావున సకల శక్త్యాశ్రయుం డైన యప్పరమాత్మునియందుఁ జిత్తంబు నిల్పుట విశుద్ధయగు ధారణ యనంబడు: సర్వసంగంబునఁ జలాత్మకం బగు చిత్తంబు నకుఁ ద్రిభావభావనాతీతుం డగు నద్దేవుండు శుభాశ్రయుండై ముక్తికరండగు; నేతద్వ్యతిరిక్తులగు బ్రహ్మాదిదేవతలు కర్మయోనులగుట నశుద్ధులు గావునఁ జిత్తంబున కవలంబనీయులుగారు; మఱి నిరవలంబధ్యానంబు పొందువడదు గావున, ధారణాధ్యాన విషయంబై శుద్ధంబగు స్థూలరూపాంతరం బయ్యనంతునకుం గలదు, దాని సవిస్తరంబుగాఁ జెప్పెద నాకర్ణింపుము. ౮౪

సీ. శరదిందు చకచకస్మయజిత్ప్రసన్నాస్యు,
దొడ్డకెందమ్మి కన్దోయివాని,
నతిక్రమ గల్లభాగాభోగ ఫాలాఢ్యు,
మకరాంక రత్నకర్ణికలవానిఁ

గాంబవోద్యచ్ఛ్రీవిడంబి వృత్త శిరోధి,
    సిరి పొల్చుమచ్చ పేరురమువాని,
నతనాభియుత వళిత్రితయ శాతోదరు,
    జానులంబి చతుర్భుజములవానిఁ,
తే. గరివరకరోరు, రుచిరజంఘామనోజ్ఞు,
    సమతఁబొందిన పదపల్లవములవాని,
హైమవసనుఁ, గిరీటహారాంగదాది
    కలితు, శంఖరథాంగాద్యలరువాని. ౮౫

సీ. శ్రీవిష్ణు నీగతిఁ జింతింప వలయుఁ ద
    న్మయుఁ డయి యోగి క్రమంబుతోడ;
నొక్కయంగమె మున్న చిక్క లోభావించి,
    యది దృఢంబగుటయు నవలియంగ
కము మఱి చింతింపఁ గాఁదగుఁ; నట్టి య
    ధ్యానంబువలన నయ్యవయవి మఱి
నడచిన నున్న మానక యెద్దియేనియుఁ
    జేయుచున్నను మదిఁ బాయఁడేని.
తే. యతనిసామ్యంబు గని ముక్తుఁ డగు; నురాది
    భేదనంజనకాజ్ఞాన మేదఁ బిదప
నలము కల్యాణగుణముల హరికిఁ దనకుఁ
    లేని భేద మెవ్వాఁడు కల్పింపఁగలఁడు? ౮౬

క. నరవర. యిటు బంధచ్యుతి
కరమగు నంగాష్టకాఖ్య ఘనయోగము వి
స్తరముగఁ జెప్పితి, నింకఁ
గరణీయం బెద్ది నాకుఁ గల్పింపు' మనన్. ౮౭

తే. 'నృప, కృతార్థుండ నైతి; నా కింతకంటె
వర్ధనీయంబు మఱి యెద్ది?' యనుచు నతని
కర్చఁ గావించి వల దన్న నతఁ డొసంగు
తనదు తొంటిరాజ్యంబునఁ దనయు నిలిపి. ౮౮

వ. పురోహిత ప్రధానుల నప్రాప్తయౌవనుం డగు నతని వినీతుంగా మెలపి కొం డని నియోగించి; వారల దానసమ్మానాదులం బ్రోవు మని కుమారు నకు నప్పగించి; గోవింద చరణారవింద విన్యస్తమానసుండై ఖాండిక్యుం డుభయ కర్మంబు లుడిపి; యవ్వనంబ తపోవనంబుగాఁ గొంతకాలంబు కేశిధ్వజోపదిష్ట భక్తియోగానుసంధానంబున మధుమథన సాధర్మ్యంబు నొందెఁ. కేశిధ్వజుండును దత్పుత్త్రునిం దత్ప్రధానునిం దదీయ రాజ్యపరిపాలన కనిచి, మగిడి మిథిలాపురంబు ప్రవేశించి, యోగాశ్రయుండై భోగంబులం బుణ్యం బులు, తదితరంబులు దురితంబులు, ప్రక్షీణంబులుగా క్షోణీతలం బేలుచుండెం; గావున ముముక్షున కుపాశ్రయణీయుం డధోక్షజుండు; పాండ్యక్షితీశా, నీ వతని భజియింపు, మిదియె భక్తియోగంబు. దీనియందు నొక్క కొఱంతగల దంతరాయంబు నొందినఁ బునర్భవంబుఁ బొందించి మఱి ముక్తిఁ జేర్చు. నట్లగుట నింతకంటె సులభోపాయం బాయోధనంబున నయ్యధోక్షజుండు గాండీవి కుపదేశించిన శరణాగతధర్మంబు నిరపాయధర్మం." బని పరిణతాంతః కరణుం డగు నతనికి మూలమంత్ర పూర్వకంబుగా ద్వయము ప్రసాదించి భాగవత ప్రధానుం గావించిన. ౮౯

మ. వకుళాలంకృతయోగిహృన్నిలయ, భాస్వత్పాండుభాస్వన్మయూం
ఖక, నాభీజలజాతనూత విధి సంప్రాప్తస్మరారిష్ట, ము
ష్టికరోరార్పణ కర్కటీఫలిత కేశి క్రూర రక్షోంగకా,
కృకవాకుధ్వజ దీర్ఘికాప్లవ తప క్రీడోత్సవాత్యుత్సుకా. ౯౦

క. ఊరీకృతపాండవరథ
సారథ్య, సయూథ్యగోపశాబకసహ కే
లీరత, భక్తప్రహ్లా
దారచితస్తోత్రపులకితాంచితగాత్రా. ౯౧

స్రగ్విణి. ఆస్థితాహీంద్ర శయ్యా, దవీయ స్తర
ప్రస్థితాంఘ్రీ, శ్రిత వ్రాత చేతోముదా,
కస్థలప్రస్ఫురత్కాళియ క్ష్వేళ మూ
ర్ధస్థలీ నృత్త మత్తల్లి హల్లీసకా. ౯౨

మ. ఇది పాత్రప్రహరేశ్వరప్రభృతి బంహిష్ఠోత్కలానీక గు
ప్తదివిస్ఫుటయంత్రకొండవలి హృద్వాహాని కృద్రాజ దీ
వ్యదుదారోద్యమకృష్ణరాయనృప సంజ్ఞాస్మత్కృతాముక్తమా
ల్యద నాశ్వాసము హృద్యపద్యము తృతీయంబై మహిం బొల్పగున్. ౯౩

తృతీయాశ్వాసము సమాప్తము

—:౦:—

శ్రీరస్తు

# ఆముక్తమాల్యద

## చతుర్థాశ్వాసము.

శ్రీమందిరభుజమధ్యమ,
గోమండలకర్షి వేణుగుంభన, దృప్య
ద్భామాహృతసురజనయి
శ్రీమణితాటంక, వృషగిరిస్థ, ఖగాంకా. ౧

వ. అవధరింపు మాసమయంబున. ౨

## విష్ణుచిత్తుని విజయము

మ. బలిమిం ద్రెంపఁగఁ బోలెఁ బాయవడుచుం బర్యాయభంగంబుగాఁ
గలనూ ల్లెల్లను నంటు మోవఁ దెగి రాఁగా, గొంత సేపుండి, తాఁ
బెలుచ న్గంటు వుటుక్కునందునిపి వే పృథ్విం బడె న్జాలె, మి
న్నుల మ్రోసె న్సురదుందుభు, ల్గురిసెఁ బె న్పూసనై విరు లొప్పరునన్. ౩

శా. ఆవేళ న్నృతి పారితోషికము లీ నందంద పంపన్, భ్రమ
త్సేవిభ్రాతముచే ద్రుతస్ఖలిత యై దివ్యన్మణిస్వర్ణభూ
షావానశ్ఛట జానుదఘ్ని యగుచు న్సంసచ్చతుశ్శాలికా
రై వేశ్మాంతరపద్ధతి న్నెరసె గోత్రాచిత్రమాల్యం బనన్. ౪

ఆ. వేదవేద్య మైన విష్ణుతత్త్వంబిట్లు
వాది గెలిచి, తెలిపి, వసుమతీశు
భక్తి నోలలార్చి, భగవత్ప్రపన్నుఁగాఁ
జేసి, లోకహితము సేయుటయును. ౫

శా. అద్ధా వా గ్విబుధం, బహోవచన కవ్యాహార, మాహావచ
స్సిద్ధం, బాః కృతతాం గతఃంకలి ర్గితి శ్రీసూక్తివిద్యాధరం.

బిద్ధౌద్ధత్య మగా ల్లయం హి కుధియా మిత్యున్నద త్కిన్నరం,
బద్ధిరాగ్రణి గెల్పుటుత్సవమునం దయ్యె న్నభం బంతయున్. ౬

సీ. సెలవులు నాకుచు వెలియకంగులు సూడ
కరిగి పాదూవాహల నరయువారు;
తమ్ముమోల నుండునందలముఁ గానక దాఁటి
పేరెలుం గిడి బెత్తఁ జీరువారు;
నగరు వెల్వడుదాకఁ దెగి పోయి మఱి నిల్చి
తోడివిద్వాంసులఁ గూడువారు;
నెదురైన తమవాని గృహకృత్య మడిగి వాఁ
డనునవి తప్ప నూఁకొనెడివారు;

తే. 'వాద మేమాయె?' నన్న, 'భూవరునిపక్ష
పాత మాదాసరికిఁ గల్గి బ్రతికె,' ననెడు
వారు; 'నౌ లెం, డిటు విమర్శ దూరమైన
వాకిట వసించు నెవ్వఁ?' డన్వారు నగుచు. ౭

తే. కలిసి యొకకొంత సేపు శృంగాటకమున
నగరిదెసఁ జూచుచును మంతనంబులాడి,
చనిరి విద్వాంసు లిండ్లఁ, క[illegible]నవిభుండు
రూఢి కతని మహాగజారూఢుఁ జేసి. ౮

మ. 'పురి యేఁగించి తదీయ మైననగరంబుం జేర్పుఁ' డంచు న్నృపుల్
దొరలన్ రాజకుమారులన్ బనుపఁగాఁ, దూర్యస్వనంబు ల్నిరం
తరవందిస్తుతులుం గజేంద్రహయఘంటా వారకాంతాంఘ్రినూ
పురము ల్మ్రోయఁగఁ, గొల్చి వా రిరుగడం బో మార్గమధ్యంబునన్. ౯

## విష్ణుచిత్తునకు భగవంతుడు సాక్షాత్కరించుట

ఉ. ఇంగిలికంబునం దడిపి యెత్తు కసీనపు రెంటెమో యన
న్నింగి గరుత్పతంపరలనిగ్గుల లేఁదొగ రెక్కెఁ; నంత నీ
చెం గలశాబ్ధిమీఁగడల జిడ్డెగిఁగించెడు కమ్మగాడ్పు: నిం
డెం గడు మ్రోఁత: పెన్నిదురవడిం గని; రాఖగరాజు మూఁపునన్. ౧౦

సీ. చివురుఁబోట్లపుదోయి జెంచవున్న లనఁ దార్క్ష్య
హస్తోదరములఁ దివ్యాంఘ్రు లమర,
నునుఁ గప్పుమేనఁ దోఁచిన తదూర్ధ్వచ్ఛాయ
లీనఁ దాల్చు పసిండిచేల మెఱయ,
ప్రాలిక యోగివర్గము నిర్మలాంతఃక
రణములువోలె హారములు దనర,
సిరికిఁ బుట్టింటినెచ్చెలు లొంట మనవికి
డాసె మకరకుండలము లమర,

తే. శ్రిత సిత చ్ఛద వాత్యాభిహత పరాగ
వలయమండిత కల్పశాఖలొ యనంగ
శంఖచక్రాంచితోరుహస్తములు దనర,
దోఁచెఁ గమలేక్షణుండు చతుర్భుజుండు. ౧౧

క. ఎప్పుడు హరి గని రమరులు
ముప్పదియును మూఁడుకోట్లు మునిఁ గనుఁగొనునా
రప్పుడు తత్కరములతో
విప్పిన గొడుగులును మింట వేగమ మొగిడెఁ. ౧౨

తే. సమ్మద దిదృక్షు ఖస్థ రక్షః పిశాచ
పుంజ మహిభు క్ప్రత త్రిప్రభంజనములు
సోఁక వెఱఁ బాఱెఁ కళ్యాన శూర్పవాత
ఘట్టనలఁ బాఱు పెనుఁబొల్లకట్టు వోలె. ౧౩

క. నీరంధ్రకుసుమధారా
సారచర చ్చంచరీక సంకుల కల ఝం
కారానుకారి సంస్తవ
కారి మునిస్తోమ సామగానం బెసఁగెన్. ౧౪

తే. అట్లు ప్రత్యక్ష మైనపద్మాక్షు నంత
రిక్షమునఁ గాంచి, ముని ప్రమోదాశ్రుజలము
నిగుడఁ బులకించి, కరటిఘంటికలె తాళ
ములుగ నిట్లని యమ్మహాత్ముని నుతించె. ౧౫

## విష్ణుచిత్తుఁడు శ్రీమహావిష్ణువును స్తుతించుట

కవిరాజ విరాజితము

జయ జయ దానవదారణకారణ శార్ఙ్గరథాంగగదాసిధరా,
జయ జయ చంద్రదినేంద్రశతాయుత సాంద్రశరీరమహఃప్రసరా,
జయ జయ తామరసోదరసోదర చారుపదోజ్ఝితగాంగఝరా,
జయ జయ కేశవ కేశి నిషూదన శౌరి శరజ్జలజాక్ష హరీ. ౧౬

## మత్స్యావతారము

మ. దళజద్వేషి సుదారవారిచరమూర్తిం జించి చాతుర్య మొ
ప్ప వడిం జౌకపుఁదెల్లఁ గౌఁచుగమి దంభం బొంద మైఁ దాల్చి, వే
దవిశుద్ధాక్షర పంక్తిఁ గ్రమ్మఱఁగ వేఖం జేర్చెదో నాఁగఁ, ద
ద్భువనం బబ్ధిసితాంబుబిందు లలమం బ్రోద్యద్రుచి న్దాఁటవే. ౧౭

చ. ఎలమి యుగాంతవారి కెమ్మరెక్కలతతిన్ వడిఁ దాఁకుగహ్వరం
బులఁ జనునీటివెల్లి బడిఁ బోవు నపక్ష నగోరువాశ్చరం
బులు దనుఁ దాఁక, దద్గతత మ్రోయు నజాండము దైత్యు వేదపం
క్తులు గొని కూల్చునట్టి జయదుందుభిఁ జేసితి కా యుగాంతకా. ౧౮

చ. మిగు గర్వము దిమింగిలత మెయ్మ్రొయిఁ బెంచిన నీదు వాతఁ గు
ప్పతపలలాశియైన చిఱుఁజేఁపది ద్రెళ్ళుట నీవు మ్రింగుటే?
శ్రుతు లపహారుపు ల్మ్రుగుడుఁ జొచ్చుతఱి న్భవదేహ నైధనై
షిత జవశక్తి నీడ్చికొని తెచ్చుటకాక తదల్పతాల్పతన్? ౧౯

## కూర్మమూర్తి

మ. జలపూరప్లవమానమృణ్మయమహీసంరక్షకై గార యీ
బలె ముక్తామణిశుక్తిశంఖనికురంబం బెల్లఁ జూర్ణంబుగా
బలభిద్వజ్రసదృఙ్నిజోపరిపరిభ్రామ్యన్మహామందరా
చలసంఘృష్టిఘరట్టమైన కమఠస్వామి న్నినుం గొల్చెదన్. ౨౦

## వరాహమూర్తి

చ. ఒకమఱి బుడ్డగింప విలయోదకము ల్పయి కుబ్బి, చిప్ప వ్ర
చ్చుకొని, మహాబ్జపీఠిఁ జన, సూకరత న్మ్రొయి వెంచి, వెండి క్రిం

దికిఁ గయిౘ్రాలు తత్సలిలనిర్మలధార నదఃపరస్ఫుర
త్ప్రకృతికి నీ యజాండమునె బంగరు ముంగఱఁగా నొనర్పవే ?. ౨౦

## నృసింహమూర్తి

మ. అసురేంద్రాశయకంపకాభ్ఛరుచిరవ్యాప్తస్వకచ్ఛాయఁ గాం
చి సముద్యత్ప్రతిసింహమత్సరమిళచ్ఛేదద్దదుద్ధామదీ
ర్ఘ సటాఝూటముఁ బెల్లగించు గతి నాంత్రశ్రేణిఁ గిన్కన్ వెరం
జు నితక్రూర భవన్నఖావళులు ప్రోచు న్మర్త్యపంచాననా. ౨౧

ఉ. మునుము న్దెల్పును, దూఱమూఱ మఱి కెంపు, న్వెండియుం దూఱఁ గం
దనగాయం గలనల్పుఁ, డోఁవ నఖకోణశ్రేణిచే విక్రమం
బున వాఁడు గతఁ గొన్నయట్టి విపసమ్మూర్తిత్రయీతేజముం
గొను లీల స్వీకరింపవే యసురవక్షోభిత్తి విద్యాహరీ ? ౨౨

## వామనమూర్తి

మ. బలివైతేయ భయాంధకారభరిత బ్రహ్మాండగేహంబులో
వలఁ బై మండెడితత్ప్రతాపమయదీపజ్వాల డింద, న్గడుం
దలమై మింటికి గ్రక్కున న్నెగయు నుద్యత్తన్మహాచ్ఛాయ నాఁ
గల నీలాంగము శింశుమార మొరయంగాఁ బెంపవే వామనా ?

## పరశురామావతారము

మ. శమిత క్షత్త్రకళత్రనేత్రజలవర్షావేశ నీకీర్తిహం
సము క్రౌంచన్ఫుటితావకాంబకసుషిం జొంగంగ వీక్షించి, వ
ర్షము తా సంచలు నంద నేఁడుఁ జప నిచ్చ న్నాటి తచ్చేష్టి వా
యమిఁ; దిర్యక్కతి దా గతాపగతికం బొఁగా సురారీ హరీ. ౨౪

## శ్రీరామావతారము

మ. పవిధారాపతనంబుఁ గై కొనని యప్పౌలస్త్యుమై సప్తధా
తువులం దూఱు పరిశ్రమంబునకు నుద్యోగించె నా; సప్త సా
లవిభేదం బొనదించి నీల్వక సలీలన్ జన్న యుష్మన్మరు
జ్జవనాస్త్రం బొసఁగు న్నిరుల్ రఘుకులస్వామీ రమావల్లభా. ౨౫

సీ. స్యందనస్థితబిడౌజఃక్షత్త్రజాత్యక
 జ్ఞంఝామరుద్ఘరజ్ఝాత్కృతములు,
క్రవ్యాశిరాడ్గాత్రకనదసృగ్గాహన
 స్ఫుటశల్యహవ్యభుక్ఫూత్కృతములు,
యోధవర్మితహృత్పుటోత్క్రాంతనిజపాత
 సాలాశ్మకృతముహుస్థాత్కృతములు.
పతితోగ్రరక్షఃకబంధభారభ్రశార్తి
 భుగ్నభోగఫణీంద్రఘూత్కృతములు,
తే. క్రాంతరథ్యనిరంతరచ్ఛాయదములు,
 దివ్యతావకకార్ముకోత్సేరితములు,
కలుషము లడంచుఁగాత లంకాపుతాంగ
 జాంబరచలత్కలంబకదంబకములు. ౨౭

బలరామావతారము

చ. 'క్షితి హలకృష్టిఁ బుట్టి యశఁగెఁ క్షితియందునె సీత' యంచుఁ ద
త్ప్రతి విరహార్తిఁబాండిమముఁ దాలిచి రామశరీరమెత్తి; యా
క్షితిఖననక్రియ న్మగుడఁ జెందఁగఁ గాక, కళిందజాతటిఁ
క్షితి దున నేటికి న్హలమ చేఁగొని నీ కవశాత్మత న్హలీ;

కృష్ణావతారము

ఉ. ఆయతయుష్మదాకృతి కరాగ్రనగాంచలవాంత వారిధా
రాయుతచంద్రకాంతఫలకావళిబింబిత యై చెలంగ, నా
రాయణమూర్తిమత్కవచరత్నముచేఁ బరిరక్షఁ గాంచె నా
నోయదువీర, వృష్టిఁ బసి నూఱుశఁ బ్రోవవె సప్తరాత్రముల్. ౨౮

బౌద్ధావతారము

మ. తరుణత్వత్సుతబాణపంచకమునర్థిఁ దైత్యాబలాశ్రేణి త
ద్వరసందోహము యుష్మదాత్మకజరద్బాణం బొకంట న్జెడన్,
ద్వరఁ గావించితి వేటికో? యహహా, బుద్ధం బయ్యె నీభావ, మ
త్తరుణీశీలతనుత్ర మేరికి నసాధ్యం బౌటఁ గా కేశవా! ౩౦

## కల్క్యవతారము

శా. ఘోరాపార మహాఘపంచకముఁ బుత్రుల్ సేయఁగా నేర్చు నా
ధారాపంచకధామసం జెలఁగు గంధర్వంబుఁ ద్రొక్కించు బ
ల్బీరంపుస్నైఖరౌతుఁ గికటశరాశీవారవాణీభవ
ద్ఘోరుద్యాగ్రింతకృపాణికాద్వితయవిద్యుద్గ్రంథి నిన్ గొల్చెదన్. ౩౧

చ. అని వినుతింపఁగా హరి సుధాశనపద్ధతిఁ జూచి 'పాండ్యుఁ డి
ట్పనధన మిమ్మునీశ్వరుఁ డశేషము భాగవతాస్మదీయగే
హనివహసాత్కరించి, యకటా! కడు రిక్తత నొందు; నేతఁడీ
యసలయ మవ్వరి స్మణిమయంబును సార్థముఁ జేయు' నావుడున్. ౩౨

తే. విశ్వకర్మయు నట్ల కావించె; నంత
నంబుజాక్షుఁడు నమ్ముని నాదరించి,
యీక్షణాగోచరుం డయ్యె; ఋషియు నేఁగి
పౌరులు భజింపఁగా నె పుత్తూరి కరిగె. ౩౩

## విష్ణుచిత్తుని స్వపురప్రవేశము

క. స్థానికులు దన్మణి దివ్య
జ్ఞానందితు లగుచుఁ బురము గై సేసి. ప్రజ
తోనడువ నాగవాసము
తో నెదురుగ నేఁగి; రంత తూర్యము లులియన్. ౩౪

వ. ఇ ట్లెదుర్కొని పట్టవస్త్ర భగవత్ప్రసాదతీర్థంబు లుపాయనంబులుగాఁ ప్రణామంబు లాచరించి లేచి, ప్రాంజలులై, ధర్మపరికర్మ వర్మితం బగు బ్రహ్మరథంబున నబ్భాగవతవతంసంబు నునుచుకొని పోవుసమయంబునఁ, ఖర స్ఫురనమేతంబు లగు పౌరజానపదజనంబులు గలసి మెలసి నడచునెడఁ: మృదంగం బుపాంగం బావజంబు డండె తాళం బురుమ కిన్నెర సన్నగాళె వీణె ముఖవీణె వాసెగ్గోలు డోలు మౌరి భేరి గౌరు గుమ్మెట తమ్మెటంబు డుక్క డక్కి చక్కి చుయ్యంకి లోనగు నసంఖ్యాతవాదిత్రత్రితయవరం పరలు మొరయ; నెడనెడఁ బహుతుకటు మలఁపుగొనఁ బట్టణాగతగజ ఘట్టఘోట్టణఘోటక ఘంటాకదంబఘుర్ఘుర ఘోషంబుల కనుప్రాసనంబులై, విలాసినీ మంజు మంజీరంబు లెలుఁగియ్య నల్లనల్లనం బాఁగితఁటిఁ; గెలంకులఁ

గవనితకుథాకర్బురంబు లగు కరటికరేణుకంధరంబుల గనకాంకుశంబులు కేలం బూని సేవించి పోవు సామంతభూకాంతకుమారభట్టారకులం బిట్టు గాంచి, యొండొరుం గడవ సంభ్రమించుచు, మ్రొక్కనిక్క చేయెత్తి యుత్తిలి నేత్రంబు లుత్తానతరళతారకంబులుగా మగిడి మగిడి పొగడుచుం బోవుతఱి; దద్రాజకదంబకం బచ్చోటిపడంతుకలకుం దమకుం బురికిం జనుదెంచునప్పు డెల్ల నెదకాం ద్రగాట మేలమాడంబోలు నాప్రోలిమేళంపుం గళావతుల వైచునవంబునం గ్రామగ్రామగ్రామణులు లొసంగు నారంగ మాతులుంగ జంబీర కుంద కందుకాదులం బూర్వానుభుక్త లగునక్తంకరముఖుల వైవ: ధళధళ త్తరళతాటంకంబును నంకురితవిస్మయంబునుగా, నాతన్ముఖప్రేంఖోళితస్మిత సాకూతవిభ్రమాకేకరాపాంగ విలోకనంబును నాచలితధమ్మిల్లంబునుంగా, మొగంబులు తివిచికొని సమ్మర్దంబునం జనుమార్దంగికుల మూంపుల మఱుంగులం డాంగి, యన్నాగవాసంబులు నాగరకవిలోకనంబునం జెలరేంగి, మొగంబులు ఓగించికొని, వేదు రెత్తినగతి నరిదియెత్తం బ్రతిపదంబును మర్దల ముఖాపమర్దనకుం గ్రుంగుటయు, బయటం బడి చేయునది లేక యాకటకు మగిడి తుఱుము దిద్దుచుం దద్వారణాభినయపత్సరాగినకరాబ్జలై సుడివడునెడం బొడము కర్ణనుమాపతంసక పో ఖురళీకించిచ్చలనోపలక్ష్య వైలక్ష్యహాస కుందంబులు సాంద్రతరచంద్రికాకందంబులం దీటుకొలుపం: జాటూక్తివాచాజ లగుజరఠవనితలు తమకు మ్రెక్కం దారు మ్రొక్క కొక్కించుక యోర మోమిడి, వారియిరుపక్కియల నొదిగి తొంటియట్టుం దలంచి తలవాంచిన, వంచనం గటాక్షించి యెక్కనక్కెంబునకుం దమచేత మ్రొక్కించుకొనువెక్క నక్కడం బితమితేదు లేమి సామాన్యమానవులం గైకొనక. సుమాళంబు వేద్యంబుగా విద్యావయోవృద్ధుల రగమీరు మ్రొక్కంగా దారు మ్రొక్కమి యెట్లు మ్రొక్కింపుం దనుటయు; గ్రక్కునం బొడము మొలకనగవుల మోముం దమ్ములకు వే ఱొక్కవింత తెలివి యెక్క, మ్రొక్క కక్కడం గెడంగూడి నడచు తోడిచేడియల కద్దొరలకుం దమకుం దగ్గయుం బొందు గల దను పెద్ద తికం బెఱుకపఱుపం గెమ్మోవులు మలంచి తోలోన నొయ్యనొయ్యన నుచుక్కవ నక్కిలెతింగి దక్కె సొమ్మని తమ్ము నమ్ముదుసళ్లు ముందటికిం నూకి 'యక్కక్క, మ్రొక్కవే మనపాలివేలు' పని బుజ్జగించియు బొమలుగొని జంకించియు నెట్టకేలకు నొడంబఱిచినం; ద్రపాతరళనయనలై విరళవిరళాంగు

కాంజలీ బంధంబుగా మ్రొక్కి, కక్కసెన నట్టి మ్రొక్కంగ, హెచ్చి, యచ్చ
య్యాట మేడపడకయుండఁగాఁ జిగురుగండెలవోలె నల్లకొని గొల్లన నగు
నల్లోలాంగనలఁ గల్లకోపంబునఁ గొట్టి కసరుఁజూపు నా రాజసంఘంబుమీఁద
నిగుడ, మగండ మఱుపడు. కొమిరెహరిణలోచనల చలితకంకణసంకులక్రేంకా
రంబు లాలనామోద మేదురాళిఝంకారంబుల బింకంబు లడంప; జెవులనంకులు
లోవంక భుజంబులు కొంకిసిగలు గావిదువ్వటులు నొప్ప. నిమ్ము దెప్పరంబై
మువ్వన నప్పురంబుఁ జేరి, రసికజనబాంధవంబున బంధువియోగంబుమఱచి.
గంథకలహాకుసుమగ్రగ్రథనాదుబనాంధ్యంబు లే కలుగు నంధ్రదేశీయ లగు
గంథకారులు పాటిపాటి పద్యంపుమ్రొక్కలతో వెఱ్ఱివెఱ్ఱి కైవారంబులు
గౌరితత్తడులపై వచ్చు రాచవారిపై నాఁడువారిపై నాటువారిపైఁ జల్లఁగాఁ
జల్లఁ,బెల్లెగని స్పష్టియెల్లను ముష్టీకరించుచు.నస్పష్టభేదయగువరిమళసమష్టిం
బెట్టు విష్ణాతకంబు నబోమంతలికం జండాకకంబై చంపకోరకకిరణంబుల మాటు
పఱుపఁ, బన్నీరు నించిన తన్నీరుతిత్తులొత్త; వియత్తలంబునం బాటి కై
వ్రాలు ధావల వాహ్యంబులు దడిసిన విద్యోపజీవులు పుష్కరంబులుగ్రాఁప
నగ్గిరోయుచుండ: నమ్మొత్త మత్తతీ స్నృత్తంబుఁ జూవ నిలిచి మెత్తమెత్తన
నకచుచుండు మిండతంతంబులుం దారు నప్పిండు పుండరికాస్య లవకాశంబు
గాంచి క్రాళకుసుమప్రవతిఫలనపాండురంబులై పద్యాతి హృద్యపార్శ్వ ద్వయో
ద్యాన పాదపంబులకుంబాఱు చెంగలువకాలువలకుం డిగ్గి కానరీదధిమండ.
మానరంబులుగాఁ బిసికి యాఱంబెట్టిన నారంగశృంగబేరభంగంబులతోఁ
గట్టిన కలమాన్నంపుఁజలిది పొకపొత్తులం గుడువఁ గూర్చుండ వీక్షించి;
కుక్షింభరిత్వంబున క్షుత్క్షాములై తిరిగితిరిగి వేసరి యోసరిలిన దాసరిగుంపు వారి
పాల గోపాలభిక్ష భిక్షించి భక్షింపఁ దీరక్షోణుల నిలిపినతోరంపు దివెదారికోలల
రంధ్రగోళంబుల నుత్కీలంబులై మండు ధగధగని జగజ్జ్యోతిదీపజాలంబుల
మధ్య ధూపకుండికాంగారంబుల పీతాఱఁ గ్రాఁచి, నాదుఁ బరికింప వాయించు
ధిమిధిమిధ్వానంబులకుం బెదరి యీవలియుపవనశుకంబు లావలికావలి యుపవన
శుకంబు లీవలికి దట్టంబుగాఁ గట్టనితోరణంబులై పఱవఁ, దలలు పిసరుటయు
నోరు దెఱచుటయుఁ గేలు సఱచుటయుఁ దక్క మిక్కుటం బగు నక్కోలా
హలంబున నేపాటియుం బాట వినరాక మూకగట్టిన భాగవతజాతంబు లేతేర;
నూరూరినంతనంతకుం దిక్కుగఁ బెద్ద లింటింటనంతరించిన విలుకువాటుగోడ

గల జాపడంబులకుం బుట్టి కల్గట్టి పిడవ నెత్తంబున మెత్తని గఱిక మేసి పోసరించి మాపుమాపున మేపుసజ్జకవణంపు మేపునం బిడుక గొఱవంబు తోమ కంబునం బుటఫుటనై క్షత్రియకంబడి ప్రాకం గనియైన సీతం గనియైనం బెదరు కొదమ తట్టువగంపు కాలికొలందికి ప్రేలు లాలుకుంచెలు గీలించినగవ్వదండల గండల నలంకరించి, మోలుగ మడ్డిం దోంచి మూర కొక్కొండును జేనకొక్కొండు నుగాం గట్టినడొల్లు టుల్లారు లుల్లసిల్లం బల్లించిన పల్లంబులపైం జిల్లులెల్లం బును వాసనకొడువులం బూసినమఱుంగుం జంద్రికచేలలె రవణంబులుగా నెదురుగా వేడుకం జూడవచ్చిన యప్పీటి మేటిసాలె యగసాలె పటుసాలె వానెవె జాతి సాంతు లేతులకొమరులు తుములమై వచ్చు తుచ్ఛమూసామజం బులం జూచి యేచినవెఱం దమయొక్కరింత లెక్కకొని వాగె లిరుగేలం గుదియం బట్టిన నిలువ కయ్యుత్సవం బీక్షింపవచ్చిన ప్రజలం ద్రొక్కుచుం బోవం; దన్మత్త్యవృద్ధవధ్వాతురాదులు దిట్ట నిట్టట్టనలేక ప్రాణంబులు పిడి కిటం బట్టుకొని పోవుచు. నవీనసవిధకేదారంబులం ద్రెళ్ళి చట్టలు ధిగంబడి వెడలలేకుండం దారు దిగ నిమ్ము లేక పిమ్మటం గొని నలుదెసలం జూడం, జూచి కేలు నలిచి కోహో యని గేలిసేయు గణికాకదంబంబుల చప్పటుల నిబిడ నిష్కుటవిటపిఘూటంబులం బ్రతిశబ్దంబులు పుట్టింప; లిట్టనూనవిభవంబు దిగు రొత్త నత్తిరుపతి సొచ్చి యచ్చక్రధరునగరిమోనల నిలుచుటయు, నవ్విష్ణు చిత్తుండు దద్రథావతరణంబు చేసి, ధరణీధవస్థానికసమూహంబు వెంటరా నవ్వైకుంఠు సేవించి, తత్ప్రసాదలబ్ధం బగు పదివట్టంబున నలంకృతుం డై, నానాలంకారసహితంబును రత్నకాంచనమయంబులు నగు నాత్మీయభవనంబుం గాంచి విస్మితుండై పుండరీకాక్షమహిమాభిలబ్ధవైభవంబుగాం దెలిసి తత్రత్య ధాత్రీకళత్రవర్గంబుల నరిపి ప్రవేశించి, తొంటికంటె శతగుణంబుగా భాగవత పూజాప్రవణుండై యుండె నంత. ౩౧

మ. ఉలుపా ల్పట్టినయిండ్ల మజ్జన నృపాహ్వోదారభుక్తిక్రియో
జ్జ్వలులై, రే హరికొల్వునన్ వివిధలాస్యస్పర్ధి సుభ్రూభ్రుకుం
సులవాదు ల్పరిదేర్చి పుచ్చి, మణివాసోభూషణగ్రామమున్
జలజాతాక్షునకున్ సమర్పణము నిష్ఠం జేసి, యవ్వైష్ణవున్. ౩౨

తే. ప్రభువు లరిగిరి క్రమ్మఱం బాండ్యనగరి,
కమ్మునియు నట్లు వైష్ణవాభ్యర్చనంబుం

దన చిరంతన తులసికాదామకరణ
దాస్యమును జేసికొనుచుఁ దత్పరత నుండె. ౩౭

వ. ఒక్కనాడు మధ్యాహ్నసమయ మాలికా సమారోపణానంతరంబున మంది రంబునకుఁ బోవునతనిఁ బ్రసాదమందస్మిత సుందరవదనుం డగుకటాక్షంబున వీక్షించి పక్షిపుంగవకేతనుండు పుండరీకనికేతన కిట్లనియె. ౩౮

## యామునాచార్య చరిత్రము

తే. 'యామునాచార్యుఁ డొక్కఁడు నీమహాత్ముఁ
డొక్కఁడును గాదె దర్శనం బుద్ధరించి
రస్మదీయకృపాతిశయమున,' ననిన
నింధిరాదేవి తన భర్త కట్టు లనియె. ౩౯

క. 'ఇతనికథ యెఱిఁగినదె కా,
యతఁడేమి యొనర్చె?' ననిన నబ్జాక్షుం డా
శతపత్త్రనిలయ కిట్లను,
'నభవ. కలం డొకఁడు మత్పదాశ్రితుఁ డాదిన్. ౪౦

ఆ. అతఁడు చెలుతనాఁడె యాచార్యకులమున
వేదశాస్త్రముఖ్యవిద్య లభ్య
సించు చుండ. నపుడు చెలువ. యిప్పటి పాండ్య
నృపతి పూర్వవంశ్యుఁడే యొకండు. ౪౧

తే. వెఱ్ఱిశైవంబు ముదిరి మద్వినుతి వినఁడు,
నతి యొనర్పఁడు మామక ప్రతిమలకును.
హరుఁడె పరతత్త్వ మను, మదీయాలయముల
నుత్సవంబుల కులుకు, నెయ్యురును నట్లు. ౪౨

సీ. అక్రాంత జంగమార్చాసక్తి వర్తిలు
వేదవిద్విజపూజ వీడఁగలిపి;
భౌమవారపు వీరభద్ర పళ్ళెర మిడు
గృహదైవతంబు లిట్టింకు లింక:
షణ్ణవతిశ్రాద్ధచయ మారఁ బెట్టు సం
కరదాస మయ్య భక్తప్రపతికి;

నాద్యంబు లైన దేవాలయంబులు ప్రాల
 నవని నిరాళ మహాశి నిలువుఁ;

తే. జందె ముత్తరశైవంబుఁ జెంది త్రెంచుఁ;
 బలితు లారాధ్య దేవళ్ళఁ బ్రావ్య సుచు
 సుపనిషత్తులు వారిచే నుల్పి వినుచు,
 వెండి యే జంగ మెత్తిన వెరఁగుపడును. ౪౩

క. శివలింగముఁ దాల్చిన జన
 నివహం బేమైనఁ జేయనిది పాపము దా
 నవుఁ గా దనఁ; డా సమయము
 నవు నను విప్రులకు యగ్రహారము లిచ్చున్. ౪౪

తే. అతఁడు రాజ్యంబుఁ బాలించు నవసరమునఁ
 దనవశం బైనయట్టియత్రాముపర్తిఁ
 గలుగు నలపుట్టరాని ముక్తామణీకు
 లంబు మాహేశ్వరుల కంధలకునె తీఱె. ౪౫

తే. అప్పు డిచ్చకులగచు బ్రాహ్మణులు కొంద
 ఱాత్మజనిభూమి విడువలే కలికభూతి
 గడ్డముల నాస రుదురాక లిడ్డసంది
 నూతసంహిత లిఖికించి చేరఁ దొడఁగిరి. ౪౬

క. శీలముఁ బట్టియు గంజా
 హాల లుపాంశుగ ఘుటింపసభముల బైటం
 జాలఁడు వైవన్, విప్ర
 స్థాలిత్యము బై లుసేసి కసుగెలవు సభన్. ౪౭

క. ఆరాజునుహిషి యేని మ
 దారాధనపలిత సుందరి; సద్దుంది యుదు
 ర్వారవ్యథగం గానది
 పారపా, విభుఁ జన్మదంష్ట్రిభక్తుఁడు గామిన్. ౪౮

వ. మఱియు సప్పసంప్రదీరత్నంబు. ౪౯

సీ. వింగడం బైనట్టి ముంగిట నెలకొన్న
బృందావనికి ముగ్గు వెట్టుఁ దానఁ
దశమినాఁ డేకభుక్తము సేసి, యవలినాఁ
డోర్చి జాగరముతో నుండు నిట్టు;
బారసి పోనీదు, పైనిద్రఁ బాఱుట
క్కాలుపాడు మత్పుణ్యకథలఁ ద్రోయుఁ
నేమంపుమూనాళ్ళ కామింప దధినాథుఁ
మఱునాఁడు కన్నను మనసుఁ దనియ
తే. నారజపువన్నెఁ బ్రియుసెజ్జ కరుగుఁ గూర్మి;
నరుగఁ చో నాభిఁ దుడిచి కప్పురపు నాభిఁ
బెట్టు; నిట్టుల మద్భక్తి పుట్టియును ని
జేశునెడ భక్తి చెడదు మదిష్ట మగుట. ౩౦

క. వనజజ రుద్రాదులు మ
త్తనువులె; తత్పూజనంబు తథ్యము మత్పూ
జనమె; తదీప్సిత ఫల దా
తను నేనె; యట్టైనఁ గలవు తరతమ వృత్తుల్. ౩౧

క. కేవలశరీరదృష్టిన
దేవతల న్వేఱ కలుగఁ దెలిసినజడులఁ
నా వాసుదేవతాస్థితి
భావింపని పూజ సాంతఫలమై త్రిప్పుఁ. ౩౨

వ. మఱియు నీరహస్యంబుఁ దెలియ కబ్జాపతి తామసుండై. మామకీనంబులగు జనంబుల సామాన్యబుద్ధిం జూచుచుఁ దద్వృత్తుల కగునుపద్రవంబుల నుపేక్షించుచు, రక్షావిముఖుండై యుండ వీక్షించి; కలియుగంబున ద్రవిడ మండలంబునఁ గృతమాలా తామ్రపర్ణీతటంబుల మద్భక్తులు తఱచగుటను, దద్దేశంబున కొంతయం దతండగుటను, రక్షణశిక్షణంబులు రాజముఖంబునం గాక నేన సాక్షాత్కరించి చేయమియుఁ, దద్రక్షణేచ్ఛ యస్మదాభిముఖ్యంబునం గాక పొడమమియు, నాయాభిముఖ్యంబు సంవాదంబునం గాని పుట్టమియు, నే విచారించి; తదాభిముఖ్య కారణార్థంబుగ నాస్థానం బొక్క వాదిజయంబు

సేయఁజాలయు నన. తలం పవ్విప్రకుమారునకుం బుట్టింప; నతం డేఁగి నానా దేశాగతదీనానాథవృద్ధభూసురకుటుంబంబులకు ధాన్యాజినపటాదులు, వటువు లకుం బెండ్లిండ్లు, కనవనీతుల కుపనయనంబులకుఁ, బంగ్వంధబధిరాదులకు సౌరభేయాదియానంబులు: వృత్తియుఁ జెఱువు గడమపడియె ననియు; బేస గుఁడులకుఁ బూజ నడవ దనియు, నెడవునం జలివందిరి రిడియెద మనియుఁ, దిథి చిక్కె ననియుఁ, తీర్థయాత్రఁ జనియెద మనియును; వ్రతోద్యాపన కని యును, వ్యాధి మన్నుకో ననియును, జెప్పి పంప, నారాజీవనంబు గప్రాగు వ ప్రకారంబులం బంపుద్రవ్యంబుఁ దెచ్చి యిచ్చు మదుస శ్శగువర్షధరులచేతు లకుం గ్రందుకొని చే సాఁచిన సందిటితోరణంబులై తోఁచు నేకదండి త్రి దండి బ్రహ్మచారుల యున్నమితదండంబుల నిండారు కాషాయకద్రువస్త్ర కౌపీన పరంపరలం గ్రమ్మి,—కావళ్ళవడగలజాడఁగొని, కార్పణ్యంబు విద్యగాఁ దక్కనవిద్య లెఱుంగక వేఁడు. నీద్భృగ్వీథానేకప్రాణుల కాధారంబగు పడ మటిద్వారంబుఁ జేరి. ప్రతిదినాస్మత్ప్రాదక్షణ కథాశ్రుతపూర్వ యగు నా యుర్వీధవుదేవి కాశీర్వచనాక్షతంబులు దౌవారికముఖంబునం బంపి: 'వైదేశి కుండ వైష్ణవ వటుండ, వాది గలిగిన విష్ణుతత్త్వంబె పరతత్త్వం బని వాదించి గెలిచెద, వసుధావరుండు విష్ణుభక్తి విముఖుండు, గావున వైష్ణ వునిమనవి విన్నవింప నెవ్వారు వెఱతురు: నీవుభక్తిపరాయణవు, పతి హితాచారవుం గావున నీకు విన్నవించి పంపితి: నీవిభుఁడు నీకు విధేయుండు, విన్నవించి నన్ను రప్పించి వాదంబు సేయింప నోపుదేని వాదించి గెల్చి, నీదుభర్తకు భగవద్భక్తి బుట్టించి కృతార్థుం గావించెద' నని విన్నవింపం బంచిన. ౫౩

తే. గ్రీష్మసమయనిరుత్సాహకేకిరమణి
నవఘనధ్వని కలరుచందమున నలరి,
యేకతమ నర్మగోష్ఠిఁ బ్రాణేశుకోడ
నతని, విథ మెఱిఁగింప, నిట్టట్టు పడుచు. ౫४

క. భూవల్లభుఁ 'డెట్టెట్టూ!
తా వాదము సేసి శివమతంబు జయింపం
గా వచ్చెనా? చూతముగా,
రావింపుఁ మటన్న నాఁటిరాత్రి చనంగన్ ౫౫

వ. ప్రభాతంబునం బరిమితజనం బగు నాస్థానంబునం గొలువున్న భర్త ప్రోలఁ
దా నుండి యయ్యుం గనదన యతనియనుమతిం బ్రతిహారిచేతఁ బిలువఁబంచిన,
నబ్బాలనిలింపకుమారుండు. ౫౬

## యామునాచార్యుఁడు పాండ్యసభం జేరుట

క. ద్వారంబు సొచ్చి, కీలిత
గారుడమహా వజ్రవేదికం జివురులఁ గెం
పారు నొకపీఠముఁ గని,
యా రావి న్ద్వారసాక్షికై వలగొనుచున్. ౫౭

సీ. పసిఁడిగ చ్చమర సోపానముల్ మూఁటఁ దుం
గిత విశాలితయుఁ జిత్రితయు నైన
సభ మహాకుథముపై శార్దూలచర్మఖం
డావృతుల్ జటిలులు నైన జరఠ
మాహేశ్వరులు చుట్టుతా, హారసంధి రు
ద్రాక్షాయుతముఁ దాల్చి యశికభూతి
పురటిగాడ్పుల రాల, నరుణాయతాక్షుఁడై
కుఱుగద్దె బిల్లఁ బ్రకోష్ఠ మునిచి,
నంది ముద్రితపాణియందుఁ జెక్కుఁ గది యా
గమములు వినుచు, హేమము పొదివిన
తే. యంతి రుద్రాక్షగమి కుట్టుజంపు మెఱయ,
వెలితపారంబు మించ దువ్వలువ గప్పి,
యడపమును వాఁడివా లొక్కయతివ దాల్ప.
భాస్య వింజామ రిడ, నొప్పుపాండ్యుఁ గనియె. ౫౮

వ. కని విసితుండై చేర నరిగి యజ్ఞోపవీతంబు గాను కిచ్చి కూర్చున్న నాదరిం
పక సంరంభియై యవ్విశ్వంభరాభర్త యిట్లనియె. ౫౯

తే. 'సంగతియె యోయి, యినుమంత లింగణావు,
తత్త్వనిర్ణయవాదంబు దరమె నీకు !
నోడతేనియుఁ బట్టి, మొట్టో యనంగ
లింగమును గట్ట కుడుగ, మెఱింగి నొడువు. ౬౦

తే. వాదుల మఱంచుఁ జెప్పించి వత్తు; రోట
మైన దయ నీరె యేమైన నని విలజ్జ
జూటుఁదనమున నళి లెక్కఁ జొరవకాండ్రఁ;
పాఱువారలసుద్ది సెప్పంగ నేల ? ౬౧

వ. అని పలికి దరహాసంబుతో దేవిదెసఁ జూచి యిట్లనియె. ౬౨

క. ‘అస్మన్మతస్థుఁ డోడిన
భస్మము రుద్రాక్షములును బాసి యితనిచే
విస్మయముగ సాత్తము ముర
ఘస్మరచక్రాంకితుండఁ గాఁ గలవాఁడన్. ౬౩

తే. ఉవిద, యీసిద్ధవిద్వాంసుఁ డోఁడెనేని
నీకు నితని కే నన్నపూనికయ’ యన్న,
‘నొప్పితిమి దేవ రానతి దప్పకున్నఁ
జాలు మఱి పంచభూతము ల్సాక్షిగాఁగ. ౬౪

వ. అని పలుకు నయ్యిరువుర ప్రతిజ్ఞ లాకర్ణించి. ౬౫

తే. అతఁడు మృగకృత్తి పెళపెళ యనఁగ, బసుపు
గోచి కట్టిన మోదుగుఁగోల నెగయఁ,
బ్రాంజలి వినీతుఁడై విన్నపం బఱంచు
నర్ధముక్తాననత నిట్టు లనియె ధృతిని. ౬౬

క. ‘దేవా, యిట్లని యానతి
యీ వల, దేఁ గఱపుఁగూటి కిటు రా, నాడం
బేవారిఁ బ్రోవ ? భిక్షా
జీవిక వర్ణికిని విధి సృజించెనె గాదే ? ౬౭

తే. ఎవ్వఁడే సర్వభూతస్థుఁ డిత్తెఱంగు
వకును బ్రేరేఁచె, నతనియానతియె తెచ్చె,
నెఱిఁగినవి నాల్గు నొడువ నేమఱిన లెన్న:
యతఁడ కొంకిన నేమిసేయంగ వచ్చు ? ౬౮

తే. పంతమైనను గానిమ్ము పార్థివేంద్ర,
యుక్తులను నిగ్రహస్థాన మొదవెనేని,

యమ్మ దెచ్చినవిద్వాంసుఁ డనఁగ వలప,
దెట్లు గావింప వలయు నట్లట్ల చేయు. ౧౯

వ. అని యులుకు విడిచి పలికి, మగుడం గూర్చుండి, యతని యనుమతి వాదం
బునకుం దొడంగి. ౨౦

## అన్యమత ఖండనము

సీ. అందులో నొక మేటి కవిముఖుండై యాతఁ
డనిన వన్నియును ము న్ననువదించి;
తొడఁగి యన్నిటి కన్ని దూషణంబులు వేగ
వడక తత్సభ యొకఁబడఁగఁ బల్కి;
ప్రక్కమాటల నెన్న కొక్కొకమాటనె
నిగ్రహస్థాన మనుగ్రహించి;
క్రందుగా రేఁగినఁ గలఁగ కందఱఁ దీర్చి
నిలిపి; యమ్ముదలివానికిని మగిడి;
తే. మఱి శ్రుతిస్మృతిసూత్రసమాజమునకు
నైకకంఠ్యంబు గల్పించి, యాత్మమతము
జగమెఱుంగఁగ రాద్ధాంతముగ నొనర్చి;
విజితుఁ గావించి దయ వాని విడిచిపెట్టె. ౨౧

క. 'నీ వేమంటివి రమ్మం'
చావలివానికిని మగిడి యట్లనె వానిం
గావించి, యొకఁడొకఁడు రా
నావిప్రుఁడు వాదసరణి నందఱఁ గెలిచెన్. ౨౨

వ. ఇట్లు జయించి విష్ణుదేవుండె పరతత్త్వం బనియు విశిష్టాద్వైతంబ మతంబు
నగుటయుం బ్రతిష్ఠించిన. ౨౩

క. ఆయెడను నొక్కపలు కెదు
రై యుండెడు విప్పలమున నాయెను విన, 'నో
హో, యిది నిక్కము, నృప, నా
రాయణుఁడె పరంబు. కొల్తుమతని' నటంచున్ ౨౪

వ. అప్పలుకులు విని ఖిన్నుండై యక్కూడనిపాషండషండంబు దలవంచుకొని పోయిన, నాయుర్వీధవుండు నతని మాహాత్మ్యంబునకు సంతోషించి సాష్టాంగ మెఱఁగి, హర్షామృతరసోత్తరంగితాంతరంగుండై, భుజగశయన చరణకుశేశయభక్తి వొడమి కృతార్థతం బొంది, పాండ్యమండలమునకు భాగినేయుండ పట్టార్హుండు గావునఁ బాత్రంబని బ్రహ్మచారి యగునతనికిఁ దన కడగొట్టు చెలియలిం బరిణయంబు సేసి, యరణంబుగ నమ్మహాత్మునకు ధారాపూర్వకంబుగా నర్ధరాజ్యం బిచ్చి, యువరాజుం జేసి, యధీతసాంగవేదుండగునతనికి సధన్వశిరస్సభ్యస్తం బని యెఱింగి, యందు దివ్యాస్త్రమంత్రంబుల కలిమియుం దెలిసి, యమ్మహాత్మున కెచ్చరించి దుస్సాధంబగువిరోధియూథంబు సాధింపు మని దండయాత్రం బనిచిన, నయ్యాముండును సన్నద్ధుండగుచుఁ దత్పురోహిత ప్రధానమంత్రివర్గంబు సన్నిహితంబులగు నివ్వార్షికదినంబులు గడపి శరత్సమయంబున ద్విషత్సంహారంబునకు విజయంబు సేయు మనుటయు, నత్తెఱంగు రాజున కెఱింగించి తత్సమ్మతంబున నిలిచె నంత. ౨౮

## వర్షాకాల వర్ణనము

ఉ. కర్కశుఁ డంత కోర్వ, కుచకంబులు వాఃపతి గూర్చినట్లు న
య్యర్కుఁడుఁ దానుఁ గూర్చె. మఱి యానలినాభపదచిహ్న వాహతం
బేర్కొలి గంగ నాతఁ డెలమి న్మకరస్థితిఁ గన్నసీర్ష్య, దాఁ
కర్కటకస్థుఁ డయ్యెనన, గర్కటకస్థితిఁ గాంచె నత్తఱిన్. ౨౯

తే. వనతతి వరాహ వాహరి వాయుభుగ్వి
రోధి వారణ వర్షాభు లాఖిఁ దొఱఁగె
నెండ్రి రవి చేర; మూఁడవ యెడకుఁ జెదు.
తరణి ధరణిం బ్రమోదసంధాయి గాఁడె? ౩౦

తే. వనధిగమనజగర్భార్కజనితతృణములు
మఱి ప్రసూతికి నతసిధామంబుఁ జేరె;
ఘనతఁ జొచ్చెనయిండ్లను దనుజులుండ
కొన్నునకుఁ బుట్టినిల్ చేరుక్రమము గనమె ? ౩౧

తే. ఉర్విఁ గాదంబినుల యలయుమ్మ నీరు
దొరుఁగఁ గేకులు కేకలు తోన సేసె,
ద్విజశ రారణ్యకధ్వని వినఁగఁ జేసి
గర్వము సుఖమ్యతము సేయఁ గడఁగె నినఁగ. ౭౯

మ. అంపజ్ఞన్యుఁడు బాపఁ దన్కొలిమిలో నభ్రంపుఁ బెన్గొప్పెరన్
జల మాఁగన్ బిసుగుక్కజాత్యపుఁబయస్కాంతంపు నత్తున్క లో
పలఁ జూప, స్మహిమీఁదిలోహరజముల్ పైఁ బర్వె నా, లేచె వా
త్యలఁ బ్రాగ్గావమషు ల్మోగి ల్మోదల గ్రద్దంతై దివిన్ లేచినన్. ౮౦

తే. ఇలకు డిగి, చుట్టిచుట్టి దుమ్మెత్తి, యెగసి,
పోయి, తము ముంచుసుడిగాలిపుష్కరములఁ
గదలినీ రభ్రకలభము ల్గ్రాసె, ధరణి
నభ్రకరిశిక్ష దివిఁ గాంచిసట్టికఫణి. ౮౦

తే. కృతపయఃపానవవమేఘపృథుకములకు
రాలె నొయ్యన వడగండ్లపాలపండ్లు;
మఱి బలాకాద్విజాళిసంప్రాప్తి గలిగెఁ,
బెరుఁగఁ బెరుఁగంగ ధ్వనియు గంభీర మయ్యె. ౮౨

మ. తనతోయం బిపరిశ్మ లెత్త, నిల వాత్యారేణుమూర్తి న్మహేం
ద్రునకుం జెప్పఁగ, బ్రుచ్చుఁ బట్ట దివమందు న్విఘ్నటింపం, భయం
బునఁ దద్రశ్మిసహస్రము న్వెస డిగెం బో డాఁగి వే గ్రుమ్మరిం
వ, నసం ధారలు దోఁచె మించు వెలిఁగింప న్మబ్బుల న్వెల్గిపై. ౮౩

చ. తొలితొలి పచ్చుధారల నెదుర్కొని, తచ్చటఁ దీఁగచుట్టుగా
నలముచు. ధాత్రి లేచి, పొలుపారె మలీమసబాష్పవల్లు; ల
త్తొలితొలిధారకే వెఱచి; తోన ఘనౌఘము వానకాళ్ళకుం
బలరిపుఁ డాలయాభ్రముల భంగినె సంకెల లూన్చెనో యనన్. ౮౪

చ. ఎడపక మున్ను మింటిపయి నేతగులంబును లేక మూకతన్
వెడలెడుచోఁ గఠోరఘనబృందము లడ్డము వడ్డ, వానిమే
యిడియ జవోష్మఁ బొఱెడు రవీందులదట్టపుబండికండ్ల చ
ప్పుడుగతి, మ్రోసె రేవగలు భూరిభయంకరగర్జ లత్తఱిన్. ౮౫

చ. దినములపంబడిం జడనిధిన్మను గ్రోలిననీరిలోనఁ బే
రినలవణంపుఘట్టముల దృష్యదిరమ్మదదావము ల్దవు
ల్కొని పెటిలించునార్పటు లొకో, యన నౌ సతటిద్భయంకర
స్తనితములన్ సృజించె నతిసాంద్రఘనాఘనగర్భగోళముల్. ౧౬

మ. ఇనరశ్మి ల్తృష వార్ధిఁ జేరి జల మొక్కిం తాన; నాత్మోష్మఁ జు
య్యని వెంటం బొగ ముంచికో నెగసి, వాతాధూతతత్సాంధుబిం
గన నౌచుం, గళదభ్రశుక్తై వడకురేఖం దిక్తటప్రోత్థిత
స్తనయిత్నుచ్ఛటఁ జంచల ల్మెఱసె నాసారంబు దోరంబుగన్. ౧౭

మ. ఇలయం గల్గినజీవనంబుల నిజానిష్టోగ్రమార్తండమం
డల మాసం, దయ వైరివైరి సఖుఁ డౌటం ద్రవిం బీల్చి, య
య్యిల కొంపుల్మ్మడిఁ గుమ్మరింపఁ దగుఁ దా నెంతైన, నంతైన మం
డలముం జా రాహు వొసంగఁ దాల్చగతి మింటం బర్వెఁ గాలాభ్రముల్, ౧౮

క. పుట్ట పదలి నభోభిత్తిఁ బట్టు శక్ర
కార్ముకవ్వఁ బెద్ద పలువన్నెకట్లజెట్టి
పైన పడచెడి కళ్ళగం పనఁగ గాలి
గార్కొని దిగంతముల వానకాళ్లు నడచె. ౧౯

చ. ఒసఁగుకు న్ననస్య యప నుర్వికి డిగ్గఁగ నీవు మూఁగి చా
తకము, లపంచుఁ లోఁ గనలి దట్టముగా నలమేఘుఁ డాడు చుం
డక చన నూఁదఁగాఁ దొరఁగు నాళపుటుండలు వోలె రాలెఁ ద
క్కక పడువర్షధారల ముఖస్థము లై కరకానికాయముల్. ౨౦

సీ. ఎలగోలుజల్లు ము న్నెళపెళ నేటవా
ల్పడి గాలి నట్టిండ్లఁ దడిపి చనఁగ;
నట్టె తో వడగండ్ల కట్టావులు దుమార
మావుల రేఁచి రెండవదియుఁ జన;
మఱి మూఁడవది నిల్చి మెఱసి బిట్టుఱిమి
కరవారి సృష్టిఁ జీకటిగ నలమ;
నుయ్యేలచేరుల యోజఁ బైపై వెండి
జల్లుపైజల్లు పెల్లల్లుకొనఁగ;

తే. ఘూర్ణదాపాది మర్భరాంభోభరంపు
వడి మరోజ్ఝంఝుఁ దెరలక కడవ వంచి
నట్లు హోరని దారౌఘ మైక్య మొంది
మిన్ను మన్నును నొకటిగా వృష్టి బలసె. ౯౧

మ. అవపస్తన్యుఁడు కేకిపాత్రములఁగుం పాడించుచో మేఘమం
డలపుం మద్దెళ ృగుంగ లేవను, మరున్మార్దంగికుం డర్థి నా
త్త లలిఁ నేలపు త్రాలుచు న్నిగయుచుం దారాడునత్తెల్లజ
ల్లులుఁ గెంపచ్చులు నయ్యెఁ, ధారలును దట్టోలేంద్రగోపంబులుఁ. ౯౨

ఉ. ఓహరిసాహరిం బ్రథమ మొల్కొడుధారల గాడ్పు లేటవా
ల్గా హతి నీడ్చి, వీఁగుప్రజలం గలఁప. న్మొగి లొందె నంబుభృ
ద్వాహచలద్రథత్వము, మొద ల్మెఱుఁగ ధ్వజ మెత్త నొటగాఁ
నాహదనం జెలంగుజన మాంతము నూ[illegible]పోవ రామియుఁ, ౯౩

తే. మిగుల నామనిఁ బచ్చ చాంపేయకముల
నమ్మి, కడపఁ దమి వైచి, నాఁడు మగడ
నాసవడువారి నవ్వీన ఙ్లల్ల విచ్చెఁ
గలయ, మూతులు కేతకీగహనతతులు. ౯౪

చ. అనయము నందనంపు దివియందునె యుండి, ప్రసూనవాసనల్
గని, పలుతెంచిపోవు నలకారుమెఱుంగులె పోవ రాక చి
క్కొనొ నవగంధలుబ్ధభుజగీపరివేష్టన నా, మొగళ్ల విం
డునఁ జెలఁగెం బసిండితగడుం దెగడుం బువురేకు మొత్తముల్. ౯౫

చ. బలుసెక నించువి ల్లడుగుఁ బట్టినదే యిపు డాకుబూది గెం
పులఁ ద్రిరుచిత్వ మూఁది, మరుముష్టిఁ ఓగిఁ దివిఁ గ్రాయు మౌక్తికం
బులజడి జుమ్మనం దొరఁగుఁ బో; యిది యింద్రునిదేని, పుట్టఁగాఁ
గెలనమొ నాఁగ బో ల్చెలుజగిం గరకాస్రుతి నొప్పె మేఘముల్. ౯౬

చ. అతిజల మబ్ధిఁ గ్రోలెఁ నితఁ, డంతయు రా నతివృష్టిదోష మౌ;
మితి నిపు డబ్దతం బరిణమించినతోయమె చాలుఁ బంట; క
న్మతి నలదాత గట్ట గగనంబున, వర్షులత న్సమంతతో
వృతి యగు సేతుమండలము శ్రీ పరివేషము సుట్టెభానునిఁ. ౯౭

తే. గగనరంగస్థలంబున మిగులఁ బ్రౌఢి
మమునఁ గాళిక నీలికోలము నటింపఁ,
బొరి మొగంబున రాలునిప్పుక లనంగ
గుంపులై తాలె మహి నింద్రగోపకములు. ౯౮

క. ద్యుమణికరాళి మొగిళ్లయి
యమవస శశి గలయఁ గూర్చె హద నొటయు, న
య్యమృతపుబిందులె క్రమ్మఱ
నుమిసెడు ననఁ గలయఁ గరక లుడుగక రాలెన్. ౯౯

చ. స్ఫురణ మొగిళ్లపై మొదలఁ బొల్చెఁ జలప్రసుతి నాఁడునాఁటికిం
గరఁగుచుఁ బుట్టుచుండుమణికార్ముకరక్తిమ యెల్ల వెల్లిఁ గె
న్నురువులు గట్టినట్టులు గనుంగొన నొప్పెఁ దదింద్రగోపముల్
గరఁగినపిండ్ల యప్పనసుకై వడిఁ దెట్టువగట్టుపచ్చికన్. ౧౦౦

చ. పెళపెళ మబ్బు బిట్టురుము, భీతి విదూరశిలాంకురచ్ఛటో
త్పులకిని యై ప్రియున్నిదురవోవుహరి న్వడిఁ గౌఁగిలింపఁగాఁ,
దలఁచి ధరిత్రి సాఁచుగ ఉదాలువుఁగేళ్ళనఁ గంకణంపుమ్రోఁ
తలఁ బులు దేల వండు పయిఁ దాల్చె నదుల్వేసఁ జొచ్చె వారిధిన్. ౧౦౧

తే. కేకిషడ్జంబె దక్కఁ గోకిలపుఁబంచ
మం బణఁచెఁ, దోయిపదరులు మణి పొసఁగమి,
నది యుఁ బ్రియుఁ గూర్ప నదులచో నమ్రత మయ్యెఁ
బ్రోషితల చేరుపకు నంపుబోటివోలె. ౧౦౨

తే. పతతనువు రాహు సోమామృతంబు మ్రింగఁ
బ్రక్కి దునిమినమెఱఁగంటిచాయఁ బొలిచె,
వసిస మేఘస్థమణిధను వాసుదర్శ
నం బనఁగ నింగిఁ బ్రతిసూర్యబింబ మలరె. ౧౦౩

చ. స్వరుఖరతాబ్రసాహిరిపుజాలమబాచిరరుక్కికేళ్ప్రవభా
కరకబకాచ్ఛవాఃస్ప్రుతులకై లవణేక్షుసురాజ్యదధ్యుదా
కరములు దుగ్ధశుద్ధజలకంధులు నాఁ గలయట్టి సప్తసా
గరములు మేఘుఁ డానెనొకొ కా యనఁగాఁ గనుపట్టె వీనిచేన్. ౧౦౪

మ. తనిమం బచ్చ మెఱుంగుఁగోఁచియు మణీధన్వోజ్జ్వలాషాఢమున్
గొని, పుట్టం గొడుఁగ బ్బ నెమ్మి పురియాకు ల్వ్రేప్పి శబ్దంబు మిం
చ, నతస్ఫారరజోబలిత్వమున న చ్ఛన్స్ఫూర్తి మీఁ దన్ని వే
ఘననీలాంగుఁడు గాంచెఁ బాదవశితౌఘంబుల్ మరుత్స్పృష్టముల్ ౧౦౫

క. ఘనవృష్టికతన ఫణు లే
పున నలవల్మీకరంధ్రములు మూయఁగ నె
త్తినగొడుగు లనఁగ ఛత్రా
కవికాయం బవని నెల్లకడలం బొడమెన్. ౧౦౬

ఉ. సారెకు మింట మేఘుఁడు నిజస్ఫురణం బఱుఁ గ్రూరమౌ పురోం
గారకయోగ మూఁది తిరుగ, స్సకుటుంబముఁ దద్గ్రహంబు నెం
తే రుష ద్రొబ్బ నంతలును నింతలునై పడు తన్నభశ్చ్యుతాం
గారశిఖావితానములకై పడి రాలె సురేంద్రగోపముల్. ౧౦౭

క. కాకోదరాహితుల వ
ల్మీకంబులఁ దూర్చె మెఱసి మేఘుం, డని గుం
పై కనగొని పొగడె నన
భేకధ్వను లెసఁగె వృత్త భేదానుకృతిన్. ౧౦౮

తే. మొగిలు మైచీకటుల నెక్కు జిగిమెఱుఁగులఁ
బగలు రాతిరి రాతిరి పగలు చేసె;
నకలమును నిద్రవుచ్చు కేశవుని నిద్ర
పుచ్చుఘనునకు నిట్టి దద్భుతమె తలఁప ? ౧౦౯

తే. ధూళి యడఁగిన మటి మింటఁ దోఁచె శంప,
జలధరద్రోణి మన్ను పర్జన్యుఁ డెత్తి
ఖనది ఖశ్రీవిభూషేచ్ఛఁ గడుగ మెఱయు
మృదుమహీగతవసురజోరేఖ యనఁగ. ౧౧౦

తే. స్థూలపరిపక్వశాననోదుంబరాగ్ర
రంధ్రముల వాననీరు సొరంగ వెడలె
మశకవంక్తులు దావధూమంబు లణఁగ
రచ్చ సేయంగ వెడలె విశ్రాంతి కనఁగ. ౧౧౧

స్రగ్ధర. గ్రావాలం గేతకీకోరకకుటజరజోరాజి మార్వాంకురశ్రీ
తో వీక్షింపన్ దినాన్యత్రుటిప ఉపడుచుం దోఁచు, చిట్లొ తిరో
వావిర్భావంబులం బాయక పొరయ నభస్స్వాభ్రము ల్గప్పి, పై నెం
తే విప్రే విప్రంభికల్ బర్హిణులు దిరుగఁ, బెల్లింద్రజాలంబుఁ జూపెన్. ౧౧౨

తే. గిరులఁ దటజంబుతరువులఁ దొరఁగ పండ్లఁ
బుట్టి జంబూనదులు; గానఁ బొదవు మొగిలు
మేన నవి సోఁకునెడలు గామితఁ దటిచ్ఛ
లంబునను శుద్ధజాంబూనదంబు లయ్యె. ౧౧౩

తే. సురభిబడిఁ జన్న సప్తలాశోకకమల
కువలయామ్రమాళికిఁ గదంబ కుటజ నీప
కకుభయూథిక లను సాయకములు మరున
కేను గల్గి గేదఁగినురె యెక్కు డయ్యె. ౧౧౪

క. నటనపర కేకిపాత్ర
స్ఫుటయవనిక లన మొగిళ్లు పొదివెన్ భూభృ
త్తటుల, నవి యాకు దిను చిట
పొటరవము సెలంగెఁ దాళముల చప్పుడు నాన్. ౧౧౫

చ. జలధర ముప్పుతోఁ బులు పొసంగు రసం బని యప్పయోధి సిం
పొలయఁగఁ గ్రోలి, పై దధిపయోధియుఁ గ్రోలఁగఁ, బ్రాఁచి దాటఁ బె
న్పులుసుఁ గరుళ్లు గ్రాయ, నవివో వడగండ్లన రాలెఁ, గానిచో
నిలఁ బడ వానిఁ దిన్నయపుడే చలిపండ్లు వడఁగ నేటికిన్ ? ౧౧౬

తే. అవు డసళ్లకు డిగక మేఘాళి పొదువ
నచలములపైనె దొడ్డిక ట్టగమృగాళి
జాడ చూవట్టి మీఁదివర్జన్యధన్వి
నృపున కగుతెరవేఁటయాయిత మనంగ. ౧౧౭

చ. తడి తల డిగ్గి ముంప, జడతం దుదరెప్పలఁ గన్ను వీడి, వు
ల్పొడుచుచు నీరు ముంగలిపోలిక ముక్కులఁ గూడ, నోరఁ గొం
తొడియరు గూఁటికట్టు సగ మొత్తుచు తెక్కవిదుర్చు చున్నగా
వడఁకుచె గాక చేష్ట డిగె వక్షము పక్షులు జానువుల్ చొరన్. ౧౧౮

క. చెందు నెఱసంజ కుంకుమ
గ్రందునఁ గెంపెక్కు దివికిఁ గాశ్మీరత రా,
నిందుశిలాత్వము రవి గని
యెం; దోయముఁ గురియ నేల యిటు గాకున్నన్? ౧౧౯

చ. అలజలరాశినీటఁ బగ లర్కకరావళి చూలు దాల్పఁగా,
నిలమిన యార్ద్ర రాత్రి ధవళాంశుకరాళులు తాము దాల్పఁ, ద
జ్జలములు నాన మూఁగికొనుచాడ్పున నాడి వహించెఁ జూలు మ
బ్బుల నిల ముంచు నీలఘనపుంజమ వల్ల బలాకమాలికల్. ౧౨౦

క. ఉఱుము విని యలకకై దివి
వెఱఁ బఱచుమరాళపటలి విడిచినఁ బడున
క్కఱచిన బిసలవవిసరము
తెఱఁగున వడగండ్లు ధవళదీధితి రాలెన్. ౧౨౧

క. తటిదుత్సారితఫణభృ
త్పటలి నిరన్నంబు లయ్యెఁ దక్కపు బర్హుల్
నటన; మతిహర్షహేతూ ౧౨౨
త్కటలాభం బిడునె మది క్షుధ న్నిర్వట్టున్?

సీ. రవిఁ జూచి కుకుచువారలకును గృకలాస
ములకును దృష్టి మిన్నులనె నిలిచె:
సంధ్యార్ఘ్యదాయిద్విజశ్రేణి కిలు సేరు
మొదవులకును భ్రాంతి మది జనించె:
హలజీవిసందోహములకు బలాకికా
వినరంబులకు మంచి వెగలు దొరకె:
నెలమిఁ బొల్పగుయూథికలకు నంతలకూట
ములకును మతి విప్పమొగ్గ లొరవె;
తే. నతిథిసంఘంబునకు నీనినట్టియెనువ
కధువులేఁగలగుమికి వాకట్టు లెసఁగె;
మట్టిమిద్దెలవారికి ఘరువనులకు
నెలఁతఁ బాసినవారికి నిదుర చెడియె. ౧౨౩

ఉ. కాలునిదున్న నంది నయి గంటలు దున్నక మంటి నా. మహా
కాలునినంది దున్న నయి కర్దమమగ్నత లేక మంటి నా,
హాలికు లెన్నఁడుం దెగనియారులచేలును జొకుమళ్ళనుం
గా లలి నేరు సాఁగి రిలఁ గల్గుపవిం గొని పేద మున్నుగన్. ౧౨౪

క. వరఁజుబడి రొంపిఁ ద్రొక్కం,
జరణంబులఁ జుట్టి వసిఁడి చాయకడుపులం
బొరి నీరుకట్టె లమరెను,
బిరుదులు హాలికులు దున్నఁ బెట్టిరొ యనఁగన్. ౧౨౫

క. నాని శిఖి వంటచెఱకుల
చే నఱ, నవి వెండి వంటచెఱకులె యగుటం
బోనంబు ప్రజకు జక్కుల
బోనంబులె యయ్యెఁ బ్రొయ్యి పొగయమి వృష్టిన్. ౧౨౬

సీ. ఇల్లిల్లు దిరుగ నొక్కం తబ్బు శిఖిః యబ్బె
నే నింటిలోఁ బూరి యిడి వినరక
రాఁజదుః రాఁజిన రవులుకొ ల్యాసాలఁ
గాని కల్గదుః మఱి దానఁ గలిగె
నేని కూడగుట మంః బైన బెన్పొగ సుఖ
భుక్తినేకూరః దాభుక్తి శిడినఁ
బ్రాగ్భుక్తలకె తీఱు బహుజనాన్నముః దీఱ
నారుల కొదవుఁ బునఃప్రయత్నః

తే. మాజ్యవటముఖ్యలయ మెన్నః రాలయాంగ
దారులయ మెన్న రంతికః కారజనిక
వచన నాంధోగృహిణి రాష్ట్రిఁ బదుక మరుఁడు
వెడవెడనె యార్ప నాగిలి రజ్జడిని గృహులు. ౧౨౭

చ. పిడుగుల కల్కి లోఁ దొలఁచి భీరులు కంచముఁ, జల్లుదీధితు
ల్గడవల వెళ్ళిరాఁ బొగలకావిరి బ్రుంగిన పుల్గృహంబు లె
ల్లెడఁ గనువట్టె నీళ్ళ నిలయెల్లను ముంచి రసాతలంబు పై
విడియఁగ దండు డిగ్గినసవిద్యుదురు స్తనయిత్నులో యనన్. ౧౨౮

చ. గొడుగుల గాలిఁ గూల్చి, మఱి కోలలతోడ్తనె పాఱ, నాన్చెఁ జె
ట్వడ జడి మేఘుఁ డట్టకట పాంథులపైఁ దన కెంతవైరమో!
తడిసిన మేన నింకి యది దారవియోగజవహ్నిఁ గొంత కొం
తుడిసె, విధాతరక్ష విష మొక్కొకమా టమృతంబు సేయఁగన్. ౧౨౯

తే. దవులఁ జల్లని తూఱ నంతక ముసవటి
జల్లునీ రాని వచ్చునాజల్లు, మొదలి
గాలి యెలగోలుచేఁ గొమ్మగదలి జల్లు
దలవడకమున్న వంగుళ్ళఁ దడిపెఁ దరులు. ౧౩౦

చ. రయమున వృష్టికై యొదిఁగి రచ్చలపై. విధియింతు రుగ్రతన్
హయపతిమీఁద దంతిపతి నాతనిపై నృపతిం గజాదిని
ర్ణయముల మొత్తులాడుదురు, క్రమ ట్టొక యింతయు విప్ప విచ్చు మొ
గ్గయి మఱి పొసిపోదురు సమస్తదిశాగతులైన యధ్వగుల్. ౧౩౧

క. తనరె బలిభుక్తతులు నిం
డినగ్రామక్రీల కఱితినీలము లగుటం
గనియెఁ దృణగ్రాహిత ననఁ
గొనుకసవులఁ జైత్యతరుల గూండ్లి స్క్రమణన్. ౧౩౨

మ. వనతుల్వెల్వడి, వానకై గుడిసె మోవన్ రాక తా నాని యే
వనగా నిల్చినజమ్ముగూడఁ బొల మంబు క్లోమ్ముచుం బట్టి పె
న్ముసురు న్నిగెడుకాఁపుగుబ్బెతలపెన్గుబ్బ ల్పునాన ల్వెలిం
బిసికిళ్ళుం బిసికిళ్ళు హాలికుల కర్పించె న్నభస్యంబునన్. ౧౩౩

మ. గురుగుం జెంచలిఁ దుమ్మి లేఁదగిరిసాకుం దింత్రిణీపల్లవో
త్కరముం గూడఁ బొరంటి నూనియలతోఁ, గట్టావికుట్టారుగో
గిరము ల్మెక్కి, తమిం బసుల్పొలము వోఁ గ్రేఁపు ల్మెయి న్నాక, మే
కెరువుం గుంపటి మంచ మెక్కిరి ప్రభుత్వైకాప్తి రెడ్లజ్జడిన్. ౧౩౪

సీ. మణియష్టిఁ గేలిబ ర్హిణవష్టసుథ పీను
లోలాడఁ బ్రొద్దెక్కి మేలుకాంచి,
గమగమవ త్సుమగంధరాజాంగమ
ర్దనపైఁ జిరోష్ణమజ్జనము లాడి,

మినిమిదువ్వలువ బన్ననరంబు మొగళిత్తే
కులు దాల్చి జామెక్కి కొలు వొనంగి,
జాంగలామిషముతో శాల్యన్న మధికహై
యంగ్రపీనంబుగా నారగించి.

తే. మృగమదము మించుతనులంపుటీరులు మోవి
దళముగా సాగరుహసంతి వెలుఁగ, సౌధ
శిఖరవాతాయనాగతాబిరరుగంశు
నతదృగవరోధములతోడ నగిరి నృపులు.

వ. ఇట్లు సాంద్రసలిలధారాసారమానరంబు లగు వార్షికవానరంబులు ప్రశాంతం బగుటయుఁ దదనంతరంబ. ౧౩౬

## శరదృతు వర్ణన.

ఉ. రాజమరాళలబ్ధగిరిరంధ్రము, శాలివనీశరావలీ
వైజననంబు, యజ్వహుతవాజహుతాశము, బాన్వదిందిరాం
భోజనమాగమం, బుటితబోధభుజంగశయోపచారసీ
రాజనపుల్లహల్లకనరం, బు వయించె శరద్దినం బిలన్. ౧౩౭

క. కరము పొగ రెక్కె నంబర,
మురువిద్యుద్దీపకళిక లుమినిన ధూమ
స్ఫురణఁ బొగచూరె ననఁగా
హరిమణిజంబూఫలానితామలరుచులన్. ౧౩౮

ఆ. సాంధ్యరాగలహరి సామిరంజితము లై
తిరిగె మింట సిదుర తెలిపినట్టి
యిందిరాధిపలికి నెత్తు కర్పూరనీ
రాజనంబు లన శరద్ఘనములు. ౧౩౯

మ. అళిగరుద్దంచలామల తదంతరబింబిత మయ్యెఁ బాకని
ర్దళితమహాఫలౌఘహరితచ్ఛదకోటికావనాలి నాఁ,
గలమవనక్షమచ్చుకనికాయము లోపల సాంధ్యరక్తిమం
బలఁతిగఁ దాల్చి మింటఁ గన నయ్యె విపాండుపయోదఖండముల్ ౧౪౦

క. ఘనగణవిహరణఁ జివికిన
మణిథనువువఁ దొరుఁగు నుసి సమానము లై ద
ర్పణనిభనభమునఁ బరిణత
శణకణహరిణములు పాండుజలదము లొలసెన్. ౧౪౧

క. రవిశశిముకురములు శర
ద్యువతి మెఱుఁగుఁబెట్టుభూతియో యనఁ బర్వెన్
బవనాహతన ప్తచ్ఛద
నివహపరాగంబు వివికి నిర్మలకాంతిన్. ౧౪౨

స్రగ్ధర. సంభూతజ్ఞ ప్తివాతాశనశయనము విశ్వంభరుం డూఁది చేవం,
గంభీరవ్రక్రియామగ్నత డిగు జగతిం గ్రందుగాఁ దోఁచువర్షా
దంభోశిస్థూలరంధ్రోద్గతసితపృథుపాతాళజాతాఁబుధారా
స్తంభంబు ల్పోలె నెన్న ల్ధవశరుచి శరన్నంబవం క్తిం జనించెన్. ౧౪౩

తే. నీరజేక్షణుఁ డవ్వేళ నిద్ర దెలిసి
యడుగఁ దనపిఁడు మోవనో యవనిరమణి
కంటకితగాత్రి యయ్యె నాఁగా విపాక
పరుషకంటకాలిమంజరులు వొలిచె. ౧౪౪

మ. స్ఫుటభూయోహృతిశంక వార్ధి నినరశ్మ ల్మిన్ను చేర్పం, దటి
చ్ఛట లౌర్వంబుగఁ గారుకొంచు, ఘనమై, క్ష్మఁ దీఱ వర్షింప, న
చ్చొటనుం దోఁచి గ్రసింపఁ బోలుఁ గలశీసూనుండు ! గాకున్న నొ
క్కొటఁ దాజాగ్రహభాస్కరేందుమణిశు క్తు ల్వ్య క్తమై తోఁచునే ? ౧౪౫

చ. అలమలయాద్రి కుంభభవుఁ డన్కటకంబు శరత్తు కుండమం
దలి ప్రతిబింబ కైతవమునం దమ కిచ్చిన. వారిదేవత
ల్లొలఁకులకేలఁ దావ నిడి తోమఁ. గలం కడఁగెం, దదీయత
త్పలతకు హ్రస్వమౌటె కరి, తారక లంబువుఁ దేర్చునే యనన్ ౧౪౬

చ. ఇలకు సుధాసమత్వము రహింప శరజ్జలజాక్షి కుండమం
దలి సలిలంబుఁ గల్మష ముడంగ మొగిల్విరియెండ గాఁచుచోఁ
జిలుకు నిశారజఃపటలి చెన్ను వహించెఁ దరంగవం క్తిపై
దళ దరవింద కైరవ కదంబ కథార వరాగపూగముల్. ౧౪౭

ఉ. మెచ్చినమైత్త్రిఁ బద్మినుల కెల్ల ఘనాత్యయకారుకుండు సొ
మ్మచ్చుపడంగఁ జేయఁ దగునై యలక్రౌంచనగంబు వేరి క
మ్మచ్చున నీడ్చు శర్వగిరియందలి వెండిశలాకపిండు నా
వచ్చి మరాళమాలికలు వ్రాలెఁ గొలంకులఁ బక్రచంకృతిన్. ౧౪౮

తే. కుంభజుఁడు వార్ధితోఁ గ్రోలి కుక్షి నున్న
మించుముక్తాచ్ఛటలె క్రుమ్మరించె ననఁగ
జలజదళములఁ దేటలుఁ జివులు నయిన
యంబుకణములు వొలిచెఁ బద్మాకరముల. ౧౪౯

చ. కెరలు స్రవంతిఁ బై యిసుక క్రిందగువేళ నినుండు మేఘపుం
దెర సనఁ జల్లఁగా, విరహదీప్తకరప్లుత మౌ సజీరకో
త్కరగడ మట్ల పద్మినులఁ గ్రమ్మఁ సకేసరమాధ్వి పొల్చెఁ, బైఁ
గర మరుదారెఁ దేంట్లు సెకఁగందినము త్తెపునేసలో యనన్. ౧౫౦

చ. జలజదళస్థతోయములు సందులఁ గ్రందుగఁ దోఁచు మింటినీ
డలుఁ గనుపట్టె నత్తఱిఁ దటాకముల న్లఘిమంబు రెంటిలోఁ
దెలియఁ దరంగ బై కెగయు తేఁటులఁ చేరులఁ దూన్పఁ దోయము
ప్పలుచనఁ దేలెఁ మిన్నడుగుబట్టెఁ గడుం దళమౌటనో యనన్. ౧౫౧

మ. ఇలకు న్వ్రేఁగగఁ బండి తీరవనపుంద్రేక్షుచ్ఛట ల్దీవు ల
గ్గలమై వ్రాల, నురుస్వనంబు లెసఁగంగాఁ ద్రివ్వు రాట్నంపు గుం
డ్రలు నాఁ దేనెకొలంకులం బొరలి పాఱ న్విచ్చు వంకేరుహం
బుల నాడెం దొలునంజఁ దేఁటివలయంబు ల్తారఝుంకారముల్. ౧౫౨

సీ. హాలనపత్క్రదళ కందాభ తిర్యఙ్నతా
స్యమునఁ గొ మ్మొకటి మో సనఁగఁ గ్రుంగఁ;
గటముల డిగి చిబుకమున రే పేరిన
మద మంజనగ్రంథిమాడ్కి, మెఱయ;
చిద్రోత్థహతవలత్కద్రూజ మనఁ జుట్టు
తో విప్పుతోఁ దరిఁ దొండ మాడ;
తెల్లుఁబెళ్ళలు నీటఁ దెళ్ళి ఫేనము వండు
నయి పునఃప్రావృడాశయము నొనఁగ;

తే. ఘనరజోవృష్టికై మీఁదికన్ను మొగుపఁ
గటిదెసలు నిక్క, బరితోలు గదలఁ, గలు
మదముతిక్కత నదుల కీఁ, దదనుకృద్వృ
షాళితోఁ దేంట్లు వఱవఁ, గోఁడెఁ గరులు. ౧౫౩

శా. గండద్వంద్వగళత్కరాళమదరేఖల్ పుల్లినప్రచ్ఛదా
ఖండక్షోదసిత ల్పరికీర్ణకములై కర్ణద్వయి న్మ్రించఁగాఁ,
గొండల్ద్రిప్పినమన్న కత్తులగతిం గొమ్ముంగొన ల్మ్రంప, వే
దండంబు ల్చవుదంతు లొట్టఁ దెలిపెం దండెత్తభూపాలికిన్. ౧౫౪

తే. అప్పు డన్యోన్యవిజిగీషులైనదొరల
కవ దొనలనుండి లబ్ధలక్ష్యతఁబడసిన
న్వకులశరపాళిచేఁ గీర్తిచాలఁగనెనొ
యన వనాళిఁ బ్రపుల్లశరాళి మెఱసె. ౧౫౫

తే. దరులతడివండు పొదువుమూఁపురము లంటు
తెల్లగంటల నాఁబొకు లుల్లసిల్లె,
గిరుల మోరుల నవి సముద్గీర్ణసలిల
జలదరచ్ఛేదములు వ్రాలఁ మెలఁగుకరణి. ౧౫౬

తే. గగనలక్ష్మి నిజోరు నక్షత్రమాలి
కలు వియన్నది జలములఁ గడుగఁ బిసుక,
నెఱయు కుంకుడుఁబండులనుఱువు లనఁగఁ
బలవలని పాండురాంబుదపంక్తు లమరె. ౧౫౭

శా. అప్పు ల్వారిధిచేతఁ బుచ్చికొని, కార్శ్యంబైన, మున్నొప్పయ
య్యప్పు ల్దో చనియు న్సవృద్ధికముగా నవ్వారిధికే తీర్పఁగా,
నప్పుణ్యాత్మవిశుద్ధజీవులు నిజాచ్ఛాంగంబులం దోఁచు న
ట్లొప్పారె న్నళినంబగర్భితములై ద్యోచారిశుభ్రాభ్రముల్. ౧౫౮

చ. విశద పయోదవుంఠొరంవేష్టనచే నొకమై నభోమణిన్
లశునపటంబు వొందుట మనంబున నారసి, కాంచి, విష్ణుఁద
య్యృశివతకై పదంబు వలయంబునఁ బావి, యవస్తులోభక
త్కృశతఁ బ్రబోధ మొంది, సిరిఁ గాంచి చెలంగెఁ బయఃపయోనిధిన్. ౧౫౯

ఉ. అంబరవాసు లగ్నిఁ గ్రియకై ద్యుమణిస్ఫటికోపలంబునం
దుం బడయ స్మరజ్జలదతూలపరంపరఁ గొంత పై ఘటిం
పం, బెలుచం జనించి, యొక మట్టున నిల్వక యాక్రమించెఁ గాఁ
కం బరితాప మూన ననఁ గానె మొగి ల్విరియెండ లత్తఱిన్. ౧౬౦

క. కంజహితాస్తోదయముల
సంజకడల, నడుముఁ గప్పు, సంధుల, మి న్నో
ప్పెం జూడఁ బ్రకృతిశబరీ
గుంజానాసాపుభూష కొమరు భజింపన్. ౧౬౧

తే. గూండ్లకై శాలిమంజరు ల్గొనుచు, మూఁగి,
యంబరంబునఁ బఱచు కీరాళి లొప్పెఁ,
బసరుటొండొంటియాకుతోఁ బండఁ బాఱె
ఛేదభయమున నెగసిన చే లనంగ. ౧౬౨

సీ. శ్రీలు దా రోట నాశ్రితపద్మకర్ణికా
కృతిఁ జెవు ల్కమలకర్ణికల మెఱయ;
నతనుసాంథ్యకృద్రతిరేఖ మంచెపై
నడలించు రొద చిల్క వదువుఁ బఱప;
దొగమొగ్గలను వైవ దూర మేఁగమిఁ బెట్టు
చప్పట్లఁ జన్నులు జడలు గదల;
పెడత్రోవ మును చెప్పి, వడి నవ్వ, దిరుగు న
ధ్వగుకోలందినె యపత్రపయు మరల,

తే. నధర రదనప్రసాదంబు నడుగ నోరు
దెఱచె ననఁ బండి ప్రీలి ము త్తెములు తోఁచు
చెఱకు జంఘలఁ బోలమి శిరసు వాల్చు
తాజనముఁ గాచు గోపికారాజి వొలిచె. ౧౬౩

తే. నింగి యత్తఱిఁ దా మహానీల మైన
గరిమకుం దగ బహుతృణగ్రాహి మయ్యె.
ననఁగఁ బరిణత కలమాది యవసరాశి
తతులు గిరు లన నభ్రంకషతఁ జెలంగె. ౧౬౪

మ. ఆయనిష్ఠన్ దవళాతపత్రి దగునయ్యాగంబు పొంగంగ, నం
మ యమిశ్రేణులు రాఁగఁ, బుంగవకకుత్స్థుం డల్ల వర్షాదినా
త్యయరాముండు సలక్ష్మణుం డినున కోజోవాప్తిగా, విల్లు ని
ర్దయతం ద్రుంపఁ, బ్రభగ్నశాల్యవని సీతాబ్ధి గాకుండునే. ౧౬౫

క. మొగిలువిరియెండ వేఁడిమి
నిగుడ, శుకశ్రేణి పసరు నింగి న్నిండన్,
బెగడెఁ బ్రజ. హరితవాజుల
గగనమణిస్యందనంబు గదిసెనె యనుచున్. ౧౬౬

తే. భువి నరఃకైరవశ్రేణి పోవఁదోల,
దివిఁ గనద్గ్రహనక్షత్రదీప్తి దఱుమఁ,
గృష్ణపక్షపువాసి తే కిరులు దనదు
నలుపునను గూడె నన నైల్య మొలసె నభము. ౧౬౭

క. క్రేపుఁ దలఁచి పసి మేయుచుఁ
జేపినపాల్గలయ నెండచేఁ బాంథజనుల్
దూపింపమి కఱుఁ దంపిన
యాపొంగా యనఁగ నదుల నంచలు మెఱసెన్. ౧౬౮

తే. వెదమొనవుకూడఁ బోలేనివెచ్చ గ్రొవ్వు
కల్బ మెదబాఁప వెతలెనో యనఁగ, నెట్టి
కేఱకును గ్రుంగి తెచ్చు అంకెలు నిగుడఁగ
మందగతి గున్కె వృషభము ల్మందపిఱుఁద. ౧౬౯

తే. శరధిజల మెల్ల రిత్తగాఁ గురియ, నుపు
దొక్కఁ బేరిన, నత్తెల్పె చిక్కి పీఁద
గాన నగుచున్న దచ్ఛతచే, ననంగఁ
బఱచు శరదభ్రములమేని పాండువమరె, ౧౭౦

క. శరనిధి మును గ్రోలిన ని
ర్భరజలములు గురిసి, మేఘభావం బఱి, య
క్కరములు కరములె కా, జిగి
నారిమె, ననన్ రవియు మెఱసె, నుడిగెను మొయిలున్. ౧౭౧

క. ప్రాశించిననీ రంతయుఁ
ఛో, శరదభ్రములు మగుడఁ బూరింపఁగ, నా
వేశించెఁ గొలంకుల ననఁ,
గాశప్రతిబింబపటలి కడు నొప్పారెన్. ౧౭౨

తే. కొలనఁ గరిదంపతులు పద్మకళిక లొకటి
కొకటి యీ నెత్త, మకరంద మొలుక, నమరె
నల శరత్పద్మనిలయకు నెలమితోడఁ
గవగ నభిషేకమున కెత్తు కడవ లనఁగ. ౧౭౩

తే. పంక మడుగంటి తేఁటిన బావు లెల్లఁ
బంకములె చేసెఁ గ్రమ్మఱఁ బంకజములు
గళితమకరందయుతరజఃకర్దమమునఁ;
గారణగుణంబు గలుగదే కార్యమునను. ౧౭౪

క. ఒసఁగి రగస్త్యార్ఘ్యములం
గొనరి జను, లార్ద్ర నీరు గ్రోలితి వీనీ
ర్పసికై మా కి మ్మని క
న్నిసరుడుగం గావ నప్పగించెడు కరణిన్. ౧౭౫

క. పరుషాతపతప్తం బగు
ధరణీపాత్రమునఁ బడుట దళ మయ్యెఁ జుమీ
పరిపక్వంబై, యనఁగా,
శరదిందుజ్యోత్స్నారేఖ సాంద్రతఁ గాసెన్. ౧౭౬

తే. వృష్టి లతి నిద్రజెనఁ ద్రావఁ గ్రిందనుండి
తేట నదినీటఁ దనవెంటఁ దేలుమీల
తళుకుతో నాఁచులత దోఁచె వెలికి, జమిడి
వెండి మీ లెక్కు వెంద్రుకవిల్లువోలె. ౧౭౭

క. హంసము క్రౌంచముతొలి తా,
మానసలరుచి వచ్చెఁ దాను మలయము శిఖఁ; బాల్
హంస విఋవ, నీ ర్వెటిచెను,
హంసమున కగస్తి పరమహంసం బగుటన్. ౧౭౮

తే. క్రౌంచ మొకకొన్ని గ్రుడ్డులు గాంచె మింట
నవి యహంసచ్ఛదాచ్ఛాదనానుభూతి
హంసతతు లయ్యెఁ, గా దన్న, నరుణ చూడ
గుప్తభుజగాశనాంతము ల్ముఖులు గావె? ౧౭౯

చ. కలయఁగ వారిదేవతలు గాంచు సరోవరదంభదర్పణం
బులపయి దట్టపుంజిలుము వోవఁగఁ దా శుచిబింబ మీయఁగా
బలె నలువంకలం గలయఁ బాయక తేలుచుఁ బద్మరేణువు
ల్కొలఁకులఁ బాసి పోఁ జెలఁగి గ్రొక్కృతు లిచ్చె మరాళమాలికల్. ౧౮౦

సీ. అర్కమండలి కభ్ర మడ్డ మైనంతనె,
యెఱ మాని మోముబి ట్టెత్తి చూచి
ఘుముఘుమధ్వని గాలి గుహఁ జొరఁ, బులి యొకం
చుక యెత్తి కని తలంచుకొని వంచి;
నిమ్నవ్నకేతకి నేత్రాంబు వొత్తి, భే
కపుఁదెంకి పడియచోఁ గర్ద మొగ్గి;
కేకకుఁ ద్యత్రివనతగ్రీవ మై రాక యొ
క్కిం తార్చి, వాత నేమేము కమిచి;

తే. వెకలు బీతెంకకును శరద్వృక్ష మీఁగి,
వార్షికమె యెక్కు, గ్రోచి నివ్వంకఁ బక్ష
తులను నివురుచు, వెక్షిచూపుల నురంబు
కెలఁకులఁ గనుంగొనుచుఁ గానఁ గేకు లుండె. ౧౮౧

క. వెలుతు రస లంటి యెండియు,
లలి, విప్పమిఁ, జెనక, శిఖికలాపము వని వ
ర్తిలెఁ, బర్హస్యుఁడు నటన
మ్ముల మెచ్చి మెఱుంగుఁగాసె ముద్రించె ననన్. ౧౮౨

సీ. చక్రస్తనప్రకాశమునకు ఫేనంపుఁ
గొం గిడి గొనగొనఁ గోళ్ళ గొణఁగి;
యశ్మనితంబులు హంసహారమును బ
రాగరేఖాస్వర్ణరశనముగను

జలశాటిపులినంపుజఘనంబుపై జాఱ
వ్యస్తవేతసభుజన్వస్తిక మిడి,
తనిమితో వెచ్చనై తటశరత్ప్రతిబింబ
హాసాళి బాష్ప ముచ్ఛ్వాసములకు

తే. నగుచుఁ, జెందొవకంటను నలిగి. త
లంటు కైయెత్తు పదనతి నలర, కువల
మధుపహరి నద్దిఁ జెంచి పై మగతనముల
నొక్కెఁ శలఁ గూడుము స్రవంతు లుబ్బు వెనిచెం. ౧౮౩

## యామునప్రభుని దిగ్విజయము

వ. ఇట్లు శరత్సమయం బెనంగిన నంగీకృతక్షత్రియధర్మం బగుట గావున దిగ్విజయ యాత్ర ధర్మం బని యానీతబలషట్కంబుగా నాకృష్టసామంతరాట్కంబుగా వెడలి. ౧౮४

మహాస్రగ్ధర

గజఘోటస్యందనాశీకబళితధరణిం గ్రాదవేయాధిరాబ్ధ్యా
ర్ధజరత్నశ్రేణు లంతర్మఖులసవతులై త్రుగ్గఁ బాదాతకుంత
ధ్వజవాతాఘాతఘూర్ణద్వనధులరవము ల్వాద్యము ల్మెఱుఁగాఁ, ద
ద్ద్విజరాజస్యందు విద్విడ్విదళన మనిఁ గావించె దిగ్జైత్రయాత్రన్. ౧౮౫

క. జన్నములు చేసి, దానము
లం నానాదేశవిప్రులం దనుపుచు నం
పన్నత ననిశము బహుంభో
గోన్నతుఁడై, యాదే మఱచి యుండె నశంకన్. ౧౮౬

వ. మఱియు నతని రాజ్యంబునఁ గసవుఁ గఱచి చేయెత్తి మొఱపెట్టుట కరుల యంద, యట్టట్లువడ మెడఁ బట్టి త్రోయుట వెడవెడం బోవుపల్లవులం బంపువ ...ంటులకు నింటికిం దెప్పపణ్యాంగనాభ్రాతల పరిహాసచేష్టలయంద; నున్నమె...ము బట్టుకారులంబట్టుపయి సౌధసౌవర్ణభూషాదినిర్మాణంబుల యంద; కానెకట్టుటయుఁ గత్తిదాల్చుటయుఁ గృకవాకుల కలహంబులయందు; యతుల్య ...పల నాపిఘర్షణా దోషంబులు జాంబూనద పరీక్షాములయందు; యేదేసియుం గన్నువేయుట మృదంగాదివాదిత్రంబులయంద; ధాతువాదంబులు

తఱచగుట శాబ్దికులయందు; కాక, యితరస్థలంబుల లేకుండ రాజ్యపరిపాల
నంబు సేయుచుండె. ౧౮౭

తే. తత్పితామహుఁ డైననాథముని శిష్యుఁ
డైన శ్రీపుండరీకాక్షుననుఁగుశిష్యుఁ
డైన శ్రీరామమిశ్రాఖ్యుఁ డార్తిఁ దనదు
పరమగురుపౌత్త్రునకు నిట్టిబంధ మెట్లు ? ౧౮౮

వ. మోక్షసామ్రాజ్యంబు మఱచి సామ్రాజ్యంబునం దాసక్తుఁ డయ్యె; నట్టి
మహాత్మవంశంబునం బుట్టినట్టి యితం డిట్లగుట యతివ్యతిక్రమంబు. ౧౮౯

సీ. వృషశైలఝురవారిఁ ద్రిషవణస్నానంబు
సల్పఁ గావించి, యాహ్నికముఁ దీర్చి,
యేకాంతగుహతత్తటీకుశాసనమున
నుండి, లక్ష్మీశాంఘ్రిపుండరీక
మంకురత్పులక హర్షాశ్రువై దహరపు
ష్కరమున భావించి, సవిత దిరుగ
యజ్ఞోపవీతపద్మాక్షమాలికలతో
యోగపట్టికఁ గూడి యురము మెఱయ,

తే. శౌరిఁ బద్మిణీధవాస్తవ్యుఁ గొలిచి,
సతియు నాలర్కశాక మంచితము వండ,
నిల్ముకుందున కర్పించి. వేల్మిఁ దీర్చి,
యిట్లు తనుయాత్ర నడపు మున్నితనితాత. ౧౯౦

క. తొడఁబడి, విషయాతురు నవి
విడు మనియెఱుకం బెఁ గతిదె వేఱే పగ ? నే
ర్పడరఁ గథామల నొకవెం
బడి దోఁపం బలికి మైత్త్రిఁ బాపుట యొప్పున్ ౧౯౧

క. వసుధం బుత్త్రాదికదు
ర్వ్యసనములైనను దండ్రి వారించుటకున్
వసపడ దఁట; మఱి రాజ్య
వ్యసనము వారింపఁ నెంతవాఁ డెవ్వఁడున్ ? ౧౯౨

ఆ. నల్ల గ్రోల నిచ్చి మెల్లనె చివ్వంగి
నోటి జింకఁ దివియుఁ నేరు పొదవు
వేఁటకాఁడువోలె విషయాశివలనఁ ద
త్తృష్ణఁ దీఱ నిచ్చి త్రిప్పు టొప్పు. ౧౯౩

వ. కావున, నట్లయిన నితని నింక నుపేక్షింపరా; దుపాయంబునఁ జొచ్చి యొక్క రీతిం ద్రిప్పవలయు, నుర్వి నాహార దోషంబు విజ్ఞాననాశంబునకు మూల కారణం; బని వితర్కించి. ౧౯౪

క. ముల్లు దలకొనని నవకపుఁ
బల్లవములతోడ ముక్తిభామ చెవులకుం
బల్లేరుఁబువ్వులగు పువు
లుల్లసిలు నలర్కశాక మొదుగుగఁ గొనుచున్. ౧౯౫

తే. తెచ్చి, యొక వైష్ణవుఁడు గానుకిచ్చె, ననుచు
బానసపు బాపలచేతఁ బంపుటయును,
నతఁడు ప్రియపడి వండించి యారగింపఁ
దెచ్చు నిచ్చఁ, గొన్నాళ్లిట్లు తెచ్చుచుండ. ౧౯౬

వ. ఒక్కనాఁ డతండు భోజనసమయంబున సకలశాకాస్వాదనంబు సేయుచువచ్చి, తచ్ఛాకంబు నంజుచుం దలంచుకొని, 'యేత దానేతయగు భాగవతు భోజనానంతరంబ మమ్ముం గాన్పింపుం' డని పలికి, పాణిపాద ప్రక్షాళ నాచమ నానంతరంబ గాన్పించుకొని, నమస్కరించి, వచ్చిన ప్రయోజనం బడుగుటయు, నతం డిట్లనియె. ౧౯౭

క. "మీ పెద్దలు గూర్చిన ని
క్షేప మొకటి సహ్యజాత సింధు జలాంత
ర్ద్వీపమున నుండ నీకుం
జూపంగా వచ్చితిని వసుమతీనాథా. ౧౯

క. నా కేటికి నిక్షేపము
నాకు, నిధియు నాకరంబు నరనాథుల సొ
మ్మే కాన విన్నవించెద,
నాకర్ణింపుము తదీయ మగువిధ మెల్లన్. ౧౯౯

సీ. స్ఫుటల మణు ల్గాఁల కాంత మై శ్వేత మై
నట్టి[తాఁ చొక్కటి చుట్టియుండు;
రక్షోగృహీత మన్మథ తొల్లి గల, దది
పొలయ దం దే డాఱు నెలలు గాని;
యేపాటిబలి యైనఁ జేపడుఁ బ్రాణిహిం
సాదిపూజనముల కానపడదు;
తనవెలుం గొగి నిరంజనదృష్టికినె లక్ష్య
మై యుండు నయ్యె నింతంత గాదు;

తే. రత్న మొక్కటి పై ననర్ఘంబు మెఱయుఁ;
గలదు పద్మంబు శంఖంబు; పలుకు లేటి
కక్షయ, మనంత, మాద్య మేకాంతమందు
భూవ, నీకొక్కనికె కాక చూపరాదు". ౧౬౨

వ. అని విన్నవించిన నంతసించి, సేనాసమేతుండై యతండు మున్నుగా శ్రీరం
గంబున కరిగి కావేరీచంద్రపుష్కరిణులఁ దీర్థం బాడి రంగనాథుని సేవించి
సాభిప్రాయంబుగా నతనిం గటాక్షించిన నతం డిట్లనియె. ౨౦౧

క."మీ పెద్దలు గూర్చిన ని
క్షేప మ్మిది గొ"మ్మంచు శ్రీరంగపతి
శ్రీపదయుగ్మముఁ జూపిన
నాపృథ్వీపతియు హతనిరస్త్రభముఁడై ౨౦౨

వ. గక్కునఁ దనపూర్వదశఁ దలంచి యిన్నాళ్ళు దన ప్రమాదంబునకుం బరమ
నిర్వేదన నొంది 'నీ వెవ్వండ ?' వనుటయు, 'నే మీ పితామహుండగు నాథ
ముని ప్రశిష్యుండ; నయ్యోగివరుండు భావి భవజ్జన్మం బెఱింగి భాగవతవతం
సుండవగు నీచేత నివ్విశిష్టాద్వైతంబు సకలభూతహితంబుగా వెలయంగలయది
యని నిశ్చయించి, నీకు ద్వయం బుపదేశింపు మని, తన శిష్యుండగు పుండరీ
కాక్షున కుపదేశించిన, నతండు భోగాసక్తుండ వైన నిన్నుపాయంబున దెలిపి,
నీ కుపదేశింపు మనుటయుఁ, బనివింటి,' ననిన, సాష్టాంగంబుగాఁ బ్రణ
మిల్లి, యతనిచేతం బంచసంస్కారసంస్కృతుండై, యంత నిలుపక తురీ
యాశ్రమంబునకు రాఁగలవాఁడై స్కంధావారంబునకు మగిడి వచ్చి, కుమారునందు

రాజ్యభారంబుఁ బెట్టి, బంధుమిత్రామాత్యసమేతం బగు **బలచతుష్టయంబును**
ప్రకృతివర్గంబును నతని కొప్పగించి యిట్లనియె. ౨౦౩

## రాజనీతి

క. 'ఏపట్టున నినువక ర
క్షాపరుఁడవు గమ్ము ప్రజలచక్కి; వివాదు
ల్గూపెట్టిన విని తీర్పుము;
కాపురుషులమీఁద విడకు కార్యభరంబుల్. ౨౦౪

తే. రాష్ట్రవర్ధన మెదఁ గోరు రాజు మేలు
రాష్ట్రమును గోరు; దానఁ గార్యమె యనంగ
రాదు; బ్రహ్మోత్తరము లైన ప్రజల యేక
సుఖముఁ గోర్కిఁ దదంతరాత్ముం డొసఁగఁడె ? ౨౦౫

ఆ. ఉజ్జ్వలయు నృపతి, కాభీరభిల్లాది
కంపకోల నూల నాజ్ఞ చెల్లు
నంట; సార్వభౌముఁ డైన భూపతి యాజ్ఞ
కెల్ల వారుఁ దల్లడిల్ల వలదె ? ౨౦౬

క. దుర్గము లాప్తద్విజవర
వర్గమునకె యిమ్ము; దుర్గవ్రతతి క
త్యర్గళ ధరాధిరాజ్య వి
నిర్గతసాధ్వసత పొడమ నిలుపకు కొలఁదిన్. ౨౦౭

ఆ. మొదలఁ బెనిచి, పిదప గురియింత, నెవ్వాఁడుఁ
దనదు తొంటిహీనదశఁ దలంపఁ,
దలఁపుఁ; గాన శీల మరయుచుఁ గ్రమవృద్ధిఁ
బెనిచి, వేళవేళఁ బనులు గొనుము. ౨౦౮

ఆ. అనభిజాతుఁ, గీకటాలయు, నశ్రుతు
నలుకు మాని బొంకు పలుకువాని,
నాతతాయి, గడును, నన్యదేశ్యు, నధర్ము,
విడుము విప్రు నేల వేఁడితేని. ౨౦౯

క. తక్కుము మిగులఁ బథిచ్యుత
వక్కణవర్జితులఁ; దొల్లి భ్రష్టగు విప్రుం
డొక్కండు దలుగఁడె ప్రోఁచిన
కొక్కెరమై నొక్కపూఁట కూటికిఁ గాఁగన్? ౨౦౦

చ. చదివి యధర్మభీతి నృపశాస్త్రవిధిజ్ఞతల న్వయస్సు దె
బ్బదిటికి లోను నేఁబదికి బాహ్యము నై యరుజన్వపూర్వులై,
మద మఱి రాజుప్రార్థన నమత్యతఁ గై కొని తీర్చు పాఱువా
రొదవిన నంగము ల్మిగుల నూర్జిత మౌటకుఁ బూఁట సాలదే, ౨౦౧

వ. అట్టి మంత్రివర్గంబు దొరక దేని. ౨౦౨

శా. నీతిం దాన తలంచి చేయఁ బని గానీ కాకపోనీ, బల
ప్రాతార్థాధ్యత నెమ్మి నంక కొనుఁ బ్రోవన్మంత్రి యంచుం గుణా
తీతుం, గుమ్మడికాయ యంత యగుమ్తెం బై మనం బేర్పు. న
ట్లే తా నాతనిచేతిలో బ్రదుకువాఁడే యౌఁ జుమీ మీఁదటన్. ౨౦౩

క. ఒక్కనివిరివికినె దొర
లెక్కండ్రే, నొక్కనొకని వెంబడి నసుఁగు
లెక్కండ్రు నిలువఁ బను లగుఁ;
గక్కనము గుదింపఁ; బెంపఁగాఁ గాకుండున్. ౨౦౪

క. ధనముఖ్యము కేవల మే
వనియుం గా, దాస్థ గలిగి పలువురు ప్రభువుల్
పనిసేయక, తద్వశ్యం
బువకు నలోభాన్నృశంస్యముల్ బుతముఁ జెలుల్. ౨౦౫

క. భాండాగారహయాద్యము
లుండియు నను వగు మనుష్య లొదవమి నవియున్;
మండలి నవయ నరి కొదిఁగి
యుండిన సింహాసనంబు లుర్వి న్వినమే? ౨౦౬

తే. బాహుజాంఘ్రిజ ముఖవిదంబనకు నయినఁ
గొలిచి మను విప్రధర్మంబు దెలిసి యైనఁ;

బూని సంకష్టముల నిల్పుఁ గాన; దఱచు
బ్రాహ్మణునిఁ బ్రభుఁ జేయుట పతికి హితము. ౨౧౭

ఉ. ఆయతికాని కీను మమరాలయముఖ్యము, లాతఁ డర్థతృ
ష్ణాయతుఁ డై నిజోర్వి నగునష్టికిఁ దద్ధనముం దొరల్చి, రా
జాయతనంబుఁ జేర్చు; మఱి యట్టి దపథ్యము, కాన నొంటిగాఁ
డే యధికారి గావలయు, నించుక తిన్నను వాఁడె రూపఱున్. ౨౧౮

చ. మును దనసీమ చేసికొని, మల్లిడి, గుద్దట వెండి చేనిమె
త్తనకయి పేరు వెల్లఁకియుఁ ద్రవ్వెడు కర్షకునట్లు, శత్రుతో
నెనసియ యైన దుర్గబలమే కొని యైన, నిజాత్మ చింత లే
క నెగడఁజేసి, లోన మఱి కంటకశోధనఁ జేయు టొప్పగున్. ౨౧౯

క. మొదలనె యెరుదలకానిం
జెదరంగా నాడ కాత్మఁ జింతింపు; పదిం
బదిగ మృష యేని మఱి విడు
ముదస్తుఁగాఁ గాక యుంట నొక్క మతమునన్. ౨౨౦

క. ధరణి నసాధ్యనగాటవు
లిరవుగ భూపీత సేయు నెఱుకుల పొరుగూ
ళ్లిర వగు నస్థిరశూరుల
కెరవుగ నిచ్చునది, మిథము నెట్లయిన నురున్. ౨౨౧

వ. విశేషించియు నప్పార్వతీయబలంబు లోనం గూడకయున్న రాజునకుఁ బ్రజా
బాధ దఱుఁగ; దెట్లేని బెదరు వాపి వారలం జేకూర్చుకొనవలయు; నవిశ్వా
సంబును విశ్వాసంబును, నలుకయు నెలమియు, నతివైరంబును నత్యానుషా
ల్యంబును, నల్పులగుట నల్పంబునన యగు; నె ట్లంటేని. ౨౨౨

శా. విల్లుం దానును భిల్లుఁ డొక్కఁ డరుగ, న్వెం దింక దుగ్ధాన్నమున్
భిల్లుం డన్యుఁడు వెట్ట, నారయుడుక న్వీక్షించి, దొబ్బించు వాఁ
డెల్ల న్వమ్ముగఁ జేసి, త న్ననువ రా, నెందేఁ దెగం జూడఁగా
నుల్లంబై, 'చన నంపు, నార చెడు' నా, నూహించి పో నంపఁడే. ౨౨౩

క. ఆపాలకూటనే నిజ
మేపాటియుఁ దవ్వ రాడిరే; నెరనునఁ గొం.

తేపాటి గన్న సలుగుదు;
రివని యెం తనక వెడఁగుఁబెద నాటవికుల్. ౨౨౪

తే. ఆటవికవశ్యకలన సత్యమున, వైరి
మనుజపతిమైత్రి దూతసమ్మానమునను,
గూర్మి దఱి భృతిఁ గాల్వురకును. సపారి
తోషికవుసేవ నెలమి రౌతులకుఁ గలుగు. ౨౨౫

క. మే లగుఘోటకమును శుం
డాలంబును నాప్తసుభటునకె యిమ్ము; తఱి
న్మే లగుమెలవున మందురఁ
బాలింపుము; దొరలపాలు పఱుపకు మేపుడున్. ౨౨౬

తే. కార్య మొక్కఁడు గనిన మాత్సర్యమున నొ
కండు గా దని ఖండించుఁ; గన్నెఱింగి,
యిరువురను గా దనక కొల్వి విరిసి, మీఁద
నల్లవాఁ డెన్నినది సేయ నగు శుభంబు. ౨౨౭

క. వగ వెలిఁ గొని, లో దన్యులఁ
జిగిరింపఁగఁ జేసి, నృపతి చిక్కువడఁ బను
ల్దెగి సేయక, తారే ది
క్కుగ నడతు రశంక నల్లుకొని దుస్సచివుల్. ౨౨౮

క. ఇప్పింతు రాత్మవశులకుఁ
దప్పింతురు పరుల, కార్చి తప్పింతురు, 'రా
జిప్పగిదివాఁడె' యని వే
చెప్పినఁ బెరవారు నమ్మి చేరకయుందన్. ౨౨౯

ఆ. వాఁడిఁ బొదలు జఠరవైశ్వానరుఁడు గఫ
ప్రముఖదోషయుక్తి బలిమి చెడిన,
వెలి మహౌషధంబు బల మిచ్చుగతిఁ, బ్రతి
సేయ, వాఁడిమదముఁ జెఱుచుఁ బరుఁడు. ౨౩౦

వ. వారిమిగిలి ప్రతిసేయనెట్లం టేని, ౨౩౧

క. భండారముతో హయమద
శుండాలఘటాళి దనదు సొమ్మై పోగా
నుండిన, నాతఁడ వాయఁదె
పండితుఁడును బిరుదునైన పతికిని బయలై. ౨౩౨

క. కడుపున నొకకిడి దఱిఁగినఁ
జెడఁ జూచుటె కాక పతికిఁ జెలియుం గలఁడే?
ఒడి దండ విడువఁజెల్లునె?
నడప వలయు నేర్చినట్లు నమ్మకయె కృపన్. ౨౩౩

చ. ఒకటికి రోయకుంట గను మున్నవియుం, ద్రుపదుండు మారణే
ష్టికిఁ బసిఁ జూపి వేఁడ మునిసింహులఁ డొకండు తమన్న వేల్పుఁ? బం
డొకఁ డపవిత్రభూమిఁ గని యొల్లక యేఁ జనఁ దా గ్రహించె రో
యకనియెఁ. దాన నల్లెఱుఁగ నౌఁ. జనుసర్వముఁ గాన శక్యమే? ౨౩౪

క. పేఁ దెకరునఁ గి దెన్నిన
వాఁ డని, జయ మైన, హింస వదలి కొనుము శ్రీ
పోఁడి; యహి యేమి గొలఁ బ
ల్వాడి సెడిన, నట్టిదయకు వైరియు నమ్మున్. ౨౩౫

తే. దేశవైశాల్య మర్థసిద్ధికిని మూల,
మిల యొకింతైన, గుంటకాల్వలు రచించి,
నయము పేదకు నరిఁ గోరునను నొసంగి,
ప్రబలఁజేసిన నర్థధర్మములు వెరుఁగు. ౨౩౬

తే. ప్రజ నవసి చన్నఁ బిలువ, కప్పనులఁ గొలుచు
నమ్మి, యిండ్లింధనఁబుల కాయె, ననెడి
కలని నక్కైకన యధికారిగల నృపతికి
నేడు దీవులు గొన్న సమృద్ధి లేదు. ౨౩౭

మహాస్రగ్ధర

ఉరవౌదాగంబు భోగం బుభయము నొకపా లుగ్రసేనావనార్థం
బిరుపా ల్బండారుబండారిలు చొర నొకపా లిట్లుగా నాయ మొప్పం,

జరదృష్టి న్వైరిపక్షేక్షణము సచివపక్షస్వపక్షేక్షణంబుం
ధరణీనాథుం డొనర్పం దగుఁ, దగుఁ దునమందనక్కరాశి న్నిజోర్వి౯. ౨౩౮

క. లాలన నారక్షులగమి
నేలి, తెలిసి ప్రచ్ఛ, నాజ్ఞ యిక కతఁడు చెలం
బో, లాఁతి నిడ, నయశ మెం
తే లేవదె శూలవృథువణిజ్న్యాయమునన్. ౨౩౯

చ. ఎఱుఁగ నగు౯ స్వశక్తి నవనీశుఁడు నాలుగుపాళ్ళ మూఁడుపా,
ళ్లెఱుఁగక మోచినట్టివని కిష్టసుహృత్తతి దెల్ప నొక్కపా.
లెఱుఁగ నగు న్నయాఢ్యమతి, నిట్లు నిరాగ్రహుఁ డైనఁ జేయు నె
త్తఱివిపదుగ్రదండపరతంత్రుఁడు గాక చిరంబు రాజ్యము౯. ౨౪౦

తే. క న్నొకటి నిద్ర వోఁ బెఱకంట జాగ
రంబు గావించు భూరుహాగ్రంబుమీఁది
యచ్ఛభల్లంబుగతి భోగ మనుభవించు
నెడను బహిరంతరరులపై దృష్టి వలయు. ౨౪౧

ఉ. అక్షరపక్షపాతమున నర్థము నూళ్ళ నొసంగ, నుబ్బున౯
భిక్షుజటాధరాదికులు భిన్ననిజవ్రతు లౌదు; రైన దు
ర్భిక్షరుజా శిశుచ్యుతులు పెక్కగు; భక్తియ చాలు, గానఁ ద
త్ప్రిక్షుభితత్వ మేయఘముఁ దార్పదు, శంకఁ దలంగు మయ్యెడ౯. ౨౪౨

క. మును వార్త్రయవిజ్ఞా
పన కోర్వము వధ్యకోటిపట్టునఁ, జెవరం
దన కవ్వుడె కీ డగు నను
జనముం బట్టుటకు మునుపె శత్రుమ చాలు౯. ౨౪౩

క, శూరాలాపములకు నతి
శూరుఁడు దా నయ్యు నృపతి సోఁ కోర్వఁ దగు౯;
వా రుబ్బుదు రందున, నిజ
శూరత దొరలందుఁ గనుటనూ కార్య మిల౯. ౨౪౪

శా. రేవు ల్మావు మతంగజంబును మణిశ్రీఖండముక్తాదియు౯
రా. వాణిజ్యము పెంచి యేలఁగ నగు; న్వర్షంవులెవ్వ౯ గుజ్జ౯

హావళ్ళన్ దిగఁ నన్యభూప్రజల రా జాయాయిజాత్యోచితిన్
ద్రోవంగాఁదగుఁ ; దోఁట దొడ్డి గను లావు ల్పూఁడఁ బంపం దగున్. ౨౪౫

ఆ. పదను వచ్చుదాఁక నవరాధిపై రోష
మాఁగి చెఱుపవలయు పదను వేచి,
లక్ష్యసిద్ధి దాఁక లావున శర మాఁగి
కాఁడ విడుచు నంపకాఁడుపోలె. ౨౪౬

శా. పోషం బోలు లఘుప్రయాణత దినంబుల్గొన్ని, యొండొంట నే
కా వైరిక్షితి, కఁబువు ల్వెఱద రాఁగా నిల్చు జాలుంబలెం,
ద్రోవన్ సైన్యము గూడ; వైరి బలసాంద్రుం డైనఁ బూజాదులం
బోవం బోలుఁ, జరోక్తిచేత నసదేఁ బో కావరింపం దగున్. ౨౪౭

చ. ద్రవిణము నొవ్వఁ గొంట, నొఱ ద్రాబలతో నిడుచుంట, భూమి గొం
తవలికి విచ్చుచుంటఁ బ్రథమాపతఁ జూడక శంక నుంట, లోఁ
బోవయు నృపాశికై యభయము న్మణిభూషలు గుప్తిఁ బంపిఁ, భూ
ధవుఁ డరియం దిడం దగు భిదం, దనయం దివి మాన్పుకోఁ దగున్, ౨౪౮

క. అహితుఁడు వేఁడిన, నేలెడు
మహి సగమే నిచ్చి, తెగనిమైత్త్రి గొని, విభుం
డహిభయము మాన్పికోఁ దగు;.
నహిభయ మహిభయముకంటె నధికము గాదే. ౨౪౯

చ. పలుకులు వేయు నేమిటికిఁ ? బార్థివుఁ డాత్మభుజాభృతక్షమా
తలమున [1] గుట్టుకీడు బహుధా యరయించి, యడంచి చంచలా
త్ములగమిలో మెలంగు పురుషుండును బోలె నశంక నించుచున్
మెలఁగఁడ యేని, రాజ్యఫలమే యది ? రాజ్యము దుఃఖలబ్ధికే ? ౨౫౦

తే. బెదరి చేరని బలియుని బిగియఁ బట్ట
కతనిమైవడినే వచ్చి హత్తఁ జేత
క్రమము, వెనఁగెడు బలుమీను త్రాటఁ జేదు
నొడ్డుగాలంపువేటకాఁ డుపమ గాఁదె ? ౨౫౧

---

1 ఁగుట్టు పేడు.

సీ. దండపారుష్యంబు, కొండెంబున నతర్క,
మరిసంధి కెడయీక మరలఁబడుట,
యవలి తప్పెన్ని కన్న విదేశ్యుఁ జెఱచుట,
ప్రతిప్రవర్తకున కే ర్పడఁగఁ జేఁత,
జను నవిశ్వాసంబు గనుఁగొని మెలఁగుట,
విశ్వసనీయుని వేర్పఱుచుట,
మోమోట మంత్రంబుచో మిక్కిలి డుకొంట,
మంత్రభేత్తకు నాజ్ఞ మఱచియుంట,

తే. వింత పుట్టినఁ గనుగల్గి చింతసేయ
కుంట, మాన్యులపట్టున నొక్క చూపె
చూడకుంట, విహీనులఁ గూడుకొంట,
వ్యసనియై యుంట, చలముంట, వలదు పతికి. ౨౫౨

క. త్రివిధోత్పాతము లొదవిన,
నవనివిభుఁడు విడువవలయు నధికద్రవ్యం
బవనీసురముఖ సురముఖ
పవనసఖముఖముల భుక్తిబలిహోమవిధిన్. ౨౫౩

ఉ. స్పర్ధ పరస్పరంబు దొరపట్టున యోధునిపట్టున న్నృపుల్
వర్ధన మొందఁ జేయఁ దగు: వారిహితాహితచర్య లొంద వం
తర్ధి; మిథోవ్యథావహ హిత ప్రథమానసమానతాప్రథా
ధూర్ధరతామనం బగిలి ద్రోహపుఁజింతఁ దలంప రేమియున్. ౨౫౪

[illegible] [illegible] డెందునేఁ దగదు తా[illegible]న, నూఱిట కొక్కనిం దగుం
[illegible] [illegible]రెంచి పంప. నరి దుర్గముచేఁ జెడఁ, డాతఁ డర్థభూ
క[illegible]తు [illegible]ర్తి లేక కొఱగాఁ, డటు సేయ ద్విజాన్యుఁ డక్కడున్
నెరవ[illegible]. నాతఁడున్ వలయు, నిండినదుర్గబలోర్వి యీఁ దగున్. ౨౫౫

క. అనవు [illegible] గడి దేశములవి
దనము [illegible] గాఁ బెంపు; మాత్మ ధరణీస్థలికిన్
నడుమ [illegible] పొళ్ళుపొళ్ళు గఁ
బొడివి [illegible]ము దన్యుబాధ పొందక యుండన్. ౨౫౬

చ. క్షమఁ గురుమన్నెపుం గహనచారి జనంబెఱ దోషదృష్టి కు
ద్యము గడుఁగంగఁ బూన్కి; దెగ దల్గిన సర్వము: బాస పీగి వ
శ్యముగ నొనర్ప దాడి కగు: నొ గడి కొల్లలకు; న్మతాపరా
ధమును సహస్రదండము నతర్క్యము సర్వము నేలువానికిన్. ౨౫౭

తే. సింధుర మహాశ్వముఖ్యము ల్చేర్చు దొల్
దీవి వణిజుల కూళ్లు సద్గృహములు పురిఁ
గొలువుఁ దేజంబు వెల మేలు గలుగఁ బ్రాఁత
వారిగాఁ జేయు, నరి నవి చేరకుండ. ౨౫౮

తే. గడి నృపులరాయబారులయెడఁ గొలువుఁ
సరసల్లాపములు రాజు సలుపవలయుఁ;
గార్యఖడ్గము లనుచరు ల్గానఁ బలుక
వలయు; నవి మైత్రిఁ దాఁ దేలఁ బలుకవలయు. ౨౫౯

తే. తా నవంబుగ దొరఁజేయువాని మంత్ర
మునకు వేగమె లోఁజేయఁ జనదు; వాఁడు
క్రొత్తమన్నన రహి నను(గులకుఁ జెప్ప,
నయిన నదిచేదు, మఱి వాఁడు నడఁగుఁ గాన. ౨౬౦

సీ. హితబహుశ్రుతధర్మరతశూరతాన్వపూ
ర్వతల మన్ద్విజుల దుర్గముల నిలిపి,
పులిజున్న మొదలుగాఁ బురుషాయుషావధి
కం దుంత నవరణ ల్పొందుపఱిచి,
చేమంత యైనను సామంతకోటికి
మితము దప్పక యుండ క్షితు లొసంగి,
యాయాధికవ్యయా నధికంబునుం బ్రజా
విరుజంబుఁ గాఁగ బండరువుఁ గూర్చి,

తే. క్షీణరిపుధాత్రిఁ జరదృష్టి చేతఁ జూచి,
బకహరగతిగ్రహించి, తాఁ బ్రజయు నొవ్వ
కయ పగఱగాత్రములనె చీకాకుపఱుచు
నృపతి డెందానఁ జేయిడి నిద్రవోవు. ౨౬౧

క. ఎచ్చో గజఘోటక్రయ
తచ్చర్వణసుభటజీవితద్విజసురపూ
జోచ్చనిజభోగముల కగు
వెచ్చము వెచ్చంబుగాదు విత్తంబునకున్. ౨౬౨

ఆ. ప్రతిన వఱుపు వైరిపట్టున నృపతికి,
దండువెడలఁ దీఱకుండుఁ దీఱుఁ;
గాక యుండియుండి కాలాంతరమున నోఁ;
గార్యకాఁడొ యంకకాఁడొ నృపుఁడు. ౨౬౩

క. పోరానిపట్లఁ బోడుచుట
వైరిబలము దిరుగ జయమొ స్వర్గమొ యగు; నా
నారూపయంత్రతత్పరి
కారాదులపట్లఁ బ్రజనె కవియింప నగున్. ౨౬౪

చ. మనమున కొండు రెండు మఱుమంత్రముల న్వరిపోవఁ జెప్పినం
జనపతు లాతనిం బిలువ సాగదు: రాగతి సారెఁ బిల్చిన
చ్చనవునకే ధనాదిఁ గొని సంగతి గానివి క్రొవ్వి చేయఁ జె
ప్పు: నృపతి దద్రహశ్చరితముం జరుచేఁ బరికింపఁగా దగున్. ౨౬౫

క. గడివాఁడు చెడునయేఁ దగుఁ
జెడఁ జేయుట; చెడఁడయేని చెల్మియె తగుఁ; బై
గడివాఁడే పనికగుఁ దన
గడి వాఁ డరియైనఁ, దనకె గడి కావఁబడున్. ౨౬౬

తే. రాష్ట్రి మెరియింపు, కొనుము దుర్గములు, తదవ
రోధ మగపడ్డఁ బుట్టింటిరూఢి నెరపు,
వరుసములు త్రదివులరాయబారు లెదుటఁ
బలుకకుము, సంధి యొకవేళ వలసియుండు. ౨౬౭

ఆ. అభిచారి ఘనగరాంబుదూషితరుజ్ని
రంతరాద్రిగహనదుతురోగ్ర
కీకటోర్వి మేరుగిరిసమార్థము వచ్చు
నేని జొరకు, పంపె యిటుము కొనఁగ. ౨౬౮

క. రాణింపఁ బలి తనపని
జాణై కొనుఁ. గొలుచు సంతసపుఁదటిఁ, దొలఁగుం
బ్రాణ చెడఁ గవుడుమానివి:
నాణె మెఱుఁగ బచ్చ గాఁగ నరపతికిఁ దగున్. ౨౬౯

సీ. తజ్జ్ఞమండలిఁ గూర్చి, ధాతువుల్ దెలిసి, హే
మాదులఁ గొని, ప్రకృత్యనుగుణాల్ప
జీవనాహృతులచేఁ జెలఁగి, మహాబలో
ద్రేకంబు మర్దన రిత్తఁజేసి,
స్నేహార్ద్రిఁ దగుచు నశేషంబుఁ బోషించి,
నరవర్గములతప్పునరణు లుడివి,
సతతద్విజప్రతిష్ఠాశాలియై బలి
యించుపట్టులు బలియించి, పలుచఁ

తే. జేయుపట్టులు పలుచఁగా జేసి తేజ
మెనఁగ శోధన మఱవక యెనఁగ వలయు
సాంగరాజ్యమొకెత్తుగ స్వాంగరాజ్య
మొక్కయెత్తుగ నృపతి యాయుష్యపరత. ౨౭౦

సీ. సౌఖశాయనిక భిషక్పూర్వకము కల్య,
వేళఁ గార్తాంతిక ద్విజుల గోష్ఠి,
జాము వోవ నమాత్య సామంతపూర్వకం
బర్థార్జనస్థకాయస్థగోష్ఠి.
దినమధ్యమమున మర్దనమల్లపూర్వకం
బగుసూదసూపకృన్మృగయుగోష్ఠి.
యవరాహ్ణమున దేవతార్చనాపూర్వకం
బార్యధర్మాధికృద్వ్యతులగోష్ఠి,

తే. భుక్తిపీఁఠ విదూషక పూర్వకము పు
రాణకవిగోష్ఠి. చారపూర్వకము సంజ
జాము గాయకగోష్ఠి, నిశన్ సుషుప్తి
పూర్వకము ప్రేయసీగోష్ఠి పొసఁగుఁ బతికి. ౨౭౧

క. హితులు హితాహితులు సదా
హితులునునై రాజునెడల నిటు త్రివిధమునన్
క్షితి ననుచరు లుందురో సం
తతమున్; మఱి వారిఁ దెల్పెదన్ విను మనఘా. ౨౨౨

చ. హితులు భిషగ్గ్రహజ్ఞబుధబృంద కవీంద్రపురోహితుల్ హితా
హితులు ధనార్జనాదినృపకృత్యనియుక్తులు వెండి కేవలా
హితులు దశావశాప్తితసమృద్ధిరమాహరణేచ్ఛు; లౌట నా
హితమును నట్లు గాఁ జతుర వృత్తిఁ జరించుట నీతి జేనికిన్. ౨౨౩

ఆ. పాత్రభూతు లెన్న బరికించి. యతఁడు
గకయు నొకఁడు సెప్పకయు మునుపుగఁ
ఒనసపండ్లు దిగిన పరిగ, స్వప్నము గన్న
నెఱిగ, నొసఁగి వెఱఁగుపఱుచు టొప్పు. ౨౨౪

క. పితృదేవక్రియలను విధిఁ
బితృక్రియలె సూక్ష్మ లగుటఁ బితృభక్తుఁడ వై
శ్రుతిశీలతపశ్శాంతా
చ్యుతభక్తుల కొసఁగి పనుపు మున్నతగతికిన్. ౨౨౫

క. దానము ద్విజరక్షణకును
జ్ఞానము నిజరక్షణకుఁగ శరణము చొరు మెం
తే నారాయణు:'రాజ్యా
న్తే నరకం ధ్రువ' మటంట దీఱునె యొంటన్. ౨౨౬

తే. ఆలిపతిభక్తి. స్త్రీపుంసపాళి వావి,
యతి వశిత్వము, దిగఁబాతు లగ్రజాతి
ననుసరించుట, హితవృత్తి నధిపునికి
భృత్యుఁ డొదవుట, నృపదండభీతిఁ జుమ్ము. ౨౨౭

ఆ. చంపి ధార్మికుండు, సతిఁ బొంది మఱి బ్రహ్మ
చారి, బొంకి సత్యశాలి, యార
గించి సదుపవాసి, కేడించి శూరుఁడు,
చిందిధనియు, నగు విచిత్రసరణి. ౨౨౮

ఆ. ప్రణిధి స్వపురగృహీయు, భాషావిదుఁడుఁ బ్రణి
ధ్యంతరావిదుండు నగు ; నతండు
లింగమాత్రకృతుఁడు లిప్సాతిగ ద్రవ్య
ధానధనియుఁ గాక తెలియఁ జొరఁడు. ౨౭౯

క. తనుభృతి దమనజ సుకృతము
ధనదత్తిన కొనఁగవలయుఁ దత్తద్భృతుకమ
ర్దన మజ్జన భోజన లే
పన వసన ప్రసవవహన పరతం బతికిన్. ౨౮౦

క. నానావిధషాడ్గుణ్యముల
నాను నృపాహార మెపుడు, నవరాహ్ణమునం
గాని మఱి శుద్ధకోష్ఠతఁ
గాని తమి నృపుక్తియెపుడుఁ గదుఁ బథ్యమగున్. ౨౮౧

క. విను, వర్గసమత నృపుఁడు
న్నను, ధర్మాంశంబె హెచ్చరా, శెఱమడి కె
త్తిననీరును దెగి యలరా
జనపుమడికి నెక్కినట్లు చను ముద మందన్. ౨౮౨

క. వెలయించు నట్టి యొకమణి
చెలుఁ గానం గొనుము, ధరణి వెండి నువేషో
జ్జ్వలతకు వలదే వాసర
ముల మణులవిభూషణములు భూపతి దాల్పన్ ? ౨౮౩

క. చేయునది రాజ్యమఁట, యమ
మే యవధిగ సీఁగువార మే, మనఁ జన ; దా
మ్నాయంబు సకర్మాను
ష్ఠేయముఁ జెప్పదు ; స్వశక్తిఁ జేయఁగఁ జెప్పున్. ౨౮౪

వ. మనుదండధరాదులు విశేషించి దోషం బెఱింగి దండించియె ధర్మ నరు లన్న
బరఁగిరి; ప్రజాపాలనంబు పనిగాఁ బ్రజానాథుండు బహుముఖంబులం బుట్టిం
పం బుట్టి విరాట్స్వమాత్పరికృతి వేదోదితశబ్దవాచ్యుం డై దేవసదృశుం డగు
మూర్ధాభిషిక్తుఁడు సోఁకోర్చి యిలకు నగునలజళ్ళు తీర్చినంగాక జన్మంబు సఫ

లం బగునె; కేవ లేంద్రియప్రీతి బందీకృత పరకళత్ర పథికపరిషత్పరిహరణ ప్రాప్తపవిత్తమ్ములఁ బాటచ్చర ప్రభులకు జరుగదే? యింత లాంపట్య మేమి పని యని యవనియెడ నవన వైముఖ్యంబు చెల్ల; దెట్లనినఁ దొల్లి కృత యుగంబునఁ గృతవీర్యనందనుండగు సహస్రబాహుం డాత్మీయదోస్స్తంభ సంభృత యగు నీవిశ్వంభర నేక్షీపంబున నేనాఁట నేపీట నేత్రోవ నేక్రేవ నేవేళ నెవ్వఁ డేమి సేయం దలంచు నప్పు డందుండు ననే ముసల చాపాది శస్త్రాస్త్రధారియై తోఁచి యాజ్ఞ యిడు; నట్లాజ్ఞ యిడ నంతిమం బగు నీయుగం బున యుగానుసారంబుగా మితసారం బగు రాజలోకంబునకు శక్యంబుగాదు గదా? యొక్క రాజలోకంబున కన నేల? యిక్కాలంబునందలి భూసురులకు నక్కాలంబునందలి భూమిదివిజులకుఁ గల శక్తి యున్నదె? యొక్క బాప బుండు కడలినీరు గ్రుక్కఁగొనియె, నొక్కవిప్రుఁడు స్రష్టసృష్టికిఁ బ్రతిస్రష్ట యయ్యె, నొక్క బ్రాహ్మణుండు బ్రహ్మదండంబున బ్రహ్మాస్త్రంబు వారించె, నట్టియనుష్ఠానంబు మాకు లే దిందేమి ప్రయోజనం, బని శక్యానుష్ఠానంబు వీరికి విడువవచ్చునే? వీ రితరుల కుపాసనీయులు గాకపోయిరె? కావున సావ ధానుండవై శక్తికొలఁది శ్రుతదృష్టంబు లుపేక్షింపక రక్షణశిక్షణంబు లాచ రించుచు నశక్యంబున కార్తశరణాగతరక్షకుం డగు పుండరీకాక్షుమీఁద భారం బిడి యనహంకృతిఁ బ్రవర్తిల్ల నెల్ల సంసిద్ధులు కరస్థంబులగు. నది యట్లుండె, నట్లయిన పట్టబద్ధుండగు రాజు ధర్మంబునంద దృష్టియిడి నడవవలయు; వరుణ వైశ్రవణ వాయు వైశ్వానర వాసవాదుల జన్మంబులును బహుళభవాబ్ధక్రియా లబ్ధంబుల భూర్భువస్స్వరామలగు నిజ్జగంబులును ధర్మప్రతిష్ఠితంబులు కావునఁ దదాచరణచణుండవై ఋణత్రయంబును నీఁగి సమానుం ధృతను శ్లోకుండవై రాజ్యపరిపాలనంబు సేయు మని యభిషిక్తుం జేసె. నిది మదీయ భక్తిప్రభావం" బని యంబుజాలయ కానతిచ్చె. ౨౮౪

## ఆశ్వాసాంతము

శా. దుగ్ధాంభోధిమహాగృహోత్సుక, సుధాంధోబృందచూడామణీ
రుగ్ధారాశబలీకృతాంఘ్రియుగ, కారుణ్యాంబునిధూభవ
ద్దృగ్గాహా, ధృతమంథ, సింధురవరార్తిక్షేపిదోశ్చక్ర, శ్రీ
ముగ్ధాలాపరసాదరా, కృతవలాన్మూర్ఛన్వనోద్యద్ధరా ౨౮౫

క. కరధృతదరారివితరణ
పరిపాలిత తొండమాన్నృపాలక, పునరు
త్తరిత నరసన్నృపబాలక,
శరణాగతసేవధీ, భుజంగాశరధీ. ౨౮౭

### మత్తకోకిల

కుండలిద్విషదుగ్ర కేతన, గోత్రభిద్ద్రుమ హారి దో
శ్చండిమోత్పులకీకృతాంగకసత్య, దౌత్యకురూక్తవా
క్ఖండితత్వ, యశోవిధీకృతపాండవేయ, కపర్ది కో
దండఖండనపాటవాంచదుదారదారసమాగమా. ౨౮౮

శా. ఇది సింహాచలసంస్థకేసరివపచాభీష్టార్చనాపుణ్యల
బ్ధదురుట్టంకణ పొట్టునూరివిజయస్తంభోపలోట్టంకితాం
కదృఢేష్టాక్షర కృష్ణరాయనృపసంజ్ఞాస్మత్కృతాముక్తమా
ల్యద నాశ్వాసవరంబు నాలవది హృద్యంబై మహిం బొల్పుఁగా. ౨౮౯

చతుర్థాశ్వాసము సమాప్తము

శ్రీరస్తు

# ఆ ము క్త మా ల్య ద

## ప ం చ మా శ్వా స ము

శ్రీసీతా జాంబవతీ
మానస తామరస విహరమాణ మిళిందా
భాసద్యుదయ కళిందా
నానాంఘ్రిశిరోక్ష శేష నగ హర్యక్షా. ౧

వ. అవధరింపు మవ్విష్ణుచిత్తుండు. ౨

### మహాస్రగ్ధర

ఒకనాఁ డా ప్రమాంకు రౌఘం బురు కుసుమకుటం గోదరక్షోణిఁ దల్ప
ప్రకరం బై కాంక్షచే మున్నతుఁ బదరి ప్రైప్రోధి వాటించి సిట్టూ
ర్పెకదొట్టన్ దస్సి పీఁ రాయిత మటి మటి తా రెట్ల మున్నట్ల యౌనా
యిఁకలం గందర్పుఁ దోఁటం బెటిఁగి తటిమి పీఁ పేసెనా నంటు తోఁటన్. ౩

### గోదాదేవి

ఉ. వింగడ మైన యొక్క వనవీథిఁ గనుంగొనె సీత సున్నపున్
రంగుటరంగు పచ్చలయరం గయిపో వెలిదమ్మి బావికిం
జెంగట నుల్లసిల్లు తులసీ వన సీమ శుభాంగి నొక్క బా
లం గురువింద కందళ దళ ప్రతిమాంఘ్రికరోదరాధరన్. ౪

చ. కనుఁగొని విస్మయం బొదవఁ గాఁ గదియం జని సౌకుమార్యమున్
దనురుచియు న్సులక్షణ వితానముఁ దేజముఁ జెల్వుఁ గాంచి తే
వనిమిష దృష్టిఁ జూచి యహహా ? యనవత్యున కమ్మకుండఁ దే
తనయఁగ నాకు నీశిశువుఁ దాఁ గృప సేసె నటంచు హృష్టుఁ డై. ౫

క. కొనిపోయి ధర్మగేహిని
కనురక్తి నొసంగఁ బొంగి యాయమయును జేఁ
పు నిజస్తన్యంబున నలిఁ
బెనిచె న్గో మెప్ప నిట్లు పెరుఁగఁ గ్రమమునన్. ౬

సీ. వాతెఱ తొండికై వడి మాటలాడదు,
కుటిలవృత్తి వహించెఁ గుంతలములు
అక్షులు సిరులు రా నఱగంటఁ గనుఁగొనె,
నాడించె బొమఁగొని యాననంబు,
ననఁగొమ ల్నెగయ వక్షము పేక్షఁ గడకొత్తెఁ.
బాణిపాదము లెఱ్ఱవాఱఁ దొడఁగె,
సారెకు మధ్యంబు దారిద్ర్యములె చెప్పె,
ఱొ చ్చోర్వ కిటు తోఁగఁ జొచ్చె మేను,

తే. వట్టిగాంభీర్య మొక్కఁడు పెట్టుకొనియె,
నాభి, నానాఁటి కీగతి నాఁటి ప్రియము
చవుకయైనట్టి యిచ్చటఁ జనదు నిలువ,
ననుచు జాఱినకరణి బాల్యంబు జాఱె. ౭

శా. హేమాభాంగ విభాభరారుణిమవక్త్రేంద్రు ప్రభాశీలఁ ద
ద్భామారత్నము వొంద దయ్యె మును దత్తద్వర్ణ యుక్తాఖ్యలన్,
శ్యామాంకం బళి గర్వధూర్వహకచ చ్ఛాయాచ్ఛటం గాంచెఁ నోఁ
గా మున్నుర్వి 'శిరఃప్రధాన' మను వాక్యం బెమ్మెయిం దప్పునే. ౮

క. ఆయత భుజైక చక్రుం
డా యదుపతి దొమ్మి గెలువ నడచు మరుని కా
లాయసచక్రపరంపర
లోయన నుంగరపుఁగురులు యువతికి నమరున్. ౯

తే. సకలసీమంతినీలోక నమతిశాయి
భాగ్యవర్ణాపటులు వ్రాసెఁ బద్మగర్భుఁ
డనఁగఁ గర్పూరతిలక రజోవదాత
ఫాలమునఁ గుంతలశ్రేణి పఱఁకి కళరు, ౧౦

శా. సైరంధ్రుల్పయికెత్తి కజ్జలముఁ బక్ష్మశ్రేణికం దీర్ప వా
లారుం గన్నుల మీఁదు చూచు తటి ఫాలాంచ చ్చతుర్థీనిశా
స్ఫారేందుం గనె వక్త్రి; మక్కనట గాఁ బర్వేఁదుఁ డాత్మ ప్రభా
చోరుం డుండఁగఁ దన్నుఁ దద్గతవిభా చోరం బనున్ లోకముల్. ౧౧

చ. కనుఁగవఁ దన్నుఁ గెల్వఁగ మృగం, బల సూతున కిందురేఁతు నే
నని రుచిదక్కఁ దత్పరిమళాఢ్యత లేమి నతండు గొంకఁ, దా
వినుపఁ జనన్ 'బగం'దనదు సత్తుఁ బొట్టిడుకొంట కాక వా
నను ?' యనన్మృగం బమరుఁ జానకు ఫాలము పచ్చికస్తురిన్. ౧౨

తే. కడిఁదివిలు చేఁది గుతి కీలకఱచి నిలుపు
మరునికువలయశరముకంపములఁ బోలుఁ
దార కటకంటిపై సారె చేరిచేరి
వేగ మగుడ సలజ్జ దృగ్విభ్రమములు. ౧౩

తే. నవ వయస్సీధు మదముచే శ్రవణ కూప
ములఁ బడెడు శంక నలువ చాపలము లుడుగ
విడియె శృంఖల లనఁ గాటు కెడిన దీర్ఘ
పక్ష్మరేఖలఁ గనుదోయి పడఁతి కొనరు, ౧౪

చ. అనయము రాగ మొప్ప నహశాననచంద్ర కటాక్ష పంక్తి వ
ర్తిన నను శంకఁ గణ్ణ మను శ్రీ మఱుపెట్టుఁ జెఱంగి చెందుఁ గొ
ట్టనవనిఁ బడ్డ కమ్మ మగుడం గొను నంతకు నంసపాళి నం
గన యిడి దాఁచు పేరఁ బెర కర్ణము కమ్మ పయిం దఱుక్కనన్. ౧౫

శా. నాసా చంపకత స్సుగంధ మచటన్ రా భృంగముల్ గ్రోల నం
త్రానం బందియుఁ, బల్కుచో నలము వక్త్రం బేల నా నేటి ? కం
దే సౌరభ్యము లేమ. కుందములు గావే దంతము ? ల్గానినాఁ
డానక్తిన్ ప్రతిబింబ దంభమున నే లా ప్రాలఁ దజ్జాతికిన్ ? ౧౬

తే. శంఖ సామ్యంబు రా మున్ను జలజభవుఁడు
సరసిరుహపత్రనేత్ర కంధర యొనర్చె,
జవ్వనము వచ్చి వెండి సాక్షాత్కరించు
శంఖమున చేసె నున్న గంధసారచర్చ, ౧౭

క. కమలదళేక్షణ నంగీ
తము నేగడు మంద్ర మధ్య తార త్రిస్థా
నములకుఁ దీర్చిన రేఖల
క్రమ మగు రేఖాత్రయమునఁ గంఠం బమరున్. ౧౮

తే. లలన మృదుబాహు యుగబిసలఁతలు గడఁగి
బిసలతాశ్రీల నెల్లను వెస హరించె,
మఱి హరింపంగ నవి నెఱి విఱిగి కాదె
సారెఁ దనుయాత్రఁ దంతులఁ జరిపుచుండు. ౧౯

మ. తళుకొత్తు న్భుజకీర్తి వజ్రఘృణి సూత్ర స్యూత హారస్ఫుర
త్కళికా చిత్ర కుచద్వయోపరి గళాధస్స్వల్పవిస్తారమై
పృథులస త్తిర్యగుర స్థలం బను వివాహాంభ న్మనోజాత పా
టలవంతచ్ఛదబోడబావికముదంత ల్పోలెఁ గేళ్లింతికిన్. ౨౦

చ. ఒదవెడు జవ్వనంబు వెలికొత్తఁగఁ, బయ్యెద సిగ్గుఁ గూడి బి
ట్టదుమఁగ, లేఁత లౌట దిగ నాఁకను మీఱను లేక, వక్షపుం
జదునఁ బ్రకాశ నెమ్మనిచప్పటలై మఱి లావు గూడఁ బైఁ
[1]బొదలె నవంగఁ, బిక్కటిలెఁ బొల్తుకచన్నులు నాఁడునాఁటికిన్. ౨౧

తే. ధృత రఘూత్తమ శాప మొక్కింత విడిచి
విడిచి కద కేఁగ నవ్వు దప్పుడ కలిపెడు
చక్ర యుగ మన బొమ్మెల్ల నాక్రమించెఁ
గొమిరె చన్నులు లేఁగవ్వు కొనల నలర. ౨౨

క. తా రెట్లట్లుగఁ దమ్ముం
జేరిన ముత్తెంపు సరులఁ జేడియ చన్నుల్,
లోరెంట బుడిపె. ఘన మగు
వారు నిజాశ్రమముఁ జేరువారికి సీరే ? ౨౩

తే. విరహితతిపీఁదఁ గోపాన మరుఁడు డివియ
వేగమై పైఁడి యొఱకోన వినరఁ, గట్టు

---

1 పా. పొదివె.

దునిసి బైటికి నసిధార దోఁచె ననఁగఁ
కనకరుచి మధ్యలత నారు కాంత కలరు. ౨౪

క. అండజ గామిని యూరువుఁ
బిండువలపు లాన నాభిబిలము వెడలి చ
న్గొంతల నడుముగఁ బ్రాకెఁడు
కుండలియో యనఁగ నారు కొమరారొప్పారున్. ౨౫

క. అంగన నిలిచిన బాహుబవు
లుం గౌనును నేఁబువఱుచు లోకమునకు ర
క్తాంగద కాంచీభేదము
లుం గెళవుల నడుమ నునికియు స్వాఁగారున్. ౨౬

క. తనుమధ్య వళీభంగము
లనుగూర్చఁగ నవియుఁ దత్కులముల య. ఁ గం
తుని యిడినపత్త్రితే కనఁ
జను నొడ్డాణముసఁ గొను చామకు నమరున్. ౨౭

క. లేఁ గౌఁ దీఁగె నితంబము
ప్రేగునఁ ద్రెంపుటయుఁ గని విరించి బిగించెన్
లోఁగి ముడి యిడియె వదలుగ
నాఁ గోకస్తని గభీర నాభి చెలంగున్. ౨౮

క. వెలఁది కటిపేర నిల నొక
పులినము డిగఁబడియె సింధు పులినవు పంక్తిన్
నలువ యది వడఁగఁగాదే
తెలియుటకు కం దంచపదము దిరముగ నిలిపెన్. ౨౯

తే. కదళి దివియించె నాగ్రాంఘ్రికంబు తొడల
పెనుపు నెట్టన్నఁ బొరల సోదన నడంచు
కొన్న యాఁదోఁకపాటును గొప్పు విప్పు
మెఱయు గోర్కుచ్చులును గెంపు గుఱులు గావె. ౩౦

తే. వసుధలో నెట్టి శ్రీ గల వారివేని
కరభములు దాన్యములు సేయు నరసిజాక్షి

యూరువుల కెట్ల టిన్నఁ బైఁ దారు మోచు
గొడుగులును నల్ల కలశముల్ గుఱులు గావె. ౩౦

క. వలరాజు కుటుంబము న
గ్గలముగఁ బోషించు కలమ గర్వము లయ్యెన్
బొలఁతుక జంఘ లతిశ్యా
మల మంజీరస్థ నిబిడ మరకతకాంతిన్. ౩౧

తే. ఉభిద నిద్దంపుజంఘల సవతుఁగోరి
కలమగర్వంబు లడఁచు లోఁ గంటకములు,
చాతురుల మించి మఱి దివసక్రమమున
నిలువ కవి బాహిరము లైనఁ దలలు వంచు. ౩౨

చ. ఇలఁగల వస్తుసంతతుల కెల్లను గచ్చిడు మాన్యభావ పా
టల రుచి కేమొ వేఱ యొక డాలిక వచ్చునె? లక్కనీట మ
మ్మలమిన దెంత ముగ్ధ యిది యంచుఁ బదాబ్జము లంగుళీముఖం
బుల నగు నట్టు మించునఖము ల్మెఱయన్ గొమరారు నింతికిన్. ౩౩

క. లలనోవరివద కచ్ఛప
ములు బలిమిమెయిన్ గజ ప్రభూతగతి శ్రీ
విలసనముఁ గొనఁగఁగాదే
కలిగెన్ గజకచ్ఛపోగ్ర కలహం బుర్విన్. ౩౪

తే. తరుణి తనుకాంతియెదుట నూతనహరిద్రి
తులకు రాలేక యత్యంత మలిన యయ్యె;
నౌటఁగా రాత్రియన నిశ యనఁ దమిస్ర
యన నిశీథిని యన క్షప యనఁగఁబరగె. ౩౫

సీ. అయ్యిందువదన ధరాంగన గావునఁ
బ్రాజ్ఞమూర్తిఁ బొరుగుల భాగవతుల
గృహములందు మరాళికై కావళీ హరి
ణీ మనోజ్ఞా ప్రసగ్వీణనమాఖ్య
లమర నునించి వయస్యలై నాగక
న్యలు పుత్త్రికావివాహముల్ఘ్రుయ్యందుఁ

బాడు పద్మాలయా పరిణయామేయగే
యముల ననంత కల్యాణగుణము,

తే. లద్భుతం బొప్ప విని విని యతనిఁ గవయు
బుద్ధి ప్రాగ్జన్మ సంస్కారమున జనింపఁ
దదవతారానుమేయ కథాసుధాను
కలిత లీలానుకృతుల వర్తిలుచు నుండి. ౩౭

సీ. తమతండ్రి శ్రీశ దత్తశ్రీలు గృహమునఁ
ద్రవ్వితంతములయ్యెఁ దనదు తొంటి
స్రగ్వినిర్మాణ దాస్యం బనుత్సేకత
జరపుచుఁ బ్రజ్ఞ వైష్ణవపురాణ
సంహితావ్యాఖ్యా రచనఁ బ్రొద్దుఁ గడుపుచుఁ
గట్టెదుకమ్మ చెంగలువ విరుల
తోమాలె లలకలు దువ్వి కంతునకు [1] బా
ర్థనిబద్ధఖేటకం బనఁగ సీల

తే. వృషకకుద్రేఖ నెదమ కొక్కింత యొఱుఁగ
నిడిన ధమ్మిల్ల వలయంబు నడుగనందుఁ
గొంతసే పద్ధిఁ గీలించి కూపవారి
నీడ వీక్షించి క్రమ్మఱ గూడ నునుచు. ౩౮

ఉ. ఆ నవలా యలంతి పసుపాడి, దుకూలముఁ దాల్చి, కుప్పచన్
గోనలఁ దావు లుప్పతిలఁ గుంకుమ తేటల సిగ్గు దేరఁగ
ప్రాసన నాభిఁ దీర్చి, విత్ర బద్ధ లతాంతము లద్దిఁ గొప్పునన్
బూని యొకింత సే పునిచి పుచ్చి చెలిం గని వెచ్చ నూర్చుచున్. ౩౯

కం. మీ పాడిన హరిచందము
లే పాడిగఁ దలఁప వచ్చు? నితఁ దేనతులం
గాపాడినవాఁ డనఁగై
త్రోపాడినఁ దన్ను వలచి, తొయ్యలులారా! ౪౦

---

[1] కూర్పరబద్ధఖేటకం

తే. తాను సురమౌని నృపతనుల్ దాల్చి యకట
కామినీతతి నుడికించుకంటె నట్టి
గండెయును నల్లదానరిగాఁడు కిరియు
హరియు నై పోవుటయ మంచి దనుయుగంబు. ౪౧

క. ఆ తనువుల లేరు గదా
నాథులు; మఱి కాక కలిగిన, న్వగఁ దిర్య
గ్జాతికి నిజాతిఁ గల
యాతివ్రత గలదె? యెఱుఁగ కిట్లే లంటిన్ ? ౪౨

తే. "ఆత్మవ త్సర్వభూతాని" యనుట బొంకె?
ముద్దియల కైన వలవంత ముచ్చటఁను
నాట పాటలఁగతలఁ గొం తడఁగుఁ గాని
నోరు లేని జంతువులకె నొవ్వి ఘనము. ౪౩

మ. ధరపై సీతఁడు పూర్వ కల్పముల సక్తస్త్రీపిశాలాంబ కాం
బురుహశ్రేణి జలంబు మైఁ బులకలున్ బూరించుచున్ వేఁచు దు
ర్భరకర్మం బలమంగ వచ్చు జలజత్వ స్తబ్ధరోమత్వ కే
సరిత ల్పూర్యవతార దంభమున నాచ్ఛాదించుఁ దా ప్రౌఢిమై. ౪౪

క. అనిమిష ముని మనుజాధిప
జననంబుల సీతఁ దెట్లు జలజాక్షులఁ గూ
ర్చిన వారి నేఁచె దయలే
కనిన విసుఁడు మీదుపాటు లంద తెలిపెదన్. ౪౫

చ. మొదల సురేంద్రుఁడై యితఁ డమోఘహతిన్ భృగుపత్నిఁ ద్రుంచి, య
మ్ముదుసలి 'గేహినీ విరహముం దన యట్లన పొందు' మన్న, నా
కవియును దేవకార్యమున కయ్యెడు నంచు వహించి, త్రోఁచు లా
గెద వటువయ్యు లచ్చి మది కెన్నఁడుఁ బాయని జాలి నింపఁడే? ౪౬

మ. ప్రళయార్కోగ్ర కురార కోటము నృపత్రైవిద్యవత్పీఠికా
ఖ్యల ద్రిస్థానము లేడుమార్లు వరుసన్ ఘట్టించు దోశ్శక్తిఁ గీ
ర్తిలసద్వల్గు ప్రతాప రక్తయయి యెంతే వశ్యయౌ భూ సతీ
తిలకంబుం దుదిఁ ద్రోపఁ గశ్యపున కార్తిం బిద్ద యైపోవదే? ౪౭

మ. తన సౌందర్యము చెప్పఁగాఁ గరఁగి పద్మాకాంత దర్పించి మో
హనకంజంబున వైచి తియ్య మిడు నెయ్యం బొప్పఁ బైకొన్న, మీ
ఱి నృశంసత్వమునం జొలంగి చని వెట్టిం జేసెఁ, గాకుత్స్థుఁ డై
న నిలింపారివిదారిచందమున లెం దెం దానస్వీచారింపుఁడా. ౪౮

చ. చెలువముఁ దాల్చి త న్గవయఁ జేరిన రాగిణి రావణస్వసన్,
నలువురు నవ్వ న త్తెఱఁ గొనర్చుతె యేలిన, వియ్య మై యతఁ డ్
కలుగఁడ, సీత కిట్టి తలఁ పాత్మఁ దలంపక యాయుమ స్వ్రథా
కలహమునం దనం దొలఁగు కాంక్ష కుఱ్ఱకు లోను సేయఁడే. ౪౯

శా. శీత్కార ప్రసవద్రసమ్మై పెదవి గం పింప, న్నోం ఱ్ఱి త్రి ప్రా
వృట్కాలాంబుద గర్జ గెల్వఁగ. వల, స్పృక్ఖండశాఖాసిత
త్విట్కుంభీనసరేఖఁ గే లసిలతా ధృద్భాపయల వేష్టింప, మఱ
రాట్కంఠీరవ మై యొనర్చె పడి సోఁడా, లంట ఘోణాచ్ఛిదన్. ౫౦

తే. ఒల్లఁ బొమ్మన్నఁ బోదె, తా నుల్లసముల
నేఁప? నది రక్కసియయౌట యెగ్గ? పలచి
స్త్రీలు దలవంపఁ దాన వచ్చె, నది చాల
కాఁడదాని బలీతు నే యంగవలయునె ? ౫౧

మ. తను నంటన్ నతు లౌఁచు గోప మునిబృందంబుం దదాపాది వ
ద్వనజక్షోదము గల్గియు, న్బెఱజనిం దా పల్లవ స్త్రీలుగా
జననం బందఁగఁ జేసి కూడియు, న్వసంసక్తాత్మలం గాందినీ
తనయప్రేరణఁ బాసె భోజపుర యాత్రాదంభ సంరంభి యై. ౫౨

చ. హతలనొనర్చె మోహితల నల్ల యయోముఖి నావ్లస్వ్యభూ
సుతను, విరూప లౌట నసుచో, ముసలి న్నెపు నిట్టః తాటి మై
యతివ రమించెఁ దా ముసలి యయ్యు, రహ్యోన్మ ఋగ్బు ప్రేష్యకై
ధృతినెడి యుగ్రసేనునకుఁ బ్రేష్యత నొందియు దిద్ది యేలఁడే ? ౫౩

తే. తనకు నందలుఁ గూర్చ బృందావనమున,
నొకతె రతిఁ దేల్చి, కాఁక నొం దొకతెఁ బ్రేల్చి,
యంత రాధకు మేలువాఁడై మురారి
యెల్ల నతులకు నెద నుడు కే యిడండె. ౫౪

వ. అని యిట్లు త్రపాభరంబున నుపాలంభదంభంబుగాఁ జేయు పునఃపునస్స్మరణంబున నంతఃకరణరాగంబు దేటపడం దెలిసి బోటు లీబోటి కైటభారియెడ నాటుకొన్న కన్నెకూర్మి లజ్జావశంవదయై వెలివిరియంగానీక పుటపాకనికాశం బగుకాఁకఁ జీకాకుపడి నాఁడునాఁటికి నగుచున్నట్ల గిటగిటనగుచున్న దింత నియ్యింతి యెరవు మాన్చి మనలను గుట్టెఱుంగనీయని యింగితం బెఱుక వఱుచుకొని చింతావనోదనంబు సేయకున్నం బ్రమాదం బని నవ్వుచు నర్మగర్భంబుగా నిట్లనిరి. ౫౫

ఉ. ఎవ్వతె నట్లపో నెరసు లెన్నకమానదు ప్రాణభర్తలం
దవ్వుల నున్నఁ గాఁకకతన, న్మఱి వారలు వశ్యులైనఁ దా
రెవ్వరి నొల్ల కొక్కటయి యింద్రుఁడు చంద్రుఁ డటంద్రు. బోటి దా
నివ్వలఁ దేరకత్తె యగు, నిట్టివి నితల వెగెనే చెలీ. ౫౬

క. అనుటయు నెలనగ వడఁచుచుఁ
గన లించుక తెచ్చి యౌడు గఱచుచు నయ్యం
గనలా కందుకనికరముఁ
గొని వ్రేయుచుఁ గెలను చూచుకొనుచుం బలికెన్. ౫౭

క. విడువక్క పీ గానము సొగ
సిడుటయు, మఱి పాడఁ దనుట యెగ్గే? పాసెం
బిడఁగన వారే పేదలె?
కొడిమెలు గట్టకుఁడి యతనిఁ గొని పని యేలా ? ౫౮

శా. పోసిం దన్న, వయస్య లిట్లని, రగుం బో నిక్క, మిం కిప్పుడె
కావి, మ్మిం కొక కొంత సేవటికి నే కానీ. సఖీ, యెల్లియే
కానీ, పీనుడిఁ దన్మనోజ్ఞ గుణము ల్వ్రాసీ, తదన్యాయము
ల్వ్రాసీ, చిందినఁ జింత నీ కతనిపైఁ గా కెవ్వరిం దేల్చె దే ? ౫౯

సీ. నఖముఖోజ్ఝిత వరాబ్జముఖముక్త బాష్పాంబు
వటిమ దీవపుఁ జిఱుచిటలు దెలుపఁ,
బొరి నుపాంశూత్సృష్ట పూత్కృతు ల్కృశమధ్య
పార్శ్వ ద్వయముహుఃప్రకంపములు దెలుప,

నొదవెడు గాద్గదశ్రీ మదిరిపాటునఁ బల్కి
రింపఁ బుట్టెడు కేకరింత దెలుప,
వలవంత వినువు కాంతల పుట్టు దూషించు
కారణంబుల తొంటి కతలు దెలుప.

తే. నలఁతఁ బానుపుపైఁ బొరలాట దెలుపఁ,
దెగువ లోలోననే నవ్వ నగవు దెలుపఁ,
గలఁక మోమీఁదివనిలేని కనరుదెలుపఁ,
బొలఁతి రేలు నీయున్కియే పులుగగాదె. ౬౦

చ. ఎఱుఁగరుగా యొకద్భుతము! నీచెలి దీర్ఘికఁ దీర్థమాడ నా
యఱుతఁ దగిల్చి పోవుఁ దన హారము; వోయిన నేనుఁ బోవుదు;
న్మఱకువ వెంటఁ బోవ జలమగ్నత నౌ నదినున్న: మైనఁ దాఁ
గఱకఱిఁ బెట్టి సొమ్మడుగుఁ గాని నిజార్తి యెఱుంగ దేమియున్ ౬౧

చ. అనిన మరాళి పల్కు, విన వా హరిణీ, యొకనాఁడు కస్తురిం
గొని యదు బొట్టు నా కనుచుఁ గూర్మి నొసంగిన?, బెట్టుచుండఁ, జూ
చ్చునుచు మొగంబు ప్రేసినటు లౌ తన యూర్పుల నింకి యింకి పో
యిన వలుబేంట్ల గోరఁ గొని యెత్తవె పట్టెను మాటిమాటికిన్. ౬౨

మ. అనినన్ స్రగ్విణి వల్కెఁ, దన్నుఁ జెలులారా, నే లతాడోలఁ జి
క్కన నూఁపం దెగి వ్రాల, దీని చనువ్రేకం బ్రేకియః దాల్తునో
యని పట్టం, దిన మధ్య మార్కు రుచి శీర్యన్మంజరు ల్వోని వా
డిన పాలిండ్లను బెండుబొమ్మగతి నుం డె న్స్పందిటం బుల్కనై. ౬౩

వ. అని తన యవస్థఁ దోఁప నాడిన ననాదరయుంబోలె వారల కిట్లనియె. ౬౪

క. అర్పుఁగఁ దీర్పఁగ మిక్కిలి
నేర్పు గల వయస్యలట్లు నెలఁతలు మీ మీ
నేర్పునఁ బలికెద రక్కట
యేర్పడ మీ కీ విచార మేటికిఁ జెపుఁడీ. ౬౫

వ. అని మేలంబు సేసికొని తేలి పోఁబలికి పుటపాక ప్రకారంబగు వియోగ దవథు
భరం బవ్వధూరత్నం బడఁచికొని యుండియు నుండలేక నిశానమయంబుల
నొక్కొకమాటు తనలోన. ౬౬

సీ. అభినవ కువలయ శ్యామకోమలమైన
దాముఁపు మకర కుండలముఁ దాల్ప,
నిస్తు లాస్యశ్రీవయః స్తంభ నిక్షిప్త
నింబచ్ఛద భ్రూపు నిక్కనుంత,
పరువంపు మంకెన విరి వంపు నరవంపు
వాతెఱ చంద్రదంపు వాన గురియ,
నడ్డంపు మెఱుఁగు వాలారు కన్గవచూడ్కి
శ్రవణకుండల కాంతి సవతుగాఁగ,

తే. సప్తభువ నాంగ నానురంజనకు నప్త
విధ పరీవాహముగ గాన సుధ వెలార్ప
మాడ్కి వేణువుపై వ్రేళ్ళు మార్చి మార్చి
మరులు కొలిపితె గోవింద మందసతుల. ౬౭

ఉ. అక్కట రాధ నీకుఁ దగవా మగవారల నత్తమామలం
దక్కి ముకుంద వేణు కలనాదపు టీలకు లేటిమొత్తమై
త్రెక్కొనుచాఁకమై నడికి రే లరుదెంచిన గోపికావళిన్
బొక్కఁగ జేసి తద్రుచిర భోగము నుత్తగ నీవ కైకొనన్. ౬౮

ఉ. అక్కమలాక్షుఁ దొక్కతె నిజాంసమునం దిడి కుంజపుంజపుం
జక్కికిఁ గొంచుఁ బోవఁ బెఱ చాన లినాత్మజవెంట వ్రేఁగుట
న్మిక్కిలి డిగ్గు పాదసరణిం జని రోయుదు రట్టె! రోసి తా
రక్కటఁ గాంచు టేమి! వల దా యభిమాన మొకింత యంతికిన్ ౬౯

చ. ఇలు గలనైన వెల్వడని యీబువుటాంద్రకుఁ దాఁపిక త్తెపై
యులు కెరలించి శౌరి తను యోగపు వాచవిఁ జూపి మీఁదఁ గొ
ల్లలము వియోగవహ్ని భవ దంతర సైకతవంక్తి పొంత వం
తలఁ బొరలించె. తౌదు శమనస్వన వుగ్రమయూఖనందనీ! ౭౦

వ. అని యొంటి పాటువం దినలోనం బలుకు వలుకు లాలించి పొంచియున్న వయస్య లాస్యంబు లవహాస్యచంద్రికాతుందిలంబులుగాఁ దోఁచి 'భామ, యేమేమి? నీ మనం బెఱింగియే కదా మును మున్న యతనిమాటలు మానలే నంటి' మని మూదలించినం గించి దవనతాననయై నెమ్మొగంబు వెలవెల

పాటు లేనగవున నడంచి మఱి మొఱంగ ననువుపడక యందంబుగూడఁగాని వారి కిట్లనియె. -౨౦

తే: 'నాఁడు మన మున్న నెట్లొ పూఁబోఁడులార,'
యనిన, వారలు మాఁటడ నా యమకు వనిరి
'యింతి, నాఁ డుండ కెందుఁ బోయితివి నీ ?' వ
టన్న నచ్చెరువడి వారి కలివ పలికె. ౩౨

తే. 'సకియలార, త్రైకాలిక జ్ఞానవంతు
లైన ఋషులట్ల పలికెద, రంత యెఱుక
యెదఁ గలిగెనేని యెఱిఁగింపుఁ, దేను మొదల
నెవ్వతె' మున్న ; మఱి వార లిట్టు లనిరి. ౨౩

మ. "దివిజద్రుప్రసవంబుఁ గాంచిన సపత్నిం జూచి, చూ పోవ, కిం
తవుజిల్గుంబని యంత సేసి, మది నీ ర్ష్యాగ్ర... ల్పందడిం
ప, విరిం బోక, ద్రుమంబుకై కొని, పతి న్మందన్న మ్రా నెల్లఁ దే
నపథిం బెట్టిన సత్య నీ వహహా ; కా వా భామినీ !" నావుడున్. ౨౪

వ. గ్రక్కునం బ్రత్యుత్పన్నవిజ్ఞానయై, గృహదీపికారోపణంబునం గృహగత పదార్థంబు లొక్కమాఱె దృగ్గోచరంబు లగునట్లు. జన్మాంతరంబున నయ్యనంతుని తోడి క్రీడాప్రపంచంబు సద్యస్సమనుభూతం బైన తెఱంగునం దోఁచిన. ౨౫

ఉ. వాలిక కిన్నులం బొడము వారి నకజ్జల మాశ్రితశ్రవో
గోళక మై తదంతికవుఁ గుంతలవల్లికిఁ దల్లితోడుగా
మైలవలి న్నన ల్నిగుడు మైఁ బులక ల్నిగుడన్ శ్లథాంగియై
సోలినఁ జూచి డెందములు సుఱ్ఱున హాయని బోటు లర్మిలిన్. ౨౬

ఉ. ఎంతకుఁ దెచ్చెనే నరసిజేక్షణ చెయ్దము ; లిందుమీఁద జ
న్మాంతర వర్తనంబు హృదయంబున కిత్తఱి నెచ్చరించి గో
రంతలు గొండలంత లగు నట్లుగఁ జేసితి, మంచుఁ గూపికో
ద్వాంత సతాళవృంత మృదు వాత హిమాంబుకణాళిఁ దేర్చినన్. ౨౭

క. తెలిసి కను దెఱవి వెండియు
జలజేక్షణ తన్ముకుంద చరణస్మృతిని

చ్చలతఁ గను మొగిచి మఱి య
ఱ్ఱులు తెప్పలఁ ద్రోవఁ దెఱచి జూచి నఖలతోన్. ౭౮

క. మీ రెవ్వ రనుటయును, శృం
గారిణి, మే మురగకన్యకల, మింతకు ము
న్నారుణి కేతెంచితి: మన
నారామలఁ గౌఁగిలించి, యార్తి న్వలికెన్. ౭౯

ఉ. అట్టి మురారి కిప్పు డనుఁగై, మఱి యాశ్రలివేళఁ గ్రమ్మఱం
బుట్టి వియోగవేదనలఁ బొక్కెడు నీ తను వేల? తండ్రి దా
నిట్టుల నన్ను నిం కొకని కియ్యక తా లున. యోగశక్తిఁ బో
బెట్టెద దీని, వెండియు నుపేంద్రపదాంబురుహంబె పట్టెదన్. ౮౦

క. అది యెంతె భక్తి, యెవతే
నెద విశ్లేషైకభీరు వృత్తిఁ బ్రియాలా
భదశన్మాయిఁ దొఁటఁగెంటిన
హదనన యదిగాక యున్న యవి వైశిఃముల్. ౮౧

తే. అనిన వారలు పల్కి, "రా యదువతంస
మెందు జన్మాఁడు? విను, రంగ మంద నిల్చె
వేగపో దేల? యతఁడ నీ విభుఁ డగుటకు
నర్చ నాదుం నివ్వీటి హరి భజింపు. ౮౨

చ. అలుకకు" మన్నఁ దేటః మఱి యంతటనుండియు వేళవేళ నెచ్చె
చ్చెలు లిడు తెల్పులు న్మగుడఁ జింతల నంతమనంబులు న్సమా
కలితత మించె సౌమ్మిదని కార్శ్యమునన్ హృదయంబునన్సదా
పల్లవలగాఁగ నీలపుఁ బన్నసరం బయి నిర్మలాంగికిన్. ౮౩

తే. ఎలని య్యేప్రొద్దుఁ గనువొంద నీక మరుఁడు
కలహమున కంకకాఁడయి కాలు ద్రొక్కఁ,
బాంథబహుళకృపాపరంపరలు వెతల
కింటిలో నేదుముల్లు య్యే నిందుముఖికి. ౮౪

మ. తలిరుంగైదువుజోదునానతి వధూ ధైర్యంపుఁ బెన్కోటఁ గం
దళికాహర్మ్యభయంత్ర కారుఁ దలిక న్నానాటికిం ద్రెళ్ళఁ గో

మలమారుతమరీచిదీపకళికోష్మం జూచి యేయుం దళ
ర్దళ పాథోరుహకోహ కాళమహరోచ్యచ్చంచరీకాళ్మముల్. ౮౫

సీ. పొంత ఘటయంత్రసరముఁ ద్రిప్పుచు జపించు
మగువధృతి దూల మధ్యాహ్న మంత్రవాది,
సురుచిరవితానదంభ కౌసుంభధారి
తుహినధారాగ్రహాంగి బిందువులు సెదర. ౮౬

ఉ. తామరసాప్తతామ్రముఖి దంష్ట్రిత విస్ఫుట మల్లి హల్లక
స్తోమరజశ్ఛటాంగక మధుద్యుతితార వియద్ద్రిచంద్రకమో
ద్దామ పితృప్రసూ ప్లవగ దైన్యరుతోత్థ రథాంగ పోత. చిం
తామయ నిద్రలం బొలసి తాపము సేయఁ దొడంగె నింతికిన్. ౮౭

వ. ఇత్తెఱంగున సకలకాలంబుల నారటంబునకు నూరటఁ గానకుండియు నప్పుండరీకాక్షి యందుండు నప్పుండరీకాక్షు నారాధనంబున నాధారమయుం గ్రమ్మఱజెంద డెందంబునం దలంచి. ౮౮

సీ. పద్మాస్య ప్రతిదిన ప్రత్యూషమును మౌన
నియతి మేల్కని, నఖీచయము క్రమ్మోల
హేమపాత్రిక హరిద్రామలక్యాదిక
స్నానీయవస్తు వ్రజంబుఁ గొనుచు,
ధౌతాంశుకంబులు తడియొత్తులును దేర ?
నంతఃపథంబున నరిగి, నిజగృ
హారామదీర్ఘిక ననుసంహిత ద్రావి
డామ్నాయయై స్నాన మాచరించి,
తే. పర్ణనీలేశ పూర్ణసౌభాగ్యదాంగ
ధూతి చకచక లీరెండతోడ మాఱు
వ్రయ, నిడువెంద్రుకలగుంపుమలఁచివైచి
వేగ వెసవెత దడి యొత్తి, విధియుతముగ. ౮౯

ఉ. కుంచరాగ్ర నెన్నొసల గుమ్మడిగింజతెఱంగు పొందుమ్రు
ద్భింమవుఁ దీర్చి, చెందిరము పేచకశీర్షముపై బలె న్గటిం

జందుర కావిజీ ఖమరఁ, జల్లని రేయిటి తట్టుపున్నగళి
న్వింధులఁదేల్చ, నూనెముడి వెంద్రుకలుఁ దడితావు లీనఁగన్. ౯౦

తే. బోటి గట్టిన చెంగల్వ పూవుటెత్తుఁ
దరు వరిణ తోరు కదళి మంజరియుఁ గొనుచుఁ,
బోయి, గుడి నంబి విజనంబుఁ జేయ జొచ్చి
మ్రొక్కి వేదికఁ బలువన్నె మ్రుగ్గు వెట్టి ౯౧

తే. కపిలగవి సర్పిఁ బృథు దీప కళికఁ దీర్చి
ద్వియముతో వక్షమునఁ గల్వదండ సేర్చి
యగరు ధూపంబు లిడి శర్కరాజ్యయుక్త
హృద్యకదళీఫలాళి నైవేద్య మొనఁగి. ౯౨

క. ఖండిత పూగీ నాగర
ఖండంబులు ఘన శశాంక ఖండంబులచే
హిండితమగు లాంబూల
మ ఖండస్థిరభక్తి నొసఁగి కదలి చెలులతోఁ. ౯౩

తే. చెలువ గర్భగృహ ప్రదక్షిణముఁ జేసి
వినతయై మౌళి శఠకోపమును ధరించి
చరణతీర్థముఁ గొని తత్ప్రసాదలబ్ధ
మైన మాల్యముఁ దాల్చి గేహమున కరుగు. ౯౪

క. ప్రతిదినము నిట్లు ఛని య
చ్యుత పూజ యొనర్చి వచ్చి సుదతి వియోగ
చ్యుతధైర్య యగుచు నయ్యెదు
పతిగుణములు ద్రవిళభాషఁ బాడుచునుండుఁ. ౯౫

తే. మొదల నాముక్తమాల్యద-మదనతాప
తరణి వెనువెట్ట వేఁగిన దక్షిణాశ
మత్కృతోష్మకుఁ దుదముట్ట మాఁడు ననునుఁ
దొంగె నన పుత్తరాశకు, దొంగెఁ దరణి, ౯౬

## వసంతర్తువు

చ. తెలియఁగ వచ్చె నట్టితఱిఁ దిగ్మకరుండు ధనాధిపాశకై
తొలఁగినకారణం, బతివ దుర్వహ దీర్ఘవియోగవహ్ని పె
ల్లలమిన తద్దిశం దగిలి నట్టి తనూష్మ ఘనీభవన్మహా
జలమయశంకర శ్వశుర శైలము కోనల చల్వఁ దీర్చుకోన్. ౯౭

తే. కినిసి వలఱేఁడు దండెత్తఁ గేతు వగుట
మీన మిఁకఁ దోఁచు టుచితంబు, మేష, మేమి
పని యనఁగనేల ? విరహాళ్యఁ బాంథయువతి
దాహమున కగ్గి రాఁగఁ, దత్తడియు రాదె ? ౯౮

చ ప్రియ పరిరంభణ ప్రథిమ పెల్లిఁక నామని వచ్చి చేయుఁగా
వ్యయ మని సీతునందె చెలువ ల్పెదవు ల్దడువంగ వచ్చెఁ దా
రయమునఁ బేర్చి యా ఋతువు : రాఁ జలి విచ్చి తొలంగ ర య్యవ
స్థ : యుచితమే కదా 'విపది ధైర్య' మనం జనుమాట యింతకున్. ౯౯

ఉ. స్పృష్ట బహుప్రవణం బయిన సీతున కల్కి నిజోష్ణ పల్లవో
చ్ఛిష్టముఁ గొన్న దిమ్మధు వి సీయన కింతులు మోవిఁ దన్మధూ
చ్ఛిష్టముఁ గొన్న యొచ్చె మఱఁ జేసిన. వారు కృతం బెఱింగి వి
స్పష్టముగా నొసర్చిరి వసంతున కూఱట దోహదంబులన్. ౧౦౦

మ మునుపే చంద్రబలంబు గల్గి మలయంపుంగమ్మ లేగాడ్పుఁదే
రున నేతెంచు లతాంత బాణునకు సూర్యుండు న్మహిం గ్రొత్తగా
ననుకూలించె జలంబున న్విరహిణీ ప్రాణాపహారంబు నే
యన యూహించు విధాత కృత్య మది యేలా మాను నెప్పట్టునన్ ? ౧౦౧

క. మలయ కటకోటజస్థిత
కలశీసుత సేవ నిట్టు గనెనొ తదాశా
నిలుఁ డనఁగ నలనవృత్తిన
మెలఁగుచు నాపోశనించె మిహికాజలధిన్. ౧౦౨

క. మలయతరు న్యాయమ్మ యిలఁ
గల తరువులకెల్లఁ జేయఁగా ఫలభేఁ జూమీ

యలరించు నెపంబునఁ బరి
మళితములుగ ననఁగ నచటి మారుత మొలసెన్. ౧౦౩

ఉ. కుప్పసము ల్వదల్చి, వలి బ్బల నొత్తరి హత్తి వేగఁజొ
చ్చిప్ప లలర్చు గాడ్పుల కదీకుఁ గ్రమంబున మున్ను శంక మై
నుప్పతిలంగ దోమతెర లప్పర మెత్తిరి దక్షిణాశ్వముల్
దెప్పరమైన లోహళకటీ ప్రకటీకరణంబుఁ దామినల్. ౧౦౪

మ. అరుణాంశుండు హిమర్తువం దరజని దీర్ఘ క్రమంకై పుష్పర్తు వా
సర కల్యాగతుఁ దాచు మున్న యుదుట నాల్గామాకు దాదేవ సం
కరసాంద్రాగ్ని శిఖారుణప్రభఁ గొనెన్; గాకున్నఁ గాలజ్ఞప
త్త్రి రుతం బెట్లు చెలంగు మానక ఫల శ్రీ కర్ణ దంబోళియై. ౧౦౫

తే. మృగమదాలేపమును మాని రగరుకలనఁ
జన్నుఁగవ మీఁది కొప్పిరి జవ్వనరపు,
నొంపి కురువేరు పోఁచకుఁ గంటగింప
రైరి తుటిమెను సవపుష్పలం దటీఁగలు. ౧౦౬

చ. చిలువసుధారసాధరల జెల్వఁపుఁ బుక్కిటిలావిఁ డీయనై,
వలపుల నందు తప్పి ప్రియుల పత్త్రవిషజ్వలనోష్మ నొల్లనై,
చెలువడి తద్గుణద్వితయ విధఁ గామి యన భ్రమసపట్టుటల్
తలిరులు పుట్టుటల్ గలుగఁ దార్కొనెఁ జందనశైలవాతముల్. ౧౦౭

మ. మదనస్యందనతా స్వవృత్తిఁ దెలిపెం, బాటీర భూభృద్వల
న్మృదువాతం బళిపక్ష పాదపలతా వృంతావళీ మూల సం
ఛ్ఛదళ త్పంకజకర్ణికాగణ హరిద్రాభంగ ధారాసుర
చ్ఛదన చ్ఛద్మవివర్తి కాంచన కన చ్ఛత్రచ్ఛటాసీత్కృతిన్. ౧౦౮

వ. తదనంతరంబ. ౧౦౯

సీ. హాళ వశా రక్త రాంకవ, మదవ్యానీమ
ధూది తారుణిమ, వల్లూరగరసని
కోగ్గతి. తగుగదుత్మ ద్గతు ద్గణము, క్రీ
డావార్యశేఖూత రోహితంబు

నవ మిళింద ప్రాహుణికనిమంత్రణ శోభ
నాక్షతవ్రతతి, వాయన విభక్త
పరభృతౌఘప్రాప్త పత్త్రిక, మాలతీ
త్రాసామయావహార్ద్రీక్షితజము,

తే. ప్రమదవన వనదేవతా సముదయాంగ
రాగ. మినజ హరిజ్జగత్ప్రాణ శాణ
కషణదళితదళాంతసంక్రాంతకాంతి
ఘనమణిశలాక, చిగురాకుగలయ మెఱిచె. ౧౧౦

తే. శరవిధుల మాహ్యములు దీఱె మరున, కిట్టి
యనరున జయింతు మని కదా యద్దినాళిఁ
గ్రూరతిథిఁ గృష్ణరజనిఁ దప్పైరి గనియుఁ
బెద్ద లివురాకుఁ బట్టినపెట్టు పడిరి. ౧౧౧

తే. అనిసి నవతు నవోదితుం డైన యట్టి
మరునకుం గుసుమర్తు వస్మంత్రసాని
బొడ్డుగోసిన కొడవలి వోలె విరహి
దారకం బయ్యెఁ గింశుక గోరకంబు. ౧౧౨

చ. కుసుమములెల్లఁ గామినుల కొప్పుల సంత నటుంత లేమి నీ
గ్గసుగఁగ వంచనట్లు జనియించె నస ల్మఱి వంగి, జీవితే
శ సమితి గొమ్మలం గరఁచి చల్లఁ గచక్షణీ కాంగరాగ నూ
ఒనదె యటంచు రాగిటనయట్టులు రాగిలి విచ్చెఁ గింశుకల్. ౧౧౩

ఉ. నైపుణిఁ జందనాద్రి గహనద్రుమ సౌరభ వీచిఁ దామ్రప
ర్ణీపరిలబ్ధ మౌక్తిక మణిప్రకరంబులు దోఁచి దక్షిణా
శాపవనుండు సల్లవెడఁ జల్ల జనించెన, కాక పీనికే
లా పొటమంగ నవ్వొలన మవ్వడు నా వనిఁ దోఁచెఁ గ్రొన్ననల్. ౧౧౪

క. విరద్రుమిథునమేళన
కై రతిపతి యేయ దన్ని హరితద్యుతిఁ బై
నారెయఁ బొటమరించిన
నారసముల తుద లనంగ ననలవి ఘించెన్. ౧౧౫

చ. తనయుఁదరంబునం బొడమి తామ్రరుచిచ్ఛటలుల్లసిల్లఁ గో
లొక్కను ధరణీజసంతతికిఁ గొంకదంతము లిందుకంతని
క్కినయది యాదిగాఁగఁ జెలఁగెన్ వనలక్ష్మి; గడుం జెలంగఁగా
జను, ప్రియుఁడైన మాధవుని సంగతి మీఁదటఁ జాలఁ గల్గుటన్. ౧౧౬

సీ. మును నన ల్దమిఁ బట్టి, ముంగాళ్ళ, ముక్కుజో
డనలఁ బీలిచి పసర్కొనిన విడిచి,
పసువంపు విరి గొందు లరసి, చాల్పైఁ ద్రోవఁ
బెట్టి యీరము లీఁగు పిందుఁ దగిలి.
క్రొవ్విరి దొలుత దొలుత నొక్కొఁడు గని యది ప్రాలు
తటి దాని నిలఁ బతఁ దాఁకి గ్రోలి;
యాకురాలుపుగండ్ల నానెడు నాన నిం
తడు గూడి బం కంటి యంగలార్చి,

తే. యెట్టకేలకుఁ నొక డబ్బఁ బొట్టనిండఁ
గ్రోలి యసిగాలిఁ గదలినఁ గూలు. నగుచు
బ్రమదవనపాలికలు వేడ్కఁ బట్ట నగుచు
మధుదినాది క్షుదాభ్రమ న్మధుపచయము. ౧౧౭

సీ. మరుదూఢ మలయాహి గ్గరధూమ్య లనుగళ
న్మనవిజ రథవ దాంజనకళికలు
త్రాన ధావ చ్ఛిశిరత్యక్త బాష్పముల్
పికపంచమస్వరోద్బేద వీణ
లబ్ధాగమన్మరం దాసార జంబువుల్
హిందోళ సాక్షా న్మకుందరోచు
లభిసారికాంశుకోద్యన్నీలగుళికలు
జాత్యనుల్లసనాత్త శావతతులు

తే. చైత్రసంజీవనౌషధీ జాతచేత
నాత్మజని హేతు తరు పునర్యాయి యువతి
కచవిధూత హసంతికేంగాల చయము
లళుల పంక్తులు ఘనుల నట్టాడఁ దొడఁగె. ౧౧౮

తే. ద్విజతఁ గాంచియు మధుసేవ విడువలేక
జాతి బావిన తేంట్లనిస్వనము గూడు
కొనుటనో యనఁ గోకిల స్వనము సెలఁగెఁ
దనకు మఱి పంచమత్వంబు దప్పకుండ. ౧౧౯

ఉ. పూచినమావులం దవిలి పూవిలుజోదున కమ్మె మాధవుం
దేచిన శంక; నాతఁ డవియే కొనియే పథికావళీజయ
శ్రీచణుఁ డయ్యె; నట్టిద; యకృత్యముచే నగునట్టి పీడయుం
గోచర మౌనె, దైవ మనుకూలము నై, పరుమేలుఁ దీఱినన్. ౧౨౦

మ. ఉరుశక్తి న్మధుమాసదోర్గ విదుకన్ జ్యోత్స్నాగవీచంద్రమస్
స్ఫుర దూధః ప్రవిముక్త మైన నిబిడ జ్యోత్స్నాపయఃపూరమున్
విరియంబాఱినగొజ్జఁగ ల్గురియ ము న్నీరైన యక్కామ్మనీ
రు రహిం గూడిన నేర్పరించు గములై రోలంబకాదంబముల్, ౧౨౧

ఉ. దిగ్గియ నంచ దూఁడు గొని తీర వనేక్షువువంకమీఁదుగా
నగ్గెడ పుల్లకేసరమునందు వసింపఁగ నెక్కనూలి ను
న్నొగ్గము నందఁగాఁ దరు మరంద సరోమకరంద గోష్ఠికిన్
వెగ్గల మాడు తేంట్లు మరు వింటికి బూనె గుణద్వయత్వమున్. ౧౨౨

చ. నిడుద మధూళిక ల్నడుమనే కొని తీఁగలు సాఁగఁ జుట్టుకొం
చడరి కడార కాచకటకాకృతి నుఖ్ఖ మెలంగె గాడుపుల్
జడగతి నధ్వనీనవరిషత్పటునిశ్వసితానలం బెదు
ర్పడ మఱి సొక్కులై చుర చురం దుద నుల్లుగ స్రుక్కెనో యనన్. ౧౨౩

చ. కురిసినక్రిందిపుప్పొడులఁ గొంచు నగంబుల మీఁదికై విశం
గరుచులఁ గొన్ని పెల్లగసె గాడ్పులనుఖ్ఖృతి మాధవుండు రా
నెరవుఁగఁ బూవు సొమ్మిడి వనేందిర భూమికి వెండి మెట్టదా
మరరవణంబు తాఁ గొన, భ్రమ మద్గతులౌ మలుచుట్టులో యనన్, ౧౨౪

చ. తరుణు లదోనిదాన మధు ధార నశల్వక శాళి నింపఁగాఁ,
దరుణుల మేము గామె యన తద్గతలౌ వనదేవత ల్సురన్
ధర వకుళౌఘ మెల్లను న న ల్గనఁ గ్రాయఁగ నించుబుగ్గలన్
ధ్వొరసె మధుప్రపూర్ణత మధూకములం బ్రథు పాండుపుష్పముల్. ౧౨౫

చ. తరుణుల కౌఁగిటన్ ననుచు తమ్మి వృథా విరు లెత్తఁ జేసె మో
హరులుగఁ జైత్రుఁ డంచుఁ దదభావమనోభవవహ్ని వెట్టి ని
ర్భరమధుపాళిధూమము పరాగపుఁ గీలును దేనెగిల్పబాఁ
దరుదుగఁ దాల్పఁగాఁ గొరవులై యెఱుగంబడెఁ గొన్ని భూజముల్. ౧౨౬

ఆ. ఫలకలాటు లురుల, నటులకై తమకూడు
చేలుప, మావు లంటి చెలుప వీఁకు
మగుడ ననలు నింప, మొగముఁ గన్నులు సెల్లి
లాతె మిగుల శౌత పైకములకు. ౧౨౭

మ. అతుఁ బ్రేమఁ సోద్రి యొర్త్రు ప్రియహాస్యక్రీడ సంకేత వం
చిత యై తత్తణజాంగజజ్వరమిళ ద్భృత్ప్రమం బూన్ప నా
పతి నొవృక్షము కాదవే యన సపుష్పం బయ్యెఁ గొంగంతలో
నతఁడు న్దోఁచిన నవ్వుడు న్విరిసెఁ బ్రాంతాంచ న్నమేరుద్రుమున్. ౧౨౮

తే. స్థాయి వొక్కండు మగవాఁడు దలఁక కవియ
ఫల మొసఁగె నట్టి కిసియక ! పద్మవదన
పడసనురఁ గూర్మి నొసఁగ నీ వంధె వుప్ప
పైన ననుమాడ్కి నుమిసిన నలరెఁ బొగడ. ౧౨౯

తే. మధువు గొంతలఁ బుక్కిడి మధువుఁ బేళ్ళ
యూష్మఁ, బస నూపఁ, బొగడపై నెలఁత, దాన
వికసెఁ దొల్లిటి దళములు. విరులు జడిసె
దీన, నగ్గెల్పునకు నబ్బి తేఁటు లార్చె. ౧౩౦

ఉ. మేకొని తాఁడినం దృగవు మెచ్చిన వానికి మర్త్య భార్య లౌ
శ్రీకి నివాన మై చెలిమి సేయుట సిద్ధప్రశాంతి గర్గి నో
కా కన నాతి దన్నిన వికాసము నొంది, పనస్థలస్థితా
శోకము సేసె మెచ్చునఁ బ్రసూనరజశ్శకలాభిషేకముల్. ౧౩౧

మ. అట చేతద్వద సేందురాగ మిశనా ప్రాదుర్భవత్కోరకం
బుల తేనె ల్పథ లందు రా, నొకతె నెమ్మోమెత్తఁ, జైత్రంపుఁబు
వ్వులలోఁ దద్గుణ లయ్యె గంధఫలిఁ బువ్వు ల్వట్టి పోఁదోఁచె నా
వ్వేల చేఁబై, కలబెండఁ దల్లిబడికో త్పుట్టొఁడయేకా షహాగ. ౧౩౨

చ. అలరెఁ బ్రియాళి వోర్తు ప్రియ మౌట వసంతముఁ బొడ, నవ్వు ద
వ్వెలఁది సపత్ని 'భక్తికిని వేల్పులు మెత్తురు గాన రాగమున్
చలమునఁ దన్నుఁ బాడఁగ వసంతుఁడు దా దయచేసెఁ గాక, యా
యలె నిజశక్తి నా' యనుచు నాపసకుం గొదవెట్టె నీసునన్. ౧౩౩

తే. అధరసుధఁ బ్రాణిజతఁ బ్రాణి యగుచు మౌక్తి
కాండమాలిక నిడెను నాసాగ్రమౌక్తి
కంబ యనఁ జాలు నన లిచ్చె గతజరత్సు
మంపు వావిలి మొగ మూర్పు నింప నోర్తు. ౧౩౪

చ. ఘన మగు నాకు ంలి, తిలకం బటరి క్తత నున్న, నోర్తు, లోఁ
గవికర మూని, కిన్నెఁగపఁ గాయజుఁ గిల్లత యిద్ద తూపుకే
యనువుగఁ గించెఁగాక, మఱి యంక ముట్టక యొక్క చేష్టలె
క నెగడఁ జేసె నంట యిది కల్లనఁగా, నగించెఁ బూవులన్. ౧౩౫

తే. సాంద్రమకరంద వృష్టి రసాతలంబుఁ,
దొరఁగు పువ్వుల ధువిఁ, బూ ధూళి నభము,
నీక్రమత్రయి మాధవుఁ డాక్రమించె
నురు విరోచన జనిత మహోష్మ సడఁగ. ౧౩౬

క. ఊరకొనఁ బదు మధూళిక
యోటికలతఁ గ్రిందఁ గ్రవ్వి యుండెదు తేంట్లన్
నీడలు దిరిగియుఁ దిరుగని
జాడఁ దరు ల్వొలిచె నవ్వసంతపు వేళన్. ౧౩౭

చ. శతదళమంజరీ ధవళ చైత్ర నిశామల చంద్రికౌఘముల్
ధృత వియదంత కేళి వన వృక్ష లతాంతరజశ్చ్యుట స్గళం
కితఁ గని కామినీ కమన కేళియుఁ దోఁ జెవబా నగాటవి
కతక వరాగ మొక్కడెనఁ గ్రీష్మ యనచ్ఛృత మాస్ఫుకుండినన్. ౧౩౮

సీ. శైత్యపాండిమలు దుషారాంతమునఁ జేరె
నిరులుకొ స్థాత్రిక్షవందిరుల విరుల,
వలయ గానము లయుక్తల కార్శ్యమునఁ జేరె
ఘుళయంపుఁ గమ్మపీవలుల వళుల,

సౌరభోల్లాసము ల్జాతి గ్రుంగఁగ జేరె
　　నలరారు గోదమ క్రోవులను నెలను,
స్ఫుట జటామన్కరంబులు ప్రతిచ్యుతిఁ జేరె
　　నందన ప్లక్ష సంతతుల వృతుల,

తే. స్వభృతపరభృత వినుత రసాలవరిష
　　దహరహఃక్లుప్త బహురహఃప్రహరవిహర
మాణ మానవతీ పరిమ్లాని మాని
　　వారి వారిజవన గంధవాహ మొలసె. ౧౩౯

ఉ. సారెకు గీరము ల్పూఁ రసాలము శాఖలలోనఁ ద్రిమ్మరం
గా రహిఁ దన్మధూళికకుఁ గా నళిపంక్తులు వెంట గ్రుమ్మరం
గా రొద మించె నందుఁ జిలుక ల్వనలక్ష్మి యుఁ దద్వచస్సుధాం
ధోరుచు లానఁగా సరవణు ల్జనుల ట్లిడి వెంపఁగా బలెన్. ౧౪౦

సీ. ప్రతిహంతృతాత్త కీటత చన్న భృంగసం
　　షపుటంగములచేతఁ గాయమెత్తి,
యమదిశాగత మరు త్ప్రాణియై దడశిరం
　　గ స్థలాబ్జిసిఁ దమ్మికన్ను దెఱచి,
ప్రాంతపుల్లాగ్రమ సంశ్రయి తచ్ఛటాహతో
　　ద్ధతి లేచి చెలిఁ జైత్రుఁ గౌఁగిలించి.
యురు పరాగపుశాటి నుద్దండ వాప్యుత్ప
　　లస్రవత్సీధు రత్యస్ర ముడిపి,

తే. క్రమ్మఱఁ బలాశ కటకాముఖమునఁ గీర
　　చలితశాఖాస్ఫుటాశోకశరముఁ గూర్చెఁ
దద్రతికిఁ గాఁగఁ జలికాలఁ దన్ని మంచు
　　పాండురాంగండు విడిచిపో బ్రదికి మరుఁడు. ౧౪౧

చ. చిగురుఁ బికాళికి, న్ఫలముఁ జిల్కల కుంపునకు. న్మధూళిఁ దేఁ
టిగమికిఁ, దావి గాలికి, విటీవిటకోటికిఁ బువ్వులుం, దలం
బునఁ గృప నీవియు న్సురభి పుంస్త్వముఁ బాంథులచోటఁ బూనె; న
ట్లగుఁ బ్రజ కోర్కు లిచ్చుతన కాత్మఁ దలంచిన దబ్బ దే యనన్. ౧౪౨

సీ. సహకార ఫలరస సౌరభ్యములఁ గూడి
మాధ్వీ మోవులఁ గదంబముగ వలవ,
మలయజోదరత జంభల ఫలత్వగ్గత
శ్రీ మించుచెవులఁ గొజ్జఁగలు మెఱయ
శశికదళోదర చ్ఛదవుఁ బావడ లూరు
చకచకఁ బట్టి పాలికిఁ బెనంగఁ,
ద్రాక్షా తేంట్లకుఁ గాఁక లెక్కింపఁ జెరివిన
గంధఫలీవం క్తిఁ గజరు లలరఁ,

తె. గేలఁ గలవంటకవ్ఁదావికిని బులిమిన
ఘుసృణములు మించ, ననలఁబేరెనఁగుపవన
ములు నమేరురజోవృష్టిఁ బూడిఁ జఱవ
నింతు లెనసిరి పూఁబొద రిండ్లఁ బతుల. ౧౪౩

వ. అట్టి సమయంబున. ౧౪౪

ఉ. కామిని మేహరంజి మధు గర్వ మెదంతు నతంచు లో నిజ
క్షేమముఁ గోరి, పాడి, మణి చిత్ర మరు త్పృణతా ఛరద్యుతి
స్తోమ వలాహకావలులు దోఁచి, ప్రఫుల్ల కదంబ కేతకీ
ద్దామ సమీరణాహతులఁ దాపము నీ నొఱగు న్విచేష్టతన్. ౧౪౫

తే. అతివ పూర్ణేందుభీతిఁ ద దశ్మశాలఁ
దెండి యతఁ డందు విఘమడి తింద్రఁ దోఁప
మింటివయి నుంట గా దని యింటి పైకిఁ
దెచ్చుకొంటి నటంచు బెళ్ల ఱిచ్చ వెడలు. ౧౪౬

తే. భ్రమరగీతిక మాయ విపంచి మీట,
దాన శ్రుతిఁ గూడి మిగులఁ ద ద్రక్తి హెచ్చ,
వే నివారించి లేచి, 'దైవికము నెదుట
యుక్తులు ఫలింప' వనుచు బి ట్టూర్చె నవ్వ. ౧౪౭

తే. వెలఁది కతితాపదం బయ్యె విరులపాన్పు;
మును దొదంమ్మిహతాది భర్సనలుగన్న

తరుల, బొదమిన పూలు దన కొసఁగునె,
పొంచి తఱివేచి మిగులనొప్పించుఁ గాక ? ౧౪౮

శా. పూజాదంభమున న్పరాకుమెయి ము న్పూఁబోఁడి నేర్పూఁది చే
తోజాతానల మార్పఁ జాస్త్రసరణిన్ దూలి న్హరి న్వ్యాపి ల
జ్జాజాడ్యాకులదృష్టిఁ బ్రత్యవయపేక్షం జేయుచో వెండి వ
క్షోజాగ్రద్రుమఁ గాంచి తల్లడిలు సీసు న్దావమున్ మీఱఁగన్. ౧౪౯

చ. కుముదరన స్తట స్ఫటిక కూల సపోత్పలశయ్యఁ బ్రాలి, పూ
ర్ణిమలఁ జికాశిఁ గట్టసురు త్రెక్కొన ధర్మపుదార పట్టు శే
షము రెయి మల్లికాళిరుచి చక్కఁగఁ జేయఁ గయుంత సిల్పు, నా
యమ మఱునాఁటికిం గలుగ, నాఁతిగళ చ్చ్రితి గుంఠిత్రాక్షువుల్. ౧౫౦

తే. నెలఁతఁ గుచకుంభ యుగళ ముండియు వియోగ
జలధి యీఁదింప లే దయ్యె; సఖులు వంచు
మన్న పన్నీటి వెల్లి లోఁగొన్న కతన,
మునుఁగ కది లాఘవమునఁ దేలింపఁగలదె. ౧౫౧

ఉ. చంచలనేత్ర దాల్చు జలజాతమృణాలసరంబు వెగ స
క్కించినఁ, బాఱుతెంచి కటశించి తదూష్మకు నంగలార్చు రా
యంచ కుచేష్టఁ గాంచి, యిఁక నైనను గందుమొ యంచు మోమె వీ
క్షించినఁ, దోఁచు లేనగవు నేరుచు బోట్ల కొకింత బ్రాణమున్. ౧౫౨

ఉ. శ్రీపతి మీఁది గీతముల బ్రేమ విపంచిక నంటఁ, బాణి నం
తాపము సోఁకి మెట్లమయినంబు గరంగిన, డించి, పాడ నా
లాపిసిఁ దాల్చి, వెన్నెమటల న్మఱి తంత్రులు జజ్జుకోఁ; గలా
లాపిని దాన పాడును, గళంబును గద్గదమైన, మ్రాన్పడున్. ౧౫౩

తే. ప్రతికుసుమతల్పమునఁ బాటి పడిన తప్త
వలయ మలినాంకయుగము వర్తులతఁ బోలిచెఁ,
జూడ. సిఁక మాన ధైర్యము ల్సున్న లనుచు
సుదతి బోట్లకుఁ ద్రవ బ్రాసి చూపె ననఁగ. ౧౫౪

ఉ. ఆ వనజాక్షి కాఁకఁ బొరలాడ, నలంగిన సొమ్ముఁ జీరలున్
వే వెస నూడ్చి యూడ్చి మఱి వేఱ వహించుటఁ బాలిక ప్తపల్

గా వనమాలి సేవయెడఁ గొంత నొదుంగక, కల్లతెల్వితో
నే వలపంత దాఁగఁ జరియించిన దాఁగమిఁ జూచి నెవ్వగన్. ౧౫౫

క. పుత్త్రియుఁ దాఁ గామిని నొక
పుత్త్రియు నట్లుండుటకు సబుద్ధేక్షుధనుః
పత్త్రి యగు విష్ణుచిత్తుఁ డ
పత్త్రప లే కదియు నేతపంబో యనుచున్. ౧౫౬

వ. తలపోసి దినదిన ప్రవర్ధమాన తనయా తనగ్లాని కత్యంత దుఃఖితుండై తత్కారణం బెఱుంగక వల దని మౌగ్ధ్యంబున వారించి చూచి యంత కంత కగ్గలం బగుడు గుడికిం జని పూజాంతిమ నమస్కారణానంతరంబున, దన మనో నిర్వేదనం బన్నగరి వెన్నునకు విన్నవింపం బునర్నమస్కృతిం జేసి, “దేవా దేవరదాసి యగు మదీయ పుత్త్రి యేమి గుఱించియో విచిత్రం బగు ప్రతిచర్యం గాత్రశోషంబు సేయుచున్నది. వల దన్న విన, దపుత్త్రికుండ నగునాకుఁ బుత్త్రియైనను బుత్త్రికుఁడైనను దాన, యే నేమి సేయుదు; మఱి తన తపశ్చర్య తెఱంగు మా తపశ్చర్య తెఱంగు గాదు, ఏము భవద్దివస భవ జ్జనిదివస రాత్రులం దక్క గణరాత్రజాగరంబు లెఱుంగ, మేము బిసబీజాక్ష వలయంబులు, దక్క ఓనవలయంబు లెఱుంగ, మేము ప్రసాదకుసుమంబుఁ జెవిఁ జెరువుటఁ దక్క నవి గప్పుకొన నందు శయనింప నెఱుంగ, మేము చెంబుల భవత్తీర్థంబు గ్రోలినఁ దా నంగంబులు దడిపి కొను, మేము చాంద్రా యణంబులఁ జంద్రప్రవృద్ధిఁ బిడిఁ గడియెక్కించినఁ దా డించు, నేము నిదిధ్యాస నిశ్వాస నిరోధంబు సేపినం దాఁ దద్ధ్యానదశ వెలికి నిగిడించు, నేము చిన్ముద్రికై హృదయంబునం గేలు సేర్చినం దాఁ గపోలంబునం జేర్చు, వల్కలోత్తరీయంబు లేము వహించినం దాఁ గిసలయోత్తరీయంబులు వహించు, నేము సితపక్ష నూత్నేందుఁ గీర్తించినం దాఁ బూర్ణేందు నుపాలంభించు; నిట్లుగా బ్రవర్తిల్లుచున్నయది; యిది యేటితపం బున్మాదంబు గానోపు, నెంత భవదీయ భక్తి గలిగిన మాదృశులకుఁ బ్రకృతి సంబంధంబు విడువ; దంతర్యామివి నీవెఱుంగని యది లేదు; దీని తెఱంగెఱింగింపవే;” యనవుడు, ననుకంపా తిశయంబునఁ ద చ్ఛాందసంబునకు మందస్మితంబు సేసి మందరధరుం డిట్లనియె. ౧౫౭

## ఆశ్వాసాంతము

ఉ. కంధర నీలవర్ణ, మధుకైటభ నాగ సుపర్ణ, యోగిహృ
ద్గ్రంథిభిదోత్థ భోగవనితా స్తనవచ్ఛ్వసన స్రవ చ్చిర
స్పంధి వన స్నిశాపతి రస స్రుతి దుగ్ధపయోధి వీచికా
మంథరకేళి కాదర, సమాశ్రిత పంక్తిశిరోఘసోదరా. ౧౫౮

క. ప్రపదానిశ నతిచర్యా
త్రిపదాపనపర్య, నాకదేవాద్యమర
ద్వీప, దానవాహితోదిత
విపులాత్మభవా, భవారివిశ్రుతనామా. ౧౫౯

## తోటకవృత్తము

ద్రుహిణాండకరండక ధూర్వహగ
ర్భ, హరార్భక దుర్భర పక్షతపః
కుహనార్భక, వార్భృత కోనిరి హా
రి హిరణ్మయ హర్మ్యచరిష్ణుపదా. ౧౬౦

మ. ఇది యంధ్రోక్తి యథార్థనామ యవనాస్యకూర్ణ కెంబావి వా
రిద వర్ధ త్యవరోధి వప్రవలయ శ్రేణీపిఘాతక్రియా
న్పద సేనాగ్రగ కృష్ణరాయ మహిభృత్సంజ్ఞాస్మదాముక్తమా
ల్యద నాశ్వాసము పంచమంబమరు హృద్యంబైన పద్యంబులన్. ౧౬౧

పంచమాశ్వాసము సమాప్తము

—:o:—

శ్రీరస్తు

# ఆముక్తమాల్యద

## షష్ఠాశ్వాసము

శ్రీకారి కృపార్ద్రేక్షణ,
వైకుంఠ, యకుంఠ, భక్తవరద పదాబ్జా
స్తోక మరందాయిత గం
గా, కాకోదర నగోదయస్థ పతంగా. ౧

వ. అవధరింపు మనంతర వృత్తాంతంబు. ౨

### మాలదాసరి

చ. కలఁ డొకరుండు పేరుకొనఁ గాని కులంబు మఱియు భక్తుఁ, డి
య్యిల మును వాఁడు వామనత నే వసియింప నౌ పుణ్యభూమి, నం
దుల కొక యోజనత్రయపు దూరపుటూర వసించి, బ్రాహ్మవే
ళలఁ జనుదెంచి పాడు మము లాలన మంగళనామ కైశికిన్. ౩

వ. అహరహంబు నమ్మహాత్ముండు. ౪

క. జాత్యుచితచరిత్రమ
మత్ప్రీత్యర్థం బూఁది తనదు హృదయము శుచితా
నిత్యంబుగఁ దత్తనుసాం
గత్యము మనిపొంత మానితంబై యొదుఁగన్. ౫

సీ. చమురైన తోల్కుబుసంబు చెక్కియును ని
త్తడి శంఖ చక్ర కుండలము లమర,
దివెదారికొమ్ముఁ దోల్తిత్తియు జోడమ్ము
మెడపిఁడి మొగలాకు గొడుగుఁ దనర,

మత్పాదరక్షయు మాపు పెన్నెఱకఁ గు
ట్టిన యోటి తిపిరిదండెయును మెఱయఁ,
జిటితాళములు సంక పుటిక నొక్కొకమాటు
గతిరయంబున, దాఁకి కలని మెరయ?

తే. వలుద వనమాలకంఠెయు మలిన తనువుఁ
బట్టెతిరుమన్ను బెదరుగెంపుట్టుఁజూపుఁ
బసుపుఁబొడితోలువల్లంబు నెసక మెసఁగ
వచ్చు సేవింప సురియాళు వైష్ణవుండు. ౬

శా. గండాభోగముల న్మదశ్రుసహరు ల్గప్ప న్నుతు ల్పాడి యా
దంత న్వేఁగులు డించి భక్తి జనితోద్యత్తాండవం బాడు, నా
చండాలేతరశీలుఁ డుత్పులకుఁడై చాండాలిక న్మీటుచున్,
గుండు ల్మీరఁగ, నెంత గాలి వసి తాఁకుం జూడ, కాప్రాహ్ణమున్ ౭

తే. అట్లు దడవుగఁ గొల్చి సాష్టాంగ మెఱఁగ
గర్భమంటపిఁ గడిగిన కలఁకజలము
లోని జాతొట్టి నిండి కాలువగఁ జాఁగి
గుడివెడలి వచ్చునది శూద్రుఁ డిడఁగ గ్రోలి. ౮

ఉ. అతఁడు ముఖ్యజాతిఁ గని సంతన పాయుచు, నెండ గాలి నెం
తో తడవుం ప్రసాద వినియోగము వార్చి వసించుచుం, ద్రివ
ర్ణేతరజాతి మెచ్చి దయ నిడ్డ ప్రసాదము దండె సాఁచి శ్ర
ద్ధాతిశయంబునన్ వినతి నంది, భుజించుఁ, గొనుం దదంబువున్. ౯

వ. ఇట్లు దన దివాకీర్తి జని నప పరమూర్తి నైచ్యంబు నకలజన శోచ్యంబుగా గుడి లాఁపరా తూపకాణ కడ నిలిచి బహిరావరణ ప్రదక్షిణంబు గావించి ప్రొద్దెక్క నిజపక్కణంబునకుం బోవుచుండు, నిట్లుండి యొక్కనాఁడు. ౧౦

క. అద్దమరే యద్దాసరి
యద్దండ బిడాలగాహి తాలయ కృకవా
కూర్దండ రవము విని చను
ప్రొద్దాయె నటంచుఁ బాఱఁ బోవుచుఁ ద్రోవన్. ౧౧

ఆ. మరులుఁ దీఁగ మెట్టి యిరు లన్న నో యని
యెడు తమిస్రనఁ గాఁతుపడి పొలంబు
లెల్లఁ దిరిగి తూర్పు దెల్ల నౌతఱి నొక్క
శూన్య హనవాటిఁ జొచ్చి చనుచు. ౧౨

సీ. ఇడిసిన యిడుపుల యెడలఁ బొట్రే నుత్త
రేపు గసెంద కోరింద పొదలఁ,
గెడసిన గిరిసెల క్రింద లాఁగలఁ గ్రుస్సి
యదవకాఁపురముండు నాఖుతతుల,
సగము దుమ్మున బూడి చిందరింత వామూయఁ
బెరిఁగిన నూతిపాఁతర బొటియలఁ,
జీమలు ప్రాలీత్వఁ జివికిన వెలుగువ
ట్టునఁ బండి యెండి క్రుంగిన గునకులఁ,

తే. బెంటదొగ్గళ్లలోఁ గడు వంటి శ్మశ్రు
చలనములఁ గ్రుక్కు జీర్ణాతువులఁ బొలంబు
దుండుగల మళ్ళ యోరులఁ దూలి వాడు
చిక్కునేతాల పాతటు సీమఁ జనుచు. ౧౩

క. అవమార్గత నరుగుచు మా
ర్గపు ధామార్గావపుఁ గంటకంబులఁ గాళ్ళన్
విపరీతత నూడ్చుచు నే
రుపున న్నల్లేప లీడ్చి త్రోయుచుఁ జనుచున్. ౧౪

శా. కాంచె న్వైష్ణవుఁ డర్ధ యోజన జటా ఘాటోత్థశాఖోపశా
ఖాంచజ్ఝాట చరన్మరుద్రదయ దవీయః ప్రేషితోద్యచ్ఛదో
దంచ త్కీకటకృత వ్రణచ్ఛలన లిప్యాపాది తాధ్వన్య ని
స్సంచారాత్త మహాఫలోపమ ఫల స్ఫాయచ్ఛటత్కారజమున్. ౧౫

ఆ. కాంచి యాతఁ డొక్క కాలిత్రోవయు నంతఁ
గాంచి యందుఁ దెరువుఁ గాంచినదియ
వరమలబ్ధి గానఁ ద్వరితంపుగతి నవ్వ
టావనీజ మంత నంతఁ గదిసి. ౧౬

సీ. ఎలనీటి బొంతలంబులు వోలె
మెదడెల్ల జుఱ్ఱి వైచిన డొల్లు పుఱ్ఱెగములు,
నెఱచి గీఱిన జీర లేర్పడఁ దుదముట్టఁ
జీఁకిన నలివచ్చి కీకసములు,
దొనదొన యను నీగెతుట్టెల రూపేరు
వడక క్రంవలను క్రేలెడు గరుసులు,
దూళ్ళ మక్కెక్కి మంగళ్ళతిప్పలు రేఁగు
వడువున గాలి నాడెడు నెఱకలుఁ,

తే. దునిసిన నరాంగకములఁ బొత్తులను గమిచి
పోక యొండొంటితోఁ బోరి పీకులాడు
శ్వాపదంబులుఁ, బదహతి స్రవన్వవలుచు
వరుగు దఱచగు మఱ్ఱితోవ నరిగి యెదుట.

సీ. ముంగాళ్ళఁ జాఁగి పై క్రుమ్ముచుఁ జూవులు పర్వ
బొమికల లెత్తుచుఁ బాఱి పోవు కునుల్కఁ
బలలతోరణములు పట్టి బిట్టెగయ శా
ఖాధూతి నెగయు కంఠములరొదల
నడ్డంబు దిరిగి తలాహతిఁ బడి రొండి
హస్తంబు లిడి యంగ లార్చుకవుల,
డబ్బాటుమై నొక్కెడలు నూపి యవి మాయ
నదగఁ వేతెరఁ జూపు వ్యాపృతులను,

తే. కని యెవఁడొ యొక్కరుం డిందుఁ గలఁడు, వాఁడు
నరుఁడు గాఁ, డింధనాదికాహరణమునకు
వేళయును గాదు. పొలగాలి పీచెఁ, దెసువు
నెత, పనుచు జాలిగొని సంశయించువేళ.

సీ. మృతమర్త్యు రెంటాన నిడ్డఁ బాలక నేత్రు
రంజిల్లు పెనబొడ్డు మంజివానిఁ,
ఖల్లచీమల వృక్షభల్లాతకియోఁ జోలె
నెఱ్ఱదుప్పటి నొప్పు కట్టివాని,

వ్యత్యస్త హస్తిమ స్తాభఁ బాయగు గడ్డ
మును దంష్ట్రికము బొల్చు మొగమువానిఁ,
గడుఁదుర్గ నిడు తుట్టెగతిఁ జొంగలోఁ బొందు
రత మించు కపిలకూర్చంబువాని,

తే. నెఱకుఁదెఱువరిఁ గన శాఖ లెక్కఁజాఱుఁ
బ్రేవుజందెంబు గసరి పైఁ బెట్టువాని,
వ్రేలు డగుబొజ్జ గల బూరగాలివానిఁ,
జెంబుతలవాని నవటు కచంబువాని. ౧౯

తే. కంఠకన్నులవాని, నాఁకటను బండ
తిట్ల బేతాళికల సారెఁ దిట్టువాని,
నగరిమవాని, నన్వర్థ నామః గుంభ
జాను వనునొక్క ద్విజనిశాచరునిఁ గనియె. ౨౦

ఉ. వాఁడును గంటిఁ బోకు మని వ్రాలె మహీస్వటపాళి నుగ్గుగా,
వీఁడును మున్ను రే పగటి వేళకు మానిని యోటఁ, బోరిలో
వాఁడిమిఁ గొంతకాల మిల వ్రాలుట, లావరి యోట, నిల్చి యా
వాఁడిశరంబుచే నడుమ, వాఁ డది ద్రుంపుడు వీఁడు నుద్ధతిన్. ౨౧

సీ. తిగిచిన నడుగులు దెమలక త్రొమ్మప్ప
ళించి యవ్వలికిఁ జఁడించి దాఁటి,
చఱచిన వంచించి చరమభాగము నకై
తిరిగి, తత్క్రియ కగు దృష్టి నిలిపి,
పైఁబడ్డఁ జనుమున వప్ల కొడ్డుచునుండు
పిడికిళ్ళ బలిమి లోఁబడక నిలిచి
చొరఁజూచ గ్రుంగి మష్టు బిగి కోటగాఁ
జొంపీక తిరిగెడచోన తిరిగి

తే. యసుర వధసాధనమురో యు నపుడు గ్రద్ది
లాచి తిర్గిగ్గిన గృతముష్టి దండ నిళ్ళి

యెతకొలఁది * వెన్కనడ నొయ్యనడిచి యడిచి
మత్ప్రదస్మృతి యాత్మ నేమఱక యతఁడు. ౨౨

తే. తాఁచి పోఁజూచెఁ దన రాక్షసీచయంబు
నెల్లఁ జీరిన డిగ్గి వా రేఁగుదేరఁ,
బోయె నదె వాఁడు రారె రారే యటంచుఁ
బాఱి వాడును దానును బట్టికొనుఁడు. ౨౩

క. ఇంటో తద్దానరి య
ష్ఠం బదహతులను గవోణి పోటుల నిరుమై
లం బొడుచుచుఁ బెనఁగుచుఁ బో
వం, బట్టి వటంబుఁ జేర్చి వాఁ డిట్లనియెన్. ౨౪

శా. సారాస్వాదనఁ బ్రాణపంచకము తృష్ణం బాసి నంతర్వణ
న్మారింటో ననిఁ ద్రుంచి పొంగెడు భవ న్మాండంబు ధారోష్ణ మిం
పారం గ్రోలి, పిశాచి నీదు కఱకు ట్లందీ, నదస్రాలకాం
తారాంత ర్నృకపాల కుండ విగళ న్మైరేయముం ద్రాగెదన్. ౨౫

క. న న్నిం తలయించిన ఖలు
ని న్నే ఋజువిధి వధింతునే యని యార్పుల్
విన్నందఁగ బుసకొట్టుచు
నన్నీచుఁడు దగ వెలువడు నవ్యక్తోక్తిన్. ౨౬

తే. అనియుఁ బాత్రియుఁ దేఁ బంచి యాంత్రవల్లిఁ
గోలఁగగ్గెఁ ద్రోయ నక్కుజముతోడ
నొరగి రక్కసుతో దైన్య విరహితముగ
ధర్మ మెఱిఁగించు సూక్తి నాతండు పలికె. ౨౭

చ. విను మొకమాట రాత్రిచర, వేగిర మేటికి? నిన్ను జుయింతురే
యనిమిషులైన? భాజన గతాన్నము నే నిఁక నెందుఁ బోయెదన్?
బెనఁగక ప్రాణరక్షణ ముపేక్ష యొనర్చుట పాప, మిందు కై
కనలకు, నాకు మేనియెడఁ గాంక్షయు లే, దిది వోవుటే యురున్ ౨౮

---

* పా. వెనుక నడు మ్మొయ్య

ఆ. హీనజన్మ మఱుట, యెవ్వఁడే నొకప్రాణి
సంతసిలుట, ముక్తి పొంత గనుట,
మేలెకాదె ; శిబియ మేల్పొంతిగాఁడె న
శ్వరవుదేహ మిమ్మి వరము గొనుట. ౨౯

చ. తెవు లయినం, గ్రహం బయినఁ, దే లయినం, గర మైన, నాత్మ పెం
దెవు లయిన, న్జలం బయినఁ, దెక్కలియైన, మృగాగ్నులైన, మే
త్రవు లయిన, న్వ్రణం బయిన, ద్రాఁ చయిన, న్పిడుఁ గైనఁ. దీర్చు పే
లవ తను వూర కే చెడ కిల న్గళ నొక్కనిఁ బ్రోచు టొప్పదే. ౩౦

వ. అది యట్లుండె, నింకొక్క హితంబు సెప్పెద, నడియను బ్రాణభయంబున నాడు కార్యవశంవు మాటగాఁ దెలియక, మాధ్యస్థ్యంబకాఁ దెలిసి, వినుము. వినకున్న భూతహితంబుఁ గోరి యుచ్చరించు మాట కీశ్వరుండైన మెచ్చుఁ గదా? వ్యాఘ్రసింహ వరాహ వృక జంబుకాది శరారువులయం దొక్క తిర్య క్కవుగావు; దేవయోనివి. నీకును మాకుంబలెఁ గర చరణ ముఖావయవం బులు గలవు ; మాటలను మాయట్ల యక ర్తవ్యతావిచారంబులు సమానంబ హో మఱచి యెంటి; స్థావరంబులకంటె కీటాదులకు, వానికంటె మఱి మృగాదులకు, వానికంటె మఱి వశు పతంగాదులకు, వానికంటెను మాకును, మాకంటెను మీకును, గరణ కళేబరాది ప్రాధాన్యం బెక్కుడు, విజ్ఞానంబును, ఘనం ; బట్టి నీకేటంత కుత్సావహంబైన బీభత్స వధ్యావధ్య పథ్యాపథ్య భక్ష్యాభక్ష్య పేయాపేయ వివేకంబులు లేకునికి యుక్తమే? రుచి గాదు, శుచిగా దీదురాహారం; బిదియు సకల దురితావతంస యగు హింసనొనఁగూడు నది. హింస పరలోకంబునం గదా బాధకంబు, పరలోకంబు ప్రాణాంతంబునం గదా ; చిరస్థిరప్రాణులమగు మాకేల హింసాభయం బనవలదు ; ప్రాణ భయంబు మనుష్యుల మగుమాకు నేఁడైన, మీకు మఱునాఁడైన నవలి నాఁడైనఁ మద యుగాంతంబునందైన నిడువు గుఱుచల నెప్పుడుఁ దప్పు, దంతవత్త్వంబునకుఁ దారతమ్యం బేమి ; మున్నిటనైనను మునుంగుట సరి యగుటఁ బర్వతంబునకుం బరమాణువునకు నేమి యంతరంబు? మీఁదు విచారింప వలవదే? తపోలబ్ధవరాదులైం బూర్వంబునం గీర్వాణుల మదం బణంచి హెచ్చిన హిరణ్యకశిపు దశముఖాదులు శతసహస్ర సంఖ్యాక సంవత్స రంబులు జీవించియుం బంచత్వంబుఁ బొంది తారు మున్ను జయించిన జము

చేతనే చిక్కరే? యిక్కడికి మీరు ప్రబలులరైన నక్కడికి వాఁడు ప్రబలుండు, సకల భూత తారతమ్యంబును నిజ నిజస్థానవిశేషంబునన వచ్చు, నచ్చండాంశు సుతుని పిట్టమేరఁ దప్పిన మాకుం దప్పనియట్ల బాధ మీకుం దప్పదు. మీరు నాసౌరిముఖ బర్హిర్ముఖులు జాలిఁ దలపోయ బ్రాఁత; లట్లయ్యుం బలంబున మీరు వారు బాధ్యబాధకతలఁ బొందుచున్నారు దీనికై జనంబగు తారతమ్యంబునకుం దమస్సత్త్వంబులు హేతువులు, వాని కాహృతులు హేతువులు, వ్యాహృతులం గ్రతువుల చరుపురోడాశాపహృతుల భుక్తులం బవిత్రులై యమర్త్యత మీకంటె నతిదీర్ఘకాలంబు వారు జీవించెదరు. రహస్యవనత చూచి కదా చతుర్ముఖాంశజుం డగు సుధాంశుండు గరంగి సకల రసములకవధి యగు సుధారసంబున నాప్యాయనం బొనరించుచున్నవాఁడు. దేతదర్థంబు మా కుచ్చరింపరాదుగాని వేదంబు ప్రథమకళ యనలుండు ద్రావు నని చెప్పు మఱియును నాయా కళ లాయా వేల్పులకుం గ్రమంబునం జెప్పు. నింత విచారించి రుచించినట్లు నడువు; మనః ప్రసాదకశమ సర్వ యద్ధాసరికి సురద్రోహి యిట్లనియె. ౩౧

క. చంపకు చదువుల, మేము వ
ఠింపని శాస్త్రములె? మా పఠింపని శ్రుతులే?
యింపవి నమ్మవే 'బ్రహ్మమాం
పిబతే వహ్ని' యనెడు మాటవుఁ గాదే ౩౨

మ. నిజమో హా మము వారి బ్రాఁత లనుచున్ నీవంటి; వారల్ సదా
శుచు లపూతాశులు గారటంటి, ప్రతిపత్సోమాంశము ల్గోవులు మున్
జ్వలనుం డం, టీక నొందు నిన్నడిగెదన్? సత్యాశి గాఁడా, యతం
డిలఁ దన్నాయువు చాలు, మాకు నిది మే? వృద్ధాశుధారం బిఁకన్. ౩౩

తే. హరికి సఖుఁడును రథమును నగు గరుడుఁడు
దొరకి నమృతంబు సురలకు మరల నిచ్చి
యహులఁ గూడుగ వరమున నడిగికొనఁడె?
యమృత మైనను జవుల జాత్యన్న నమమె? ౩౪

చ. నిదురయుఁ గూడుఁ బోఁ జదివి, నేసిటు గన్నదియేమి? యెవ్వఁ డీ
చదువుల యత్నవాచపు మృష ల్గని తెల్పెడు, నీవు మాయెడం

జదువులమాట లాడి కనఁ జాల వొకానొక మెచ్చు, నొక్కఁడీ
చదివిన కూర వింతచవి, చాలఁగఁ, దె' మ్మను మెచ్చు దక్కఁగన్. ౩౫

వ. అని గీష్పతి మతం మవలంబించి నిజాలాపహేళనపరుఁడైన రక్కసు కుత
ర్కోక్తులకుం గృష్ణస్మరణంబు సేసి యిందుఁ బొందుపడు ప్రత్యుత్త
రంబుల వీనిఁ గెలిచిన బుద్ధి క్షోభంబుగా, నింతకంటె నేమి యబద్ధంబులు
వినంబడునో, మీఁదఁ గార్యంబు గల మాకు దీనిఁ గాదనం జని లే, దని
యందంబుఁ గూడ కొని, ఛందోనువర్తనపరుండై, నీచనమ్మతికి రోసి.
తన్మఖోల్లానంబునకు శబ్దచ్ఛలంబున నంతర్గతంబున సుగతు నిడుకొని నీవు
సర్వజ్ఞుఁడ, నేను నరుఁడ. హీనకులుండ, ననభ్యస్తశాస్త్రుండ, నీ
కుత్తరం బీ శక్తుండనే. మద్వచనస్ఖాలిత్యంబులు సహించి దయచేసి నమ్మి
మత్ప్రార్థనంబు గావింపుము. ౩౬

శా. ప్రఖ్యాతుండవు దైత్యులందు మును, పాపైనొక్క నీతా యశో
భిఖ్యన్నెనును జేర్తు, మే యొనఁగుఁ దప్పింప, వ్రతం బొక్కఁడే
ముఖ్యంబై యునరించు, దాని సఫలంబు న్సేయఁగా లేవుఁగా,
'సఖ్యం సాప్తపదీన' మన్మన విథ స్సంగత్య మూహించుచున్. ౩౭

వ. అది యెద్ది యంటేని ౩౮

దాసరి యొట్టువెట్టి తప్పించుకొని కైశికసేవకు పోవుట

క. ఈకుఁ జఁగటి యీకుఁ జుఁగుడి
వైకుంఠనిఁ బాడి వత్తు ప్రతమగఁ, దత్సే
వాకృతికడవట నశనము
నీ కౌదు; న్మఖ్య మిదియ నేఁ ఢకు దుదకున్. ౩౯

ఉ. ఆచు నతండు పల్కఁ, దరహాసితుఁ జెక్కిలిఁగొట్టి లెన్సవం
దించితి వోయి దాసరి, వసిం దెఁవాటులు గొట్టికొట్టి మే
న్వెంచి విరక్తి దాసరివి, నిన్నఁగదా యయినాఁడ, వి మమున్.
గాంచెముఁ జేసి ప్రాఙ్గొటికికోఁ దఁబోసెదు, మెచ్చితి న్నినున్. ౪౦

శా. ఏరాజ్యంబు నరుండు నోరి కదవో నీబోధ మాలించు ? నిం
కేరాజ్యంబు నరుండ్ను భాసకయి మే నీఁ దాన యేత్తెంచుఁ ? దీ

పాక న్నేఁ జననీమియు న్మగిడి నీవా రామియుం దెల్ల; మే
లా రంతు, ల్పలుపల్కు లంత్యకుల, యేలా చింత, లేలా వగల్. ౪౧

తే. అనిన జెవిఁ మూసి నారాయణా యటంచు
నతఁడు నను నమ్మవేఁ విశిఖాశి ? యొక్క
శపథమున నమ్ము మని వాఁడు సమ్మతింప
వేనవే ల్సత్యములు వల్కి వినకయున్న. ౪౨

ఉ. "ఎవ్వనిచూడ్కిఁ జేసి జనియించు జగంబు, వసించు విజ్ఞగం
బెవ్వనియందు, డిందు మఱి యెవ్వనియం దిది, యట్టి విష్ణుతో
నివ్వల నొక్క వేల్పు గణియించిన పాతకి నౌదు నేఁడ నే
నెవ్వఁడి నైన నిన్నదియనేని," యన న్విని బంధ మూడ్చినన్. ౪౩

దాసరి మరలుట

చ. అతఁడు తదల్పపాపఫల మందుట నుంకము దీఱి పోయి, త
చ్ఛతదళపత్త్రనేత్రునకుఁ జాఁగిలి మ్రొక్కి, రణద్విపంచి యై,
స్తుతికలితప్రబంధములఁ జొక్కఁగఁ బాడి, యసత్యభీకర
ద్రుతగతి వచ్చి, రాత్రిచరుతో వ్రతపూర్తిగతార్తి నిట్లనున్. ౪౪

ఉ. నీ చెఱఁ బాసి, పోయి, రచనీచర, చక్రి భజింప, ముక్తి పొం
దే చెర, యే చెఱం దవులనే, నీక నుండఁగఁ జూడు, పంచుచో
నేచరణంబు లేయుదర మేయుర మేశిర మేకరంబు, లీ
వా చరణంబు లాయుదర మాయుర మాశిర మాకరంబులున్. ౪౫

తే. అనిన దత్సత్యమునకు నేత్రాంబు లురులఁ
బ్రమద పులకితగాత్రుఁడై పాఱుటసుర
యినుని మధ్యందినపుచెంత దనదు పెద్ద
బట్టతల మించఁ బ్లవుఁ జేరఁ బాఱుతెంచి. ౪౬

దాసరి బ్రహ్మరక్షస్సు ననుగ్రహించుట

ఉ. కొంతయుఁబోలె భక్తి వల గొంచునె, వాఁడు నిజద్రుమాగ్రమీ
హింతవ వ్రాలుపాకలప్ప డేషఁగుఁబోలె, నొన లదంష్ట్రములం

దుండ, రౌద స్మహాగిరులు హోరనఁ, బ్రస్తుతి వ్రాలి, దంష్ట్రి కా
దండము లెత్తి పట్టిన పదం, బొకఁ డొక్కఁడ నెత్తి జేర్చుచున్. ౪౭

శా. "ఈసర్వంసహ దేవదానవమహీభృన్మౌనివాదాతప
శ్రీసర్వస్వము నేతదన్యకృతులం జెప్పంబడు, న్పౌర మా
నీసత్యం బురరీకృతాంత, మిల నెం తే వృద్ధనై యుంటి నే,
నానత్యం బిఁక నిన్నుఁబోలు కృతసంధా ధూర్వహుల్ లేమికిన్. ౪౮

చ. ఇతరులు నీకు నీడె మఱి? యీ వ్రతి, నీస్మృతి, నీబుధేరిత
స్థితిగతి, నీమురారిపద సేవన జీవనవన్మతిన్, సమా
దృత కలగాన సింధు లహరీ ప్లవన ప్లవభావ భా గురు
శ్రుతి తత బద్ధ తుంబికిఁ, గురుంగుడినంబి కృపావలంబికిన్." ౪౯

తే. అనిన నాతనిఁ గౌఁగిట నునిచి పలికె,
వ్రత మొనర్పించి తని భాగవత వతంస
"యోయి రజనీచరేంద్ర నీ యురుకృపాక
టాక్షమునఁ జేసి ధన్యుఁడ నైతి ననఘ. ౫౦

ఉ. బాసలు బండికండ్లు, మఱి ప్రాణభయంబున లక్ష నేసినం,
గ్రాసము కృచ్ఛ్రలబ్ధి, ముదుగ న్ససమే? యిది నీక చెల్లె, నో
భూసురవంశ్య. పుణ్యజన పుణ్యజనాంకము దావకీనమే
పో, నను కూరెఱింగుణము పొత్తున దైత్యులకెల్ల నంకతన్. ౫౧

చ. కడుపు మహాక్షుధ న్నకనకంబడ న స్వృతకృత్యుఁ జేయఁ బో
విడిచితి, వేము జాత్యముగ వేధ విధించిన కూడు మీకు, నీ
యెన నొకకీడు గల్గ, దిఁక నే మనిన, న్మఱి నీకు నాన నూ,
బడలిక దీఱ నిత్తునవుఁ బారణసేయుము మైత్రి గ్లినన్. ౫౨

క. ఈమాట న్పొరపొచ్చెము
లేమికి నీశ్వరుఁడ కరి నిలింపవిరోధీ,
నామెయి మేదోమయ దృ
ప్తామిషములు మెసవు" మన్న, నతఁ డను నార్తిన్. ౫౩

శా. "ఎట్టూ? యిట్టగునయ్య పల్క దయలే? కిన్నాళ్లు నీకూడె యీ
పొట్టం బెట్టి, మహాఘులబ్ధిఁ దనువుం బోషించి యెన్నాళ్ళు కే

నట్టి నొక్కతపస్వి యొక్కవ్రతి రాఁడే, చూడఁడే, తత్కృపన్
బుట్టు స్నీఁగెద దీని, నా నొదవి, యో పుణ్యాత్మ యిట్లంటివే? ౫౪

క. మీవంటి భాగవతులుం
బావనులుగఁ జేయరేని మఱిగతి యేదీ
మావంటివారి కిఁక మా
యేవము వెనుకటిది చూడ కీక్షింపు కృపన్. ౫౫

తే. న్వధిలియైనను ద్విజుఁ డన్న శస్త్రమైన
సరియకాఁ గాంచనము చేయఁ బరుసవేది,
యీయసాధారణన్యాయ మెన్నఁ బలదె
మాదృశులచోటఁ గదియు భవాదృశులకు?" ౫౬

తే. అనిన దేహార్పణము నొల్ల కార్తిఁ బలుకు
కృపణత కతఁ డభిప్రాయ మెద్ది యనిన,
"నిత్తుఁ దను వంట యనుకంప యే? మదాత్మ
కనఁటఁ బాపుటయే యనుకంప గాక. ౫౭

శా. ఘంటాకర్ణుని మించుకర్మ మొకో నా కర్మంబు? మౌనీంద్రులం
డంట ల్సేయఁడె? మాన్పి యీఁడె భగవంతుం డట్టి శ్రీ? యట్టి శ్రీ
కంటె న్భాగవతుండు మించ నొనఁగం గాఁడె? యా మేలు నా
కంటింప న్మఱి రాదె? పూజనము గాదా ప్రాణిమేల్క్రికిన్." ౫౮

వ. అనిన విని మాతంగుం డాతెఱం గెఱుంగనైన నంగతం బగు ననిన, నాతం:- "దే నొక్క బ్రహ్మరాక్షసుండఁ, గుంభజానుసంజ్ఞుండ, నుగ్రకర్ముండనై యీన్యగ్రోధం బాశ్రయించి వంచనం బశిః పంచజనచర్వణంబు సేయు చుండుదు. పూర్వంబున సోమశర్మ యను భూబర్హిర్ముఖుండఁ, బ్రాగ్జని ద్విజుండఁ గాన దయనీయుండన; యొక్కదుష్కర్మంబుననిట్లైతి. నీవు కైట భారిం బాడిన నేఁటి పాటఫలంబు సజలంబుగా నాకిచ్చి తేని బీభత్సకుత్సార్హం బగు నీజన్మంబు వేఁగు. నీకు నా రరక్షణంబున నగు సుకృతం బనంతంబు సిద్ధించు, నత్యంత ధర్మసాధనం బగు నిమ్మేను నిల్లునేరు;" ననిన, నమ్మేని ఘాతలకుఁ గల కల నవ్వి యవ్విష్ణుదాసుం డిట్లనియె. ౬౦

క. "ఇటువంటివి యిట కెక్కుడు
నీఁ డిగుడువి యొండ నెన్ని యే, నిదియును నొ
క్కటి, యొకనాఁటిచ కా దొక
త్రుటి గీతఫలంబు నొసఁగుదునె యిమ్మెయికిన్ ? ౬౦.

సీ. దిక్పాలతను వెత్తి తిరిపతనవ్వఁదోన
యెన్నిమా ర్లెత్త మీ యేను నీవుఁ ?
గేసరి తను వెత్తి కీటతనువుఁ దోన
యెన్నిమా ర్లెత్త మీ యేను నీవు ?
మాతంగ తనువెత్తి మశకతనువుఁ దోన
యెన్ని మార్లెత్త మీ యేను నీవు?
ధరణీశ తనువెత్తి దాసతనువుఁ దోన
యెన్నిమా ర్లెత్త మీ యేను నీవు ?

తే. సోమయాజులమెన్ని మార్గాము, శ్వపచ
ఖగకులుల మెన్నిమాఱులు గాము, పాము
గాములము నెన్నిమాఱులు గాము వెండి
కంసరిపుభక్తుల మొకండె కాము గాని. ౬౧

ఆ. ఊఁతనీరు చెలఁది నేఁతమూటాయిటి
దూది యెండపసువు దొట్టియక్క
రఁబు మేను, దీని రహిఁ బుణ్య మమ్ముట
కప్పురంబు వెట్టి యుప్పు గొనుట." ౬౨

వ. అనిన దనుజుం డిట్లనియె. ౬౩

క. "సంగీతఫలంబునఁ గో
సంగీ సగమైనఁ దయ నొసఁగ నీవే; మీఱ
మ్రింగినగ్రక్క న్వారిధి
కిం గొఱఁతయె? కొదయె విష్ణు కీర్తన" కనినన్? ౬౪

శా. "ఏలా నొంచె దదేహ మిట్లడిగి? యెం తే బాస మేనం బలం
బో, లీలావటు గీతకీర్తనఫలం బో, నీయెడ న్మన్ను? పా (బే)

తాళప్రశ్నలు మూని మెగ్గొనుము; బేతాళ చ్ఛలోక్తిన్ రుషం
దూలింపం దలఁతేవి. పుట్టు మఱి నూతుల్ద్రివ్వ బేతాళముల్." ౬౫

వ. అనిన సాలంకటంకటేయుండు సాలం గటకటంబడి, కార్యేచ్ఛం గన్నీరు గ్రుక్కుకొని, "కటకటా! కైటభారి కనుంగొలంగు డింగరీలు దయాళువులు గావలవదే? తొల్లి దర్శన ప్రవర్తకుండై వైయాసికంబు లగు సూత్రంబులు వివరించి విష్టరశ్రవు నద్వైతవైశిష్ట్యంబుఁ బ్రతిష్ఠించిన లక్ష్మణాఖ్య యోగీంద్రుండు, చిరకాలసేవా సంతుష్టుండై నిజదేశికుం డగు పూర్ణాహ్వయుం డనఘకారుల కీఁ దని విధియుక్తంబుగాఁ దనకుఁ బ్రసాదించిన గీతాచరమార్థంబుఁ, గృపాతరంగితుండై రంగేశధామ దామోదరనామ చామీకరగోపురం బెక్కి, యచ్చైస్స్వనంబున నుచ్చరించినఁ గురుం డలిగిన, 'దేవా! దేవరయాజ్ఞ మీఱి యే నొక్కరుండ రౌరవంబునం బడుట మేలో? భాగవతపరిషత్తునకుఁ బరమపదమగపడుట మేలో? యని వితర్కించి పీ వుచ్చరించుట గా నుచ్చరించితి' నని తదభినందితుం డయ్యె. నతండ నిజచ్ఛాత్ర నత్త్రింబునకుఁ బ్రత్యహంబును గల్యంబున మూల్యం బొల్లక గవ్యంబు సమర్పించి వేఁడిన వల్లపి వల్లవులకుఁ బరమపదంబుఁ బ్రసాదించె; నతండ బంధముక్తుం డయ్యె నపతాహాంతరంబునఁ గాలాంతరంబున నంకుచితజ్ఞానులై విషయపరు లగు నరులకుం బరమునందల్లి టీపొంచన సుందరబాహుత్మ నామంబున నర్చాదిగతి విశదీకరించె; నతండ యిటమీఁద యాదవగిరి వెంకటంబు పాషండసంకులంబుగా వచ్చినఁ దచ్ఛృత్తికి శతకోవనమాఖ్య సంభవించి నీరంధ్ర వాదంబున సంధ్రాదివిషయ విద్వజ్జనంబుల నధోక్షజవిజయవాద భిక్షవేఁడి దిగ్విజయంబు సేసి గరుడకంధర గుహాకుంఠ నృకంఠీరవంబు కుహనాత్రిదండియై బ్రుసీ కుసుంభాంబరాంభః కుండిక లొనంగ నంగీకృతాంతిమాశ్రముండై, ఫణివ కణభు గక్షపాద బాదరాయణ కపిల జైమిని శాసనంబులు మత మహానన మహీసురులు మున్నుగా నెంతేవాసి నంతేవాసులకుఁ దెలివి పలుపం బరమహంసాసనస్థాన వరకాష్ఠయై, పదయుగ ప్రసన్న భువనప్రపంచపంచజనహృదయ భవనంబులం బద్మపద్మాక్షులు పల్లేర్లు దుడిచి పాదెక్కం భక్తి శోధించి భూతలంబుఁ బావనంబు సేయం గలవాఁడు. మఱియు హయవదనపదారాధకుండై వేంకటేశుండను నింకొక్క మనీషి మధుమథనమతప్రతిపాదకం బగు ప్రబంధశతంబు రచించి శిలోంఛవర్తనంబునం దపంబు సేయం దనకు బరచ్ఛదన శాకాదానంబు సేయు నగ

స్త్యైర్యైరుహంబునకు నిర్వాణంబొసంగం గలం; డిట్టి యేష్యంబులు మదీయ
దివ్యబోధనంబున నెఱింగియుండు, నేతాదృశం బగు త్రైకాలిక జ్ఞానంబు కలిమి
నిమ్మౌని మాననీయుండుగదా యం టేని యది జాత్యంబు దక్కం దపస్సత్యశమద
మాది లబ్ధంబుగాదు; నిషాది భవిష్యదర్థంబులం జెప్పుచున్నది. అది శుచియే?
కౌశికంబు దబ్బగాటి గబ్బులుంగు గౌళి కనుంబెంటి పైండికంటి లోనగు
తిర్యక్కులు భావిప్రయోజన సూచకంబు లై యున్నయవి; యవి తపస్వులే?
యట్ల మావిజ్ఞానంబును; నెట్లనిన, నాస్తిక్యంబువలన శాస్త్రంబులెడ నధీతి
బోధంబులు దక్క నాచరణప్రచారంబులు లేమి ధర్మంబు దూరం, బది
నిమిత్తంబుగా నిత్తెఱం గెఱుంగక భవోత్తారకంబుగాదు, గావునం గలుష
రహిత కాయంబునంగాని కల్యాణంబు లబ్ధంబుగాదు. గాంబట్టి యివ్విరూప
విగ్రహం బనుగ్రహంబున నుడిపి కృతార్థుం జేయు; మని పాదంబుల వ్రాలి
పాటం బాతికపాలేని యీవే యనిన, నతం డదియుఁ నీకేనన్నం బోని
మ్మీప్రభాతసమయంబునం బాడిన చరమగీతంబైన నిచ్చి ప్రసన్నుండ నగు న
న్నవిపన్నుంజేయు" మని లేవకున్నం బరమదయార్ద్రుండై, 'యట్ల కానిమ్ము లె'
మ్మని యతని లేవనెత్తి. యత్తన్ముప్రాప్తి ప్రకారంబు నవిస్తరంబుగాం జెప్పు
మనిన నవధరింపుమని యప్పొలదిండి దుఃఖార్తుండై యిట్లనియె. ౬౬

## ఆశ్వాసాంతము

మ. అజ చౌర్యాపహృతాత్మ తోక సముదా యాభీరకాంతామణీ
ప్రజగోరాజిమనఃప్రమోదకర తద్వత్స్రాప్త రూపానురూ
వ జని ప్రాభవ, ద్రౌణిజోదర కన ద్బాణాగ్ని వృత్తి ప్రకో
వ జలాసార. సరోజ బాంధవ శశి ప్రాంచ ద్విశాలాంబకా! ౬౭

క. అనవరత నవ రతాదృత
వినుతప్రేమార్త వల్లవీజనజాలా,
మననపర మౌనిమానస
వన వసితృ మరాళవర, సువాసితమూర్తీ. ౬౮

ఉత్సాహ. నలముఖాది చక్రవర్తి నాథ వనసమర్పితా
త్మలఘుమకుట ముఖ్య హా ర్యపాయనా, యనావిలా

జిల సురారిహరణ నిజ వశీకృతాఖిలాండ ని
ర్మలగుణా! యమేయరూప రంజితార్యపోషణా. ౬౯

మ. ఇది శ్రీ తామన యాపనావని ధవాహీనాభ్రచుంబి స్ఫుర
ద్విదితాఖిల మణీగృహాళి దళనో ద్వేలోగ్ర హస్తి వ్రజో
ద్య దనీకాగ్రగ కృష్ణరాయమహికృ త్సంజ్ఞాస్మదాముక్తమా
ల్యద నాశ్వాసవరేణ్య మాఱవది హృద్యంబైన పద్యంబులన్. ౭౦

షష్ఠాశ్వాసము సమాప్తము

—:o:—

శ్రీరస్తు

# ఆముక్తమాల్యద

## సప్తమాశ్వాసము

శ్రీమదుమాసుతలభ్యాంగక
సామజహర నక్ర దళన చక్ర సదాశ్రీ
క్షేమంకర చరణాంబుజ
హైమోజ్జ్వలవాస! వేంకటాచలరమణా! ౧

### బ్రహ్మరాక్షసుని వృత్తాంతము

వ. అవధరింపు మప్పొలసుమెండి దుఃఖార్తుండై యిట్లనియె. ౨

ఉ. ఉండుదుఁ జోళభూమి నొకయూరఁ గళల్ పదునాల్గు నేర్చి వా
క్చండిమఁ జర్చ గెల్తు ఘటశాసునిఁ, శ్రోతునిఁ దప్పు పట్టుచున్,
ఖండలముష్టి విప్పఁగని సర్వము, వెంచి ప్రయోక్తలన్ సుధీ
మండలి గ్రాంథికత్వ మవమానము సేయుదు జల్పవాదినై. ౩

వ. ఇన్నవపడిం బ్రభిన్నగండం బగువేదండంబుపంబోలె మదాంధుండనై, యల్పవిద్యాలబ్ధి, విడువ ముడువ వేసరని పిసాళుగల రెడ్డియుంబోలె, నచ్చదువె పరబ్రహ్మంబై, పెద్దలంజెనకి యోడియు సరియైతిననియును, సరిపోయి జయించితి ననియు, నబద్ధంబు లాడి చిల్లరప్రభువుల భ్రమియించుచుండి, దీక్షితులం జూచి యియ్యకవోవమి ద్రవ్యభిక్షార్థినై మధురకుం బోయి యప్పురంబున.

సీ. బహువర్షద్విజున కల్పపుఁ బాచితం బిడి,
పనిఁడికై తా వాని బంటిఁ గూడివి,
కలసి వణిక్పురోధులతోడఁ బుణ్యాహ
ముల బియ్యమునకు నై మొత్తులాడి,

శశి రవి గ్రహ జపస్నానాదికము లెల్ల
దొరలవాకిండ్ల కే దొద్ద యిచ్చి,
వచ్చినట్టితో ల్పాత్తె చ చ్చాలమె ట్లంది
కొనఁ దాన యూరెల్ల గుత్తపట్టి,

తే. దర్పపోటులఁ దిని, లేని తఱుఁ మైత్రి
నంటి పితృశేషము భుజించి, యదియు నెడల,
నక్కవాదల నరకూళ్లు మెక్కి, మీఁద
పినిశేఖర మొక తులార్త్విజ్యము కొని.

ఉ. ఇట్టొనఁగూర్చి వైశ్యునకు నిచ్చి, చన న్మతి పుచ్చి, చొకము
ల్వెట్టుచు, వడ్డిలెక్క లటు పెట్టుచు, ధారణవానికై కొదల్
పెట్టుచు, వాఁడు రేఁగి మఱి 'పెట్టుదుఁ బెట్ట' ననంగ, మిట్టఁ గూ
పెట్టుచు, నిట్టు పోరఁ, గనిపెట్టుచు, నొక్కరుఁ డుండి వెండియున్.

సీ. వెలివాడఁ బనిక్రొత్త మలకడా ల్గొని నూనె
యిడి తంగెడాకు గట్టెదు తహతహ.
కూర్కుఁబు గొరిగించుకొని యష్టతోయంపు
టంగడిఁ దలగడగాదు తడవు,
వంట పూఁటింటి కెప్పంటికంటెను బాలు
పెరుఁగు నే గూర లంపెడు తెఁగువలు,
సంబెళ విదలించి తాంబూలదళ పూగ
నివహంబుఁ జాలఁగ నించు సుబ్బు.

తే. బ్రహ్మచారిభుజంబు మాత్రకు నడింపుఁ
బ్రాలు, నాలికి మేలుచీరలు. గొనియెడు
సంభ్రమంబును, బెఱపాంథజనులఁ బయన
మడుగు ప్రశ్నలుఁ, గని మత్ప్రియాణ మెఱిఁగి.

క. హత్తుకొని యొక్క కొందఱ
సత్తెరువుం గట్టఁ బనిచి, యందఱు క్రియఁ దాఁ
దిత్తి యొకటి, గొని శ్రేణి మ
ఱుత్తర ముత్తర మటంచు నొక ప్రొద్దుకడన్.

తే. లేచి పోవంగఁ దత్తఱ మేచి తోడి
వారు నన నేను ముడెమోపు వటువ కెత్తి
పోవ వాఁ డిందు రంబని త్రోవ యడపఁ
బెట్టి యొడిపాఁగు డిగ నీల వెట్టుటయును. ౯

క. ఆఱచేత వ్రాలు గను న
త్తఱిఁ బడె నొకయంపకట్టె, దానికి నిలువం,
బిఱుబిఱ్ఱున జాలుపడెం
దెఱపియుఁ గనలేమి నొత్తు దిరుగఁడఁబడియెన్. ౧౦

మహాస్రగ్ధర

కవిసె న్గల్పాంతజంతు గ్రసన భృశ బుభుక్షా త్వర త్ర్యక్షి పార్శ్వ
ప్లవమా నోత్పాత [1] బేతాలకల వడిమ హాలాహల స్పర్ధి హేతి
చ్ఛవి రేఖానేకరాహూ చ్ఛలిత వపులు రక్షశ్చమూజ త్పుళింద
ప్లవబృందంబుల్వనివ్వల్వడిఁ బొదుపాతు మన్పుల్కులు న్మల్కులు గ్రాలన్. ౧౧

వ. ఇట్లు చెట్లు వెడలి విడ్లువంపుకొని ముంపుకొను సన్నల్లవ్రజం జూచి హల్లకల్లోలంబై విఱుగంబడు నెడ. ౧౨

సీ. పనలేదు నిలరోయి పాతకులాఁ ఖవి
దేవాయుధంబులు ఊవువారు,
పైఁడి బానము జెట్లఁ బవవైచి దుడ్డువె
ట్లకుఁ బాఱుచునె యొలె ల్వైచువారు,
బరువు డించి కటారి వరుఁజించి నిల్చి యిం
దెందు వచ్చెద రని యెదురువారు,
వస్త్రంబుఁ గొండు దేవర యోయి యిది చన్నఁ
బ న్నసి దయవుట్టఁ బలుకువారు.

తే. కళవి మామూత నివ్వింతుఁ దొంగసుఁ, గొకటి
యాఁడుదాని జే నంటకుఁ దనుచుఁ బెద్ద

---

[1] పా. భూతప్రకర

తనము నభిమానమును దెంపు గనఁగ బలికి
సిలిపి దోఁపిచ్చువారు నై తొలఁగి రపుడు. ౧౩

సీ. తొడువిండివాఁడు సన్త్రోపఁ బోవక యెదు
ర్పడుశాంత్రఁ దొడిఁబడఁ బదరి పొడిచి,
తినుఁ గీక పెనఁగినఁ బెద్ద నొంపక యెట్టుఁ
బాటించి చేఁ గలవాని నాఁచి,
యాయితంబై చించి యరిగెడువాఁ డేటు
నకు మీఱి చన్న వెఱ దపులు ముడిగి,
పొదువు చే లేకయ పుటవుటయును నైన
'వాని శోధింప నవ్వలిక్కఁ బనిచి,

తే. పొసలఁ దూఱిన నీఁపె బాఁపుల పెకల్చిఁ,
గట్టుబట్టలు గొని ప్రాఁతబట్ట దయను
గోఁచులకు నిచ్చి, గనవరాకులు నిగిడ్చి,
చెప్పుటట్టలు శోధించి సిగలు విప్పి. ౧౪

వ. ఇట్లు పాటచ్చరులు పెచ్చుపెరిగి విచ్చలవిడి నుచ్చావచంబుగు సార్థంబు
నర్థంబు లపహరించు సంకులంబున. ౧౫

సీ. కటినుండి చనుమలు గడి గాఁగ బిగియించి
కట్టిన నిడు నీలికాసె మెఱయఁ,
బిల్లిగడ్డము మించఁ బెరిఁగి మీసలు కుక్షి
గోళంబుమీఁద నుయ్యాలలూఁగ,
బూఁది బ్రుంగిన మొగంబున గొదకట్టు మై
నవుమైల ప్రాఁబొంతు నాఁజెలంగఁ,
జిట్రేవెలి పూసపై ఘటియిల్లు వెతఁబట్టు
చిమ్ముల సురియ దాల్మమ్మరముగ,

తే. నూరనుండియుఁ గనుపెట్టుచున్నవాఁడు
దప్పిపో నన్ను తల్పాటు దాఁ బొదగని
యట్టివేళఁ గాకళ్మ్రుకు వనెడు నొక ప్ర
చండ చండాల చోరభటుండు దఱిమి. ౧౬

చ. తన పటు డించి యేఁ గునుకఁగాఁ, సురెఁ గొంకులఁ దార్చి, కూలుడు,
న్నివిడిన కొజ్జపై మిగుల సిద్ధపు దోవతి దట్టి దొల్లిరాఁ,
డివిచి, పెనంగి, వల్లువముఁ ద్రెంచి, యకంతుని గంట్ల కూనవుం
జెవులుగ గౌదకట్టు గ సెచేరుల బెక్కియు దోఁపు నొల్చి పోన్. ౧౭

క. నోరినని నుంద, కే 'నో
రోరి, యకట! మా సమీప పూరనె మనియుం,
దూరము వోయితివే! సొ
మ్మేరితివి నీకు దక్కనే కానిరా.' ౧౮

తే. అనిన లాఁతుగఁ గోల్పోక యతఁడు రద్దు
రాజుఁ గను నని కొదయుఁ దీర్చంగ మగిడి
యంత వరియును బైత్రవజ కలిశి పొజి
పోవ వాఁడును వెతపోట్లు పొడిచి చనియె. ౧౯

ఉ. అంతట కొంతఁ బెన్నెరువునం దరుదెంచు పిటిందిమంది మ
త్కాంత సహోదరుండును నొకం డపుడెంచియు సాతు వద్ద వృ
త్తాంత మెఱింగి నన్నరని తాఁ గని యార్తి నొకిలును దా నతి
శ్రాంతుని నన్నుఁ గావట దినంతులు గొట్టుచు మోము చేఁగుచోన్. ౨౦

సీ. కొంగవాల్నులకు లంగుళులఁ బట్టుచు బబ్బ
లంటఁ గట్టిత వెజ్జు నరయువారు,
తలఁ బద్ద పదియ ప్రపప్పుగ్రాఁత మని యిడి
యంజలి గం జింద్ల నడుగువారు,
తమనేగిఁ జెప్ప లో దయమీఱ విని నీరఁ
జించి యియ్యంగ దీవించువారు,
నొలఁబద్ద నెపమునఁ గలశేని నిరిఁ జప్పి
చుట్టలపై దాచి పెట్టువారు,

తే. సైన పాంథుగచేతఁ ద్రెంపైన యూళ్ళ
జావగా నిడఁ దెచ్చి యన్నిద దించి,
పాలు నీ రాన నోవ నూర్పాటి మగిడి
పచ్చునాళోన నీరూవు వచ్చె నాకు. ౨౧

వ. కయ్యంబునఁ బాఱఁ బాఱ గాయంబు సేసి వెఱపేఁకిగొలిపిన కాకశ్మశ్రుసామ
ధేనుచండాలు కరాళవేషంబు గన్నులం గట్టినట్లుండఁ గడఁ గనుట నిట్టి
కరాళవేషంబు గలిగెఁ; గైశికీగాన ఫలదానంబున దీని మానుపవే? అనిన
నతం డేను ఫలంబెఱుంగ, ఫలంబు పరమేశ ముఖోల్లాసంబు, యాజ్ఞాకైంక
ర్యంబులకు ననుమతి కైంకర్యంబులకు ఫలపరిమాణగణన ప్రపన్నుల
కెక్కడిది? కాన బాధకంబగుట ఫలం బింతంత యందుఁ గొంతఁ
గొమ్మనవెఱతు, భగవంతుండ రక్షించు, నూఱడిలు మన్న నన్నోరిమాట నోరన
యుండ నతండు. ౨౨

సీ. స్నిగ్ధత్రిభాగ ముండిత శిరశ్శిఖతోడ,
హేమధవళోపవీతములతోడఁ,
బుణ్యాక్షద్విత్రయోర్ధ్వ పుండ్రవల్లులతోడఁ,
దులసికాబ్జస్రగావళులతోడఁ,
గౌపీన కటిసూత్ర కాషాయయుగితోడ,
జలపూర్ణశుభకమండలువుతోడఁ,
బాణిస్థ దివ్యప్రబంధసంపుటితోడ,
నుత్తరవాక్పూర్వ కోక్తితోడఁ,

తే. బసిఁడిజిగితోడ బ్రహ్మవర్చసము వొల్చు
భాగవతలక్ష్మితో ధూమపటలినుండి
వెడలు శిఖవోలె నమ్మేను వెడలి చూడఁ
జూడ వైష్ణవుఁడై నిల్చె సోమశర్మ. ౨౩

వ. ఇట్లు భాగవత పరిచయ ప్రభావంబున బ్రాహ్మణ్యంబెకాక భాగవత శ్రీయునుం
గలిగి యుప్పొంగి యిరుమడియగు చందంబునం బరమహర్షభరితుఁడై
స్వరూపానురూపంబుగా నతనికిం బూజఁ గావించి. ౨౪

సీ. జయ దురుత్తరణ సంసారాబ్జదళ నీర,
జయజయ గాయక సార్వభౌమ,
జయ శౌరి గాథా రసజ్ఞ పుణ్యరసజ్ఞ,
జయజయ తత్త్వసంభయ పవిత్ర,

జయ జనార్తాశ్రీన జని సంగ పంచక
జయజయ దేశిక చరణ శరణ,
జయ యుక్తవాక్ప్రతిష్ఠా తృణీకృతదేహ,
జయజయ భగవదాజ్ఞాకృతిస్థ,

తే. జయ సకలజంతు సమచిత్త జయ దయార్ద్ర,
జయముకుందాన్యదేవతా శాస్త్రబధిర
జయచతుర్ద్వయభక్తిలక్షణచితాంగ
జయ మురారిప్రపన్నాంఘ్రి జలజమధుప. ౨౨

వ. అని ప్రస్తుతించి ప్రదక్షిణంబు గావించి పునర్భవభయంబున భవన శాస్త్ర ప్రముఖ సుఖ విముఖుండై బదరీవనాదిపురుషోత్తమాధిష్ఠిత పుణ్యభూములఁ బౌనఃపున్యంబుగం దీర్థయాత్రఁ జరించుచుఁ బరమనిర్వృతిం బొందె, నిప్పుణ్య కథ వహనసమయంబునఁ గృహనావరాహంబువలన మహీమహిళ మదీయ పూజోచితోపచారంబుల విశేష ఫలదంబు గానంబ యన విని వైష్ణవియుం దాఁ గావున దదాకలన కుతూహలంబునం గూఁతురై సీ కొదవి యహరహంబును విప్రలంభదంభసహితాగాధ గాథార్థసమేతగీత రసంబునం బ్రొద్దుపుచ్చుటగాని వేఱొండుగా దేమి తపంబు సేయుచున్నదియో యం టింతకంటెఁ బరమ తపంబున్నదే ? యన్నియును మేలయ్యెడు, శ్రీరంగంబునకు రంగేశు సేవింపఁ దోడుకొనిపోయి రమ్మనుటయుఁ, బ్రసాదమ్మని ప్రణామమ్ము నేసి పసిండిపల్లకి నబ్బాలికారత్నంబు నునిచి పరిచారికాశతంబును భాగవతపరిషత్తునుం గొలువఁ బ్రయాణపర్యాయంబులఁ బరమానురాగంబునం బోయి. ౨౬

గోదాదేవి శ్రీరంగమున రంగనాథుని సేవించుట

మ. చని కాంచె న్విరజాభిధాంతర వపు స్సహ్యోద్భవాతీర సం
దనవాటీ వలయద్రుమావళి దళాంతర్ద్రుశ్య పాపాళి భం
జన చాంపేయసుమాయమాన విషమస్వర్ణావృతిప్రాత ర
శ్మి నభన్సృక్పిఖరాళి దీపకశిఖా శృంగంబు శ్రీరంగమున్. ౨౩

క. పాళీ హల్లక చిత కచ
పాళీ పాళీభవ ద్విపంచీ స్వన భృం

గాళీ కవేరదుహితృ మ
రాళీ ధ్వను లెనఁగుగాఁడు ప్రతివప యుదిపెఁగా. ౨౮

తే. ఆతఁ డఘమర్షణస్నాన మమ్మరుద్వ్రి
తాంబువుల నాడి, మాధ్యాహ్ని కాదిఁ దీర్చి,
స్నాతయు నలంకృతయు నౌ తనయను
దోడుకొని చు వైష్ణవపరిషత్తు గొలువ నరిగి. ౨౯

సీ. చరణంపు సరపణి మొఱవంటు విన్నదం
తులకట్ల యెదురు నిండుతులకుఁ దొలఁగి,
యిడినట్టి మణిముష్టి గృహుల యారతి కెంపు
రాలనే కలయ ద్వారాలఁ జల్లి,
ప్రసవాది తావికిఁ బ్రతిగృహేశార్చిత
ఖ్యాపువల్పసకె పోలె శ్యాన ముడిచి,
న్యత్రగీతోత్తిశౌరిన్నుఁ గీర శా
రిజయట్ల యర్థోంరీకృతి విని.

తే. వలభి రత్నాంశువులఁ గట్టు తెలువు చిత్ర
మగుట కోర్వక దిగడిగ వరిగి ధాన్య
మడిగెడు విర క్తభాగవతాళి వలన
వెల్లదీవిని కోని యప్పేఁడు సొచ్చి. ౩౦

ఉ. గోపురకందరాళికడకు న్మశివుష్కరిణీ కజార్ధ్రి నం
తావహరానిలంబులు విమానరణ న్మణికింకిణీ కలా
లాపము న్సుఖం బడఁగ లాలనఁ జొచ్చి యకాండ గాహనా
చాపలకృన్మరుద్గణముఁ జండుఁ వదల్చెదు లోనివాకిటన్. ౩౧

ఉ. వేత్రముఁ గేలఁ బూని పడివేసిఁ గంభంబు పయి న్పితాంబురు
ట్ఛేత్రుని ముద్రవే త్మైఱయ సిశ్ళలు లై యిరుమై పుల జ్నమ
ద్గాత్రుల వంతివక్త్రింకరంబు వినీతి భజింప నొప్పు త
త్పుత్రపఠీవ వంపనముతోఁ గని యాతఁడు భక్తి సేయఁగన్. ౩౨

తే. అవిదితపురందరాయుధం బైన కనక
శిఖరిద్యుప్కోలె నెఱకోల జెగలు ధ్వనల

నింగి నీరెండఁ గాయు వేదాంగు వినత
సుతుని నతిఁ గాంచి మగుడఁ దన్నతియుఁ గాంచి. ౩౩

వ. అతనిచే విజ్ఞాపనంబు సేయించి యనుమతిం గాంచి చతుర్భుజులు జలధర శ్యాములు శతపత్త్రలోచనులు చపలాపిశంగవసనులు వనమాలికాబద్ధబాహు మధ్యులు నైన మధుమథన ప్రతిబింబంబులం బోని పారిపార్శ్వకులఁ బరాంకుశ ప్రభృతిముక్తుల సేవించుచుఁ దదభినందితులై చని మహావకాశంబును మణి మయ స్తంభ సంభృతంబును శాతకుంభకుంభశోభిత శేఖరంబునునై చిత్ర నేత్ర వితాన లంబమాన నానాప్రసూనదామ ముక్తాగుళుచ్ఛాచ్ఛచామరంబును నుద్వేల కాలాగరుధూప ధూపితంబు నగు మహావిమానమధ్య విధుకాంతవితర్దికాతలం బునఁ జరణముఖ తత్త్వత్రితయాధిష్ఠిత ధర్మాధిసూరిపరిషదాత్మకంబును దేజోమ యంబును నగు విపుల విమల పీఠంబునఁ బరిమళాలోలరోలంబజాలంబగు నంబు రుహంబు జాంబూనద త్వక్సుత్తమస్థవిస్తీర్ణకర్ణికోపరిపీఠి నూర్ధన్యపాథోని ధానంబునకుఁ బ్రథమ హేతుభూతంబగు భూతశక్తిమాత్రయుం బోలెఁ బారద స్ఫటిక బిసిత పాండురుచి పుండరీకంబుల వసకు మసమసక లెనకొల్పు మినిమి గల భోగిభోగ భాగంబునకుం బరభాగంబు మిగులఁ దదాత్మకంబ యగు నుప బర్హంబున మహార్హ కేయూరమణి ప్రభంబగు కూర్పరం బూని మననవర మునిమనోరాగరస మార్జనంజేసె ముగుల నరుణిమ వహించెనో యనఁ జాలు కెంగేలు కపోలంబునం గదియ ద్రిదశ తరు కుసుమ కంచుకిత కంచుకికంచు కాత్మకంబగు దుకూల విశేషంబున నొత్తిగిలియున్న వానిం, గరిం గఱికటిం బెట్టి బిట్టు దనచేతి చక్రంబునం దెగిన నక్రంబు పూజ్యంబగు సాయుజ్యంబు నొందెనో యన నుపరి పరిదృశ్యమాన గండస్థలస్థ మణిమకరకుండల ప్రతి బింబ రుచిరంబరంబునం బరమ సౌందర్య మకరందనిష్యంది యగు ముఖారవిందంబున నందంబగు వాని. నిర్నిమేషదృష్టి నెట్టుకొని చూచుతఱి నీలావదాతయు దెప్పవట్టు తటిత్పెట్టెద రొప్పను కలధౌత గౌరగౌర మహా మహఃపూరంబున మునింగి దుర్నిరీక్షయు నగు నిజరుచిర మూర్తివలనఁ దనదు సాకార నిరాకారతలు వారికిఁ జూపు రూపున దీపించు వానిఁ, గళత్రంబు లగు శ్యామాచ్ఛాయలచేతఁ బ్రేమకుం బొమవంబరిన యట్లు కప్పులు దొంగలు నగు వక్షఃకాలిఖల నొప్పు సోమ సూర్యాత్మకంబులగు వెదంద నిదువాలు బెట్టునెకల కన్నులం గెందమ్మిఱేకుల వెధఁజల్లు వాని, మంకెన విరి కెంకేబు

నింకించు నధరశోణిమ నెపంబున వెలుంగు ముఖజనితపవమానుతోఁ దత్సఖుం డగు గంధవహుం గూర్చ నిక్కెనన నొక్కింత నిక్కి చొక్కపుఁ బొటమరఁ జూపట్టు తిల కుసుమ విలసనాపహాసి యగు నాస భాసమానుం డగువాని, నుదరజాత శ్వేతధామ తామరసంబుఁ గనుఁగొని మహదాశ్రయంబు గనిన పూర్ణిమాశశాంకుఁడను శంక నాతనికి నాకు వైరంబు మాన్పు మని తత్సహోదరి గావున రత్నకాంచనంబులు లంచంబులుగా నివేదించి యడుగు లొత్తు నిందిరకు వరముం బడియున్న రాహు నసం గేయూరకటక మణి ముద్రికాంకితం బగు దీర్ఘ బాహు పరిఘంబు కటితటోత్సంగంబున మెఱయువాని, నురఃస్థల న్యస్త నిస్తులాస్తోక కౌస్తుభ గభస్తి మండలంబున నిండోలగంబుండు పుండరీక నికేతన తనుచ్ఛాయ యన నచ్ఛచ్ఛం బగు శ్రీవత్సంబున లోచనోత్సవంబుఁ గావించువాని, విజితమృగనాభి నాభిసౌరభ్యంబునకు నెఱయు నుత్తుంగ భృంగ మాలిక యన మెఱయు నసిత పేశలతులసీపలాశ దామంబున నభిరామ కోమలాలంకృతి యగువానిఁ, గపట కరటి విరోధియై యసుర యనుటుం గొని మగడ మనుజాంగంబు నంగీకరించునెడఁ దలంపంబడమి నట్లునయుండె నన బడుగగు నడుము పసఁ గడు నొడిక మగువాని, ఘనజఘన చరమేతర ధరాధరాధిత్యకాతలంబునం గాంచన కాంచికామణిమకుట గగనమణి గాయు నీరెంత మెం తనంబరఁగు మెఱుఁగు పీతాంబరంబునం బొదువంబడిదాని సన్నదనంబునఁ దన నున్నఁదనంబు వెలుపలం దోఁపఁ గనక పుష్యరాగంపుఁ దెరవారు వైడూర్యమణి స్తంభ యుగంబునుం బోలెఁ గించిదామీలిత నీలిమం బగు నూరుయుగళంబు వానిఁ, త్రైవిక్రమం బగు విగ్రహంబుతో నాగ్రహంబున మీఁదికిం జూఁచు తఱిఁ జంక్రమణరయంబునం దగిలివచ్చిన మణిమయస్వర్గవన జాంబూనద ప్రాకారవలయంబునం దీండ్రించు నుద్దండ గండ పెండెరంబునం బొదపు నఖంత ప్రవళామంతలంబునం బరిహీండితంబులై మత్తిపండుల పదువుగల మతముల బెడంగుపడి భావి నిజ కమరాపతార సూచకంబులుం బోలెఁ గొదమ తామేళ్ళ మేళ్ళనగు మీఁగాళ్ళతోఁ గోకనద మృదూదరంబు లమర మెఱుఁగు జుక్కల జిగి మొక్కపఱచు నఖచక్రవాళ చంద్రికల భక్తజన మనస్తమోవిదళనంబుఁ గావించుచు హలకులిశ కలశ కమల మకరాంకుశాంకితంబులై లక్ష్మీకుచ కుంకుమాకలన నరుణారుణంబు లగు చరణంబులం దాపత్రయాపహరణంబు సేయువానిఁ, నారాయణుం

పురాణపురుషుఁ బురుషోత్తముఁ బ్రణతార్తిహరు వాసుదేవు హృషీకేశు నీశనుతు విభీషణవరదు ననంగజనకు రంగరమణుం గాంచి సహసమాగత భాగవత పరిషత్సమేతంబుగాఁ దానుం దనుజాతయుం బ్రమద భయ భక్తి రసమగ్నలై జయజయ శబ్దంబులతో సర్వాంగాలింగిత క్షోణీతలంబు లగు నమస్కారంబులు గావించి నిలిచి నిటలతటఘటితాంజలియై యిట్లని నుతియించె. ౩౪

తే. విధిగృహాశ్రయ విత్త సేవధికి శరణు
చిరకృతేక్ష్వాకుపుణ్యరాశికిని బ్రణుతి
ధనపతిభ్రాతృకులదేవతకు జోహారు
నతమృదావిక సుమనస్సునకు నమస్సు. ౩౫

తే. కొలుతు సర్వేశు సర్వాత్మకుని ననంతు
స్వప్రకాశు నభేద్యు సమస్తలోక
సముదయాధారు నణుసమూహములకును న
ణీయు నిన్ను ననాధారు నిత్యు సత్యు. ౩౬

క. నారాయణు భూప్రభృతిక
గౌరవ వస్తువితతికంటె మిగిలి పెం
పారు గరిష్ఠత గల వర
పూరుషు శరణంబు వేఁడి పొగడెద నిన్నున్. ౩౭

తే. అజశివాదిక మగు నీసమస్తజగము
నెందుఁ బ్రభవించు వర్తించు డిందు నట్టి
మహిమ కిమ్మైన నిత్యు సమస్తభూత
మయుఁ బరులకంటెఁ బరు మహామహునిఁ గొలుతు. ౩౮

సీ. పరపురుషునికంటెఁ బరుఁడనాఁ బడువాఁడు,
పరమాత్మ, ముక్తికై పరమయోగి
పరిషత్తుచే సదా భావింపఁబడువాని,
నెవ్వనియందుఁ బ్రాకృతము లైన
సత్త్వాదిగుణముల సందడి లే దట్టి
విమలుని, సర్వభూతములకంటె

సాధ్యుఁడు శుద్ధుండు నగువాని, విఘఁ, గళా,
కాష్ఠానిమేషాది కాలసూత్ర

తే. మయిన యెవ్వానిశక్తి యింద్రియవితతికి
గోచరము గాదొ నిర్లేపుఁ డై చెలంగు
నతివిశుద్ధుఁడు దాన యవ్యౌపచారి
కృత్తిఁ బరమేశుఁ డగు నిన్ను విష్ణుఁ దలఁతు. ౩౯

వ. అని పరస్వరూప సురసేవ్య భవ్య దివ్యావతారలీలలం బ్రస్తుతించినఁ గౌస్తుభాభరణుండు కరుణాతరంగితంబు లగు నపాంగంబుల నమ్మునిం గనుంగొని కుశలప్రశ్నంబుఁ గావించి కంకణాలంకార క్రేంకారంబు లంకురింపఁ బదపంకజంబులకు, గుసుమాంజలులు సమర్పించు సకలసీమంతినీసీమంత ముక్తామణి యగు నాముక్తమాల్యదరూపు నెలఁబ్రాయంబు సాభిప్రాయంబుగాఁ జూచి తనలోన. ౪౦

సీ. దీనిమా పుమచెక్కఁ గానెకా నిరిపట్టి
కిని టోర ఓరుదుఁదెక్కెంబు గలిగె,
దీనికౌ నల్లాదఁ గానెకా గర్వించి
యుర్విఁ జైత్రునకుఁ గాలూఁద గలిగె,
దీనిపాలిం డ్లుబ్బఁ గానెకా రతి చేతి
కిన్నెర ప్రమోఁతకు వన్నె గలిగె,
దీనిమో మొప్పారఁ గానెకా వాణి రా
యంచలేమకుఁ గలాయంబు గలిగె.

తే. దీని వెన్నెఱు లేపారఁ గానెకా ప్ర
పోషితమయూరికి విరాలి పొంపఁ గలిగె
దీనియడుగులు రంజిల్లఁ గానెకా వి
పానఁ బడుతేఁటులకు మెట్టపంట గలిగె. ౪౧

తే. అనుచు నువ్విళులూరి మురారి తమక
మాఁపలే కాత్మ దివ్యశుద్ధాంతసీమ
కన్నెంతఁ దార్చి యొక్కమాయావధూటి
నట్ల కావించి వారున్నదనియ యుండ. ౪౨

వ. పూజకులచేఁ బావతీర్థప్రసాదపరివేష్టనంబు లిప్పించి విడిది కనిపిన గుడివెనలి శాంబరీతనుసంభవం బాలికం బెట్టి గృహంబునకుం జని పంజరంబు సతలించి యచ్చంచలాక్షిం గానక.

శా. అబ్రహ్మణ్యము! లోన వైచికొనె నన్యాయంబున న్మత్సుతం దా బ్రహ్మాదుల మేర నిల్పియుఁ బ్రభుత్వం బూఁదియుం దోఁతురే యీ బ్రక్కన ద్విజుఁ జూత రయ్య సభవా రీరంగభృత్తంచు దుః ఖాబ్ధిం బడి బాష్పకంఠుఁడు సముద్యద్దోఃపలాలుఁడు నై. ౪౪

శా. అంతే వేడుకయైనఁ బెండ్లగుట కీ నా, దేహము న్ప్రాణముల్ సంతానంబు నిశాంతము న్ధనము నన్యంబు ల్పశుక్షేత్రము లే కాంత న్స్వస్వజనార్చనంబునక కాదా కూర్చితే, మీ, కయో వింతే, యీ బుదు తెంత. న న్గుఱుచఁ గావింపం దను న్మెత్తురే! ౪౫

చ. శివుఁడు విరించి వాసవుఁడుఁ జెప్ప నశక్తులు, కొల్చునట్టి వా రవుట, నిరంకుశుండ నని యక్కట పాడిఁ దొఱంగఁ జెల్లునే! భువనములెల్ల నీ వయినఁ బొంత దయానిధి యమ్మ లేదె? భా గవతులు లేరె! నా కొఱకుఁ గాఁగ వహించుకొనంగఁ గేశవా. ౪౬

ఉ. నెట్టన యల్ల లచ్చి యల నీళయు భూసతి యుండ, నీకు నీ నెట్టిక నీరపై మనసు నిల్చుట కే మనవచ్చు? వెఱ్ఱి యో నట్టుగఁ బేద నన్నుఁ బరిహాసము సేఁతకుఁ దక్క, వింత భూ పెట్టిది? దిద్దు నెవ్వఁ డిల నేలులపంకలు వారిదొంకలున్. ౪౭

వ. అని యిట్లు ధరణీసురుం డదవెట్ట భాగదతక్షోభంబునకు భువనభర్త యు భయంపడి తద్బాంధనంబునకుఁ గేలిసేయు చున్నవాఁ డను భావం బనినిఁ దోఁప మకరకుండలమండితంబు లగు గండదర్పణంబులం జిఱునవ్వెలర్ప నిట్లనియె. ౪౮

చ. ముది మదిఁదప్పితోటు మునిముఖ్య! భవత్తనయ న్గృహంబునన్ బదిలము చేసి వచ్చి మఱి బట్టబయ ల్వెదదూరు దూరె. దా నదన మిఁ కొక్కమా టరసి చంచలలోచనఁ గాన కున్న దూ రెదు మఱి కాని, బుద్ధివిపరీతతఁ బొందక పోయినామనుమా. ౪౯

తే. అనిన సాతంత్రి యాయెనే యనియె నేమె
యుంగమే యార్తిఁ గడవు చల్లంగఁ బలికి
కరుణఁజేసితి విజయువి గమ్ము పంచు
బాష్పజల మాఁగి యింటికి, బరువువాఱి ౫౦

ఆ. మ్రొక్కినట్టి తనయ మూర్ధంబు మూర్కొని
ప్రమదబాష్ప పూరుల బ్రాహ్మణుండు
చేత వెన్ను నిమిరి నాతల్లి నినుఁ గంటిఁ
గా యపంచు నింటి కచ వసింప. ౫౧

తే. రంగపతి బ్రహ్మ రుద్రుల బ్రాహ్మి గౌరిఁ
దనకుఁ నక్కన్య నడిగింపఁ బనుపుటయును
వారు సేనేశ సహితులై వచ్చుటయును
విష్ణుచిత్తుఁడు నంత్రభూ స్వీతుఁ డగుచు. ౫౨

వ. విష్వక్సేనపూర్వకంబుగా వినయంబున నాతిథ్యంబు లొనంగి యుచితాసనంబుల నాసీనులై యున్నవారి యాగమనప్రయోజనం బడిగి తెలిసి ప్రమదరస భరితాంతరంగుండై యిట్లనియె.

గోదాదేవి శ్రీరంగనాథుల వివాహము.

క. ధన్యుఁడ నైతిం దన కీ
కన్యక నీఁగాంచి భృగువుగౌరవముఁ బయో
ధిన్యాయము నొదవె నిదే
నన్యాయంబే? చమూవ హర విధులారా. ౫౪

క. వినుఁ డీఁ దగు సంబంధపు
టెనయికఁ గని మోచి తెచ్చి యిచ్చె ననరె చ
ల్కని నరులు; గాన మావుర
మునకు స్వీజయంబు చేయఁ బుత్రిక నిత్తున్. ౫౫

తే. ప్రభుతఁ బరమేశ్వరుం డైనఁ బత్ప్రివన్న
జనమాన కొనంగు మీకు నీ చనవు. శౌరి

తానె కట్టినభూమిక( దాల్చు మాకు
ఘనత యిది మమ్ము( జేయుట తనదు ఘనత. ౨౬

తే. అనిన( జని విన్నవింప దయారసార్ద్ర
చిత్తు(డై విశ్వభర్త పక్షిప్రధాన
పౌపవాహ్యంబు నెక్కి బ్రహ్మాదిసురలు
బలసి తమతత్తడుల నెక్కి కొలిచి రా(గ. ౨౭

క. నాసీరు( దగుచు సూత్రవ
తీసఖు( డుడుపీథి( బో(జు( దీర్చిన వ్రజ భూ
షాని శతకోటి శతకో
టి సవితృప్రభలు దిశల దెప్పర మలమన్. ౨౮

వ. శ్రీవిల్లిపుత్తూరికింజని విశ్వకర్మ మణిమయంబుగా( గట్టిన విడిది పట్టున విడిసి యయ్యాదిమవరుండు దివ్యాప్సరసలు హరిద్రాదికస్నానీయ మంగళ ద్రవ్య మార్దనం బొనర్ప( బెండిలికొడుకై దివ్యవాదిత్రంబులు నారదాది దివ్యముని గానంబులు వెలయం గలధౌత ధవళ ధారాధరంబులు గురియు సుధాధారల నభిషిక్తుండై ముక్తావళీ కౌస్తుభాముక్త కంబుకంధరుండును కేయూరకంకణా లంకృతుండును మకరకుండల మకుటాది భూషావిభూషితుండును దివ్యాంగ రాగ రూషితుండును పీతాంబర సంవీతుండును తులసీకల్పతరు ప్రసవస్రన గాశ్రితోరస్కుండునై యుండు నంత, నక్కడ నటకు మునువ గృహప్రవే శంబునేసి సంభ్రమాయత్తుం డగు విష్ణుచిత్తు ప్రయత్నంబున. ౨౯

క. శర్వాణీ వాణీ ముఖ
గీర్వాణీకోటి జానకీరఘుకులరా
ట్పూర్వాచరిత వివాహా
ఖర్వ సుగీతములు పాడ(గా విభవమునన్. ౩౦

తే. నెమ్మి నేకావళియు స్రగ్విణియును జామ
రంబు లిరుగెడ నిడ హరిద్రాద్రవమున(
జెట్టిరి నలుంగు లక్కన్య( బెండ్లికూ(తు(
జేయ ఋషిపత్ను లర్థి నాశీర్యుతముగ. ౩౧

తే. అట్లు వైవాహికపుఁ జీఁకటి యెఱఁగమ్మ
నూనెఁ దలయంటి నెఱులు గందానఁ బులుమ
స్వర్ణమణికుంభహిమవారి జలక మాడి
నట్టి జగదీశ్వరికి వేల్పు టబలయోర్తు. ౬౩

క. తడియొత్తి సన్నవలిపం
బిడి మణిపీఠస్థయైన యింతి మెఱుఁగు పె
న్నిడుదకురు లార్చి ధూపం
బిడి తుఱుము ఘటించె నొక మృగేక్షణ నెమ్మిన్.

సీ. యావకద్రవమున నరుణాంఘ్రి నఖపంక్తు
లభ్యక్తములు సేసె నతివయోర్తు.
నయ కల ప్రేళ్ళమట్టియలుఁ బిల్లాండ్లిడి
పాయవట్టముఁ బెట్టెఁ బై నొకర్తు.
నెఱికె వట్టి పసిండి నీటఁ బ్రాఁత చెఱంగు
వెలిపట్టు రిహిఁ గట్టె వెలఁదియోర్తు
కటిసీమఁ గనకమేఖలఁ జేర్చి తారహా
రమ్ములు గీలించెఁ గంఠమున నోర్తు.

తే. కటకములు హస్తసరము లంగదము లంగు
ళీయకములును బాహుపల్లికల ప్రేళ్ళ
నిడి తాటంకనాసామణుల నమర్చి
చొళ్ళిపై సీమంతవీథిఁ జేర్చెనొక్క యోర్తు ౬౪

క. కలికి తెలిగన్నుఁగవఁ గ
జ్జలరేఖలు దీర్చి మేన సారంగమదం
బలఁది లలామక మిడి చెం
గలువలు క్రొవ్విరిదకు వేఱొకర్తు ఘటించెన్. ౬౫

వ. ఇట్లలంకృతయై యుండ లగ్నం బాసన్నంబయ్యె ననివిన్నవించుటయుఁ బన్నగ
శయనుండు మార్తండమండలంబులు వంద్రెండును దివియలై వెలుంగఁ,
దారకల గుంపు జగజంపుగా శతపత్త్రిశ్రుంగార శతపత్త్రిత యంగీకరింప,
సింధుపతి సౌగంధిక దళోపహార సహితంబుగా విపణిఁ గలయంపి జిలికింపఁ,

ప్రకృతికాంత క్రాంత సురకాంతలం గూడుకొని సంతరింప, హుతవహుం డగరుధూపంబు రేపఁ, బర్జన్యుం డుల్లెడయిడఁ, బ్రాచీన పాఠంబులు పాఠకౌఘంబులయి బిరుదప్రబంధంబులు పఠియింప, విధినందన సనందనాదులు సంగీత మాంగల్యంబున నంతరంగంబున కింపొసంగ, విహంగపుంగవుండు మత్తమాతంగంబై ఖచితమణికల్యాణం బగు పల్యాణం బంగీకరింప, నప్రాకృత వైభవంబునం జని, పరమసంభ్రమంబున భాగవతవతంసంబు భక్తికలిత బహుప్రణామపూర్వకంబుగా నెదుర్కొన నెక్కిరింత డిగ్గి విష్వక్సేను కరం బవలంబించి కక్ష్యాంతరంబులం జంచలాక్షులు గడుగు నడుగుల జలంబులకుం బయిపయిం బడి గీర్వాణ సిద్ధ సంఘంబు లహంపూర్వి నుర్వినిర్వారిగా నూర్చికొని ప్రోక్షింపఁ బ్రవేశించి తదీయ నిర్దిష్టం బగు జాంబూనద పీఠంబున నుపవిష్టుండై యతండు వెండియు భృంగాముఖ భృంగారుకంబులఁ గనక భాజననిక్షిప్తంబు లగు కుశేశయ పేశల పదకిసలయంబులు గడిగి షోడశోపచార సహితంబును సపరిష్క్రియంబు నగు మధుపర్కంబు నొసంగం గొని యయ్యాళ్వారు దేవేరియుం దానును ధారవోయ నా కన్యకారత్నంబుఁ బరిగ్రహించె నంతరంబ. ౭౬

మ. కలధౌతద్రవ చిత్రము ల్మెఱయ ముక్తాన్యూత మౌ మేచకాం
చలపుం బెందెఱ వారి లగ్నము సమాసన్నంబుగా వేల్పుఁబె
ద్దలు పంపన్ గుడ జీరకంబులు సముద్యత్ప్రేమ నన్యోన్య మం
జుల మస్తంబుల నుంచి రర్థిఁ గనుమించు ల్చిక్కుమి ట్టాడఁగన్. ౭౭

చ. మఱి వనమాలి చూడమున మానిని ముత్తెపుఁబ్రాలు వోయుచో
మెఱయుఁ దదంగుళీకిసల మేళనఁ జక్కి చెమర్చ రాలి మై
నఱిమఱి ఘర్మబిందువులు నమ్మణులు న్మొగిలందునుండి డా
ల్గిఱిగొన జాఱు ధారల బలె న్వడగండ్లబలె న్గనుంగొనన్. ౭౮

తే. ఇంతి దోయిట నేనఁబ్రా లెత్తుచోట
గుబ్బపాలిండ్లఁ క్రేవ గ్రక్కున మురారి
గన్ను వేయుటఁ గని లజ్జ గదుర బాహు
లెత్తక కరాగ్రములన పై కెగరఁజల్లెఁ. ౭౯

క. గళమునఁ గట్టెను హరి ఘం
గళ సూత్రము పులక లతివ గాత్రముఁ బొదువన్
నెలఁతయుఁ బతియును గరముల
నలవఱిచిరి కంకణంబు లన్యోన్యంబున్. ౮౦

సీ. లలవచే నిష్ఠతో లాజలు వేల్పించి,
శార్ఙ్గి మెట్టించెను సప్తపదులు,
తెలివఁ గూడి యరుంధతీ దర్శనముఁ జేసె,
బ్రహ్మరుద్రాది గీర్వాణకోటి
యర్చింపు నుడుగుర లనుకంపఁ గైకొని
యనిచెఁ బ్రసాదభాజనులఁ జేసి,
యాత్మపట్టణమున కతివఁ దోడ్కొని విజ
యంబు సేసెను మహాహర్ష మెప్ప,
తే. సహ్యకన్యాతటోద్యాన చందనద్రు
కుంజముల నీలకుంతలఁ గుస్తరించి
కంతుసామ్రాజ్యమేలించి కరుణఁ జిత్త
మొలయ జగములఁ బాలించుచున్నవాఁడు. ౨౧

ఉ. స్కందసరస్తటీరమణ కందర చందన కుందవాటికా
మందసమీరలోల వనమాలిక, నిర్మలదివ్యవిగ్రహా
స్పందవిభాధరీకృత నభస్స్ఫుట కాళిక, వల్లవాంగనా
బృందమనోభిమాన ధృతి భేదన, పేశలవంశవాదనా. ౨౨

క. అరిధారాఖండిత మధు దరిసంఘ, విహంగవాహనా, యుదరమహాం
బురుహ పుటభరిత మధుశం బర భర జలమానుషాయమాణద్రుహిణా. ౨౩

స్రగ్విణి. వాలినిర్భేదనా వారిజాతేక్షణా
శైలకన్యాస్తుతా శార్ఙ్గచంచద్భుజా
పాలదృక్పద్మభూపాక భేదిస్ఫుర
న్మౌళిమాణిక్యరుఙ్మండితాంఘ్రిద్వయా.

మ. ఇది నీలాచలనీలవేలక సుభద్రేందీవరాభాక్షి కో
ఐదృగంచద్భుజవీర్యధుర్య జయసన్నాహార్భటీవాద్యభీ
త్యుదితేభేశ్వర కృష్ణరాయమహిజాన్యుత్పాదితాముక్తమా
ల్యద నాశ్వాసము సప్తమం బలరుహృద్యంబైన పద్యంబులన్ ౨౪

సంపూర్ణము

శ్రీ కృష్ణార్పణమస్తు

ఓం తత్ సత్

# కొన్ని శబ్దములకు

## ప్రకరణోచితార్థములు

## (GLOSSARY)

### అ

అంకకాఁడు = చలపాది

అంకెవన్నె = రౌతు కాలుంచి యెక్కుటకు గుఱ్ఱమునకు పార్శ్వమున వ్రేలఁగట్టెడి యినుపవలయము. తోడి వారు.

అంచపదము = వ్రాఁతలో నడుమ అక్షరనష్టి సూచక చిహ్నము.

అంజనము = 1. ఆ పేరి యేనుఁగు.
2. మాలిన్యము.
3. కఁడెన.

అంట = గుంపు

అంతిక = ప్రొయ్యి

అందంబుగూడుకొను = వానితోఁ తానును చేరు

అందు = అందుచున్న; అనుచున్న

అంధుయంత్రము = ఏతాము

అగప = అఱక

అగపడు = అగ్గము ( = స్వాధీనముపడు)

అజస్రము = సర్వదా

అడవెట్టు = మొఱయిడు

అడుపఱ = మొత్తఁగా

అతంత్రము = వికలము, భగ్నము

అతర్క్యము = ఊహింపమి, అరయమి

అదటు = గర్వము

అదవకాఁవు = అస్థిరవుఁగాఁవు

అనరు = ఇబ్బంది

అనిష్టుఁడు = వైరి

అనుగళత్ = మాటిమాటికి పడుచున్న

అనువు = సుంకము

అభిఘారము = పైని (నూనె, నేయి) పోఁత

అరి = ధనరూపమైన పన్ను

అటితియొడిపి = గొంతుగండి

అలము = ఆక్రమించు

అవిద్య = 1. అగ్నిహోత్రాది కర్మ
2. అజ్ఞానము

అహంమానము = అహంకారము

అహి = 1. పాము 2. తనవాఁడు

అగ్గలిక = ఉత్సాహము

అగ్గెడ = అక్కృత

అగ్నిశిఖ = కుంకుమపువ్వు

అద్ధా వాక్ = 'సరి' అనుమాట

అల్కు = భయము

అశ్మసారము = ఇనుము.

### ఆ

ఆఁక = నిరోధము

ఆకర్షకము = సూదంటురాయి

ఆతతాయి = (తన్ను) చంపవచ్చిన వాఁడు

ఆపాగా = తబేలా ( = గుఱ్ఱముల నుంచు చోటు)

ఆమని = సురభిపిడి (వసంతఋతువు).

ఆయతికాఁడు = ధనమార్జింప వలసిన వాఁడు
ఆరు = తృప్తిపడు
ఆలాపిని = తంబురా
ఆవులు = ఆవిరులు
ఆద్యము = శ్రేష్ఠమైనది
ఆర్చు = ఆడించు = పలికించు
ఆర్తి = ఇబ్బంది

## ఇ

ఇంగాలము = బొగ్గు
ఇడియు = చిదుగు, కూలు
ఇడువు = ద్వారపార్శ్వము
ఇతరేతర = ఒండొరులతో
ఇనుఁడు = 1. సూర్యుఁడు 2. రాజు
ఇరమ్మదము = మేఘములోని జ్యోతి
ఇచ్చకులు = ఇచ్చకముగా నడుచువారు.

## ఈ

ఈఅము = పొద
ఈలకలచు = ప్రాణము బిగబట్టు
ఈలువు = మానము
ఈషి = చూచు (= తలఁచు) వాఁడు

## ఉ

ఉదస్తు = పని నుండి తొలఁగింపఁబడిన వాఁడు
ఉదార = పెద్ద
ఉదుటు = ఉద్ధతి
ఉపాంశున = రహస్యముగా
ఉబుసుపోక = వినోదకాలక్షేపము
ఉరవు = ఉచితము
ఉలుకు = జంకు
ఉలుచ = చిన్నచేప
ఉలుపాలు = కానుకలు
ఉచ్ఛ్వాసము = కలుజు
ఉత్పాతము = లోకస్వభావమునకు విపరీతమైనది
ఉత్సేకము = గర్వము
ఉద్గారము = త్రేన్పు
ఉమ్మనీరు = ఉబ్బునీరు, ప్రసవజలము
ఉల్లసము = పరిహాసము
ఉల్లెడ = మేలుకట్టు.

## ఊ

ఊరుదు = ఊను
ఊర్జస్వలుఁడు = మిక్కిలి తేజోవంతుఁడు

## ఋ

ఋతువేళ = ఋతుస్నానవేళ

## ఎ

ఎడకాఁడు = కుంటెనకాఁడు, తార్పుకాఁడు
ఎడవు = దూరము
ఎరవు = సొంతముకాని, లాఁతితనము, తాత్కాలిక జీవనము
ఎఱ = మేఁత
ఎలగోలు = మొదట కురిసినది, వాన
ఎత్తు = దంత
ఎవ్వ = ఏవ, లేమి

## ఏ

ఏకాంగి = ఆలుబిడ్డల వదలి, కావి వస్త్రములుదాల్చి భగవ[illegible]ంకర్యము చేయు విరక్తుఁడు
ఏతరి = సీతిమాలినవాఁడు
ఏపిరి = హద్దు
ఏరుసాగు = దున్ను

## ఐ

ఐకకంఠ్యము = ఏకాభిప్రాయత్వము

## ఒ

ఒండె = ఒక్కటి
ఒదర్చు = ఊడలాగు
ఒదుగుగా = సమృద్ధిగా
ఒరుము = చుఱుకెక్కు
ఒరుదలకాఁడు = కొండెగాఁడు
ఒఱయిడు = ఆలోచనచేయు
ఒట్టు = అంటు
ఒడ్డు = నిడుపు
ఒల్లఁబోవు = మూర్ఛిల్లు

## ఓ

ఓటము = పరాజయము
ఓహరిసాహరి = తండోపతండము, నేను ముందు నేను ముందు అని.

## ఔ

ఔరు = పెల్లగిల్లరాని గంట

## క

కంకణము = 1. గాజు
2. కంకణాయి పక్షి.
కంకము = గద్ద
కంటకిత = 1. గగుర్కొన్న
2. ముండ్లుగల
కందనకాయ = గుండెకాయ
కందు = నొచ్చు
కుండము = 1. సరస్సు
2. కుండ
కక్కసము = బలవంతము
కటకాముఖము = బాణముపట్టుకొనను తగు పిడికిలి
కట్టావి = 1. పొగ, 2. మిక్కిలివేడి
కడ = చావు
కడార = పసుపుపచ్చ
కడార కాచకటకము = పచ్చని లక్కగాజు
కనరు = వగరు
కనుగలుగు = చక్కఁగ పరికించు
కన్కిసరు = అసూయ
కన్దుకు = నేత్రధారాధళ్యము
కన్ను = 1. మృదంగవాద్యముఖపు బిళ్ల
2. జాతి
కఫోణి = మోచేయి
కమన = కామించువాఁడా
కరక = వడగల్లు
కరభము = మనికట్టు మొదలు చిటికెన వ్రేలివఱకు గల చేతి బయటి భాగము
కరవటము = బరణి
కరి = సాక్షి
కరుళ్లు = గడ్డలు
కర్కటిక = దోస
కల (ల్ల, ఱ) కుట్లు = ఇనుపసలాక యందు గ్రుచ్చి కాల్చెడు మాంస ఖండము, శూల్యము
కల్పు = కరంచు
కవురుమానిసి = కపటముగలవాఁడు
కసీనము = మైలుతుత్తపు నలువు
కాంబవ = కంబు (= శంఖము)యొక్క
కాడుపడి = దారితప్పి, దిగ్భ్రమచెంది
కానఁగ = ఎఱుంగునట్లు
కార = చెఱసాల
కారుకుఁడు = శిల్పి
కావులు = కావివస్త్రములు
కిటకిటన = కృశము
కిట్టు = తగులు
కిరి = వరాహము

కీకటులు = మ్లేచ్ఛులు
కీకసము = పచ్చియెముక
కీలుమదము = కీలు (వన్నె-నలుపైన) మదము
కీల్కొనఁగ = నాటునట్లు
కుండము = కొలను, కుండ
కుట్టుసురు = కొఱప్రాణము
కుప్పసము = ఱవిక
కుబుసము = చొక్కా
కుఱు = చిన్న
కూపెట్టు = మొఱయిడు
కెలసము = పని, హేతువు.
కెళవు = ప్రక్క, పార్శ్వము
కేదారము = శిరస్త్రము (helmet)
కేరడము = పరిహాసము
కైజా = కళ్ళెము
కైశికము = టక్కు
కొట్టికాఁడు = వేగులవాఁడు
కొఱిమె = నింద
కొదవెట్టు = లోపము కల్పించు
కొప్పెర = కటాహము
కోటియిడు = వేగు ఉంచు
కోరు = ధాన్యరూపమైన పన్ను
కోలము = వేషము
క్రంత = పెండ్లికొడుకువారు పెండ్లికూఁతునకు తీసికొనిపోవు ప్రధాన ద్రవ్యసముదాయము
క్రందుగా = దొమ్మిగా
క్రాయు = ఉమియు, క్రక్కు

## ఖ

ఖంజన = కాటుక పిట్ట
ఖని = గని
ఖనిత్రము = గడ్డపాఱ
ఖలూరిక = గరిడీ

## గ

గంట = పైరుదుంప
గంటు = ముడి
గండె = మత్స్యము
గంధర్వము = గుఱ్ఱము
గచ్చు = పూఁత
గడి = ఎల్ల
గనెలు = ఖండములు
గరిగ = చిన్నపాత్ర
గరుసు = పచ్చితోలు
గల్లము = చెక్కిలి
గామిడి = శ్రేష్ఠము
గిరిక = చిట్టెలుక
గిఱవు = కుదువ
గుట్టుకీడు = గూఢశత్రువు
గుఱి = గుఱుతు
గూడ = బుట్ట
గొంతుక్రోల్ = కంఠనాళము
గోపిక = కావలియాడుది
గోము = సౌకుమార్యము
గోలగగ్గర = కాళ్లుచేతులు పసరమువలె చేర్చి కట్టుట
గొదకట్టు = చెంపలను మూసి కట్టినగుడ్డ

## ఘ

ఘరట్టము = తిరుగలిపై రాయి
ఘుణ = మ్రానుతొలుచు పురుగు

## చ

చండాతకము = చల్లాడము
చంద్రము = సిందూరము
చక్కఁజేయు = ముగించు, చంపు.
చదుము = చదును ప్రదేశము
చనుమఱి = చన్నునలువు

చలి = 1. సీతు 2. జంకు
చల్లువెన = పిడికిళ్లతో చల్లకము
చవి = 1. స్వాదిమ, 2. ముత్తెము బరువు
చాఁగు = ఏఁగు
చాఁపట్టు = పలుచని యట్టు
చిట్టరము = కపటము
చెండాడు = చెండు, కొఱుకు
చెదదు = విడదు
చెఱకతము = బెల్లము
చెల్కు = బీడినేల
చేమమడి = చేమకాడల పొలము
చొచ్చు = ఇచ్ఛగించు
చౌతు = కళ్లాయి
చౌదంతి = నాలుగు కొమ్ముల యేనుఁగు
చౌరుకొట్టు = వాసనకొట్టునట్లు నమలు

## ఛ

ఛత్త్రాకము = పుట్టగొడుగు

## జ

జంభలము = నిమ్మ
జక్కులబోనము = మిథ్యాభోజనము
జజ్జుకొను = జజ్జుపడు
జడను = ఆలస్యము, జాడ్యము.
జల్లులు = జాలరులు
జాంగలము = మెట్టచేను
జానుదఘ్న = మోకాలిబంటి
జాలి = ఖేదము, వెత
జిలుగుపని = స్వల్పకార్యము
జీలుఁగు = ఒక చెట్టు పేరు
జూటుఁదనము = మోసము
జెన = గ్రద్దసమూహము
జోదన = జంట
జౌతుమడి = బురదకయ్య
జ్ఞప్తి = నిద్రనుండి మెలఁకువ

## ట

టంకసాలవాటులు = నాణెములు
టెక్కి = టోపి.

## డ

డంబు = వేషము
డింగరీఁడు = భక్తుఁడు
డాత్కాటము = చేఁదు చేవ
డోఁగు = డోఁగు = మోకాళ్లపైన నడుచు

## త

తక్కుము = విడుము
తగడు = రేకు
తగులము = అడ్డు
తడ = విరోధము
తడుకు = వెలుగు
తతము = వీణె
తదూర్ధ్వచ్ఛాయ = పైకి వ్యాపించు అతని కాంతి
తని = సన్నని
తనుపారు = చల్లనైన
తపారము = టోపి
తరవాయి = ఉపక్రమించి జరుపుచున్నట్టిది
తరకసము = అమ్ములపొది
తఱియు = చొచ్చు
తల = మీఁద
తలరి = ఉంకించి
తాఁచిన = చెక్కిన
తావలు = మెట్లు
తిమ్మనము = మజ్జిగ పులుసు
తియ్యము = ప్రియము
తివిరియించు = యుద్దోపిడిచేయించు
తునికిలు = జాలు

తూఁగింపు = నెఱవేర్పు
తుంపరాణి = తూను
తెరవేఁట = తెరలతో ఆవరించిన చోటి వేఁట
తేఁట = 1. నీటితేఁట
2. మత్తెపుఁగాంతి
తేరకత్తె = పనిలేనిది, అక్కఱలేనిది
తొగరు = ఎఱుపురంగు
తొడిబడి = తొట్రుపడి
తొలఁకు = అల
తోమాలె = ఆకులు పువ్వులు చేర్చి కట్టిన మాలె
తోయి = మేఘము
త్రస్తరి = క్రింద ; పరిహాసము
త్రోపాడు = కైకొను

## ద

దంచనము — పెద్ద ఫిరంగి
దండ = భుజము
దండెత్తు = విజయార్థము సేనతో తరలు
దంశితము = మఱుపుదాల్చినది
దడములు = దట్టములు
దళ = కోఁత
దాత్ర = కొడవలియైనవాఁడా
దావట్టు = దానముగొను
దీము = ఆకర్షకము
దును = దున్ను
దూపించు = దప్పిచే పీకనొందు
దొ = దవ్వు
ద్రుహిణజ = నారద
ద్వయము = రెండువాక్యములు (వైష్ణవుల యొక్క నారాయణ రహస్యము)
ద్వైతము = జీవేశ్వర భేదము

## ధ

ధర్మము = లక్షణము

## న

నంబి = పూజారి (విష్ణు పూజకుఁడు)
నప్త = మనుమఁడు
నయము = సులువు
నల్లదాసరిగాఁడు = తాబేలు
నాకు = అనకు
నాగరము = సొంటి
నాగవాసము = వేశ్యలమేళము
నాటి = పాదుకొని
నిగ్రహస్థాన = పరాజయ హేతువు
నిట్టు = ఉష్ణోపవాసము
నిమితికాఁడు = బోయవాఁడు
నిర్వాణము = మోక్షము
నిశారజస్సు = పసుపుపొడి
నీరాజనము = నివాళి
నీర్వట్టు = దప్పి
నెత్తము = 1. జూదము
2. ఉమ్మడిబీడు
నెరవు = అగ్గము
నెరసె = వ్యాపించెను
నెఱి = 1. విధము 2. ఆచారము
నెఱిక = కుచ్చెళ్లు
నెఱికురులు = కుటిలకుంతలములు
నెఱియలు = చీలికలు
నెఱుఁగు = ఒరుఁగు

## ప

పంజరంబు = బురఖా, గవుసెన
పండించు = వంచించు
పట్టము = తిరుప్పరివట్టము
పదరులు = గద్దింపులు

మధూళిక = మధువు
మరుత్తృణము = ఇంద్రధనసువు
మర్కటము = సాలెపురుగు
మలుచుట్లు = తిరుగుడు మఱలు
మహౌషధి = సొంటి
మానిసి = శూరుఁడు
మాఱుమలయు = ఎదిరించు, సాటికివచ్చు
మాసరము = అతిశయము
మిథము = పరస్పరము
మిహిక = మంచు
ముంజి = మొలత్రాఁడు
ముఱు = దుర్గంధము
ముల్లుచూపు = హెచ్చగు
మూరింబోవు = అతిశయించు, విజృంభించు
మూలమంత్రము = (నారాయణ) అష్టాక్షరి
మృత్యువు = (మనుష్య) సామాన్య ప్రమాదము.
మైవడి = సమ్మతి
మొఱగు = దాఁచు
మొగిల్విరి = మబ్బువిడిచిన
మోటనము = నుగ్గుసేయుట
మోరు = శిఖరము
మోహము = అవిద్య
మ్రాన్పడు = ఏమియు తోఁపకుండు

## య

యమి = (పరమ) హంస, ముని
యవసము = గడ్డి
యవసరాశి = గడ్డిమేటి, వామి
యామ్య = యమసంబంధమైన
యోగము = 1. చింతించుటలో నేర్పు
ధ్యానించుటలో నేర్పు
2. చిత్తనిరోధము,

## ర

రంతు = శబ్దము, రచ్చ
రసము = రుచి
రాంకవము = బూర్నీసు
రాహూయమాణ = రాహువువలె (పాము వలె) నగుచున్న
రెంట = విరోధము
రెంటంపు = రెట్టనేఁతవస్త్రము
రెంటము = గోఁచి
రెయి = రేయి
రైవేశ్మ = ధనాగారము
రోహితము = కొరకు, ధనుస్సు
ఱిచ్చ = దిగులు
ఱొచ్చు = ఒరుల సంపర్కము

## ల

లక్ష్మణ = పెంటిబెగ్గురు
లఘువు = గంతు
లడ్డిగ = సన్నమూతిపాత్ర
లచి = అనురక్తి
లస్తకము = వింటిపిడికట్టు
లాంపట్యము = లోలుపత్వము
లాఁచు = కాంక్షించు
లాఁతు = అధికము
లాఁవరా = జలదారిమూయు పలక
లావణ్యము = ఉప్పఁదనము
లోఁగు = వెనుదివియు
లోహండి = వంటబిఁదె

## వ

వంగళ్ళు = నీటిబొట్లు
వడిబెట్టు = శుద్ధముచేయు
వయస్సు = ఆయుస్సు
వరుగు = గద్ద
వర్షాభులు = కప్పలు

సేతువు = ఆనకట్ట
స్తోమ్ము = ఆభరణములు
స్రోకు = ప్రయాస
స్రోణాల్ = ముక్కెముకలు
స్థానికులు = దేవస్థానాధికారులు
స్రవంతి = 1. ఏఱు 2. ఇసుకగడియారము.

## హ

హట్టము = అంగడి
హఠము = బలాత్కారము
హరి = కోపము
హసంతిక = కుంపటి
హావడి = ఉపద్రవము
హేవాకము = ఇచ్ఛ

# శోధనము

| పుట | బంతి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|
| ఉపోద్ఘాతము | | | |
| 2 | 3 | ఆజి | ఆరి |
| 9 | 26 | డితో | డితితో |
| 15 | 25 | జ్గస్యకి | జస్యచకి |
| 20 | 23 | సూల | స్థూల |
| 21 | 1 | వత్ప్రి | జీత్ప్రి |
| 25 | 2 | దజ్గి | దజ్గ |
| 26 | 2 | క్లేష | శ్లేష |
| 29 | 8 | రగి | రవి |
| 33 | 9 | చౌఱ | చౌర |
| 35 | 5 | నాపి | నాప్తి |
| 37 | 19 | పితి | స్థితి |
| ,, | 20 | వాదము | ఖాదమ్మున |
| 38 | 25 | రక్షి | రక్ష |
| | | పుట్టి | పుట్టి |
| 39 | 19 | బరి | పరి |
| 40 | 30 | పెంచు | పెంచుకొం |
| ఆముక్తమాల్యద | | | |
| 10 | 2 | పీటి పీటి | పీటి పీట్టి |
| 12 | 18 | సగ | నగ |
| 22 | 4 | సూష్మ | సూక్ష్మ |
| | 22 | మలు | మల్లు |
| | 28 | ద్గురు | దురు |
| 24 | 24 | వేల | వేళ |
| 26 | 12 | ర్చు౯ | ర్చుచు౯ |
| 29 | 13 | వాటి | వాటి |
| 34 | 28 | బోఋ | దోఋ్ఖ |
| 35 | 1 | స్వన | స్వన |
| 37 | 22 | జజ్ఞా | జజ్ఞా |
| 38 | 12 | నాగ | నాక |
| 48 | 15 | వ్నన౯ | వన్న౯ |

| పుట | బంతి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|
| 59 | 14 | పరమ | పర |
| 63 | 9 | నాలె | జ్ఞాలె |
| 66 | 22 | రంబం | రుంబం |
| 71 | 13 | తస్నీ | యస్నీ |
| 81 | 2 | నేపె | పేపె |
| 90 | 4 | పీనఁబు | పీనంబు |
| 91 | 9 | దూఁగి | దూఁది |
| | 11 | పిత | పిత |
| 110 | 2 | ల్గదు | గదు |
| 112 | 17 | కాల్యా | కల్య |
| 121 | 5 | బ్రాకెఁదు | బ్రాఁకెదు |
| | 25 | దోక | దోఁక |
| 135 | 8 | మొలిచె | మొలచె |
| 140 | 27 | పీవియు | పీవియు |
| | 28 | టగు | ట్లగు |
| 148 | 24 | వనుచు | పనుచు |
| 149 | 4 | రతి | రత |
| 150 | 20 | గల్గెర | గగ్గెర |
| 151 | 14 | యాయట్ల | మాయట్ల |
| 163 | 15 | నెర | నెదు |
| | 22 | బుఁగొండు | బు గొండు |
| 165 | 19 | గుదియు | గుదియ |
| 170 | 1 | నెపంబుప | నెపంబున |
| | 14 | యసుఱు | యుసుఱు |
| 176 | 19 | తాంట | తాటం |
| 177 | 5 | రింవ | రింప |
| | 6 | క్కైమ | క్కైను |
| 178 | 21 | కృదృ | కృద్మ |